ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
5-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 186, పేజీలు : 10+6 వెల : 6.50

జ్ఞానవాపి మసీదు సర్వేకు సుప్రీంకోర్టు ఆదేశం 5లో

సుప్రీం స్టే ఉత్తర్వులతో రాహుల్ సభలోకి వస్తారా?



## రాహుల్‌కు 'సుప్రీం'లో ఊరట

### పరువు నష్టం కేసులో ట్రయల్‌కోర్టు విధించిన శిక్షపై స్టే

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** 'మోడీ ఇంటి పేరు' కేసులో శిక్ష పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు పడిన రెండేళ్ల శిక్షపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో గరిష్టశిక్ష విధించేందుకు ట్రయల్ జడ్జి ఎటువంటి కారణం చెప్పలేదు. ఈ క్రమంలో దోషిగా నిర్ధారించే తీర్పును నిలిపివేయాలి. ఈ తరహా వ్యాఖ్యలు మంచివి కావన్న విషయంలో సందేహమే లేదు. ప్రజాజీవి తంలో ఉన్న వ్యక్తి బహిరంగ ప్రసంగాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అందరూ ఆశిస్తారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో తాను నిర్దోషినని, తనకువిధించిన రెండేళ్ల శిక్షపై స్టే విధించాలని రాహుల్ గాంధీ >>2

## టిడిపి, వైఎస్సార్సీ బాహాబాహీ



శుక్రవారం చిత్తూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన సందర్భంగా ధ్వంసమైన వాహనం

### చిత్తూరు జిల్లాలో బాబుపర్యటన ఉద్రిక్తం

### దాడుల్లో గాయపడిన 16మంది పోలీసులు

### పలు పోలీసు వాహనాలు ధ్వంసం

**చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శుక్రవారం జరిగిన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పర్యటనలో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం 4గంటలకు పూతలపట్టు చేరుకొని అక్కడ బహిరంగసభలో పాల్గొనాల్సి వుంది. అయితే శుక్రవారం ఉదయం నుండి ప్రతినక్ష నేత నారా చంద్రబాబునాయుడు పర్యటనలో అటుఅధికార వైకాపా, ఇటు ప్రతిపక్ష తెలుగుదేశం కార్యకర్తల మధ్య వాగ్వివాదాలు, నిరసన ప్రదర్శనలు చోటు చేసుకున్నాయి. ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి నియోజకవర్గం నుండి పుంగనూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన తరువాత ప్రతిపక్ష నేతను వైకాపా నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడం ప్రారంభించారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి రాయలసీమకు ఎలాంటి ప్రాజెక్టులు కట్టకుండా ఇప్పుడు వచ్చి ప్రాజెక్టులను పరిశీలించడం ఏమిటని >>2

## 'ముందస్తు'కు అవకాశం

### నాయకులు కావాలంటే డబ్బు ఖర్చు పెట్టాలి

### డబ్బుతీసుకుని సీట్లు ఇచ్చే సంస్కృతి మాకు లేదు: పవన్

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** డబ్బు తీసుకుని అసెంబ్లీ సీట్లు ఇచ్చే సంస్కృతి తమ పార్టీ లేదని జనసేన పార్టీ(జెఎస్పీ) అధినేత, నటుడు పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. ప్రజల నమ్మకం,ఆశీస్సులతో బలమైన అభ్యర్థులను పోటీపెట్టి గెలుస్తామన్నారు.రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతుందన్నారు. త్వరలో ఎన్నికలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. అప్పుడే ఎన్నికల ఏడాదిలో అడుగు పెడుతున్నామన్నారు.రాష్ట్రంలో రాజకీయంగా అధికారపార్టీ వేస్తున్న అడుగులు గమనిస్తున్నామన్నారు.ఈ పరిస్థితులను బట్టి ముందస్తు ఎన్నికల సంకేతాలు కన్పిస్తున్నాయన్నారు. ఎన్నికలు ఈ క్షణంలో వచ్చినా మనం సిద్ధంగా ఉన్నామన్నారు.శు క్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన క్రియాశీలక నేతలతో పవన్ కల్యాణ్ సమావేశం నిర్వహించారు.అనేక పార్టీ అంతర్గత విషయాలు, ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన విధానాలు గురించి వారితో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన రాష్ట్రంలో రాజకీయాలను శాసించే శక్తిగా ఎదిగిందన్నారు. పొత్తుల విషయం సరైన సమయంలో చర్చించుకుందామన్నారు.మనం కేవలం వైకాంగ్రెస్ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశంతో మాత్రమే విపక్షాలు కలిసి పోటీ చేయాలంటున్నామన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పై మన ఆలోచనలు మనకున్నాయన్నారు. సామాన్యుడిని రాజకీయాల్లోకి రానివ్వకూడదని వైకాంగ్రెస్ పార్టీ ప్రయతి స్తుందనా న్నరు. రాజకీయం అంటే ప్రజలను,నాయకులను భయపెట్ట డం,బెదిరించడమే అన్నారు.జనసేన నేతలకు త్యాగం, బాధ్యత జవాబుదారితనం ఉండాల న్నారు. జనాల్ని దోచుకునే నేతలు కాదన్నారు. తమ సొమ్ము పంచే నేతలు కావాలన్నారు. డబ్బుతో ఓట్లు కొనమని తాను చెప్పడం లేద న్నారు.నాయకులు కావాలంటే డబ్బు ఖర్చు పెట్టి తీరాలన్నారు. తప్పదు రూపాయి ఖర్చు చేయకుండా ఎవ్వరు నాయకులు కాలేరన్నారు. వచ్చే 25 ఏళ్ళు గురించి ఆలోచించే నేతలు కావాలన్నారు.భావితరం గురించి ఆలోచించే నేతలు వేరే పార్టీల నుంచి వస్తే ఆహ్వానిస్తామ న్నారు. మంచి వారినే పార్టీ లోకి ఆహ్వానిస్తున్నామన్నారు.అలాంటి వారిని అడ్డుకునే ప్రయత్నం చేయెద్దు అని పార్టీ నేతలకు పవన్ మార్గదర్శనం చేసారు.వచ్చే ఎన్నికల తరువాత రాష్ట్రంలో



సీఎం జగన్ ప్రభుత్వం ఉండదన్నారు. మనం అన్ని పరిస్థితులను ఎదుర్కొనే స్థితిలో సి ద్ధరంగా ఉండాలన్నారు.ప్రజలు జనసేన చెప్పింది నమ్ముతున్నారన్నారు.సీఎం జగన్ ప్రభుత్వ అవినీతిమయంగా మారిందన్నారు,మనం ఆయన పార్టీని సునాయాసంగా ఎదుర్కోగలమన్నారు. అయితే పకడ్బందిగా అడుగులు వేయాలన్నారు, జనసేన కీలక నేత,నటుడు నాగేం ద్రబాబు కొణిదెల మాట్లాడుతూ రాక్షస పాలన అంతం కావాలంటే అందరు సంఘటితం కావాలన్నారు.

## చంద్రబాబు,లోకేష్‌లకు భద్రత కల్పించండి

### ఎపికి కేంద్ర హోంశాఖ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడు మాజీమంత్రి లోకేష్‌లకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి,డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిలకు కేంద్రహోంశాఖ లేఖను రాసినట్లు సమాచారం.రాష్ట్రంలో జెడ్‌ప్లస్ భద్రత ఉన్నప్పటికి చంద్రబాబు కాన్వాయ్‌పై దాడులు జరుగుతున్నాయని టీడీపీ ఎంపీ రవీంద్రకుమార్ కనకమేడల కేంద్రహోంశాఖకు ఫిర్యాదు చేసారు. చంద్రబాబు ఏప్రాంతానికి పర్యటనకు వెళ్ళినా ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నా >>2

## సహకార వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు

### ఆప్కాబ్ వజ్రోత్సవాలు ప్రారంభించిన సిఎం జగన్




**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు మరింత ప్రయోజనాన్ని కల్పించే దిశలో సహకార వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రాష్ట్ర సహకార రంగ చరిత్రలో ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేడు ఆప్కాబ్ షష్టి పూర్తి జరుపుకుంటోందన్నారు.60ఏళ్ళ ప్రయాణంలో ఆప్కాబ్ రైతులకు అండగా నిలబడిందన్నారు.భారత రైతు అప్పుల్లోనే పుడతాడు,అప్పుల్లోనే బతుకుతాడన్నారు.అప్పుల్లోనే చనిపోతాడనే ఒక నానుడి ఉండేదన్నారు.విత్తనం నుంచి పంట కోత వరకు అన్నింటిలోన రైతులకు పెట్టు బడి అవసనరమన్నారు.ఆ నానుడిని ఆప్కాబ్ చేరిపేసిందన్నారు. అప్పుడు విప్లవంలా ఒక మార్పు జరిగిందన్నారు.అదేమి >>2



## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

### చత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లో పోలీసులు చేపట్టిన లోన్‌వర్రా కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుంది. దండకారణ్యంలోని ఆదివాసీలు మావోయిస్టులు చేపట్టే కార్యకలాపాలపట్ల ఆకర్షితులై ఉద్యమ బాట పట్టిన విషయం విధితమే. అమాయక ఆదివాసీలను మావోయిస్టులు తమ స్వార్థం కోసం ఉపయోగించుకుని వారి ప్రాణాలు బలికొంటున్నారు. ఇటువంటి చర్యలను ధీటుగా ఎదుర్కొ నేందుకు ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం, పోలీసులు లోన్‌వర్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం చేపట్టిన గడిచిన రెండేళ్ల కాలంలో అనేకమంది మావోయిస్టులు ఉద్యమ బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతపరిచి ఆదివాసీలు మావోయిజం పట్ల ఆకర్షితులు అవ్వకుండా చూడడానికి పోలీసు వ్యవస్థ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. తాజాగా ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా పోలీసుల ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఏడుగురు మహిళలు, 15 మంది పురుషులు ఉన్నారు. వీరంతా సుక్మా జిల్లాలోని చింతగుప్ప, బేజీ ప్రాంతాలలో చురుకుగా పనిచేసేవారని పోలీసులు తెలిపారు. వీరి లొంగుబాటు దబ్బకొండ సీఆర్‌పీఎఫ్ క్యాంపులో జరిగింది. ఇటీవల జరిగిన లొంగుబాటులో బీజీ పోలీసు స్టేషన్‌లో పరిధిలో ఇదే అతిపెద్ద లొంగుబాటుగా పోలీసు వర్గాలు చెపుతున్నాయి.



# టిడిపి, వైఎస్సార్సీపీ బాహాబాహీ



శుక్రవారం అంగళ్ళులో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు



గాయపడిన పోలీసు

≫ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడును వైకాపా నాయకులు, కార్యకర్తలు పలు చోట్ల అడ్డుకున్నారు. ఈ క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలను పోలీసులు పలుచోట్ల అడ్డుకుని ప్రతిపక్షనేత పర్యటన సాఫీగా జరిగేలా ప్రయత్నించారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల ఇటు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అటు ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో పోలీసులు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీల కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వడం, దాడి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో చిత్తూరు దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రాజేంద్రప్రసాద్, చిత్తూరు క్రైం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, పాలసముద్రం ఎస్ఐ ప్రసాద్‌తో పాటు 14మంది పోలీసులు గాయపడ్డారు. అలాగే పార్టీల కార్యకర్తలు పోలీసుల వాహనాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో పోలీసులకు చెందిన రెండు వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ప్రతిపక్షనేత నారా చంద్రబాబు పర్యటనలో గాయపడ్డ పోలీసులను చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి గాయపడ్డ పోలీసులను పరామర్శించారు.

## కుప్పంకు చేరిన ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత ఆరోగ్యరథం

**కుప్పం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కుప్పం నియోజకవర్గంలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సేవలను మొబైల్ హెల్త్ క్లినిక్ ద్వారా అందించేలా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో వివిధ వైద్యసౌకర్యాలతో కూడిన ఎన్టీఆర్ ఉచిత ఆరోగ్య రథంను సిద్ధం చేయించారు. ఈ ఆరోగ్య రథం కుప్పంకు చేరుకుంది. ఈ వారం లోనే ఈ మొబైల్ హెల్త్ క్లినిక్ వ్యాన్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రారంభించనున్నారు.

## రణరంగంగా మారిన 'అంగళ్ళు'
### చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ళదాడి
### దాడిలో గాయపడ్డ ఇరుపార్టీల కార్యకర్తలు, పోలీసులు

**కురబలకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా శుక్రవారం అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు వైకాపా కార్యకర్తలు అంగళ్ళు బస్టాండు వేదికగా నిలిచారు. అక్కడ చంద్రబాబునాయుడు రాయలసీమ ద్రోహి గోబ్యాక్, గోబ్యాక్ అంటూ రాస్తారోకో చేశారు. చంద్రబాబు నాయుడు వచ్చేంతవరకు వైకాపా కార్యకర్తలు అక్కడే నినాదాలు చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు కాన్వాయ్ వస్తుండడంతో టిడిపి కార్యకర్తలు అంగళ్ళు బస్టాండుకు చేరుకోవడంతో పరస్పరం నినాదాలు చేసుకున్నారు. ఇరుపార్టీల కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడడంతో ఉద్రిక్తత మారడంతో పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. పోలీసుల సాధ్యం కాలేదు. వైకాపా టిడిపి కార్యకర్తలు రాళ్ళు, చెప్పులు, కర్రలతో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో కార్యకర్తలతో పాటు పోలీసులు కూడా గాయపడ్డారు. చంద్రబాబునాయుడు రాకతో టిడిపి కార్యకర్తలు మూకుమ్మడిగా రెచ్చిపోయి వైకాపా కార్యకర్తలపై ప్రతిదాడికి పాల్పడడంతో వారిని చెదరగొట్టారు. చంద్రబాబు కాన్వాయ్‌పై విసిరారు. పోలీసులు తీరును చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఈ దాడుల్లో వైసిపికి చెందిన మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖరరెడ్డి, లోకనాథ్, అర్జున్‌రెడ్డి, కన్నెమడుగు ఎంపిటిసి మహేష్‌లతో పాటు పదిమంది గాయపడ్డారు. అదే విధంగా టిడిపికి చెందిన నరసింహులు, లక్ష్మన్న, రామాంజులు, ఆదెవల్లి, మరో నలుగురు గాయపడినట్లు ఆయా పార్టీల నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రచారరథం, మరో కార్యకర్తకు చెందిన కారు, మరో ఇద్దరి కార్ల అద్దాలను ధ్వంసం చేశారు. గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసులు కూడా స్వల్పగాయాలు అయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగళ్ళులో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు ఘర్షణ పడడంతో స్థానికులు భయాందోళనలు చెందారు. వైసిపి నాయకులు చంద్రబాబు కాన్వాయ్ వెంట వచ్చిన కార్లను అడ్డుకుని రాస్తారోకో చేశారు. టిడిపి అల్లరిమూకలు దాడిచేయడంతో గాయాలు అయ్యాయని కేసులు బనాయించాలని చంద్రబాబు డౌన్ డౌన్, సీమద్రోహి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో కడప, అనంతపురం, మదనపల్లె మార్గాల్లో వాహనాలు బారులుతీరి ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా అంగళ్ళకు చంద్రబాబునాయుడు విచ్చేయడంతో కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రసంగించాలంటూ పట్టుపట్టడంతో చంద్రబాబు మాట్లాడుతూ తాను ప్రాజెక్టుల సందర్శనకు వెలుతుంటే మార్గమధ్యంలో వైకాపా అల్లరిమూకలు అడ్డగించడం తగదన్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారని వాపోయారు. పోలీస్ యూనిఫామ్ తీసివేసి వైకాపా కండువాలు కప్పుకోవాలంటూ వారిపై విరుచుకుపడ్డారు. వైకాపా ప్రభుత్వ దౌర్జన్యాలకు చరమగీతం పాడుతామంటూ ఆవేశంగా వారిపై మాట్లాడారు. వైకాపా దౌర్జన్య, రాక్షస పాలనకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలమనేరు మాజీ ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, పులివర్తినాని, జి.శంకర్‌యాదవ్, దొమ్మలపాటి రమేష్, డిఆర్.తులసీప్రసాద్, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, గంటా నరహరి తదితరులు ఉన్నారు.

# భద్రత కల్పించండి

≫ రని ఆయన తన ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు. ఆ సమయంలో పోలీసులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగాను దాడులను ప్రోత్సహిస్తున్నారని కనకమేడల తన లేఖలో కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకుని వెళ్ళారు. చంద్రబాబు, లోకేష్‌ల పర్యటన సందర్భంగా భద్రత కల్పించడంలో ప్రభుత్వం, పోలీసు విఫలమైనట్లు ఆరోపించారు. ఈ అంశంపై స్పందించిన కేంద్ర హోంశాఖ చంద్రబాబు, లోకేష్‌లకు కల్పిస్తున్న భద్రతపై నివేదిక కోరింది. గత ఏడాది నవంబరు 4న చంద్రబాబు ర్యాలీలో రాళ్ళదాడిపై నివేదికను కోరింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:04/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 275184
2nd Prize Rs.7000/- 67018
3rd Prize Rs.3500/-
15613 26538 33776 38636 42051
52786 53161 79434 80311 82050
4th Prize Rs.200/-
0092 0258 1196 3772 5856 6167 6563
6693 7912 7987
5th Prize Rs.100/-
0629 1571 3949 4723 5672 6404 7096
7418 7800 9539
6th Prize Rs.50/-
0031 1840 3214 4098 5355 6758 8646
0062 1868 3412 4194 5515 6983 8910
0337 1951 3451 4198 5524 7058 8967
0342 2015 3463 4278 5549 7135 9020
0344 2026 3528 4295 5615 7213 9134
0466 2222 3538 4412 5690 7367 9156
0513 2301 3539 4436 6055 7399 9483
0565 2467 3598 4649 6071 7810 9497
0650 2501 3663 4771 6089 7860 9771
0821 2695 3683 4836 6158 8010 9808
0835 2752 3751 4908 6286 8068
0937 2897 3919 4946 6407 8407
0977 2902 3939 4952 6597 8428
1433 2942 3971 5106 6640 8595
1787 3037 4069 5266 6652 8602

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 154342
2nd Prize Rs.7000/- 29490
3rd Prize Rs.3500/-
00552 01166 02118 08504 32566
35000 41420 64814 67070 81341
4th Prize Rs.200/-
1011 1252 3171 7509 7647 8507 8571
8766 9273 9289
5th Prize Rs.100/-
0948 1204 1331 1568 2351 3960 6656
7901 8997 9290
6th Prize Rs.50/-
0133 1256 2518 4561 6369 7664 8963
0239 1330 2750 4673 6489 7779 8973
0281 1367 3363 4864 6637 7799 9012
0295 1522 3382 4968 6687 8047 9349
0355 1557 3394 4973 6855 8085 9355
0683 1577 3611 5062 6893 8204 9881
0771 1696 3681 5083 6956 8308 9931
0868 2002 3937 5404 7074 8347 9981
0882 2053 3958 5540 7100 8375 9989
0934 2184 3961 5602 7507 8540 9991
0942 2216 3977 5662 7557 8629
1005 2346 4038 5702 7621 8705
1158 2399 4168 5900 7637 8848
1201 2486 4316 6255 7652 8928
1222 2501 4517 6284 7663 8956

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:04/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 432697
2nd Prize Rs.7000/- 81597
3rd Prize Rs.3500/-
03733 07999 15257 18100 26571
43361 50700 58475 88130 91072
4th Prize Rs.200/-
0111 0117 0691 2698 3224 3672 6073
8225 8459 9930
5th Prize Rs.100/-
1891 3342 4168 4732 5590 5851 6455
7022 8045 8928
6th Prize Rs.50/-
0057 1207 2655 4123 5834 7814 9119
0135 1261 2691 4225 6154 8098 9218
0206 1423 2742 4303 6285 8140 9248
0505 1495 2981 4358 6385 8294 9259
0517 1642 3114 4420 6502 8328 9302
0574 1910 3120 4652 6557 8363 9308
0589 2091 3220 4921 6614 8441 9491
0622 2145 3401 5135 6628 8483 9566
0728 2282 3611 5308 6868 8510 9656
0901 2388 3625 5321 6877 8588 9935
0915 2453 3696 5324 6952 8751
0934 2455 3717 5471 7237 8981
1051 2462 3874 5715 7339 9014
1052 2478 3919 5780 7773 9024
1082 2538 4121 5833 7780 9064

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 145615
2nd Prize Rs.7000/- 04057
3rd Prize Rs.3500/-
03584 10323 10485 37517 46465
46601 49779 58435 89417 92460
4th Prize Rs.200/-
0706 0789 3414 3717 4067 5269 6027
6342 8428 9488
5th Prize Rs.100/-
2230 4250 5459 6266 6869 7907 7932
8474 8719 8817
6th Prize Rs.50/-
0050 1228 2352 3962 5802 7256 9083
0059 1344 2588 4017 5811 7553 9316
0071 1357 2658 4020 6120 7715 9318
0120 1389 2847 4255 6174 7724 9465
0143 1412 3083 4304 6442 7763 9481
0182 1542 3158 4536 6556 7992 9607
0202 1664 3168 4587 6673 8019 9674
0207 1753 3229 4595 6679 8210 9717
0449 1770 3292 4669 6770 8353 9854
0512 1817 3336 4976 6944 8562 9885
0623 1833 3409 5172 6957 8646
0749 1879 3549 5480 7020 8811
0881 2110 3570 5516 7031 8815
0899 2158 3826 5574 7141 8869
1114 2312 3829 5609 7231 8998

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:04/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 888587
2nd Prize Rs.7000/- 89074
3rd Prize Rs.3500/-
09007 13135 21384 24260 25246
43877 61892 76351 82991 96191
4th Prize Rs.200/-
2090 2252 4905 5398 5488 6641 8353
8400 8463 9707
5th Prize Rs.100/-
0187 0523 0536 1711 2963 3495 6265
8466 9087 9319
6th Prize Rs.50/-
0019 1503 2819 4439 6556 7980 9002
0122 1563 2865 4655 6611 8073 9080
0182 1709 2995 4661 6664 8293 9098
0238 1717 3044 4736 6806 8305 9328
0594 1758 3368 4774 6854 8324 9425
0740 1874 3399 4775 6860 8375 9443
0785 2019 3688 4999 6880 8421 9476
0913 2367 3734 5110 7209 8526 9614
1020 2384 3784 5606 7340 8564 9842
1044 2475 3881 5616 7424 8596 9944
1130 2500 3910 5690 7476 8709
1132 2503 4026 5716 7543 8786
1201 2647 4229 6111 7574 8846
1430 2656 4278 6175 7904 8975
1484 2691 4416 6376 7909 8982

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 929329
2nd Prize Rs.7000/- 35020
3rd Prize Rs.3500/-
19831 20116 20824 34887 36008
43774 65354 67478 92917 98892
4th Prize Rs.200/-
1001 2410 2986 3409 3559 3950 4478
6187 7746 9349
5th Prize Rs.100/-
3387 3986 4009 4194 4914 6579 7001
7262 8246 9129
6th Prize Rs.50/-
0102 1676 4060 5149 6651 8220 9464
0230 1974 4097 5259 6704 8561 9509
0325 2082 4175 5310 6768 8581 9630
0436 2243 4295 5477 6961 8668 9679
0440 2254 4342 5514 7045 8698 9741
0469 2313 4353 5524 7184 8729 9747
0583 2549 4361 5565 7266 8746 9777
0597 2903 4585 5633 7267 8901 9783
0657 3110 4771 5754 7495 8954 9886
0823 3143 4777 5794 7585 8998 9970
1046 3146 4792 5890 7706 9021
1245 3164 4978 6005 7733 9083
1292 3717 5048 6051 7964 9179
1316 3806 5053 6211 8080 9198
1509 3946 5085 6595 8147 9220

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:04/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 863208
2nd Prize Rs.7000/- 51664
3rd Prize Rs.3500/-
00936 17355 25922 28376 36469
43365 61701 84878 91127 93804
4th Prize Rs.200/-
0075 0092 3326 3890 4316 4361 6012
7021 8237 8713
5th Prize Rs.100/-
0190 1145 1886 2640 5815 5903 7309
7656 7800 8251
6th Prize Rs.50/-
0168 1707 3227 4406 5430 7188 8862
0173 1752 3232 4612 5433 7206 9089
0213 1754 3467 4651 5522 7268 9132
0244 1923 3524 4765 5542 7276 9472
0252 2396 3550 5037 5666 7290 9520
0254 2428 3640 5050 5687 7315 9643
0274 2506 3667 5086 5839 7475 9698
0911 2865 3680 5091 6031 7609 9714
1192 2978 3806 5092 6037 7775 9839
1232 3046 3828 5143 6118 7938 9937
1397 3099 3906 5159 6450 8244
1446 3164 3955 5204 6480 8294
1623 3197 4090 5219 6705 8594
1652 3206 4146 5298 6721 8620
1698 3213 4161 5351 6862 8685

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 831879
2nd Prize Rs.7000/- 39919
3rd Prize Rs.3500/-
23070 39202 50914 62585 62638
73535 74528 74982 78190 97553
4th Prize Rs.200/-
0664 1498 2530 2571 5086 5971 6352
8403 8461 8955
5th Prize Rs.100/-
1250 3466 4439 4898 4909 5901 6322
6935 7697 8279
6th Prize Rs.50/-
0075 1769 3534 5437 6384 7558 8887
0140 2199 3536 5450 6582 7877 9108
0258 2237 3837 5578 6607 8220 9122
0326 2331 3849 5579 6709 8322 9430
0344 2606 3855 5598 6876 8372 9599
0368 2610 4074 5618 6893 8384 9657
0374 2767 4186 5688 7024 8432 9810
0392 2792 4219 5806 7140 8469 9822
0513 2821 4424 5813 7238 8506 9949
0639 2874 4481 5831 7382 8508 9973
0737 2947 4626 5904 7426 8564
1362 3048 4864 6137 7429 8592
1432 3163 4902 6154 7455 8595
1449 3260 5205 6276 7498 8625
1620 3509 5224 6321 7516 8680

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:04/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 227420
2nd Prize Rs.7000/- 45983
3rd Prize Rs.3500/-
16880 29804 39999 48503 50593
61120 61513 71263 75804 81303
4th Prize Rs.200/-
0314 1620 3632 3878 4834 5848 8017
8188 8405 8806
5th Prize Rs.100/-
1676 1773 3183 3963 7221 8301 9585
9704 9903 9939
6th Prize Rs.50/-
0029 1456 3252 4586 5937 7528 9103
0047 1598 3310 4605 5944 7628 9188
0118 1640 3428 4614 5948 7675 9190
0126 1663 3461 4619 5977 7729 9274
0168 1751 3608 4704 6199 7783 9346
0444 1898 3612 4926 6301 7821 9433
0473 1912 3667 4957 6720 8250 9485
0535 1988 3714 4972 6854 8363 9617
0537 1989 3948 4973 6875 8545 9733
0589 2044 3987 4977 6912 8563 9926
0645 2162 4161 5192 6919 8664
0695 2517 4362 5219 7137 8886
0828 2631 4393 5327 7183 8903
0953 2791 4463 5643 7415 8936
1273 2902 4493 5723 7455 9066

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 635210
2nd Prize Rs.7000/- 78522
3rd Prize Rs.3500/-
17255 27256 29950 32049 33971
35377 52514 58144 73080 82814
4th Prize Rs.200/-
1208 2766 3813 6313 6327 6541 7167
7707 8889 9641
5th Prize Rs.100/-
0332 1964 2804 2897 4557 4582 4830
5532 5991 6073
6th Prize Rs.50/-
0068 1039 2597 3926 5569 7396 9269
0139 1140 2790 4059 5610 7432 9282
0218 1144 2841 4097 5832 7584 9355
0285 1267 2878 4136 5999 7855 9572
0290 1277 2946 4191 6113 7885 9576
0392 1347 3160 4250 6216 7924 9638
0467 1348 3163 4445 6343 7938 9652
0477 1762 3308 4588 6389 8325 9720
0499 1788 3330 4911 6549 8360 9810
0521 1837 3334 4928 6762 8495 9887
0645 2033 3356 4936 6835 8700
0681 2128 3424 4940 6898 8702
0722 2252 3554 5197 6996 8760
0865 2416 3612 5220 7094 8851
0974 2425 3837 5311 7300 9167

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:04/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 454112
2nd Prize Rs.7000/- 98202
3rd Prize Rs.3500/-
19816 21727 32474 43549 54640
65204 76363 87120 87323 98849
4th Prize Rs.200/-
1986 2050 2105 2698 5168 6159 6502
7833 8655 8758
5th Prize Rs.100/-
0040 2676 3178 5786 6416 6473 6570
8666 9210 9775
6th Prize Rs.50/-
0443 1669 3419 4795 6574 7717 9101
0458 1699 3532 5028 6639 7721 9221
0476 1861 3590 5118 6712 7759 9280
0579 1874 3685 5142 6713 7818 9524
0626 2079 3713 5286 6775 8033 9526
0874 2090 3796 5310 6784 8056 9615
0941 2327 4035 5373 6791 8150 9710
1079 2511 4042 5517 6909 8219 9736
1140 2614 4093 5587 6995 8494 9911
1198 2622 4144 5882 7036 8574 9971
1201 3149 4337 6122 7124 8704
1366 3192 4381 6150 7142 8785
1410 3228 4387 6271 7245 8835
1493 3275 4577 6331 7334 8930
1513 3295 4653 6342 7671 8966

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 153837
2nd Prize Rs.7000/- 86441
3rd Prize Rs.3500/-
18708 29683 31194 31930 42608
53340 64445 75407 75567 97623
4th Prize Rs.200/-
0842 1759 1771 2622 2779 3041 4628
7611 8609 9379
5th Prize Rs.100/-
0633 1975 2850 4228 4610 8207 8989
9372 9754 9966
6th Prize Rs.50/-
0282 1258 3403 4304 5893 7936 8860
0313 1301 3405 4447 5926 7949 8906
0328 1377 3441 4454 6239 7958 8971
0354 1474 3485 4457 6261 7966 9022
0357 1505 3687 4504 6340 7990 9319
0502 1528 3846 4745 6474 8032 9336
0564 1574 3926 5123 6616 8147 9510
0686 1722 3963 5154 6719 8260 9565
0761 1858 3969 5208 6847 8406 9701
0853 1860 4004 5265 6876 8447 9726
0967 1981 4041 5307 7066 8604
0995 2018 4091 5364 7142 8632
1065 2118 4134 5365 7339 8719
1207 3143 4179 5594 7477 8796
1226 3192 4181 5813 7742 8823

# నేటి సాయంత్రం అంతరిక్షంలో అద్భుతం
## జాబిలి కక్ష్యలోకి ప్రవేశించనున్న మన చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 4 ప్రభాతవార్త:** జాబిలిపై పరిశోధనలకు ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 శనివారం రాత్రి 7 గంటలకు అద్భుతాన్ని సృష్టించనుంది. జాబిలి కక్ష్యలో మన చంద్రయాన్-3 ప్రవేశించనుంది. ఇప్పటికే భూమి నుంచి చంద్రుని వైపు మూడింట రెండు వంతుల ప్రయాణం పూర్తి చేసుకున్న చంద్రయాన్ చంద్రకక్ష్యలో ప్రవేశించి ఐదుసార్లు చంద్రుని చుట్టనుంది. అనంతరం ఈ నెల 23న జాబిల్లిపై చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు సాఫ్ట్ ల్యాండింగ్ అవుతాయి. చంద్రుని దక్షిణ ధ్రువంపై మన పరికరాలు క్షేమంగా దిగితే ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించినట్లవుతుంది. బెంగళూరు సమీపంలోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి చంద్రయాన్‌ని క్రమేణా నడిపిస్తున్నారు. ఇప్పటికి ట్రాన్స్‌టూనార్ కక్ష్యలోకి విజయవంతంగా చంద్రయాన్-3 ప్రవేశించింది. జూలై 14న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఆగస్టు 1న ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చేరింది. ఇప్పుడు లూనార్ ఆర్బిట్ ఇంజక్షన్ (ఎల్‌ఓఐ) ఆగస్టు 5న రాత్రి 7గంటలకు జరుగుతుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఆ సమయం కోసం ప్రపంచ శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.55,93,11,528 కోట్లు చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

# విప్లవాత్మక సంస్కరణలు

≫ టంటే ఎప్పుడైతే రైతులకు దగ్గరగా బ్యాంకింగ్ వ్యవస్థ అడుగులు వేసిందో అప్పుడూ రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఒక్క మార్పుతో వ్యవసాయంలో రైతులు నిలబడగలిగే పరిస్థితి వచ్చింది. ఒక చారిత్రాక అవసరమైన సందర్భంలో ఆప్కాబ్ బ్యాంకు వచ్చిందన్నారు. రైతన్నలను చేయిపట్టుకుని నడిపించింది. ఇటువంటి ఈ బ్యాంకు ఎన్నో ఒడిదుడుకులను కుడా చూసిందన్నారు. రాష్ట్ర సహకార వ్యవస్థ రైతులకు అనేక విధాలుగా ఆదుకుంటుందన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్(ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర భంగా ఆయనకు వ్యవసాయ.సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి. మం త్రి జోగి రమేష్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, ఎంఎల్‌ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్, కొక్కిలగడ రక్షణనిధి, డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్, విజయవాడ నగర్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్, పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారు ఘన స్వాగతం పలికారు. వజ్రోత స్వవ వేడుకలకు ప్రతీకంగా 60 గులాబీల పుష్ప గుచ్ఛంతో సీఎం జగన్‌కు మంత్రి కాకాణి ఆహ్వానించారు, జ్యోతి ప్రజ్వలనతో వజ్రోత్సవాలను సీఎం జగప్ ప్రారంభించారు. ఆప్కాభ్ నూతన లోగో, పోస్టల్ స్టాంపును సీఎం జగన్ ఆవిష్కరించారు. ఆప్కాబ్ కొత్త బ్రాండ్ సంకల్ప్ ప్రాజెక్ట్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. సీసీబీలు, పీఏసీఎస్‌కు డివిడెంట్ టు షేర్ హోల్డరులకు, డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.55,93,11,528 కోట్లును సీఎం జగన్ సభా పూర్వకంగా విడుదల చేసారు. ఇందుకు సంబంధించి భారీ నకలు చెక్కును సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆవిష్కరించారు. ఓవర్ ఆల్ పెర్మార్మెన్స్‌లో కృష్ణా జిల్లా డీసీసీబీ, ఉత్తమ డీసీసీబీలకు సీఎం జగన్ అవార్డులను అందించారు. నెల్లూరు డీసీసీబీ, కర్నూలు డీసీసీబీలకు అవార్డులు లభించాయి. ఆ బ్యాంకు అధికారులు, పాలకవర్గాల బాధ్యులకు సీఎం జగన్ అవార్డులను అందించారు. 13 జిల్లా సహకార బ్యాంకులు(డీసీసీబీ)లకు డివిడెండక్ల పంపిణీతో పాటు బ్యాంకు విజన్ డాక్కుమెంట్‌ను సీఎం జగన్ ఆవిష్కరించారు. 1963లో ప్రారంభమైన ఆప్కాబ్, చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి పనిచేస్తోంది. ఆప్కాబ్ పరిధిలో 13(ఉమ్మడి) జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, 1995 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వజ్రోత్సవ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ ఆప్కాబ్ పరిధిలోని సహకార బ్యాంకుల టర్నోవర్ తమ ప్రభుత్వ హయంలో రూ.36,732 కోట్లు టర్నోవర్ సాధించిందన్నారు. 2019 నాటికి ఆప్కాబ్ టర్నోవర్ కేవలం రూ.13,322 కోట్లు టర్నోవర్‌కు పరిమితమైందన్నారు. తమ ప్రభుత్వ హయంలో గత నాలుగేళ్ళ కాలంలో రూ.251కోట్లు లాభాల్లోకి ఆప్కాబ్ వెళ్ళిందన్నారు. ఈ నాలుగేళ్ళలో రెండు సార్లు జాతీయ అవార్డులను ఆప్కాబ్ సాధించిందన్నారు. రాష్ట్ర సహకార రంగ చరిత్రలో ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత, ప్రాధాన్యత ఉందన్నారు. 60ఏళ్ళ ఆప్కాబ్ చరిత్రలో బ్యాంకింగ్ వ్యవస్థ రైతులకు దగ్గర అడుగులు వేయటంతో కీలకమార్పులు చోటు చేసుకున్నాయన్నారు. సహకార బ్యాంకులు కుడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆప్కాబ్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆప్కాబ్ గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదురుకున్న పరిస్దితులున్నాయన్నాయన్నారు. అప్పట్లో ఇటువంట పరిస్దితి ఉన్నప్పుడు నాన్నగారు, ప్రియతమ నేత వైఎస్‌రాజశేఖరరెడ్డిగారు కొన్ని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఆప్కాబ్‌ను నిలబెట్టడంలో క్రియాశీలక పాత్రపోషించారు. అప్పట్లో వైద్యనాధన్ సిఫార్సులను తాను ఆమోదించి, సహకార పరపతి వ్యవస్థ అంటే కోపరేటివ్ క్రెడిట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం కోసం రూ.1850కోట్లు ఇచ్చిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఇదొక్కటే కాకుండా రైతులకు మరింత మంచి జరగాలని 9 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీ)కు అప్పట్లో రూ.217కోట్లు షేర్ కెపిటల్ ఇన్‌ఫ్యూజ్ చేసి సహకార రంగాన్ని ఆదుకున్నారు. రైతులకు పావలా వడ్డీ రుణాలను అందించిన ఘనత కుడా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో జరిగిందన్నారు. 2008 ఖరీఫ్ నుంచి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత రాజశేఖరరెడ్డే అన్నారు.

# ఎసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం
## ఎసైన్డ్ భూములన్నీ పొంది 20 యేళ్లు దాటితే అమ్ముకునే అవకాశం

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఎసైన్డ్‌డ్ భూముల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం నుంచి ఎసైన్డ్ భూములన్ని పొంది 20 ఏళ్ళు దాటితే, వాటిని అమ్ముకేనే అవకాశాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత వ్యం ఆర్డినెన్స్ జారీ చేసింది. తాజా మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాన్ని ఆమోదించారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఇప్పుడు ఆర్డినెన్స్‌ను విడుదల చేసింది. పాత చట్టాన్ని సవరిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేరుతో ఈ ఆర్డినెన్స్ విడుదల చేసారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా ప్రభుత్వాలు నిరుపేదలకు వేల ఎకరాల భూముల్ని కేటాయించాయి. వాటిని పొందిన వారుగాని, వారి వారసులుగాని ఆ భూములను అనుభవించడానికి మాత్రమే హక్కు ఉండేది. అమ్ముకోవడానికి యాజమాన్య హక్కులు లేవు. ప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు, ఎసైన్డ్ భూములను పొంది 20 ఏళ్ళు దాటితే వారికి ఆ భూములపై పూర్తి హక్కులు లభిస్తాయి. అమ్ముకునేందుకు అవకాశం ఉంటుంది. ఒక వేళ ఎసైన్ చేసిన భూమి పక్కన వ్యవసాయేతర :భూములు ఉండి, వాటి ధరలు ఎక్కువగా ఉంటే, మార్కెట్ విలువకు అనుగుణంగా ఆ వ్యత్యాసాన్ని కొనుగోలుదారు చెల్లించాలని ప్రభుత్వ ఆర్డినెన్స్‌లో స్పష ్టం చేసింది. ఇంటి స్థలాల పంపిణీ జరిగిన 10ఏళ్ళ తరువాత వాటిని అమ్ముకునేందుకు వీలు కల్పిస్తూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని కుడా ఈ ఆర్డినెన్స్ పొందుపరిచింది. ఆ క్రమంలో ఆంధ్రప్రదేశ్ భూ బదలాయింపు చట్టం 1997 చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తెచ్చింది.

# రాహుల్‌కు 'సుప్రీం'లో ఊరట

≫ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇప్పటికే ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేశారు. ఈక్రమంలోనే జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కేసు విచారణ చేపట్టింది. రాహుల్ తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, పరువు నష్టం దావా వేసిన గుజరాత్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ అసలు ఇంటిపేరు 'మోడీ' కాదని ఆయన ఆ ఇంటిపేరును తర్వాత పెట్టుకున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రాహుల్‌గాంధీ నేరస్థుడు కాదని, బిజెపి కార్యకర్తలు గతంలోనూ ఆయనపై అనేక కేసులు వేసిన ప్పటికీ, ఏ కేసు లోనూ శిక్షపడలేదని సింఘ్వీ వాదించారు. పార్లమెంటుకు హాజరయ్యేందుకు, ఎన్నికల్లో పోటీ చేసేందుకుగానూ రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యేందుకు ఇదే చివరి అవకాశమని తెలిపారు. ఇదిలా ఉండగా, కర్ణాటకలో జరిగిన ఓ ఎన్నికల సభలో మోడీ ఇంటిపేరుపై రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. దీనిపై పూర్ణేశ్ మోడీ పరువు నష్టం దావా వేశారు. దీంతో సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధించింది. ఫలితంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. ఈ క్రమంలోనే శిక్షపై స్టే విధించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టేయగా, దీన్ని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆయనకు పడిన రెండేళ్ల శిక్షపై తాజాగా స్టే విధించింది. కాగా అభిషేక్ సింఘ్వీ తన వాదనను వినిపిస్తూ పూర్ణేష్‌మోడీ అసలుపేరు మోడీకాదని, ఆయన మోధ్ వానికా సమాజ్‌కు చెందిన వ్యక్తి అని సింఘ్వీ వాదించారు. రాహుల్ తన ప్రసంగంలో ఏ ఒక్క రిపేరు ను కూడా స్పష్టంగా ఉదహరించలేదని వాదించారు. 13కోట్లమందిప్రజలు ఉన్నారని, ఈ సమాజానికి చెందిన వారికి లేని ఇబ్బంది కేవలం బిజెపి నాయకులు కార్యకర్తలకే వచ్చిందని ఇది ఆశ్చర్యకరమని సింఘ్వీ వాదిం చారు. 13కేసులు వేసారని ఏ ఒక్కకేసులో కూడా శిక్షలు పడలేదని, వీటన్నింటినీ నేరపూరిత రాజకీయాల కిందకు వస్తాయని నేరపూరిత సంఘటనలని ఎలా పరిగణిస్తామని అన్నారు. బిజెపి కార్యకర్తలే కేసులు నమోదుచేసారని సింఘ్వీ స్పందించారు. ఒక సొసైటీకి వ్యతిరేకంగా కానీ, రేప్, హత్య, కిడ్నాప్ కూడా కిందకు రాదని, వీటిలోకూడా రెండేళ్ల గడరిష్ట శిక్ష ఉంటుందని, ఇపుడు ఈకేసులో రెండేళ్ల జైలు శిక్ష సరయిన నిర్ణయం కాదని వాదించారు. దీనిపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. నిజం ఎప్పటికైనా గెలుస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాలు వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే అనర్హతవేటు ఇపుడు ఉండదని, సోమవారం నుంచి రాహుల్‌గాంధీ లోక్‌సభకు వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. శిక్షపడిన మరుసటిరోజే రాహుల్‌గాంధీపై అనర్హతవేటు వేసిహటాత్తుగా ఆయనకు అధికారిక నివాసంగా కేటాయించిన బంగ్లాను కూడా ఖాళీచేయించారు. దీనిపై ప్రజల్లోకూడా రాహుల్‌పట్ల అంతులేని సానుభూతి వ్యక్తంఅయింది. న్యాయమూర్తులు తమ తీర్పులో ఒక్కరోజు తక్కువ ఉన్నా రాహుల్‌పై అనర్హత వేటు వర్తించదని స్పష్టం చేసారు.

## వారం - వర్జ్యం

5-8-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
చవితి మ.02-52; పూర్వాభాద్ర ఉ.10-24
వర్జ్యం 07-26 ల 08-56
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. కళాకారులకు పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృషభం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** మనోధైర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఉద్యోగం లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**తుల:** దేశాంతర ప్రయాణం చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** వృథా ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

5-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:17 AM Page 1

5-08Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:18 AM Page 1



# టిటిడి వెబ్‌సైట్‌లో గదుల రిఫండ్ ట్రాకర్!

## నిబంధనల ప్రకారం భక్తులు గదులు ఖాళీ చేయాలి, 27నుండి శ్రీవారి పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమలకు వస్తున్న భక్తులు అద్దె గదులను పొందిన సమయంలో చెల్లిస్తున్న డిపాజిట్ రీఫండ్‌కు సంబంధించి టిటిడి వెబ్‌సైట్‌లో ట్రాకర్‌ను పొందుపరుస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. దీనివల్ల తపాలశాఖలో స్పీడ్ పోస్టు చేసినపుడు ఏ విధంగా కవర్‌ను ట్రాక్ చేస్తారో అదే తరహాలో డిపాజిట్ రీఫండ్ నగదు సమాచారాన్ని తెలుసుకోవచ్చున్నారు. కొందరు భక్తులు తిరుమలకు వచ్చి గదిని పొందే సమయంలో ఇస్తున్న సమాచారంతో గదిని ఖాళీ చేసిన సమయంలో నిబంధనలు పాటించడం లేదని, దీనివల్ల వెరిఫికేషన్ కోడ్ నమోదు చేయక పోవడం, ఫోటో సరిపోలకపోడం వంటి ఇబ్బందులతో రీఫండ్ జనరేట్ కావడం లేదన్నారు. భక్తులు ఇస్తున్న బ్యాంక్ అకౌంట్‌కు గదిని ఖాళీ చేసిన తరువాత అదే బ్యాంకు అకౌంట్‌కు రీఫండ్ జమఅవుతుందన్నారు. అయితే కొందరు మరో అకౌంట్‌ను పరిశీలించుకుని రీఫండ్ రావడం లేదని ఫిర్యాదు చేస్తున్నారన్నారు. ఇలాంటివి తలెత్తకుండా త్వరలోనే టిటిడి వెబ్‌సైట్‌లో గదుల రీఫండ్ ట్రాకర్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఇఒ ధర్మారెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం అనంతరం టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం,



సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒషణ్ముఖకుమార్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ధర్మారెడ్డి పలు అంశాలపై మీడియాప్రతినిధులతో మాట్లాడారు. దేశవిదేశాల నుండి ఏడుకొండలస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చిన భక్తులు గదిని పొందిన తరువాత ఖాళీ చేసిన సమయంలో రీఫండ్‌కు సంబంధించిన సమాచారం 3రోజుల నుండి 5రోజుల్లోపు వెళ్ళిపోతున్నా భక్తులు గమనించడంలేదన్నారు. ఇంకొందరు టిటిడి వద్ద నమోదు చేసిన తమ బ్యాంకు అకౌంట్‌గాక మరో అకౌంట్‌ను పరిశీలించి రీఫండ్ రావడం లేదని ఫిర్యాదు చేస్తున్నారన్నారు. ఇలాంటివాటిని పరిష్కరించడానికి టిటిడికి సంబంధించిన సమాచారాన్ని ఎస్ఎంఎస్ ద్వారా పంపుతున్నామని, త్వరలో రీఫండ్‌ను ట్రాక్ చేసేందుకు టిటిడి వెబ్ సైట్‌లో ట్రాకర్‌ను పొం దుపరుస్తున్నామని తెలిపారు. యుపిఐ విధానంలో చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు వారు గదులు ఖాళీచేసిన వెంటనే కాషన్ డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోందని చెప్పారు. క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు 3రోజుల నుంచి 5రోజుల పనిదినాలలోపు వారి అకౌంట్‌లకు కాషన్ డినాజిట్ మొత్తం జమఅడుతోందన్నారు. భక్తులు తమ అకౌంట్‌ను సరిచూసుకోకుండానే ఫిర్యాదు చేస్తుండటం బాదాకరమన్నారు. ఇక సిఆర్ఒలో లక్కీడిప్ ద్వారా ఆర్జితసేవా టిక్కెట్లు పొందిన భక్తులకు గతనెల 19నుంచి ప్రయోగాత్మకంగా ఎస్ఎంఎస్ ద్వారా పేలింక్ పంపు తున్నామన్నారు. భక్తులు నేరుగా రావలసిన అవసరం లేకుండా నెట్‌బ్యాంకింగ్ ,యుపిఐ విధానంలో చెల్లింపులు చేసి దర్శన టిక్కెట్ తీసుకోవచ్చున్నారు.

**12న శుద్ధితిరుమల,సుందరతిరుమల:** తిరుమలకు ఉన్న రెండు ఘాట్‌రోడ్లతోబాటు కాలినడక మార్గాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చేపడుతున్న 'శుద్ధితిరుమల, సుందరతిరుమల"కార్యక్రమం ఈనెల 12న టిటిడి విద్యాశాఖ నిర్వహిస్తుందన్నారు. టిటిడి కళాశాలలకు చెందిన ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మొదటివిడతగా మే 13న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా టిటిడి అన్ని విభాగాలు, తిరుపతి జిల్లా యంత్రాంగం చేపట్టిన విషయం విదితమే. ఈనెల 25న వరలక్ష్మీవ్రతం పురస్కరించుకుని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వ్రతం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ఆగస్టు 27వతేదీ నుంచి 29వరకు మూడురోజులు ఆలయంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఆలయంలో పవిత్రతకు ఎలాంటి లోపం రాకుండా చూసేందుకు ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. జులైనెలలో 23.23లక్షలమంది భక్తులకు వెంకన్న దర్శనం కల్పించగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 129.08కోట్లు చేకూరింది. 1.10కోట్ల లడ్డూలు భక్తులకు విక్రయించారు. 9.74లక్షలమంది భక్తులు తల నీలాలు సమర్పించారు.



సీఎం జగన్‌కు సమస్యలు వివరిస్తున్న నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్, ఎంఎల్‌సీ అరుణ్

## మున్నేరు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల రక్షణకు పకడ్బందీ చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణ ఉపనది మున్నేరు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల రక్షణకు పకడ్బంది చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. కృష్ణకు ఉపనదుల్లో మున్నేరుకు వరద వస్తే పలు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. వరద ఉధృతి పెరిగితే నీరు 65వ జాతీయ రహదారిపై ప్రవహించి, హైదారాబాద్- విజయవాడ రాకపోకలు ముంపుకు గురవుతున్నాయి. ఇటీవల నందిగామ వద్ద ఈ పరిస్థితి ఏర్పడింది. 2003లో అప్పటికి 9వ జాతీయ రహదారిగా ఈ రోడ్డును విస్తరించినప్పటికి ముంపు అంశం విషయంలో తగిన చర్యలు తీసుకోలేదు. ఈ సమస్యకు డిజెనింగ్ వంటి సమస్యలను జాతీయ రహదారుల అధీకృత సంస్థకు ప్రముఖ ఇంజినీర్లు, నాటి ఉన్నత స్థాయి పోలీసులు సూచించారు. అయితవరం నందిగామకు ఎగువ నుంచి కంచల ఎగువకు కరకట్ట, కీసర వద్ద ఆనకట్ట నిర్మించాలని ఎప్పటి నుంచో ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ క్రమంలో నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్‌లు సమస్యను విజయవాడలో సీఎం జగన్‌ను కలుసుకున్న సందర్భంలో తీసుకుని వెళ్ళారు. మున్నేరు వరదల వలన ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం జగన్ తెలిపారు. వారిద్దరు కోరినట్లు నందిగామలో 100పడకల శాశ్వత భవనాల నిర్మాణానికి, ఇతర ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తామని సీఎం జగన్ వాగ్దానం చేసారు.

# గత ప్రభుత్వం కంటే తక్కువ అప్పులు చేశాం

## రూ.200 కోట్లతో సబ్‌ట్రెజరీ భవనాల నిర్మాణం: రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**విజయనగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్రప్రయోజ నాల సాధనకు, రాష్ట్రంలో జరిగే మంచి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు, మీడియా సహకరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో సాధించలేని ఎన్నో విభజన హామీలను కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నేతృత్వంలో సాధించామని, దీనిని కూడా ప్రతిపక్షాలు సహించలేక పోతున్నాయన్నారు. రెండేళ్లపాటు కోవిడ్ కష్టాలు వచ్చినపపటికీ గత ప్రభుత్వ హయాంలో కంటే తక్కువగానే అప్పులు చేశామన్నారు. తీసుకున్న అప్పుల శాతం కూడా గత ప్రభుత్వం కంటే తక్కువగా ఉందన్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలపై ప్రతిపక్షాలు, ఒక వర్గం మీడియా అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను



తప్పుదోవ పట్టించేప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం ప్రతి రాష్ట్ర అప్పులు చేస్తుంటాయని అది సహజమన్నారు. అయితే ప్రభుత్వం తీసుకుంటున్న రుణా లను మీడియాలో పదేపదే ప్రచారం ద్వారా రాష్ట్ర ప్రభు త్వం ప్రతిరోజు రుణాలు తీసుకుంటుందనే భావన కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా లోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల కంటే విభిన్నంగా ఆధునిక వసతులతో ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా ఈ భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవనానికి డిజైన్లు రూపొందించి ఉత్తమంగా తీర్చిదిద్దిన ఇంజనీర్లను అభినందించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో కీలకమైన ఆర్థికశాఖను మంత్రి బుగ్గన రాజేందర్‌నాద్ అత్యంత సమ ర్థవంతంగా గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్నారన్నారు. నగ రం పచ్చదనంతో ఉందని మంత్రి ప్రశంసించడం పట్ల సం తోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్‌సింగ్ రావత్, ఖజానా శాఖ సంచాలకులు ఎస్.మోహనరావు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, కంబాల జోగులు, జిల్లా ఖజానా అధి కారి కె.ఎ.ఎన్.కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి పి. బాలాజీ, జిల్లా ఆడిట్ అధికారి అరుణ కుమారి, పేఅండ్ అకౌంట్స్ అధికారి ఎం.రామసుబ్బయ్య తదితరులు పాల్గొ న్నారు.

# కరెంట్ బుకింగ్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు ఇవ్వండి!



**మొదటిసారి లక్కీడిప్‌లో టిక్కెట్లు దొరకడంలేదు**

**తిరుప్పావడసేవ ఆన్‌లైన్‌లో విడుదల చేయండి**

**'డయల్ యువర్ ఇఒ'కు భక్తుల విజ్ఞప్తి**

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించేందుకు ప్రతి నెలా విడుదల చేస్తున్న లక్కీడిప్ ఆర్జితసేవా టిక్కెట్లు మొదటివిడతలోనే బుక్అవుతున్నాయని, మళ్ళీ రెం డవసారి విడుదల చేస్తే బావుంటుందని గుంటూరుకు చెందిన ప్రతాప్‌రెడ్డి, కొత్తగూడెం నుంచి చిన్న, హైదరా బాద్‌కు చెందిన వెంకటస్వామి, విజయవాడనుండి పాండు కోరారు. అంతేగాక ఆన్‌లైన్‌లోగాక కరెంట్ బుకింగ్‌లో దర్శన టిక్కెట్లు ఇవ్వండని కోరారు. వీరి ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమా ధాన మిస్తూ ఆన్‌లైన్‌లో మొదటిసారి సేవా టిక్కెట్లు అయి పోతున్నాయి. సేవా టిక్కెట్లు అడ్వాన్స్ బు కింగ్, లక్కీ డిప్ విధానం, తిరుమలలో సిఆర్ఒ వద్ద ఒకరోజు ముందుగానే పేర్లను నమోదు చేసుకుంటే లక్కీడిప్ ద్వారా సేవా టిక్కెట్లు కేటాయించ బడుతుం దన్నారు. ఇక ప్రతిరోజూ ప్రత్యేక ప్రవేశ దర్శనం(300 రూపా యలు)టిక్కెట్లు 15వేలు, టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు 15వేలు, దివ్యదర్శన టోకెన్లు 15వేలు తిరుపతిలో కేటాయిస్తున్నాము. ఇక తిరుమలకు వస్తే వైకుంఠమ్ 2క్యాంప్లెక్స్ నుంచి ఉచిత సర్వ దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. రాజమండ్రినుంచి సత్య, ఖమ్మం నుండి రమణ మాట్లాడుతూ తిరుప్పావడ సేవను ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే విధానం చెప్పండని అడిగారు. దీనిపై ఇఒ సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో తిరుప్పావడ సేవ లేదని, అడ్వాన్స్‌బుకింగ్ ద్వారా మాత్రమే పొందాల్సి ఉంటుంది. అన్నీ బుక్ అయ్యాయని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్ర మం జరిగింది. దేశం నలుమూలల నుంచి 35మంది భక్తులు తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులు రూపంలో తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తుల ప్రశ్నలకు ఇఒ ధర్మా రెడ్డి ప్రశాంతంగా, సాఫీగా సమాధాన మిచ్చారు. విశాఖ పట్నం నుంచి రమణ, హైదరాబాద్‌నుండి దివాకర్ మాట్లాడుతూ వయోవృద్ధులు మోకాళ్ళనొప్పులు, కీళ్ళు ఆపరేషన్ చేసుకున్న వారిని ప్రత్యేకంగా దర్శనం కల్పిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇఒ స్పందిస్తూ పరిశీలిస్తామన్నారు. హైదరాబాద్‌నుంచి శంకర్‌గౌడ్ మా ట్లాడుతూ 300రూపాయలు ప్రత్యేక దర్శనాలు మూడు నెలల ముందు విడుదలచేయడం వల్ల దాదాపు 10శాతం మంది రావడంలేదన్నారు. వారికి క్యాన్సిల్ చేసుకునే అవ కాశం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పం దిస్తూ టిక్కెట్లు పొందిన భక్తులు రాలేకపోతే క్యాన్సిల్ చేసుకోవడంలేదన్నారు. ఇక జనవరిలో 2024 లో వైకుంఠ ఏకాదశికి డిసెంబర్‌లో శ్రీవాణి, 300 రూపాయలు టిక్కె ట్లు విడుదల చేస్తామన్నారు. కర్నూలునుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీవారి ఆర్జితసేవలు, దర్శనం టిక్కెట్లు గతంలో టిటిడి కల్యాణమండపంలో ఇచ్చేవారని, తిరిగి ప్రారంభించాలని కోరారు. గ్రామాల్లో కూడా ఇంటర్‌నెట్ సదుపాయం రావడంతో ఆన్‌లైన్‌లో విడుదల చేస్తు న్నామని, భక్తులు తిరుపతికి వస్తేనేగారు ఆఫ్‌లైన్‌లో దర్శనం టిక్కెట్లు పొందవచ్చని తెలిపారు. ఖమ్మంనుండి రమణ మాట్లాడుతూ కల్యాణోత్సవం సేవ చేసుకున్న భక్తులకు పెద్దలడ్డూ,వడ ప్రసాదం ఇచ్చేవారని, దాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ టిటిడి బోర్డు అన్ని రకాల భక్తులకు ఒకలడ్డూ ఉచితంగా అందిస్తోందని, అదనపు లడ్డూలు, కల్యాణం లడ్డు, వడ ప్రసాదాలను కొనుగోలు చేసుకోవాలని చెప్పారు. నల్గొండ నుంచి జగిదష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు బ్రేక్ దర్శనం ఇవ్వడంలే దని తెలిపారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానమిస్తూ ఆయా రోజుల్లో భక్తులరద్దీని బట్టి అవకాశం ఉండదని, సిఫార్సు లేఖల ద్వారా విఐపి బ్రేక్ దర్శనాల సంఖ్యను తగ్గించడం జరుగుతుం దన్నారు. తెలంగాణ నుంచి స్వప్న మాట్లా డుతూ అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వండని కోరారు. దీనిపై ఇఒ స్పందిస్తూ క్యూలైన్లలో గంటల తరబడి నిలబడలేమని భక్తుల కోరిక మేరకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇనాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకు మార్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27నుండి వెంకన్న పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు,అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరిగినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు పవిత్రోత్సవాలు నిర్వహించడం పరిపాటి. ఈనెల 27వతేదీ నుంచి 29వతేదీ వరకు మూడురోజులుపాటు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ పవిత్రోత్సవాల్లో మలయప్పస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా విశేష స్నపనతిరుమంజనం, పవిత్ర సమర్పణ చేపడతారు. ఇందుకు 26వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.



## ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు విరాళం

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే ట్రస్టులలో ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు దాత 10లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని ఒడిశాకు చెందిన శివం కాండేన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందించిన 10లక్షలు రూపాయలు డిడిని సంస్థ ప్రతినిధి వై.రాఘవేంద్ర అందజేశారు. ఇప్పటికే ఈ సంస్థ పలు ట్రస్టులకు భారీగా విరాళాలిచ్చింది.

# తప్పుడు ఆరోపణలు చేసిన ఎవ్వరినీ వదిలిపెట్టను



**అవాస్తవం ప్రచారం చేసే వైఎస్సార్సీ నేతలు, సంస్థలపై 8 కేసులు దాఖలు చేశా**

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై తప్పు డు ఆరోపణలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టనని తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. స్కిల్ డెవలప్మెంట్‌కు నిధులు మంజూరు చేయించి స్కాంక్‌కు పాల్పడ్డారని తనపై నిధార ఆరోపణలు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్‌రెడ్డిపై, స్కిల్ స్కాంపై ఇడి కొరడా అంటూ అభూతకల్పనలతో కథనం రాసి తనపరువు ప్రతిష్టలకుభంగం కల్గించారంటూ "సాక్షి" పై మంగళగిరి అడిషినల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో నారా లోకేష్ క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. ఈ కేసులకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట శుక్రవారం వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మంగళగిరి తెదేపా కార్యాలయంలో లోకేష్ మీడియాతో మాట్లాడారు. నియంత జగన్‌కు మూడు కోరికలు ఉన్నాయని, అందులో మొదటిది తల్లి, చెల్లిని గెంటేయటం అయిపోయిందన్నారు. రెండోది రాజకీయ ఎదుగుదలకి అడ్డుగా ఉన్న బాబాయ్‌ని లేపేశారని అన్నారు. ఇక మూడోది చంద్రబాబు గారిని, నన్ను ఏదో ఒక తప్పుడు కేసు లోనైనా ఒక్క రోజైనా అరెస్టు చేయించటం..ఇది సాధ్యం కాలేదన్నారు. అందుకే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నా రని అన్నారు. జగన్‌లా తాను అవినీతి చేయలేదని, నీతిగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అన్నారు. మాపై వందల ఆరోపణలు చేసి నిరూపించలేకపోయారని అన్నారు. ఇప్పటి వరకు వైకాపా చేసిన పింక్ డైమండ్ మాయం, తెదేపా ప్రభుత్వ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి, అమరావతి ఇన్‌సైడర్ ట్రెడింగ్, ఫైబర్‌నెట్, స్కిల్ డెవలప్మెంట్ స్కాంలలోప ఒక్కదానిలో ఒక్క ఆధారమూ బయటపెట్ట లేదని అన్నారు. ఒక్క కేసూ నిరూపించలేదన్నారు. మా పిన్ని చనిపోతే నాపై చాలా ఘోరమైన ఆరోపణలు వైకాపా చేసిందన్నారు. నాతల్లి, భార్య,కొడుక దేవాన్ష్‌ని కూడ ట్రోల్ చేస్తున్నారని అన్నారు. నేను మంత్రిగా ఉన్నపుడు ఐటి ఇన్సెంటివ్‌లు ఇచ్చానని ఆరోపించారని, విశాఖ ఎయిర్ పోర్టులో 25 లక్షల స్నాక్స్ తిన్నానని తప్పుడు రాతలు రాయించారన్నారు.

నాడు ఎన్టీఆర్ నుంచి నేడు నా దాకా మా కుటుంబంపై చేసిన ఏ ఆరోపణా నిరూపించలేక పోయారని అన్నారు. జగన్‌లా తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకోలేదని అన్నారు. ఉదయం ఏదైనా కంపెనీకి భూమి ఇస్తే సాయంత్రం జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టించలేదన్నారు. తప్పులు చేసిన జగన్‌లా 16 నెలలు జైలుకెళ్లలేదని అన్నారు. తప్పులు చేయనని, తప్పుడు ప్రచారం చేసే ఎవ్వరినీ వదిలిపెట్టను అని అన్నారు. అందుకే వరుసగా తప్పుడు ఆరోపణలు చేసిన, కట్టుకథలు రాసిన వారందరిపైనా పరువు నష్టం దావాలు వేస్తు న్నాని అన్నారు. ఇప్పటి వరకూ సివిల్, క్రిమినల్ కలిపి 8 కేసులు వేశానని తెలిపారు. ఇంకా వేస్తాను అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి మరీ టిడిపి కేడర్‌ను ఇబ్బంది పెడుతున్న అధికారులు, మీడియా సం స్థలపైనా న్యాయ పోరాటం కొనసాగుతుంద న్నారు. తప్పుడు కథలు రాయాలన్నా, అవాస్తవ ప్రచారంచేయా ల న్నా ఒక్కొక్కరూ భయపడేలా చేస్తానని అన్నారు. నేను తప్పు చేస్తే నా తండ్రే నన్ను జైలుకి పంపుతాడన్నారు. మేం ఆధారాలతో సహా జగన్ అవినీతిపై ఆరోపణలు చేశామన్నారు. యువగళం పాదయాత్రలో సాక్ష్యలు, ఆధారాలతో వైకాపా నేతలు, ఎమ్మె ల్యేల బండారం బయటపెడుతున్నానని అన్నారు. ధర్మవరం 'కేటు' బండారం ఆధారాల తో సహా బయటపెట్టానని అన్నారు. విజయ్ సాయిరెడ్డి మాపై పింక్ డైమండ్ ఆరోపణలు చేశారని, జగన్ సిఎం,ఆయన బాబాయి సుబ్బా రెడ్డి టిటిడి చైర్మన్ వీరిదగ్గర ఆధారాలు ఉంటే పింక్‌డైమండ్ గట్టురట్టుచేయాలి కదా అన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాలకు వాడు తున్న నీచులు వైకాపా నేతలేఅన్నారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజుకి తిరుమలలో అన్నదానానికి ఇప్పటి వర కూ రూ.3 కోట్లు దానంచేశామని, మాపైనే ఆరోపణలు చేశారంటే ఏమనుకోవాల న్నారు. మేం అధికారంలోకి వస్తే అన్ని రకాల మౌలిక వస తులతో పేదలకు ఇళ్లుకట్టి స్తామని చెప్పారు. మంగళగిరిలో గెలవబోయేది టిడిపినే అన్నారు. అందరి సంక్షేమం చూసే బాధ్యత నాదే..అని అన్నారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(17-08-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL4732144. అమలాపురం; P5T2GOL4867320, 4813561, 4776203, 4644616, 4637966. అనకపల్లి; P570GOL4659474, 4644412. అనంత్‌పూర్; P567GOL4812617, 4793248, 4722537. భీమవరం; P519GOL4835330, 4787914, 4787558, 4787843, 4706456. చీరాల; P6R9GOL4816484, 4803939, 4732772, 4732740. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4875335, 4858817, 4776317, 4757165, 4698305. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4808236, 4715965, 4686750, 4686042, 4637831, 4639208. ఏలూరు; P566GOL4877374, 4875624, 4875784, 4875684, 4867426, 4867591, 4830996, 4788155, 4764854, 4766186, 4732743, 4668143. గుడివాడ; P563GOL4855325, 4805959, 4734158, 4725641, 4685060, 4677867. గూడూర్; P5N7GOL4834032. (18-08-23) హెచ్‌బి కాలోని జీఎల్; PI58GOL4770830, 4714397. హిందూపూర్; P4J6GOL4844963, 4804549, 4787189. జంగారెడ్డిగూడెం; PU29GOL4855544, 4822512, 4812439, 4788882, 4789028, 4773174, 4773013, 4773317, 4773388, 4752437, 4732789, 4723010, 4711685, 4713723, 4669147, 4652597. కాకినాడ; P469GOL4846868, 4733071, 4678459, 4681714. కంచర పాలెం జీఎల్; PI54GOL4812646, 4805203, 4804944, 4806047, 4805930, 4776399, 4776699, 4735704, 4715825, 4688500, 4688392. కాసీబుగ్గ; P6X9GOL4844017, 4773149, 4736247, 4677692. కొత్తపేట గుంటూర్; P73FGOL4835212, 4646321. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL4875443, 4875388, 4867472, 4867393, 4867561, 4855918, 4855687, 4855580, 4856012, 4855809, 4853979, 4854054, 4855258, 4854800, 4812776, 4785219, 4762956, 4756199, 4755673, 4755518, 4739270, 4689785, 4659304, 4652839. కర్నూల్; P482GOL4764355, 4743948, 4744206, 4722654, 4645551. మదనపల్లె; P6Q8GOL4696919, 4676732, 4660005, 4659753. (19-08-23) మార్కాపూర్; PW03GOL4713367, 4713238, 4638965. మద్రిపాలెం జీఎల్; PI94GOL4755959, 4756091, 4756232, 4659186. నంద్యాల్; P4J5GOL4856866, 4855307, 4833007, 4831456, 4825015, 4744006, 4742953, 4742856, 4736879. నరసారావుపేట; P6W7GOL4845142, 4726333, 4726433, 4696917, 4697239, 4697048, 4694690, 4685301, 4663062, 4653190. నెల్లూర్; P468GOL4835842, 4822137, 4788080, 4788151, 4787943, 4788371, 4788433, 4788494, 4787815, 4787862, 4724630, 4703640, 4657448. నెల్లూరు జీఎల్; P19IGOL4855678, 4853750, 4844865, 4844670, 4746507, 4733650, 4705807, 4705970, 4707339, 4707410, 4671388, 4651604. కొత్త గాజువాక జీఎల్; PI53GOL4864863, 4846882, 4825456, 4784636, 4772417, 4772158, 4676193. పాత గాజువాక జీఎల్; PB47GOL4866201, 4858764, 4858962, 4855213, 4839193, 4839402, 4831251, 4831509, 4815593, 4785261, 4786495, 4774870, 4765727, 4735242, 4733189, 4671249, 4652131, 4649288, 4649423. ఒంగోలె; P564GOL4832356, 4761975. పెందుర్తి జీఎల్; PI92GOL4863436, 4862923, 4864157, 4853198, 4858640, 4845167, 4844304, 4844665, 4846098, 4812879, 4805265, 4795619, 4772264, 4763366, 4755086, 4751619, 4746303, 4747017, 4728274, 4713792, 4680875, 4671071, 4659937, 4650239, 4638255. (21-08-23) రెల్వే కోడూరు; PW04GOL4853546, 4816710, 4803573, 4795301, 4721767, 4711651, 4695395, 4685480, 4668072. రాజంపేట్; P467GOL4866814, 4855422, 4797145, 4784737, 4762579, 4751886, 4723210. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL4839853, 4784296, 4785935, 4785783, 4697938. రాయచోటి; P6Y3GOL4877467, 4876908, 4863849, 4856471, 4845161, 4845680, 4813665, 4804231, 4784729, 4762697, 4753148, 4753063, 4712232, 4679345, 4649276. శ్రీకాకుళం; P525GOL4834297, 4752666, 4746071, 4745878, 4745599, 4727828. శ్రీకాళహస్తి; PX96GOL4742905. శృంగవరపు కోట; P25WGOL4785315, 4743528, 4641774. సూళ్లూరుపేట; PT47GOL4741812, 4703739. తాడేపల్లిగూడెం; P6I5GOL4756498, 4756330. తాడిపత్రి; P6F5GOL4803152, 4803312. తణుకు; P6I4GOL4784466, 4785250, 4727235, 4658541. తెనాలి; P5L0GOL4774225. (22-08-23) తిరుపతి; P442GOL4856852, 4797120, 4797155, 4797611, 4798207, 4773817, 4773944, 4773870, 4774005, 4772738, 4772890, 4772964, 4772820, 4773096, 4677302, 4678697. విజయవాడ; P409GOL4725040, 4679754, 4670131, 4639136, 4639219, 4639251, 4639235, 4639184, 4638697, 4638608. విజయవాడ అడిషనల్; PA76GOL4832819, 4832668, 4727446, 4727351, 4639290. విజయవాడ భవానిపురం జీఎల్; PMB1GOL4873309, 4874287. విజయవాడ ఇబ్రహీంపట్నం జీఎల్; PMB6GOL4846928, 4845189, 4844647. వైజాగ్; P408GOL4863503, 4863783, 4863898, 4853841, 4846491, 4821736, 4812612, 4805543, 4784930, 4772235, 4772329, 4765286, 4765406, 4765138, 4765639, 4765140, 4765387, 4755351, 4745662, 4745770, 4711699, 4695071, 4689181, 4689083, 4689259, 4676683, 4661515, 4661980, 4657214, 4648893, 4646291. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL4877512, 4877380, 4876986, 4877110, 4877082, 4866102, 4866001, 4866123, 4865890, 4865789, 4865686, 4854226, 4849109, 4849618, 4849522, 4849412, 4849739, 4849835, 4834033, 4803030, 4798848, 4784129, 4784029, 4784048, 4783963, 4775737, 4753282, 4753546, 4748205, 4748341, 4748652, 4726255, 4639723. విజయనగరం; P470GOL4831683, 4835628, 4835742, 4826677, 4826574, 4826889, 4816525, 4817782, 4755040, 4751788, 4744027, 4744265, 4733162, 4714401, 4696725, 4694241, 4680313, 4657050, 4639468.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

5-8Pg4 :Layout 1 1/1/02 6:19 AM Page 1




వార్త

ముందుచూపు మరీ మించకూడదు,
అసలే లోపిస్తే తెలివి తక్కువ అవుతుంది.
-సెసిల్

# మద్యాన్ని పారద్రోలే మార్గమే లేదా?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యంరక్కసి కోరల్లో చిక్కుకొని చితికి పోతున్నాయో పాలకులకు తెలియందికాదు. కోట్లాదిమంది ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారులేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవ జాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేది. కానీ యేడాదియేడాదికి మహాత్ముని వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహించి పెంచి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి? మద్యం తాగండి, ఆదాయాన్నిపెంచండి అంటూ ప్రభుత్వాలే తాగిస్తున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసం ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజా ప్రభుత్వాలపై మరెంతో బాధ్యత ఉంటుంది. ఒకపక్క వేలాది కోట్లరూపాయలు ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతికి ప్రధానంగా ఆరోగ్యానికి ఖర్చుపెడుతూ మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పణంగా పెట్టే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి? ఇదంతా ఒక ఎత్తైతే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యంమత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసుకానీ, ఆ తర్వాత దేశవ్యాప్తంగా జరుగుతున్న అనేక అత్యాచారాల కేసుల్లో నిందితులు మత్తులో తూగుతున్నవారే. తాగి వచ్చి చేసే వేధింపులు భరించలేక ఓ ఇల్లాలు భర్తనే మట్టుపెట్టి నేరుగా పోలీసుస్టేషన్ లో లొంగిపోతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. మొన్న కనీ పెంచిన కుమారుడే మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను పెడుతున్న హింసలు, వేధింపులు తట్టుకోలేక ఆ తల్లి దండ్రులే ఆ యువకుడిని కొట్టిచంపారు. ఇక ప్రమాదాల విషయాలు చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తులో ఉన్న వాహన చోదకుల కారణంగానే జరుగుతున్నాయి. అన్నెంపున్నెం ఎరగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. నగరాల్లో యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకుంటున్నారో, ఎన్ని కుటుంబాల్లో అగ్ని రగులుస్తున్నారో చెప్పక్కర్లేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి యేళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరెన్ని సంతాపాలు తెలిపినా, ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆ మధ్య హైదరాబాద్‌నగరంలో పగలంతా పనితో అలసిపోయిరోడ్డుపక్కనే ఉన్న చిన్న గుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగినమత్తులో కారునడిపిపొట్టన పెట్టుకున్నాడు ఒక కిరాతకుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి దుఃఖాన్ని మాటల్లో తీర్చగలమా? ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా వేలల్లో జరుగుతున్నాయి. ఆ మధ్య హైదరాబాద్ నడి బొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలచి వేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్‌లో ఇటు వంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకపెద్దలు ప్రకటనలు చేశారు. ఆ తర్వాతకూడా యధావిధిగా జరుగుతున్నాయి. ఔటర్ రింగ్‌రోడ్‌లో కొందరు మద్యంమత్తులో చేస్తున్న మోటా రుసైకిల్, కార్ల విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటు న్నాయో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వతంగా అంగవికలురై కుటుంబ సభ్యులకు భారమై దుర్భర జీవితం సాగిస్తున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. కానీ రోడ్లు అభివృద్ధిచెందే కొద్దీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వాహనాలు కూడా ఈ మద్యం తాగి నడపడం వల్ల మృత్యువు కూపాలుగా మారిపోతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపానం నిషేధం విషయంలో ఆచరణలో ఎన్నో కష్టాలున్నాయని పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన. అది వాస్తవమే కావొచ్చు. అక్కడ నుంచి మద్యంవ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలించవచ్చు. కానీ ఇది ఎక్కడో ఒక దగ్గర మొదలు కావాలి. మన తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు కాకూడదో ఆలోచించాలి. దశలవారీగా మద్యం వినియోగాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చిన నేతలు కొందరు అందుకు విరుద్ధంగా దశలవారీగా మద్యం వ్యాపారాన్ని పెంచుతున్నారు. చీప్‌లిక్కర్ పేరుతో బెల్టుషాపుల ద్వారా గ్రామగ్రామాలకే కాదు శివారుపల్లెలకు కూడా చేరుతున్నాయి. మొత్తం మీద మద్యం రక్కసి అదుపు తప్పుతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకాకపోవడం దురదృష్టకరం.

స్నేహితుడైనప్పటికి
అవినీతిపరుడైతే
సలహాదారునిగా
వినియోగించుకోరాదు.



చాణక్యుడు

కన్పించే శత్రువు శాపంలా
అన్పించవచ్చు. కాని నటించే
మిత్రుడు శత్రువుకన్నా
ప్రమాదకరం.



జాన్‌గే

## ప్రజావాక్కు

### సామాజిక భద్రత కల్పించాలి

**సామాజిక** భద్రతలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల కింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు, ఇతరులకు వారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసం కొంతమొత్తం ప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకంకింద ప్రతినెల 2016 రూపాయలు ఏవిధమైన ఆసరాలేని వ్యక్తులకు చెల్లిస్తున్నది. బొగ్గు ఉద్యోగులు దేశీయంగాబొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గు మైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతిరోజూ మైనింగ్ పరిస్థితి మారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది. కరవుభత్యంతో కూడుకున్న పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### గీతకార్మికులను ఆదుకోవాలి

**కొన్ని** వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి. దీనినే నమ్ముకొని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. నేడు గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగా ఉన్నాయి. గౌడకులవృత్తి అధమపాతాళంలో పడిపోయింది. అనాదిగా వస్తున్న గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు వృత్తిరక్షణ కల్పించాలి. ప్రతి గౌడసొసైటికీ 15ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత వనాల పెంపకానికి నీటివసతి కల్పించాలి. హైబ్రీడ్ చెట్లు ఉచితంగా పంపిణీ చేయాలి. ప్రమాదవశాత్తు మరణిస్తే పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. గీతకార్మికునికి వృత్తిపరంగా ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలి. గౌడకార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి గౌడ యువతకు చేయూతనివ్వాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నామమాత్రపు క్రీడా ప్రాంగణాలెందుకు?

**తెలంగాణ** ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసింది. కానీ అదిపూర్తిస్థాయిలో దాని లక్ష్యాన్ని చేరేందుకు చాలా దూరంలో ఉంది. క్రీడా ప్రాం గణం అనేబోర్డు ఉన్నకమాన్లు మాత్రమేమనకు ప్రతి గ్రామం లో కనిపిస్తాయి. కానీ ఆ బోర్డు వెనుక గుట్టలు బండలు చెట్లు ఇటువంటి వాటి ముందు బోర్డు పెట్టడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### అధ్వాన్నంగా మధ్యాహ్నభోజనం పథకం

**ప్రభుత్వ** పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం అధ్వాన్నంగా సాగుతోందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సరిగ్గా ఉడకని గుడ్లు, నీళ్లపాలు, పురుగుల అన్నం, కల్తీపప్పు, నూనెలతో వంటకాలు చేస్తుండడం వలన విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న ఘటనలు అనేకం. విద్యార్థులందరూ చదువుకోవడంతోపాటు పోషకాహారలోపాన్ని నివారించడం దీని లక్ష్యం. కాని ప్రభుత్వం నిర్లక్ష్యంతో లక్ష్యాలు నీరుగారుతున్నాయి. పథకం మొక్కుబడిగా సరిపడా డబ్బులు రాకపోవడం, పెంచిన వేతనాలు చెల్లించకపోవడంతో వంట కార్మికులు నిరసనలు వ్యక్తంచేస్తుండడంతోపాటు విధినిర్వహణలో నిర్లక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తున్నారు. ప్రభుత్వం తక్షణం కల్పించుకొని ఈ పథకం సజావుగా సాగేలా తగు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చర్చలు లేని సభలెందుకు?

**ప్రజల** పన్నులతో నడిచే సభలో సభ్యులు సమయాన్ని వృధా చేయడం పన్నులు తప్పుదారి పట్టడం లేదా? దేశంలో సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. వాటికి అంతులేదు. వాటిని సమగ్రంగా చర్చించి సరైన పరిష్కారం తీసుకురావడం పార్లమెంట్ విద్యుక్త ధర్మం. రాజకీయాలకు అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం, దేశ అభివృద్ధికోసం ప్రతి సభ్యుడు చిత్తశుద్ధిగా సేవలు అందించినప్పుడే ప్రజాస్వామ్యదేవాలయం, పార్లమెంటు పావనమవుతుంది. మణిపూర్ హింస కావచ్చు. లేదా ఇతర రాష్ట్రాల అల్లర్లుకావచ్చు. మరి ఏ సమస్యలైనా కావచ్చు. సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు వేయాలి. ప్రతి సభ్యుడు, ప్రతి రాజకీయ పార్టీ, మాజీ రాజ్య సభ అధ్యక్షులు వెంకయ్యనాయుడు గారు ఎప్పుడూ చెప్పేవారు సమస్యలపై చర్చ, వాదనలు, నిర్ణయాలు తీసుకోవడం ప్రతి సభ్యుని బాధ్యత అని. కేవలం ఎదుటి పార్టీని అస్యహించుకొని, అసహనంతో పార్లమెంటు అమూల్య సమయాన్ని వృధా చేయడం, ప్రజల డబ్బును పనిలేకుండా తీసుకోవడం సభ్యులకు భావ్యంకాదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### భయం ఎందుకు?

**పోలవరం** ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, వైఫల్యాలపై పత్రికల్లో అనేక కథనాలు వస్తున్నాయి. అదేంలేదు అంతా సవ్యంగానే ఉందంటూ ప్రాజెక్టు అధికారులు వివరణ ఇస్తున్నారు. మరి వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రధాన ప్రతిపక్షం ప్రాజెక్టును సందర్శించడానికి వస్తే పోలీసుల చేత వారిపై దౌర్జన్యం చేయించి పోలీసు స్టేషన్‌కు తరలించడం అవసరమా? ఇదేం పారదర్శకత?.

-జి. శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పులులకు కొరవడుతున్న రక్షణ!

*స్వాతంత్య్రం వచ్చే నాటికి దేశంలో నలభైవేలకుపైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేల పులులకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్ని జాతులు అంతరించిపోయాయి. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు.*

దామెర్ల సాయిబాబ

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, వీటన్నింటిని మించి రాజకీయజోక్యంతో నిరుపయోగమవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకే పరిమితం కావడంతో కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన ఎన్నో అడవులు మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగానే జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, జింకలు, కనుజులు, అడవి పందులు, ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాల గర్భంలో కలసిపోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వన్య ప్రాణుల్లోకెల్లా పెద్దపులి ఆకర్షణీయమైన జంతువు. పులి ధైర్యా నికి, శక్తికి ప్రతీకగా చెపుతారు. ప్రపంచవ్యాప్తంగా పులులలో ఉన్న తొమ్మిది ఉపజాతుల్లో కాస్పియన్, జావా, బాలి జాతులు ఇప్పటికే కనుమరుగైనాయి. బెంగాల్, సైబీరియా, సుమత్రా పులు లు గుర్తింపు స్థాయిలో ఉన్నట్లు చెపుతున్నారు. ఒకప్పుడుతూర్పు, దక్షిణ ఆగ్నేయాసియా ప్రాంతమంతా విస్తరించి ఉన్న పులులు నేడు భారత్, రష్యా, నేపాల్, చైనా, బంగ్లాదేశ్, భూటాన్, మలేసియా, మయన్మార్, థాయిలాండ్, ఇండోనేషియా, కంబో డియా, లావోస్, వియాత్నంలకే పరిమితమైయ్యాయి. 20వశతా బ్దం ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా లక్షకుపైగా ఉన్న పులుల సంఖ్య ప్రస్తుతం నాలుగువేలకు పడిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులులు పూర్తిగా అంతరించే ప్రమాదం ఉందని, ఉన్న జాతులను గుర్తించి 2022 నాటికి రెట్టింపు చేయాలని 2010 రష్యాలో జరిగిన ప్రపంచ వ్యాఘ్ర సదస్సులో నిర్ణయించారు. భారతదేశంలో కూడా పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అదికూడా కేంద్రప్రభుత్వం పులుల సంరక్షణ, పెంపుదల కోసం టైగర్ ప్రాజెక్టులు పెట్టి వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి ప్రోత్సహిస్తుంటూనే ఈ పరిస్థితి ఉంది. అన్నింటికంటే చీతా సంతతి దాదాపు అంతరించే పరిస్థితికి చేరుకున్నది. దేశంలో 1952లో చివరిగా చీతా కన్పించిందని ఆ తర్వాత ఎక్కడా దాని జాడలేకపోవడంతో అంతరించిన జాతిగా కేంద్రం ప్రకటించింది. ఇటీవల భారత్‌లో చీతా జాతిని అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టు చీతాలో భాగంగా ఆఫ్రికా నుంచి ఇరవై చీతలను మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. నమీబియా నుంచి ఎనిమిది చీతాలు, దక్షిణాఫ్రికా నుంచి పన్నెండు చీతాలను రెండు దఫాలుగా కేంద్రం భారత్‌కు వచ్చాయి. ఈ యేడాది మార్చి 27లో అందులో ఒక చీతా అనారోగ్యకారణాలతో మరణించగా, మరొక చీతా ఏప్రిల్ 13న, మే9న మరొకచీతా ఇలా వరుసగా మొన్న బుధవారం మరొక చీతా మరణించింది. ఇలా తొమ్మిది చీతాలు మృత్యువాతపడ్డాయి. ఈ మరణాలకు రకరకాల కారణాలున్నాయని చెప్తున్నా స్పష్టంగా పేర్కొనలేకపో తున్నారు. వాస్తవంగా చూస్తే మన దేశంలోనే అధికపులులు నివసించేవి. భారతే వాటికి అనుకూలమైన ప్రదేశంగా చెపుతారు. కానీ ఇక్కడ వాటికి భద్రత కరువైంది. అడవుల్లో ఉన్న పులుల వధ నిరాటంకంగా జరుగుతున్నట్లు సమాచారం. అంతర్జాతీ యంగా పులుల శరీర భాగాలకు గిరాకీ బాగా పెరిగిపోవడంతో వీటిని ఒకవ్యూహం ప్రకారం మట్టుపెడుతున్నారు. చర్మం, గోళ్లు, రక్తం, కనుగుడ్లు, ఎముకలు, తదితర పదిహేను పులి శరీరభాగా లకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని మందుల తయారీలో వాడుతున్నట్లు చెప్తున్నారు. మరొక పక్క మూఢనమ్మకాలు. పులి చర్మం మీద కూర్చొని పూజలు చేయడం మంచిదని, అలాగే పులిగోర్లు మెడలో ధరిస్తే భూతప్రేతాలు జోలికి రావనే అపోహలు పులుల వధను ప్రోత్సహిస్తున్నాయి. ఒకప్పుడు ఆహారంకోసం ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానవుడి జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలి తీర్చుకో వడానికి ఆనాటి ఆదిమానవుడు వేటాడేవాడని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజులకాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసం కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులతో నాటుపద్ధతులతో మాటువేసి పులిని వేటాడటం సామాన్య విషయం కాదు. ఇందులో ఎంతో రిస్క్ కూడా ఉంటుంది. అడుగులను బట్టి గుర్తించి, మంచినీటి స్థావరాల వద్దరోజుల కొద్దీ మాటువేసి మట్టుపెట్టేవారు. ఇందులో కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. 1526 నుండి 1857 వరకు వేట జరిగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సుల భతరం అయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీ ర్దారులు పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటాడింది గర్వంగా ప్రకటించుకునేవారు. వాటితలలను వాకిలిముందు పెట్టుకునేవారు. వాటి చర్మాలతో సోఫాసెట్లు చేయించుకునే వారు. అనేక మంది తాము సాగించిన వేటలో మృతిచెందిన పులుల దేహాలతో ఫొటోలు తీయించి ప్రదర్శించేవారు. ఇప్పటికీ కొందరు పెద్దల ఇళ్లలో ఫొటోలు దర్శనమిస్తాయి. ఈ 'షోకు' పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభమయ్యాయి. దీంతో విచ్చలవిడిగా వేట కొనసాగింది. స్వాతంత్య్రం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకుపైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేల పులులకు తగ్గిపోయింది. అప్పటికే పులుల్లో కొన్నిజాతులు అంతరించిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగేకొనసాగితే అసలు పులుల జాతే ఆనవాలు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడం తోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే 1973లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలంవద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమయింది. ఆ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టులపై కొన్నివేల కోట్లు ఖర్చుపెట్టినా, పెడుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. వాస్తవానికి ప్రతి పులిజంట మూడేళ్లకు నాలుగు పులులను ఉత్పత్తి చేస్తుంది. అందులోసగం బతికినా ఈపాటికి వేలసంఖ్యలో సంతతిపెరగాల్సి ఉంది. కానీ పరిస్థితి అలాలేదు. దానికి వేటతోపాటు, అడవుల నరికివేత కూడా పులులకు ప్రాణసంకటంగా మారింది. పులికి వారానికి ఒక జంతువుకావాలి. అంటే యేడాదికి యాభై నుండి అరవై జంతువులు అవసరం అవుతాయి. అంటే పులి తిరిగే ఆ ప్రాంతంలో కనీసం ఐదారువందల జంతువులు ఉండాలి. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవ సరం. అంతేకాదు పులి తన టెరిటరిలోకి వేరేపులిని అడుగు పెట్టనీయదు. అడవులు అంతరించిపోతుండడంతో జింకలు, దుప్పులు లాంటి గిట్టలున్న జంతువులే పులికి ఆహారానికి అవసరమయ్యే వన్యప్రాణుల సంఖ్య కూడా తగ్గిపోతున్నది. అందుకే అవి అప్పుడప్పుడు జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. దీనికితోడు వేట అదుపుఆజ్ఞ లేకుండాపోయింది. తుపాకులు కూడా వాడాల్సిన అవసరం కూడా తగ్గిపోయింది. పులికి ఆకలి అయినప్పుడు మాత్రమే వేటాడుతుంది. వేటాడిన జంతువును దశలవారీగా తింటుంది. దీన్నిగుర్తించి ఎండ్రిన్ లాంటి విషపదార్థాలను కలిపి పులిని మట్టుపెడుతున్నారు. మరికొందరు మేకనో, గొర్రెనో ఎరగా చేసి దాని కడుపుచుట్టూ ఎండ్రిన్ ఉన్న ప్లాస్టిక్‌సంచులను కట్టి అడవుల్లో నీటివనరులు ఉన్న ప్రాంతాల్లో కట్టివేస్తున్నారు. నీరు తాగడానికో లేక ఎరగా కట్టివేసిన జంతువు అరుపులు విని వచ్చిన పులి దానిపై దాడిచేసి ఎండ్రిన్ వాతపడి మరణిస్తుంది. కరెంటుషాక్ ద్వారాకూడా పులులను హతమార్చుతున్నారు. దేశవ్యాప్తంగా 2012-2019 మధ్య ఎనిమిది ఏండ్లలో 750 పులులు మరణించినట్లు జాతీయ పులుల సంరక్షణ సంస్థ గతంలో ప్రకటించింది. వీటిలో ప్రకృతి విపత్తులకారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ మర ణాలతో 42బలయ్యాయని ఆ సంస్థ ప్రకటించింది. ఆ ఎనిమిది ఏండ్లలో అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 173 పులులు, మహారాష్ట్రలో 125, కర్ణాటకలో 111, ఆంధ్రప్రదేశ్‌లో 7, తెలంగాణలో 5 మృత్యువాతపడ్డాయి. హైదరాబాద్ నడిబొడ్డులో నెహ్రూ జులాజికల్ పార్కులో పటిష్టమైన భద్రత మధ్యఉన్న పులిని చంపి తోలు, ఇతర విడిభాగాలు తీసుకుపోయారంటే ఎంతకు తెగిస్తున్నారో అర్థంచేసుకోవచ్చు. పాలక పెద్దలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. వన్యప్రాణుల అంతర్థానానికి కారణాలు తెలియనివికావు. అవసరం అనుకుంటే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవులను పర్య వేక్షించాల్సిన అధికారుల కార్యాలయాలు నగరాలకు పరిమితం చేయకుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి. ఇతర దేశాలనుండి పులులను తీసుకురావడం ఆహ్వానించదగినదే. కానీమనదేశంలో ఉన్నపులులకు భద్రత కల్పించి వాటి ప్రాణాలను కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకపెద్దలపై ఉంది. ●

## ఒక్క మాట

# ఆధునిక బానిసత్వంగా మానవ అక్రమ రవాణా

అంకం నరేష్

పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాలు పేదలను అక్రమ రవాణా ఉచ్చులోకి నెడుతున్నాయి. దుర్గా మాత అవతారాలుగా కొలిచే ఆడబిడ్డలు సంతలో సరుకుల అక్రమ రవాణాకు బలవుతున్నారు. దేశంలో 80 శాతం అక్రమ రవాణా వ్యభిచారం చుట్టూ నడుస్తుంది. మిగిలిన 20 శాతం వెట్టిచాకిరి, భిక్షాటన, వివాహాలు మొదలైన వాటి కోసం జరుగుతున్నాయని అధ్యయనాలు చాటుతున్నాయి. కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు మానవ అక్రమ రవాణాను ఆపలేకపోతున్నాయి. దేశంలో ప్రతి గంటకి 8మంది చిన్నారులు తప్పిపోతున్నారు. నలుగురు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఇద్దరు అత్యాచారం బారినపడుతున్నారు. దేశంలో బాలికల, మహిళల, అక్రమ రవాణా పెడ ధోరణికి కళ్లెం పడడం లేదు. ఫలితంగా మహిళా సామాజిక భద్రత ఎండమావిగా మారింది. దేశవ్యాప్తంగా ఆడ, మగ పిల్లలు, పెద్దలు అని తేడా లేకుండా అక్రమరవాణా మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నది. మహిళలను వ్యభిచార రొంపిలోకి పిల్లల్ని వెట్టిచాకిరిలోకి దించుతున్నారు. జాతీయ నేర గణాంక సంస్థ లెక్కల ప్రకారం దేశంలో 2019-21 మధ్యకాలంలో 6111అక్రమ రవాణా కేసులు నమోదు చేయబడ్డాయి. 2021 ఏడాదిలో దేశంలో 2189 కేసులు నమోదు చేయబడ్డాయి. వీటిలో 87 శాతం కేసులకు మాత్రమే చార్జిషీట్ దాఖలు చేయబడ్డాయి. మానవ అక్రమ రవాణాలో తెలంగాణ మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఆ తర్వాత మహారాష్ట్ర, కేరళ, అసోం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మానవ అక్రమ రవాణా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. మన రాష్ట్రంలో 2021 యేడాదిలో 347 కేసులు నమోదు చేశారు. 98 శాతం కేసులలో చార్జిషీట్ నమోదు చేశారు. దేశంలో నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ ప్రకారం 2021 సంవత్సరంలో




90113 బాలికలు 375058 మంది మహిళలు తప్పిపోయారు. తెలంగాణ రాష్ట్రంలో అదే యేడాదిలో 3214 మంది బాలికలు 9035 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. సెక్స్ వర్కర్లు, బాలకార్మిక వ్యవస్థ, భిక్షాటన, ఇటుక బట్టీలు వస్త్ర పరిశ్రమ బీడీ పరిశ్రమల్లో వెట్టిచాకిరి, అవయవాల అమ్మకం, డ్రగ్స్ రవాణా కోసం ఈ అక్రమ రవాణా మరింత పెరుగుతున్నది. సమాజం అభివృద్ధి చెందుతున్నా మానవఅక్రమ రవాణా సమస్య సమిసిపోవడం లేదు సరికదా ఎక్కువ అవుతున్నది. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం అనేక చట్టాలను విధానాలను అమలులోకి తెచ్చింది. ఆర్టికల్ 23(1) ప్రకారం భారత రాజ్యాంగం మనుషులు లేదా వ్యక్తుల అక్రమ రవాణా నిషేధించబడింది. అక్రమ రవాణా ముప్పుని ఎదుర్కోవడానికి సమగ్ర చర్యలు తీసుకోవడానికి క్రిమినల్ లా సవరణ చట్టం-2013 అలాగే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పొక్సో 2012, బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు నూతన బాల కార్మిక సవరణ చట్టం2016, విద్యాహక్కు చట్టం 2009, బాలల న్యాయ చట్టం 2015 మొదలైన చట్టాలను అమల్లోకి తెచ్చిన మానవ అక్రమ రవాణా మిస్సింగ్ కేసులు తగ్గడంలేదు. జిల్లాస్థాయిలో మహిళల హెల్ప్‌డెస్క్, యాంటి ట్రాఫికింగ్ సెల్ అత్యవసర పరిస్థితులకు టోల్‌ఫ్రీ నెంబర్ 112, స్మార్ట్ పోలిసింగ్ వ్యవస్థల ఏర్పాటువలన కొంతమేర అక్రమరవాణా తగ్గినా సమస్య జటిలత పోలేదు. అక్రమ రవాణా ఉచ్చు నుండి అమాయక చిన్నారులను, మహిళలను రక్షించడం కీలకమైన అంశం. ఆదిశగా గుణాత్మక మార్పురావాలి. దీనిని అరికట్టే విధానంపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రాథమిక విషయాలపట్ల అవగాహనకల్పించాలి. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అట్టడుగువర్గాలకు సంపూర్ణంగా అందేలా చేయాలి. స్వచ్ఛందసంస్థలు క్రియాశీలపాత్ర పోషించాలి. వ్యవస్థీకృతసంస్కరణలుచేపట్టి బాలికలపట్ల మహిళలపట్ల సామాజిక దృక్పథాన్ని సానుకూలంగా మార్చినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. ●

# హద్దులు దాటుతున్న రాజకీయ విమర్శలు!



మునిగంటి
శతృఘ్నచారి

మనకు స్వాతంత్య్రం లభించిన 1947 నుండి మన దేశంలో కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ పరిపాలించే రాజకీయ పార్టీలు మారుతూ వచ్చాయి. కాని మొదటి యాభై సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంటూ వచ్చింది. ప్రతిపక్షపార్టీలకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఉన్నా అవి నామమాత్రంగానే ఉండేవి. ఆ తరువాత జనసంఘ్ అదే భారతీయ జనతాపార్టీగా మారి బలమైన ప్రతిపక్షంగా మారింది. అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రతిపక్ష నాయకుడిగా దాదాపు 25 సంవత్సరాలు ఉన్నారు. ప్రధానిని కాని, అధికార పార్టీని కాని ఆయన విమర్శించేటప్పుడు అవి ఎంతో హుందాగా, భావయుక్తంగా, ఆచరణయోగ్యంగా, ఆలోచింప చేసేవిగా ఉండేవి. అంతేకాకుండా చలోక్తులతో కూడి ఉండేవి. అధికార పార్టీ సభ్యులు సైతం ఆనందంగా ఆస్వాదించేవారు. వాజ్‌పేయి విమర్శలకు, ఘాటుగా ప్రతివిమర్శలు చేయాలని కాంగ్రెస్ నాయకుడొకరు పూనుకుంటే ఇందిరాగాంధీ వారించింది. వాజ్‌పేయి విమర్శలు మనకు, మనదేశానికి మేలు చేస్తాయని చెప్పి వారించింది. ఆయన విమర్శలే కాకుండా ప్రశంసించిన సందర్భాలు కూడా ఉన్నాయి. 1971లో పాకిస్థాన్‌పై గెలిచినప్పుడు ఆ తరువాత 14 బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ఇందిరాగాంధీని కాంగ్రెస్ పార్టీని మెచ్చుకున్నారు. ఇది అప్పటి విమర్శల తీరు తెన్నులు. మరి ఇప్పుడు రాజకీయ నాయకుల విమర్శలు, తిట్లు బూతులుగా మారాయెందుకు? భాషా సంయుక్త ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డప్పుడు మొదటగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అంటే 1956 నుండి 1982 వరకు కాంగ్రెస్ పరిపాలించింది. ప్రతిపక్ష పార్టీలు బలంగా లేకపోవడం చేత కాంగ్రెస్ విమర్శలకు గురికాలేదు. ఇక 1983 నుండి రెండు రాష్ట్రాలు విడిపోయేవరకు అనగా 2014 వరకు కాంగ్రెస్ పరిపాలిస్తే తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండేది. తెలుగుదేశం అధికారంలో ఉంటే కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండేది. విమర్శలు ఉండేవి. కాని తిట్లు, బూతులు ఉండేవికావు. ఎన్టీరామారావు పార్టీని స్థాపించినప్పుడు కాంగ్రెస్‌వారు వ్యక్తిగత విమర్శలు చేసేవాళ్లు. 'ముఖానికి రంగు పూసుకునే వాడికి రాజకీయాలెందుకు' అని. ఆ విమర్శలు కాంగ్రెస్ వాళ్లకే నష్టం చేశాయి అని చెప్పవచ్చు. ప్రస్తుత రాజకీయ నాయకుల విమర్శలు విషయమై ముందుగా ఆంధ్రప్రదేశ్‌కు వద్దాం. నలుగురైదుగురు నాయకులున్నారు. అందులో ముగ్గురు మంత్రు



లు కూడా ఉన్నారు. ఆ మంత్రుల శాఖలు ఏమిటో ఎవరికి తెలియదు. కాని ప్రతిపక్షం వారిని బూతులతో తిట్టడంలో ఆరితేరినవారు. ఇక ఓ మహిళా మంత్రి అయితే తమ ముఖ్యమంత్రిని అన్న అని సంబోధిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉన్న ఎంత పెద్ద వారినైనా సరే ఏకవచనంతో విమర్శిస్తుంటుంది. ఇది ఆమె ప్రత్యేకత. మరి తన అనుచరులు ప్రతిపక్షం వారిని తిడుతుంటే ముఖ్యమంత్రి హుందాగా, చిరుమందహాసం ప్రదర్శిస్తుంటారు. ప్రతిపక్షం వాళ్లు ఏమాత్రం తీసిపోరు. వాళ్లు కూడా తిట్లు, బూతులు వాడటం సర్వసాధారణమైంది. ఇక తెలంగాణ విషయానికి వస్తే కొంత వ్యత్యాసం ఉంది. సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ తిట్లలో సిద్ధహస్తులే. అధికార పార్టీకి దీటుగా, ఘాటుగా కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు కూడా తిట్లలో ఆరితేరినవారే. సభలు, సమావేశాలు మొదలవగానే అధికారపార్టీ అయితే ప్రతిపక్షాలపైన, ప్రతిపక్షాలైతే అధికార పార్టీ నాయకులపై తిట్లపరంపర యధేచ్ఛగా కొనసాగుతుంటుంది. ఒకప్పుడు మంచినీళ్ల బావి దగ్గర మహిళలు తిట్టుకునేవారు. కానీ బూతులు మాట్లాడేవారు కాదు. టీవీలలో, పత్రికలలో రాజకీయ నాయకుల తిట్లు, బూతులు విని పిల్లలు కూడా నేర్చుకుంటారని కొంత మంది జాగ్రత్తపడుతున్నారు. ఇంతకుముందు ముఖ్య మంత్రులు తమ సహచరమంత్రులు, ఎమ్మెల్యేలు ఏవిధంగా ప్రజలకు సేవ చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు తెలుసుకునేవారు. అటువంటి వారికి విలువ, ప్రాధాన్యం ఇచ్చేవారు. కాని ప్రస్తుతం పరిస్థితులు మారాయి. తనను కాని, అధికార పక్షాన్ని కాని విమర్శించే వారిని ఘాటుగా ప్రతి విమర్శించేవారిని, తిట్లు, బూతులు ప్రయోగించేవారిని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందువల్ల తమ మంత్రులపై ఈగ, దోమలు వాలినా కూడా అప్రమత్తమై దండయాత్ర చేసేమంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంటున్నారు. ప్రజాసేవ అనేది తెరమరుగయింది. ఈ విమర్శలు, తిట్లు, బూతులు పోవాలంటే ఏంచేయాలి. కార్పొరేట్‌లు అయినా, ఎమ్మెల్యేలు అయినా, ఎంపిలైనా పోటీ చేసేటప్పుడు నామినేషన్ పత్రాలపైన ఓ పేరాను కలపాలి. 'నా పదవీ కాలంలో ఎప్పుడైనా, ఎక్కడైనా సభలలో కాని, సమావేశాలలో కానీ తిట్లను బూతులను వాడను అని' అయినా కూడా అటువంటి అసహ్యమైన పదప్రయోగాలు వాడితే గౌరవ న్యాయమూర్తులు సుమోటో కేసు కింద కేసు బుక్ చేయాలి. ఒకటి, రెండు సార్లు చూసి మూడవసారి వారిని పదవి నుంచి తొలగించాలి. ఈ మధ్య మన ప్రజాస్వామ్య దేవాలయం వంటిదైన అసెంబ్లీలో కూడా పనికిరాని భాషను వాడుతున్నారు. అందుకే వీటన్నింటిపై కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఈ తిట్లను బూతులను అంతమొందించలేం. అప్పుడే మన ప్రజాస్వామ్యానికి ఓ గౌరవం ఉంటుంది. ●

(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి సంఘం)

# జ్ఞానవాపి మసీదులో సర్వేకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** కాశీవిశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీసర్వేకు సుప్రీం కీలక ఆదేశాలు జారీచేసింది. శాస్త్రీయ సర్వేను నిలిపివేయాలన్న మసీదుకమిటీ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అయితే సర్వేను నాన్ ఇన్వేసివ్ టెక్నిక్‌లో కొనసాగించాలని పురావస్తుశాఖ అధికారులను ఆదే శించింది. 17వ శతాబ్దినాటివ ఎసీదులో వజూఖానా మినహా మిలిగినప్రాంతం అంతా సర్వేజరిపి హిందూఆలయం స్థానంలో ఈ కట్టడాన్ని ఇర్మించారా లేదా అనే అంశాలను నిర్ధారించాలని వారణాసి జిల్లా ఇటీవల తీర్పు వులెవరించింది. ఈ తీర్పును అలహాబాద్‌హైకోర్టుక ూడా సమర్థిం చింది. మసీదుప్రాంగణంలో సర్వేకొనసాగించేందుకు అనుమతినిచ్చింది. దీనితో శుక్రవారం ఉదయం ఎఎస్‌ఐ అధికారులు సర్వే చేపట్టారు. అయితే ఈతీర్పును సవాల్‌చేస్తూ అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం నేడు విచారణచేపట్టింది. ఈ సందర్భంగా మసీదు కమిటీ వాదనలు వినిపిస్తూ ప్రార్థనా ప్రదేశాల చట్టాలను ఉల్లంఘిస్తూ ఎఎస్‌ఐ 500 ఏళ్లనాటి చరిత్రను తిరగదోడాలని చూస్తోందని, ఇలాచేస్తే గత గాయాలను మళ్లీ చేసినట్లేనని వాదించింది. పురావస్తుశాఖ, ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం తరపున సొలిసిటర్‌జనరల్ వాదనలు వినిపించారు.

సర్వేసమయంలో మసీదు ప్రాంగణంలో ఎలాంటి తవ్వకాలు చేపట్టడంలేదని నిర్మాణాలను ధ్వంసం చేయబోమని హామీ ఇచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వేను కొనసాగించవచ్చని తెలిపింది. అయితే అదంతా ఎలాంటి విధ్వంసకర పద్ధతిలో కొనసాగించకూడదని ఎలాంటి నష్టం లేని పద్ధతిలోజరగాలని ఆదేశించింది. మసీదునిర్మాణాన్ని ధ్వంసంచేసేలా సర్వేలో ఎలాంటిపరికరాలను ఉపయోగించకూడదని స్పష్టంచేసింది.

# విపక్ష కూటమి 'ఇండియా' పేరుపై ఢిల్లీ హైకోర్టు కేంద్రం, 26 పార్టీలకు నోటీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశంలోని విపక్షాల కూటమికి ఇండియా అన్న పేరును వినియోగించడంపై ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని వివరణకోరింది. అలాగే ఎన్నికల సంఘం, 26 రాజకీయ పార్టీలకు నోటీసులు జారీచేసింది. ఇండియా పేరును విపక్ష కూటమికి వినియోగించడంపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. దీనిపై ఢిల్లీ హైకోర్టు మొత్తం విపక్షాలతోపాటు ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరింది. చీఫ్‌జస్టిస్ సతీష్ చంద్రశర్మ, జస్టిస్ అమిత్ మహాజన్‌లు పిటిషన్‌ను విచారణకు స్వీకరించి కేంద్రం ఇతర పార్టీలన్నింటికీ నోటీసులు జారీచేసారు. ఎఐటిఎంసి, డిఎంకె, ఆప్, కాంగ్రెస్ పార్టీలు కూడా ఈ కూటమిలో ఉన్నాయి. గిరీష్ భరద్వాజ్ పిటిషనర్ తరపున వాదనలు వినిపిస్తూ ఇండియా పేరును వినియోగిస్తూ దేశంలోని రాజకీయ పార్టీలు భారత్‌పేరును దుర్వినియోగంచేసాయని ఆయన పిటిషన్‌లోపేర్కొన్నారు. అయితే బెంచ్‌పై న్యాయమూర్తులు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని,అదనపు సొలిసిటర్‌జనరల్ చేతన్‌శర్మక ూడా నోటీసు తీసుకున్నట్లు గుర్తించింది. రెండు కేంద్ర మంత్రిత్వశాఖలకు జారీచేసిన నోటీసులను స్వీకరించింది. తదుపరి విచారణను అక్టోబరు 31వ తేదీకి వాయిదావేసింది. ఇండియా పేరును వినియోగించకుండా ప్రతిపక్ష రాజకీయ పార్టీలను కట్టడిచేయాలని పిటిషనం ేకోరారు. మొత్తం 26 పార్టీల్లో 16 రాజకీయ పార్టీలనాయకులు బీహార్‌లోని పాట్నాలో సమావేశం అయ్యారని, వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం ఎలాంటిపేరులేకుండానే పోటీకి దిగారని వివరించారు. ఆ తర్వాత మళ్లీ బెంగళూరులో సమావేశం అయి అలయన్స్‌కు పేరును నిర్ణ యించారని, కన్వీనర్‌ను కూడా నిర్ణయించుకు నేందుకు భేటీ అయ్యారని ఈ భేటీలో అలయన్స్‌కు పేరును ఇండియాగా నిర్ధారించారని ఇది తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. సమావేశం తర్వాత బెంగాల్ సిఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ ఎన్‌డిఎ, బిజెపి ఇండియాను సవాల్‌చేయగలవా అని ప్రశ్నించారని, ఇండియా విజయం సాధిస్తుందని, బిజెపి ఓటమి తప్పదని చెప్పారని గుర్తుచేసారు. కాంగ్రెస్‌నేత రాహుల్‌కూడా ఈ యుద్ధం ఎన్‌డిఎ ఇండియాలమధ్యనే ఉందని, నరేంద్రమోడీ ఇండియా మధ్యనే జరుగుతుందని కూడా చెప్పారని పిటిషనర్ ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ సూచించిన ఇండియా పేరువల్ల సామాన్యుల్లో గందరగోళం నెలకొంటుందని, రానున్నసార్వత్రిక ఎన్నికల్లోకూడా ఈ పేరువల్ల పౌరులకు అయోమయం కలుగుతుందని వాదించారు. కాగా తాము జులై 19వ తేదీనే ఎన్నికల సంఘానికి పిటిషన్‌ను పంపించామని,

కొత్తగా ఏర్పాటయిన అలయన్స్ పేరుపై చర్యలు తీసుకోవాలనికోరామని చెప్పారు. విపక్ష పార్టీలు తమకూటమికి ఇండియా పేరును వాడుకోవడంవల్ల రాజకీయ విద్వేషం రగిలిపోతుందని, దీనివల్లరాజకీయ హింస పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తంచేసారు. అలయన్స్‌కు ఇండియా పేరును నిషేధించాలని, ఎన్నికలసంఘం చట్టాలపరిధిలో గుర్తులు,పేర్లు, తొలగింపు, అనైతిక విధానంలో వినియోగం నిరోధం చట్టం కింద చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరారు.



## మెక్సికోలో ఘోర ప్రమాదం లోయలోకి దూసుకెళ్లిన బస్సు

## 18 మంది మృతి, 20 మందికి గాయాలు

మెక్సికో, ఆగస్టు 4: దక్షిణ మెక్సికోలో ప్యాసింజర్లతో హైవేపై వెళ్తున్న ఎలైట్ బస్సు లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 18 మంది మృతి చెందగా అందులో ఆరుగురు భారతీయులున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామని తెలిపారు మెక్సికో అధికారులు. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో వేర్వేరు దేశాలకు చెందిన వారితో పాటు కొంతమంది అమెరికా సరిహద్దు ప్రాంతానికి చెందిన వారు కూడా ఉన్నారని తెలిపారు అధికారులు. మెక్సికో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సరిహద్దుల్లోని తెకెక్ ప్రాంతంలో బారారా భూరగా హైవేపై టిజువానా ఉత్తర సరిహద్దు వద్ద వేగంగా వెళ్తున్న బస్సు అదే స్పీడులో టర్నింగ్ తిరగడంతో ఒక్కసారిగా అదుపుతప్పి లోయలో పడిపోయింది, అందులో డామినిక్ రిపబ్లిక్, భారత్, ఆఫ్రికా దేశాలకు చెందిన 42 మంది ప్రయాణిస్తున్నారని అన్నారు. వీరిలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 20 మందిని మాత్రం చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆసుపత్రికి తరలించామని, వారిలో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు నయారిట్ అధికారులు. నయారిట్ భద్రతా, పౌర రక్షణ కార్యదర్శి జార్జ్ బెనిటో రోడ్రిగ్జ్ మాట్లాడుతూ బస్సు లోయలో సుమారు 40 మీటర్ల లోతుకు వెళ్లిపోవడంతో సహాయక చర్యలు కష్టతరంగానే సాగాయన్నారు. ఎలైట్ బస్సు కంపెనీ వారి నుంచి కానీ, మెక్సికో మైగ్రేషన్ వారి నుంచి కానీ సంఘటనపై ఇంటవరకు ఎటువంటి స్పందన రాలేదని అన్నారు.

## సైలెంట్‌గా ఉండకపోతే మీ ఇంటికి ఇడి వస్తుంది!

### విపక్షనేతలపై లోక్‌సభలో కేంద్రమంత్రిమీనాక్షిలేఖి ఫైర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ సాక్షిగా కేంద్రమంత్రి మీనాక్షి లేఖి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. సభలోప్రతిపక్షాలకు చెందిన సభ్యులనుద్దేశించి సైలెంట్‌గా ఉండాలని, లేకపోతే వారి ఇళ్లకు ఇడి అధికారులు వస్తారని బహిరంగ హెచ్చరికలు చేసారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును విరుద్ధంగా కేంద్రం ఢిల్లీ సేవలపై ఆర్డినెన్స్‌ను తెచ్చింది. ఈ ఆర్డినెన్స్‌ను చట్టంగా మార్చేందుకు జాతీయ రాజధానిప్రాంత సవరణబిల్లు 2023ను ఢిల్లీ అధికారుల నియంత్రణబిల్లుపేరుతో లోక్‌సభలో కేంద్రంప్రవేశపెట్టింది. బిజెపి ప్రభుత్వానికి లోక్‌సభలో సంపూర్ణమెజార్టీ ఉండటంతో సులువుగా ఆమోదం లభించింది. అత్యంత వివాదాస్పద బిల్లుపై ప్రతిపక్షాలు లోక్‌సభలో తీవ్రనిరసనలు చేసాయి. విపక్షాల ఆందోళనలమధ్య సుదీర్ఘచర్చజరిగిన తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందింది. అయితే బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర మంత్రి మీనాక్షిలేఖి ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ సంచలన వ్యాఖ్యలుచేసారు. విపక్ష సభ్యులు సైలెంట్‌గా ఉండకపోతే వారి ఇంటికి ఈడీ అధికారులు వస్తారని ఆమె బెదిరించడం ఇపుడు తీవ్ర వివాదాస్పదం అయింది. మంత్రి వ్యాఖ్యలపై విపక్ష సభ్యులు తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు తమ రాజకీయ లబ్ధికోసం ఉపయోగించుకుంటున్నదని తాము తరచూ చెబుతున్న విషయం ప్రస్తుతం మీనాక్షి లేఖి వ్యాఖ్యలతో నిజమయ్యాయని ఆక్షేపించారు. ఆతకలో మీనాక్షిలేఖి విపక్షాలను బెదిరించడప్రయత్నంచేసారని ప్రతిపక్షాల ఆరోపణలకు ఆమె వ్యాఖ్యలే సాక్ష్యమని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రిహోదాలో ఉన్న మీనాక్షిలేఖి పార్లమెంటు సాక్షిగా ప్రతిపక్షాలను ఒక కేంద్రమంత్రి బెదిరించడంశోచనీయమని టిఎంసి దుయ్యబట్టింది. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును సమర్థించిన మీనాక్షిలేఖి ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలుచేసారుఏ. కేజ్రీవాల్ ఒక పావుశాతం ముఖ్యమంత్రి అని ఎద్దేవాచేసారు. ఢిల్లీలో శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల్లో కేంద్రప్రభుత్వానికి సగం అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంచేసిందని అందువల్ల కేజ్రీవాల్‌ను 1/4వంతు ముఖ్యమంత్రి అని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 54

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 54 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 95,856కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,406 మంది కోలుకోగా 1532 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 918కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,207కి చేరగా,80,21,553మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,123కి చేరింది.అందులో 68,34,159మంది కోలుకున్నారు. 71,946మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,705కి చేరింది.అందులో 40,48,333మంది కోలుకున్నారు. 40,357మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,628కి చేరింది.అందులో 35,72,542 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు.

## సుప్రీం స్టే ఉత్తర్వులతో రాహుల్ సభలోకి వస్తారా?

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** మోడీ ఇంటిపేరుపై వ్యాఖ్యలుచేసిన కేసులో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించడంతో ఇపుడు ఆయన లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యే వీలుందా లేక రాబోయే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉంటుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాను ఏ తప్పూ చేయలేదని తనకు విధించిన రెండేళ్ల శిక్షపై స్టే విదించాలనికోరుతూ రాహుల్‌గాంధీ వేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్‌గవాయ్, జస్టిస్ పిఎస్‌నరసింహ, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణచేపట్టింద.ఇ రాహుల్ వ్యాఖ్యలు అంతగా రుచించవని ప్రజాజీవితంలో ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలని హితవుపలికింది. సూరత్‌కోర్టుకచ్చితంగా రెండేళ్లపాటే శిక్ష విధించడానికి కారణాలు తెలియదని, ఆమూలంగానే రాహుల్‌పై అనర్హతవేటు పడిందని తెలిపింది. ఒక్కరోజు తక్కువ శి



వేసినా అనర్హతవేటునుంచి ఆయన బయటపడేవారుకదా అని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. సూరత్‌కోర్టు తీర్పు నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఆయనపై అనర్హత వేటువేసింద.ఇ ప్రజాప్రాతినిధ్య చట్టంప్రకారం రెండేళ్లు అంతకంటే ఎక్కువ జైలుశిక్షపడిన వ్యక్తి తీర్పు వెలువడిన తేదీనుంచి రాజ్యాంగపదవుల్లో ఉండటానికి అర్హత కోల్పోతారు. జైలుశిక్ష కాలంతోపాటు మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేసేందుకు కూడా అనర్హులు అవుతారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గుజరాత్ హైకోర్టులో పిటిషన్‌వేస్తే ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీనితో రాహుల్‌కు సుప్రీంకోర్టులో స్వాంతన లభించింది. శిక్షపై సుప్రీంకోర్టుస్టే విధించిన నేపథ్యంలోరాహుల్ తిరిగి ఎంపిగా కొనసాగే అవకాశం ఉంది. అయితే మధ్యంతర ఉత్తర్వులనుపరిగణనలోనికి తీసుకుంటున్నట్లు లోక్‌సభ సచివాలయం తెలపాల్సి ఉంటుంది. రాహుల్‌పైవిధించినఅనర్హతవేటును ఎత్తివేస్తున్నట్లు మళ్లీ నోటిఫికేషన్ జారీచేయాలి. మరోవైపు సుప్రీంకోర్టు తాజా ఉత్తర్వులతోకేసు విచారణ పూర్తి అయినట్లుకాదు. శిక్షను రద్దుచేయాలంటూ సూరత్‌కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉంది. పూర్తిస్థాయిలో విచారణజరిగి రాహుల్ నిర్దోషిగా విడుదలయినా లేదంటే రాహుల్‌శిక్షకాలాన్ని రెండేళ్లకంటే తక్కువచేసినారానున్న ఎన్నికల్లోరాహుల్‌గాంధీ పోటీచేయవచ్చు. ఆగస్టు 11వరకూ పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం నిర్ణయంపైనే ఇపుడు కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

లోక్‌సభాపక్ష నాయకుడు ఆధిర్‌రంజన్‌చౌదరి తాను స్పీకర్‌ను కలిసి తీర్పు వివరాలను వివరించానని, అయితే తీర్పు కాపీ వెలువడిన తర్వాత లోక్‌సభ సచివాలయం పరిశీలించి చర్యలు తీసుకుంటుందని స్పీకర్ హామీ ఇచ్చారని ఆధిర్‌రంజన్ వెల్లడించారు. రాహుల్‌ను లోక్‌సభలోకి తీసుకువస్తామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కూడా ప్రకటించారు.

## కాంగ్రెస్ సీనియర్‌నేత జగ్‌దీష్ టైట్లర్‌కు ముందస్తు బెయిల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు జగదీష్‌టైట్లర్‌కు 1984నాటి సిక్కు దాడులకేసులో ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు ఆయనకు ముందస్తుబెయిల్‌మంజూరుచేసింది. ప్రత్యేక న్యాయమూర్తి వికాస్‌ధుల్ బెయిల్ మంజూరుకు ముందు కొన్ని షరతులు విధించారు. సాక్ష్యాలను తారుమారుచేయకూడదని, దేశాన్ని విడిచి వెళ్లకూడదని, అనుమతులు లేకుండా పర్యటనలు చేయకూడదని షరతులు విధించింది. పుల్‌బంగాస్ ప్రాంతంలోని గురుద్వారాను ధ్వంసంచేసి దగ్ధంచేసిన కేసులో 1984 నవంబరు ఒకటవ తేదీ ముగ్గురు సిక్కులు చనిపోయారు. ప్రధానిగా ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీని హత్యచేసిన తర్వాత మరుసటిరోజే ఢిల్లీలో చెలరేగిన అల్లర్లలో ఈ హత్యలు జరిగాయి.



స్వర్గీయ ఇందిరను ఆమె అంగరక్షకులుగా ఉన్న సిక్కు బాడీగార్డులే హత్యచేయడంతో సిక్కులపై భారీ ఎత్తున దాడులు విధ్వంసాలు జరిగాయి. ఈకేసులో ఆనాటి సిబిఐ దర్యాప్తు అనంతరం ఆయన్ను నిందితుడిగాచేర్చారు. అప్పటినుంచి విచారణజరుగుతున్న ఈకేసులో రౌస్ అవెన్యూకోర్టు లక్షరూపాయలు పూచీకత్తుపై ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. సిబిఐ ఆయన్ను అరెస్టుచేయకుండా ఛార్జిషీట్ దాఖలుచేసిందని, ఢిల్లీపోలీసులు లేదా సిబిఐ కాని టైట్లర్‌ను అరెస్టుచేయలేదని న్యాయమూర్తి గుర్తించారు. సిబిఐ కూడా ఆయనపై ఎలాంటి చర్యలను సిఫారసుచేయలేదని, మొదటి అనుబంధ ఛార్జిషీటులో కూడా ఇదే ప్రస్తావించినట్లున్యాయమూర్తి వెల్లడించారు. 2009మార్చిలోను, రెండో ఛార్జిషిట్ 2014 డిసెంబరులోను దాఖలుచేసింది. 40 ఏళ్ల గ్యాప్ తర్వాత ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు తమ ప్రకటనలుచేసారని న్యాయమూర్తి పేర్కొంటూ టైట్లర్ దర్యాప్తునకు పూర్తిగా సహకరించారని పేర్కొన్నారు. జస్టిస్ నానావతి కమిషన్ నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం సిబిఐని దర్యాప్తుకు ఆదేశించింది. టైట్లర్ వివిధ నాయకులపై నమోదయిన కేసులపైనా సమగ్ర విచారణచేయాలని ఆదేశించింది. 2005 నవంబరులో సిబిఐ మళ్లీకేసును నమోదుచేసింది. అయితే టైట్లర్‌పై ఎలాంటి చర్యలకు సిఫారసుచేయలేదు. ఈ ఏడాది మేనెలలోనే అనుబంధ ఛార్జిషీటును కూడా దాఖలుచేసింది.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండచరియలు 19 మంది గల్లంతు

**డెహ్రాడూన్, ఆగస్టు 4:** ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న వర్షాలతో అకాల వరదలు తలెత్తడంతో కొద్ది రోజులుగా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. శుక్రవారం కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లే గౌరీకుండ్ ప్రాంతంలో వరదల కారణంగా కొండచరియలు విరిగిపడడంతో ఇళ్లు, దుకాణాలు ధ్వంసం కాగా, పలువురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు 19 మంది ఆచూకీ గల్లంతైనట్లు అంచనా వేస్తున్నారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అయితే కొండచరియల కొంద ఎవరూ లేరని గుర్తించిన అధికారులు, గల్లంతైన 19 మంది వరదల్లో కొట్టుకుపోయింటారని అనుమానిస్తున్నారు. వారి కోసం సహాయక బృందాలు గాలింపు ముమ్మరం చేసినట్లు తెలిపారు. గల్లంతైన వారిలో నేపాల్‌కు చెందిన యాత్రికులు కూడా ఉన్నట్లు సమాచారం. కొండచరియలు విరిగి పడుతుండడంతో గురువారం ఉదయం నుంచి గంగోత్రి జాతీయ రహదారితోపాటు, నంద్‌ప్రయాగ్ ప్రాంతంలో బద్రినాథ్ జాతీయ రహదారిని అధికారులు మూసేశారు. వరద ఉద్ధృతి తగ్గుముఖం పట్టిన తర్వాత ఈ దారి గుండా ప్రయాణికులకు అనుమతిస్తామని తెలిపారు. అయితే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీగా వస్తున్న వరద సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తుందని అధికారులు వెల్లడించారు.

# రంగంలోకి బుల్డోజర్లు - నిందితుల ఇళ్ల కూల్చివేత

**ఛండీగఢ్, ఆగస్టు 4:** హర్యానాలోని నూహ్ జిల్లాలో అల్లర్లకు కారణమైన నిందితులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నూహ్ జిల్లాలోని తావుడులో అక్రమంగా నిర్మించిన 250 గుడిసెలను తొలగించారు. అక్రమంగా వలసవచ్చిన వీరు అల్లర్లలో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు. బంగ్లాదేశ్ నుంచి గత నాలుగేళ్లలెట వలస వచ్చిన వారు ఇక్కడ స్థలాలను కబ్జాచేసి ఈ పూరి గుడిసెలు నిర్మించినట్లు హర్యానా పట్టణాభివృద్ధి శాఖ చెబుతోంది. భారీ ఎత్తున పోలీసు దళాలు శుక్రవారం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. రాళ్లదాడులు, దుకాణాల లూటీల్లో వీరు పాల్గొన్నారని పోలీసులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన సిసిటివి దృశ్యాలను పోలీసులు సేకరించారు. ఈ మేరకు వారు దాడుల చేస్తున్న ఫోటోలు, విడియోలను విడుదల చేశారు. ఇదే విధమైన ఆపరేషన్‌ను నల్హార్ గ్రామంలో కూడా పోలీసులు చేపట్టారు. ఈ గ్రామంలో భారీ సంఖ్యలో వాహనాలను దహనం చేసిన విషయం విదితమే. నూహ్ అల్లర్ల వెనక ఉన్న 50 మంది కుట్రదారులను పోలీసులు గుర్తించారు. దీనిపై నూహఖ్ ఎస్పీ వరుణ్ సింగ్లా మాట్లాడుతూ'స్థానిక శాఖల అధికారులు కూల్చివేతలను చేపట్టారు. మేము వారికి భద్రత కల్పిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఎడిజిపి మమతా సింగ్ వద్ద ఓఎస్‌డిగా పనిచేస్తున్న నరేందర్ మాట్లాడుతూ,' శాంతిభద్రతలకు సమస్యాత్మకంగా మారిన అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నాం' అని వెల్లడించారు. దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారిపై స్థానిక అధికారులు 45 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. అల్లర్లు జరిగిన వర్గాల్లో అమర్చిన సిసిటివిల్లో నమోదైన దృశ్యాలను సైబర్ పోలీసుల బృందం సేకరిస్తోంది. ఓ వర్గం ఆధ్యాత్మిక యాత్ర చేపట్టిన సమయంలో సెలవులో ఉన్న నూహ్ జిల్లా ఎస్పీ వరుణ్ సింగ్లాపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అతడిని భివాని ప్రాంతానికి బదిలీ చేసింది. అతడి స్థానంలో ఎడిజిపి వద్ద ఓఎస్‌డిగా పనిచేస్తున్న నరేంద్ర బిజ్రానియాను నూహ్ ఎస్పీగా నియమించింది. నూహ్‌లో యాత్ర సమయంలో వరుణ్ సెలవులో ఉండగా, పాల్వాల్ ఎస్పీ లోకేందర్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. యాత్ర సమయంలో ఇక్కడ జరిగిన దాడులు, ఆ తర్వాత మత విద్వేషాలుగా మారి ఇతర ప్రాంతాలకు కూడా పాకిన



విషయం విదితమే. ఇదిలా ఉండగా, నూహ్ జిల్లా ఎస్పీ వరుణ్ సింగ్లా అల్లర్లు చెలరేగే ముందు రోజే సెలవులపై వెళ్లారు. దీంతో ఘర్షణలు మొదలైన సోమవారం నుంచి నూహ్ తాత్కాలిక ఎస్పీగా ఐపిఎస్ అధికారి నరేంద్ర బిజర్నియా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన గతంలో 2020 ఫిబ్రవరి నుంచి 2021 అక్టోబర్ వరకు నూహ్ జిల్లాలో పోలీస్ బలగాలకు అధిపతిగా ఉన్నారు. తాజాగా వరుణ్ సింగ్లా 160 కిలోమీటర్ల దూరంలోని బివానీ జిల్లాకు ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. సింగ్లా స్థానంతలో నూహ్ శాశ్వత ఎస్పీగా శుక్రవారం నరేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు హర్యానా ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ మత ఘర్షణలకు కారణమైన వారిని విడిచిపెట్టబోమని, రాష్ట్రంలో పరిస్థితి వేగంగా సాధారణ స్థితికి వస్తోందని పేర్కొన్నారు.

## ఇథియోపియాలో మిలీషియా తిరుగుబాటు అత్యవసర పరిస్థితి విధించిన ప్రభుత్వం


**అడ్డీస్ అబాబా, ఆగస్టు 4:** ఆఫ్రికా ఖండంలోని ఇథియోపియా దేశ ప్రభుత్వం అత్యవసరపరిస్థితి విధించింది. ఇథియోపియాలోని అమ్‌హారాలో మిలిటరీ ఫ్యానో మిలీషియా సభ్యులకు మధ్య కొంతకాలంగా ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ వారం మొదట్లో ప్రారంభం అయిన ఈ ఘర్షణలు ఉధృతం కావడంతో అక్కడ భద్రతా సంక్షోభం ఏర్పడింది. పరిస్థితి చేయిదాటిపోతోందని భావించిన అమ్‌హారా ప్రాంతీయ ప్రభుత్వం ఫెడరల్ అధికారులను అదనపు సాయం కోరింది. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ఇథియోపియా ప్రధానమంత్రి అబీ అహ్మద్ కార్యాలయం ప్రకటించింది. ఉత్తర్వులు కేవలం అమ్‌హారా నగరానికి మాత్రమేపరిమితం చేసారా లేక మొత్తం దేశానికి వర్తింపచేస్తున్నారా అన్నది కూడా స్పష్టం కాలేదు. జరుగుతున్న దారుణాలను సాధారణ న్యాయవ్యవస్థప్రకారం నియంత్రించడం కష్టంగా మారింది. అందుకే అత్యవసర పరిస్థితిని ప్రకటించాల్సి వచ్చిందని ఆప్రకటనలో వెల్లడించారు. అత్యవసరస్థితి అమలుకు రావడంతో ఎక్కువమందిప్రజలు గుమికూడటానికి వీల్లేదు. పోలీసులు వారంటు లేకుండానే ఎవరినైనా



అరెస్టుచేయొచ్చు. కర్ఫ్యూలు విధించే అవకాశం ఉంది. పొరుగున ఉన్న టిగ్రే ప్రాంతంలో రెండేళ్లపాటు అంతర్యుద్ధం కొనసాగిన సమయంలో ఫ్యానో మిలిటరీకి అటే ఇఎన్‌డిఎఫ్‌కి కీలక మిత్రుడిగా వ్యవహరించింది. ఆ అంతర్యుద్ధం గతేడాది నవంబరులో ముగిసిపోయింది. ఇటీవల ప్రాంతీయ పారా మిలిటరీ సమూహాలను బలహీనపరిచేందుకు ఫెడరల్ అధికారులు ప్రయత్నంచేసిన కారణంగా వారి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇఎన్‌డిఎఫ్ బలగాలు మిలీషియా సభ్యులమధ్య గోండార్‌లోని విశ్వవిద్యాలయం సమీపంలో గురువారం తీవ్రమైన పోరాటంజరిగిందని స్థానికులు చెప్పారు.ఇఎన్‌డిఎఫ్ బలగాలు యూనివర్సిటీని తమ అధీనంలోకి తెచ్చుకుంది. తర్వాత కొద్దిసేపటికే ఫ్యానో తీవ్రంగా ప్రతిఘటించింది. అనంతరం నగరం మొత్తాన్ని ఆక్రమించే ప్రయత్నాలుచేసినా అవిఫలించలేదు. మిలిటరీ విశ్వవిద్యాలయ పరిసరాలనుంచి వెనక్కిమళ్లిందని ఓ అధికారి వెల్లడించారు. తాజా పరిణామాలపై ఓ అజ్ఞాత మిలీషియా సభ్యుడు మాట్లాడుతూ అమ్‌హారా రాజధాని బహిర్‌దార్‌ను మిలీషియా సభ్యులు చుట్టుముట్టడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పాడు. రాజధాని నగరానికి 30 కిలోమీటర్లదూరంలోని మేరావిని తాము స్వాధీనంచేసుకున్నామన్నాడు. అయితే ఎంతవరకూ వాస్తవం అనేది నిర్ధారణ కావాల్సి ఉంది. ప్రస్తుతం ఘర్షణలు చెలరేగుతున్న ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు స్తంభించిపోయాయి. అధికారులు విమానయాన సర్వీసులను రద్దుచేసారు.

## సెషన్స్‌కోర్టులో న్యాయపోరాటం చేస్తా

## స్టే ఉత్తర్వులు స్వాగతిస్తున్నా: పూర్ణేష్‌మోడీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** రాహుల్‌గాంధీపై క్రిమినల్‌పరువునష్టంకేసు దాఖలుచేసిన గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేష్‌మోడీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడిన కేసులో స్టే రావడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ తీర్పును స్వాగతిస్తున్నామని, సెషన్స్ కోర్టు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. సుప్రీంకోర్టులో రాహుల్‌గాంధీ దాఖలుచేసిన అప్పీలును డిస్మిస్‌చేయాలని వాదించారు. మోడీ ఇంటిపేరుతో ఉన్నవారందరినీ రాహుల్ అవమానించారని, ప్రత్యేకించి గుజరాత్‌లోనిమోధ్‌వానిక్ కులానికి చెందినవారిని కించపరిచారన్నారు. ఈకేసు దాఖలుచేసిన విధానం, క్రమపద్ధతిని వివరిస్తూ దిగువకోర్టుల్లో తమకు సానుకూలమైన ఉత్తర్వులు లభించాయన్నారు. సూరత్‌లోని దిగువకోర్టులో పిటిషన్ దాఖలుచేసామని, కోర్టు ఆయనకు రెండేళ్లజైలుశిక్ష విధించిందని అన్ని వాదనలు విన్నతర్వాతనే 2023లో శిక్ష వేసిందన్నారు. రాహుల్ సూరత్ సెషన్స్ కోర్టులో స్టే పిటిషన్‌దాఖలుచేసారని, అయితే కోర్టు తిరస్కరించిందని, ఆనాటి తీర్పు తమకు అనుకూలంగా ఉందన్నారు. ఆ తర్వాత రాహుల్ హైకోర్టుకువెళ్లారని, అక్కడ కూడా స్టేకు తిరస్కరించిందని, అప్పుడు కూడా తమకు సానుకూలంగా వచ్చిందన్నారు. అత్యంత అరుదైన కేసుల కేటగిరీకిందకు రాహుల్‌కేసు రాదని పూర్ణేష్‌మోడీ వాదించారు.

సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్‌గవాయి, సంజయ్‌కుమార్,పిఎస్‌నరసింహాలతోకూడిన న్యాయస్థానం ప్రముఖులపై చేసే విమర్శలు జాగ్రత్తగా ఉండాలని, ప్రత్యేకించి ప్రజాజీవితంలో ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## పవార్,థాకరే ఆధ్వర్యంలో'ఇండియా' మూడోసమావేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4: దేశంలోని** 26 రాజకీయ విపక్షాలు అన్నీ ఇప్పటివరకూ రెండుసార్లు జరిగిన భేటీ అనంతర ంమూడోసారి ముంబయిలో సమావేశం అవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ సమావేశాన్ని ఉద్ధవ్‌థాకరే శివసేన, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌లు నిర్వహిస్తారని కూటమి నేతలు వెల్లడించారు. ఈనెల 31, సెప్టెంబరు ఒకటి తేదీల్లోముంబయిలోజరుగుతుందని ప్రకటించారు. అంతకుముందు ఈ సమావేశాన్ని ఈనెల 25,26 తేదీల్లోనిర్వహించాలని నిర్ణయించారు. అయితే కూటమిలోని ఎక్కువమంది నాయకులు వారికి ఇతరత్రా ముఖ్యమైన పనులున్నందున ఆరోజు వీలుపడదని స్పసష్టం చేయడంతో సమావేశం తేదీలను మార్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసేందుకుగాను ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలకు ముందు ఈ కూటమి కనీసం



ఐదారుసార్లు సమావేశాలు జరుపుకుంటుందని కూటమి నేతలు కొందరు వెల్లడించారు. ఇండియా కూటమి సభ్యులు అధికారంలో లేనిరాష్ట్రంలో మొట్టమొదటిసారి ఎన్సీపీ, శివసేనథాకరే వర్గాలు ఈ భేటీ నిర్వహిస్తుండటంతో ఈ మూడో భేటీకి సర్వత్రా ప్రాముఖ్యత నెలకొంది. అంతకుముందు అనేక తేదీలను గుర్తించి చర్చలు జరిపినప్పటికీ వివిధ పార్టీల్లోనినాయకులు ముందస్తుగా ఏర్పాటుచేసుకున్న కార్యక్రమాల కారణంగా ఆగస్టు 31, సెప్టెంబరు ఒకటవ తేదీకి సమావేశం కావాలని నిర్ణయించారు. 26 ప్రతిపక్ష పార్టీల్లో కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జేడీ, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేనయుబిటి, ఎస్పీ,ఎస్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ, ఆర్‌ఎల్‌డీ, ఎండిఎంకె, కొగునాడు మక్కల్ దేశీయ కట్చి, విసికె, ఆర్‌ఎస్‌పి, సిపిఐఎంఎల్, ఫార్వర్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస్‌జోసెఫ్ వర్గం, కేరళ కాంగ్రెస్ మణి వర్గం, అప్నాదళ్ కమేరావాడి, మణితనేయ మక్కల్ కట్చి వంటి పార్టీలున్నాయి.

05-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:20 AM Page 1



# దేశ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయం వెన్నెముక

## - రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 04, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ ఆర్థిక అభివృద్ధికి వ్యవసాయ రంగం వెన్నెముకలాంటిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు.



శుక్రవారం కలెక్టరేట్ లోని స్పందన వీసి హాలు నందు సిఆర్. మీడియా అకాడమీ, జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం-సంస్కరణలు అనే అంశంపై రైతులతో చర్చాగోష్టి సదస్సుకు ఆయనతోపాటు జిల్లా వ్యవసాయా సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, డిఎఓ సుబ్బారావు, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన శాఖ డిడి చంద్రశేఖర్, రాష్ట్ర సెరికల్చర్ డైరెక్టర్ డా.సీతారాములు, వ్యవసాయ శాస్త్ర నిపుణులు డా.కృష్ణా, డా.శ్రీనాథ్‌లతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో వ్యవసాయ రంగానికి గల ప్రాధాన్యతను, వ్యవసాయంతో అభివృద్ధిపొందిన పలువురు రైతులతో ముఖాముఖి చర్చగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో 62% మంది జనాభా వ్యవసాయ రంగంపైనే ఆధారపడే జీవిస్తున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు, కౌలు రైతులు ఆయువుపట్టులాంటివారన్నారు. అనంతర జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం సాధారణ విస్తీర్ణం 2.84 లక్షల హెక్టార్లు ఉండగా, ఇప్పటి వరకు 66 వేల హెక్టార్లలో రైతులు వివిధరకాల పంటలు సాగుచేస్తున్నారన్నారు.

వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు వేయని రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలువ, అలసంద, పెసలు విత్తనాలను ప్రభుత్వం 80% సబ్సిడీతో అందిస్తున్నదన్నారు.

ఇందు కొరకు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పంటలు వేసుకొని రైతులను గుర్తించిన తరువాత జాబితాను సిద్ధం చేసి ఆన్‌లైన్ ప్రక్రియతో ఏడ్లికృషి యాప్ ద్వారా విత్తనాల సరఫరాను త్వరలో చేపట్టనున్నామన్నారు. వ్యవసాయ సలహా మండలా ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రైతులకు అన్ని విధాల మేలు జరుగుతోందని, వ్యవసాయంపైనే ఆధారపడిన రైతులను ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సహిస్తోందన్నారు.

# ఉమ్మడి అనంత నేతలతో చంద్రబాబు భేటీ



## - సమిష్టిగా కృషి చేస్తూ అన్ని ఎమ్మెల్యేలు, ఎంపి స్థానాలు గెలుపొందాలి - అక్రమ కేసులకు భయపడవద్దు.. - సాగు నీటి ప్రాజెక్టులపై దృష్టి సారించాలి - ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి

**కదిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త** ఉమ్మడి అనంత తెలుగుదేశం పార్టీ నేతలతో శుక్రవారం కదిరి నియోజకవర్గంలోని కొక్కంటి క్రాస్లఓని సిద్దారెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బేటీ అయ్యారు. ఈ సమావేశంలో వివిధ రకాల అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. తాగునీటి ప్రాజెక్టులు, పార్టీ అభివృద్ది, ప్రజా సమస్యలు, తదితర అంశాలపై చర్చించి నేతలకు దిశ నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి ఉమ్మడి అనంతపురంలోని 14 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలు గెలుపొందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రజలకు అవగాహన కలిగే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి పాటుపడే విధంగా ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. వైకాపా ప్రభుత్వ అరాచకాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఎం డగట్టాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కరించే విధంగా ముందుకెళ్లాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకు ముందు చంద్రబాబు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడి నియోజకవర్గ పరిస్థితులపై ఆరాతీశారు. కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి శాయాశక్తుల కృషి చేయాలని

ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల అధ్యక్షులు బికె.పార్థసారధి, కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, ఈరన్న, శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాస్టర్‌ప్లాన్, రాజధాని జోన్ల గురించి జగన్‌కు తెలియదా?

## - చట్టాలను ధిక్కరించి రాజధానిని నాశనం చేయాలనే కుట్ర

## - మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ధ్వజం



**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని జోన్ల గురించి సిఎం జగన్‌రెడ్డికి తెలియదా? పేదలకు ఆర్-3 రెసిడెన్షియల్ జోన్‌లోకాకుండా మొత్తం మాస్టర్ ప్లాన్‌ను డిస్ట్రర్బ్‌చేసి, మరలా ప్రత్యేకంగా 1402 ఎకరాలతో ఆర్-5 జోన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నాన్ పొల్యూటింగ్ ఇండస్ట్రియల్ జోన్‌లోని 570 ఎకరాలు, బిజినెస్ పార్క జోన్‌లోని 31 ఎకరాలు, టౌన్ సెంటర్ జోన్‌లోని 42 ఎకరాలు, రీజినల్ సెంటర్‌లోని 74 ఎకరాలు, ఇతరత్రా కలిసి మొత్తంగా 1402 ఎకరాలు లాక్కొని ప్రత్యేకంగా మరొక జోన్ ఏర్పాటు చేయాల్సి అవసరం ఏంటని ప్రశ్నించారు. రాజధానిని నాశనం చేయాలనే ఆలోచనతోనే జగన్ ఇలా మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని నమ్మబలికారని అన్నారు.. అవసరం లేకపోయినా గతంలోసుప్రీం కోర్టు చెప్పినదానికి విరుద్ధంగా ఇళ్లస్థలాల ముసుగులో ప్రత్యేకంగా ఆర్-5 జోన్ కేటాయించడాన్నే రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారని అన్నారు.. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వొద్దని రాజధాని రైతులు, ప్రతిపక్షాలు అనటం లేదని పేర్కొన్నారు.. పేదల నివాసాలకు సిద్ధంగా ఆర్-3 జోన్‌లోని 1675 ఎకరాలు సిద్ధంగా ఉండగా, అక్కడ కాకుండా రాజధాని అభివృద్ధికి దోహదపడే ఇతర జోన్లను నాశనం చేసి, భైములు లక్కోవడాన్నే తప్పుపట్టారని అన్నారు. సిఆర్డీఏ యాక్ట్, హైకోర్టు తీర్పు, సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిమరీ జగన్‌రెడ్డి రాజధానిని నాశనం చేయాలనే కుట్రలో భాగంగా పేదలకు ఇళ్లు అనే నాటకం మొదలెట్టారన్నారు.. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో 72 వేలమంది పేదకుటుంబాలు ప్రభుత్వమిచ్చే ఇళ్ల కోసం ఎదురుచూస్తుంటే మూడున్నరేళ్లుగా వారికి న్యాయం చేయని సిఎం వారికి రాజధానిలో ఇళ్లు కడతారా? అని ప్రశ్నించారు. తానొక్కడినే పేదల పక్షపాతి అయినట్టు,పదేపదే పేదల జపం చేస్తూ భూప్రపంచంలో అందరికంటే ఎక్కువగా వారిని వంచిస్తున్న జగన్‌రెడ్డి కుట్రలు, మోసాల్ని రాష్ట్ర హైకోర్టు భగ్నంచేసిందని పట్టాభి వ్యాఖ్యానించారు. అమరావతి అయినా, రాష్ట్రంలో అయినా నిజంగా పేదలకు న్యాయం చేసి, వారిజీవితాల్లో వెలుగులు నింపింది చంద్రబాబే అన్నారు. పేదలకు ఇళ్లప్లాట్లు అందనివ్వకుండా తెలుగుదేశం పార్టీ అడ్డుపడినట్టు జగన్‌రెడ్డి విషప్రచారానికి తెరతీశారన్నారు.. రాజధానిలో అనేక అవసరాల కోసం చంద్రబాబు దాదాపు21 జోన్లు ఏర్పాటుచేసి , 53,677 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. ప్రధానమైన ఆర్-3 జోన్‌లో నివాసాల కోసం 11,861 ఎకరాలు కేటాయించారని తెలిపారు.. దానిలో రాజధానికి భూములిచ్చిన రైతులకు, గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన వారికి ప్లాట్లు, ఇతర అవసరాలకు పోగా ఇంకా 1675 ఎకరాల భూమి మిగిలి ఉందన్నారు. గతంలో ఇదే ఆర్3 జోన్‌లోని భూమిలో 44 ఎకరాల్లో చంద్రబాబు 5,024 ఇళ్లను పేదల కోసం నిర్మించారని అన్నారు.

# శాస్త్రోక్తంగా చెంగల్వరాయస్వామి ధ్వజారోహణం

## ఆడికృత్తిక ఉత్సవాలకు శ్రీకారం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి వార్షిక ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, ప్రధానార్చకులు, అర్చకుల ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగాసాగాయి. శ్రీవల్లి దేవసేన సమేత శ్రీచెంగల్వరాయస్వామి ఉత్సవమూర్తికి దివ్యాలంకరణ చేసి కొలువుదీర్చారు.ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ సారధ్యంలో పూజా కార్యక్రమాలను ఆలయ సంప్రదాయం మేరకునిర్వహించారు. హోమాలు, కలశస్థాపన పూజలను నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణలతో చెంగల్వరాయస్వామి ఎదురుగా ధ్వజపతాక ముగ్గును తీర్చిదిద్ది ధ్వజారోహణ పూజలను వేదమంత్రోచ్చారణలతో శా స్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం హోమపూజలను జరిపి హోమగుండంలో పూజద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి గావించారు. అనంతరం కలశ ఉద్వాసన చేసి చెంగల్వరాయస్వామి మూలవిరాట్టుకు విశేషపూజలను జరిపి పూర్ణహారతి ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో కెవి.సాగర్‌బాబు దంపతులు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున ప్రసాద్,టెంపులుఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు ,ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమునస్వామి రాయల్, జయశ్యాం రాయల్, కొండూరు సునీత, రమాప్రభ,పసల సుమతి, లక్ష్మి,జయమ్మ,వైకాపా నాయకులు కోట్నూరు హరినాయుడు, సెన్నీర్‌కుప్పం శేఖర్, కంఠా ఉదయ్‌భాస్కర్‌నాయుడు, బాలాగౌడ్, సునీల్, తేజ తదితరులు పాల్గొన్నారు.వేద పండితులు అర్ధగిరి,గోవిందు వేదమంత్రాలు పఠిస్తుండగాఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. సూపరింటెండెంట్‌లు. ఎఇఓ, ఆలయ ఇన్స్పెక్టర్లు, పిఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చేస్తున్న తప్పులపై యుద్ధం

## -ప్రజా జీవితాన్ని వైఎస్సార్సీ అపహాస్యం - నా పర్యటనను అడ్డుపడిన ఉన్మాది

## -ప్రాజెక్టుల సందర్శనలో నిప్పులు చెరిగిన చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం చేస్తున్న తప్పులపై యుద్ధాన్ని ప్రకటించానని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పూతలపట్టులో యుద్ధభేరి బహిరంగ సభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మూడు జిల్లాల్లో తన పర్యటనలో ఎవరూ నాకు అడ్డురాలేదని, కానీ నేను పుట్టిన ఈ జిల్లాలో ఒక ఉన్మాది నాకు అడ్డుపడ్డాడని అన్నారు.. ప్రజాజీవితాన్ని అపహాస్యం చేస్తున్న ఒక అహంకారి నన్నుఅడ్డుకునే ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయనలాంటి వారిని చాలా మందిని చూశానన్నారు. దోచుకున్న డబ్బు ఉందని పెద్దిరెడ్డి అహంకారంతో ఎగిసిపడుతున్నారని అన్నారు. అధికారం ఇచ్చింది ప్రజలకు సేవ చేయటానికనిన, దోచుకోవటానికి కాదన్నారు. వైకాపా ఇచ్చిన ఒక ఛాన్స ..ఆఖరి ఛాన్స్ అవుతుందన్నారు. ఇదే చివరి ఎన్నిక ఆపార్టీకి అని పేర్కొన్నారు. నిన్న పులివెందులకు పోతే వైనాట్ పులివెందుల ..అనే స్లోగన్ విన్పించిందన్నారు.. సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చేసిన తప్పులపై యుద్ధాన్ని ప్రకటించానని అన్నారు. హంద్రీనీవాఫౌండేషన్ వేసింది అన్న ఎన్టీఆర్ అని అన్నారు.. రాబోయే రోజుల్లో ఈ ఐదు మండలాలకు హంద్రీనీవా నుంచి నీరు ఇచ్చే బాధ్యత నాది..అని అన్నారు. తాను అంగళ్ల గ్రామానికి వస్తే.. నన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు.. మనవాళ్ల తరిమితే పారిపోయారన్నారు. అక్కడ నుంచి పుంగనూరు వస్తే గొడవలు చేశారని అన్నారు. రౌడీ మూకలను అడ్డుపెట్టుకుని పెద్దిరెడ్డి మాపై దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. సిగ్గులేకుండా మళ్లీ చిత్తూరు బంద్ అని పిలుపునిచ్చారన్నారు. బుద్ధి ఉన్నవాళ్లు అయితే వాళ్లే దాడిచేసి .వాళ్లే బంద్‌కు పిలుపునిస్తారా? అని ప్రశ్నించారు. తాను పర్యటనకు వచ్చినపుడు వైకాపా వాళ్లు రోడ్డుమీదకు రాకుండా ఎస్పీఎందుకు నివారించలేదని అన్నారు. వారిని ఎందుకు కట్టడి చేయలేదని ప్రశ్నించారు. దీంతో తెదేపా సానుభూతిపరులు రోడ్లమీదకు వచ్చారని అన్నారు. అలాంటి సమయంలో ఇద్దరినీ పంపాలనిన, కానీ తెదేపా వారిపై ఎస్పీ ఎందుకు లాఠీచార్జి చేయించారని అన్నారు. తనకు కేంద్రం ఇచ్చిన ఎన్ఎస్జీ భద్రత ఉందని వాళ్ల లేకపోతే నాపైనా గొడ్డలి వేటు వేసేవాళ్లు ఏమో అని అన్నారు. తనను కట్టడి చేయటం సైకో వల్ల కాదన్నారు. బొబ్బిలి పులిలా అవుతానని, కొదమసింహంలా ఉంటానన్నారు. మీరు కర్ర తీసుకువస్తే నేను నేను కర్రతోనే సమాధానం చెబుతానని అన్నారు. హంద్రీనీవాకు చుక్కనీరు తేలేదని, రూ,5,036 కోట్లతో పనులు అని దోచుకున్నారని అన్నారు.. పుంగనూరు పుడింగ్ మంత్రవా? కాంట్రాక్టరువా అని అన్నారు. అవులపల్లిలో రైతులకు పరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టు కడతారట,రైతుల జోలికి వస్తే తాట తీస్తా..అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టటానికి నిబంధనలు ఉంటాయని, పెద్దిరెడ్డి చేసిన తప్పుడు పనికి ..ఆవులపల్లి కాంట్రాక్టర్‌పై రూ.100 కోట్ల జరిమానా వేశారని అన్నారు. నా ప్రయత్నాన్ని, సంకల్పాన్నిఎవరూ దెబ్బతీయలేదని, నా ఆలోచన రాష్ట్రం నష్టపోయిందన్నారు.

# ఆగస్టు 6, 7, 8 తేదీల్లో టిడిపి నేతల బృందం ప్రాజెక్టుల సందర్శన

## - ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని నిర్ణయం.. బికె.పార్థసారధి

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి నేతలు మరో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పట్ల వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎత్తి చూపుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొన్ని ప్రాజెక్టులను సీమ జిల్లాలో పర్యటించిన విషయం తెలిసిందే. చంద్రబాబును మార్గదర్శకంగా చేసుకుని పలు సాగునీటి ప్రాజెక్టులను పలు సాగునీటి పథకాలను పరిశీలించి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి నేతలు నిర్ణయానికి వచ్చారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో పలు ప్రాజెక్టులను సందర్శించాలని ప్రణాళిక రూపొందించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పరిశీలన, ఆగిపోయిన పనులు, రైతులకు నష్ట పరిహారం చెల్లించని విషయాలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర నాయకులు, ముఖ్య నాయకులు మూడు రోజులపాటు హంద్రీనీవా ప్రాజెక్టులను సందర్శిస్తారని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బికె.పార్థసారథి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 6వ తేదిన పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన జిల్లేడుబండ ప్రాజెక్టును సందర్శించి ఉంటుంది అని చెప్పారు. ఆగస్టు 7వ తేదిన మడకశిర నియోజకవర్గంలో జరిగిన హంద్రీనీవా సుజల స్రవంతి పనులు పరిశీలన ఉంటుంది అని, మడకశిర, అగళి, రొళ్ల, గుడిబండ, అమరాపురం మండలాల్లో పర్యటన ఉంటుంది అని ఆయన తెలిపారు. ఆగస్టు 8వ తేదిన పేరూరు, హంద్రీనీవా ప్రాజెక్టు పనులు పరిశీలన ఉంటుందని బికె.పార్థసారధి తెలిపారు.

# నేడు ఎస్ఆర్ఎంలో దౌత్య,విద్యావేత్తల సమావేశం

## - అంతర్జాతీయంగా ఉన్నత విద్య అవకాశాలపై చర్చాగోష్టి

**మంగళగిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు,దౌత్య,విద్యావేత్తల ప్రత్యేక సమావేశం జరగనుంది.యూనివరి స్టీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ విభాగం ఈ సమావేశ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.13దేశాల నుంచి రాయబారులు,విద్యా నిపుణులు సమావేశానికి హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి ముఖ్యఅతిధిగా రాష్ట్ర సమాచార కమీషనర్ పి.శామ్యూల్ జొనాధన్ గౌరవ అతిధిగా కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యావకాశాలు,విద్యా సంబంధ అభివృద్ధిపై ప్రత్యేక చర్చాగోష్టి నిర్వహించనున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలనచేసి [illegible] ప్రారంభించనున్నారని,యూనివరి స్టీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పేరున్న విద్యా నిపుణులు కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్వేత పేర్కొన్నారు.

# వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులు అభినందనీయులు - సిఎం జగన్

## జర్నలిస్టు రెహానా రచించిన టర్కీ ఎట్‌దయేట్ 7.8 పుస్తకాన్ని ఆవిష్కరించిన జగన్



**విజయవాడ, ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతికూల పరిస్థితులను సైతం ఎదురించే క్షేత్ర స్థాయిలో సాహసోపేతంగా వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులు అభినందనీయులను ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వ్యాఖ్యానించారు. నిజాలను నిర్భయంగా ప్రజలకు వివరించే అక్షరయోధులు చిరస్థాయిగా ఉంటారన్నారు,వర్తమాన పాత్రికేయ వ్యవస్థలో మహిళా జర్నలిస్టులు సత్యశోధనకు ఇస్తున్న ప్రాధాన్యతను మెచ్చుకోకుండా ఉండలేమన్నారు.సీనియర్ జర్నలిస్టు రెహన రచించిన టర్కీ ఎట్‌దయేట్ 7.8 పుస్తకాన్ని సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో భూకంప తీవ్రతకు అతలాకుతలం అయిన టర్కీలో రెహానా క్షేత్రస్థాయిలో పర్యటించి రిపోర్టింగ్ చేసారు.ఈ సందర్భంలో తీవ్ర సం క్షోభ సమయంలో క్షేత్రస్థాయిలో రిపోర్టింగ్ కష్టమని,రెహానా అక్కడి పరిస్థితులను,తన అనుభవాలు,అనుభూతులను పుస్తక రూపంలో తీసుకుని రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు (ప్రజావ్యవహారాలు) సజ్జల రామకృష్ణుడు మాట్లాడుతూ జర్నలిస్ట్ జీవితంలో సత్యశోధన కీలకమైందన్నారు.రెహానా వంటి జర్నలిస్టులు అరుదగా ఇప్పుడున్నారన్నారు.తాను జర్నలిస్టు ఎంతో సంతృప్తిగా ఎంతో మనోసంతృప్తితో పనిచేసేవాడినన్నారు. పాత్రికేయులకు క్షేత్ర స్థాయి అనుభవాలను ఎన్నో ఉంటాయని వాటిని అక్షరాలు మలిచి పుస్తకాలుగా ప్రచురిస్తే భవిష్యత్తు తరాలకు మార్గదర్శినిలుగా ఉంటాయని సమాచార శాఖ కమీషనర్ తుమ్మావిజయకుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# వైభవ్ జ్యూయలర్స్‌కు మరొక అరుదైన గుర్తింపు

**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త** శ్రీ విపుల్ షా అధ్యక్షతన రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) ఈనెల 3న ముంబైలో జరిగిన ఐఐజెఎస్ ప్రీమియర్ షో సందర్భంగా ఇండస్ట్రీ లెజెండ్ అవార్డులతో భారతదేశం అంతటా 20 మంది రిటైలర్లను పరిశ్రమలో వారి వృద్ధి, విజయాలను గుర్తించి సత్కరించిందని మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేటు లిమిటెడ్ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జె.రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంకు చెందిన వైభవ్ జ్యూయలర్స్ సిఎండి, గ్రంధి భారత మల్లికా రత్నకుమారి ఈ ఇండస్ట్రీ లెజెండ్లలో ఒకరుగా గుర్తించబడ్డారు.

# కొత్తగా కమిషనర్ బాధ్యతలు: పాత సమస్యలు శాఖల మధ్య సమన్వయంతో పరిష్కారమయ్యేనా?

**శ్రీకాళహస్తి,ఆగస్టు 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిని సమర్థవంతంగా పరిపాలిస్తూ,అభివృద్ది పథంలో నడుపుతూ,ఎన్నో పథకాలను అమలు చేస్తూ,రెవెన్యూ, దేవాదాయశాఖలో సమన్వయంగా పని చేసి పట్టణాన్ని క్లీన్ సిటిగా రూపొందించిన కమిషనర్ రమేష్‌బాబు కొత్తగా రెండవ సారి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన మళ్ళీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడంతో పట్టణాభివృద్దిని కాంక్షించే పలువురు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవను ప్రసంశించారు.వైకాపా అధికారం చేపట్టిన తరువాత శ్రీకాళహస్తి మున్సిపాలిటికి కౌన్సిల్ ఎన్నికలు జరగలేదు. దాంతో ప్రత్యేకాధికారుల పాలనలో సాగింది. అంతేకాక ఇక్కడ రెగ్యూలర్ కమిషనర్లు పని చేయలేకపోవటంతో మండల పరిషత్ నుంచి డెప్యూటేషన్‌మీద ఓ కమిషనర్‌ను ఎంఎల్‌ఏ తెచ్చుకున్నారు. ఆయన డెప్యూటేషన్ కాల పరిమితి ఈనెల 4తో ముగిసింది. దాంతో రాబోవు ఎ న్నికలను దృష్టిలో ఉంచుకొని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో నడుపుతూ అందరిని కలగొలుపుగా నడిపించే కమిషనర్‌గా మంచి పేరు ఉన్న రమేష్‌బాబును నియమించుకున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టారు. బాధ్యలు చేపట్టిన వవెంటనే రమేష్‌బాబు శానిటేషన్ మీద దృష్టి పెట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావును సూచించారు. అలాగే మున్సిపల్ రాబడిని పెంచుకొనుటకు, సకాలంలో పన్నులు వసూలు చేయటానికి రెవెన్యూ అధికారి పిఎంవి నారాయణరెడ్డితో సమీక్షించుకున్నారు. కాళహస్తి మున్సిపాలిటి అభివృద్ధికి రమేష్‌బాబు 2017-2019లో బాధ్యతా యుతంగా జవాబుదారితనంతో పని చేసారు. ప్రభుత్వాలు మంజూరు చేసే పథకాలను సకాలంలో సద్వినియోగం చేసుకోవటంలో ఆయన ప్రణాళికా బద్ధంగా పని చేసారు. నిధులు సాధించటం నాయకుల పని కాగా వాటిని బాధ్యతా యుతంగా సద్వినియోగం చేయటంలో కమిషనర్‌గా రమేష్‌బాబు పరుగులు తీసారు. ఆయన పని చేసినపుడు టిడ్కో ఇళ్ళు 6వేలు మంజూరు అయ్యాయి. వాటి నిర్మాణం, లబ్దిదారుల ఎంపిక, వారికి కేటాయింపులు చేసారు. పనులను కాంట్రాక్టర్లు పూర్తి చేయుటకు వారి వెంట పడి పరుగులు తీయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన అమృత పథకంలో మంజూరు అయిన నిధులను సద్వినియోగం చేయటంలో ఆయన కృషి ప్రసంశనీయంగా చెప్పవచ్చు.స్వర్ణముఃఖి నదిలోని మురుగునీటిని ఊరుబయటకు పంపి శద్ధి చేసి మంచినీటిగా పంటపొలాలలకు వాడుకునేందుకు రచించిన పథకాన్ని అమలు చేయటంలో ఎంతో కృషి చేసారు.రూ.26కోట్లతో అమృతపథకంలో సెవెరేజ్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటుకు శంకుస్థాపనలు చేయించారు. కాంట్రాక్టర్లను పరుగులు తీయించి పనులు ప్రారంభించుటకు సన్నాహాలు చేసారు. కాగా అయ్యలనాడు చెరువును ఆధునీకరించుటకు అక్కడ బోట్ క్లబ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేసారు.ఇక్కడ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో నిధులుచాలకుండా ఆ నిధులతో మున్సిపల్ ఆవరణను ఆధునీకరణ పనులు చేపట్టారు. శ్రీకాళహస్తి పట్టణం పుణ్యక్షేత్రం కాబట్టి ఇక్కడకు ప్రతి రోజూ వేలాది మంది అతిదులు వస్తుంటారు. కాబట్టి టెంపుల్‌టౌన్‌లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.గతంలో పని చేసినపుడు అలాగగే శ్రద్ధ వహించారు. ప్రస్తుతం వస్తూనే ఈ అంశంపై స్పందించారు. గతంలో దేవస్థానం నాలుగుమాడావీధులను శుభ్రం చేయటానికి 54 మంది మహిళను కేటాయించారు. వారితో సమన్వయం చేసి పనులు చేయించుకుని క్లీన్ సిటిగా తీర్చి దిద్దారు.



నాలుగుమాడావీధుల్లో పారిశుద్య కార్మికులు చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం

# పెద్దిరెడ్డి అండతో పేట్రేగిన వైఎస్సార్సీ గూండాలు

## - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ గూండాలు చంద్రాబునాయుడుపై దాడులకు తెగబడుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. అంగల్లు, పుంగనూరుల్లో శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి పథకం ప్రకారం దాడులు చేయించారని ఆరోపించారు. జెడ్‌ప్లస్ రక్షణ ఉన్న చంద్రబాబుపై దాడికి తెగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారంలో ఉన్న వారే భౌతిక దాడులు చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారన్నారు. శుక్రవారం నాటి ఘటనలకు సీఎం జగన్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రాజకీయాలకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అతని జాగీరు కాదని కాలవ హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత పర్యటనలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను విస్మరించిన జగన్ ప్రభుత్వంపై కేంద్రం దృష్టి పెట్టాలన్నారు. ప్రజాస్వామ్య వాదులందరూ వైసీపీ అరాచకాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.




# కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల కుటుంబాలకు జీవన భరోసా

## -తెలంగాణా బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పేద,మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు జీవన భరోసాను కల్పిస్తోందని తెలంగాణారాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం అన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే వెయ్యిఏనుగుల బలం వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్‌కు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. బిసి కమిషన్ చేస్తున్న అధ్యయనంకు స్వామివారిదీవెనలు కోరానన్నారు. తెలంగాణా బిసిల అభివృద్ధికి ,ప్రజల సంక్షేమానికి ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు డాక్టర్ వకుళాభరణం తెలిపారు. ప్రజల జీవనప్రమాణాల మెరుగుదలకు పలు సిఫార్సులను ప్రభుత్వానికి త్వరలో అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు, అనుచరులతో కలసి డాక్టర్ వకుళాభరణం తిరుమలకు చేరుకుని ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్ళారు. టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లుచేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అప్పాజా రాష్ట్ర అధ్యక్షునిగా సినీయర్ ఫోటో గ్రాపర్ చలసాని విజయభాస్కర్ ఎన్నిక



**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోషియేషన్(అప్పాజా) అధ్యక్షునిగా సీనియర్ ఛాయాగ్రహకుడు డాక్టర్ చలసాని విజయభాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హిందు ఫోటో గ్రాఫరుగా సుదీర్ఘకాలం పనిచేసి సీహెచ్‌వీఎస్ విజయభాస్కరరావు ప్రసు తం ఫ్రీలాన్సర్‌గా పనిచేస్తున్నారు.పలు రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ అవార్డులను ఎన్నుకున్నారు.అప్పాజా ఏపీయు డబ్ల్యుజెకు అనుబంధ సంస్థగా ఉంది. ప్రధాన కార్యదర్శిగా వీ,రూబెన్ బెసాలియల్(విజయవాడ), కోశాధికారిగా జి.మహేష్(విజయవాడ), ఉపాధ్యక్షులుగా ఎన్.సాంబశివరావు(విజయవాడ), వి.పెద్దిరాజు(వైజాగ్),.షేక్ రియాజుద్దీన్(ఏలూరు), జి.గిరిబాబు(తిరుపతి).సంయుక్త కార్యదర్శులుగా సిహెచ్‌మస్తాన్(విజయవాడ), కె.విక్టర్ డేనియల్(అనంతపూర్). దూదేకుల హుస్సేన్(కర్నూల్) వీఆర్ ఉమామహేశ్వరరావు(గుంటూరే) ఎన్నియ్యారు.పలువురు వివిద ప్రాంతాలనుంచి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.



# ఎంపీ విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బెండాళం పద్మావతి

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డిని శుక్రవారం ఉదయం విశాఖ విచ్చేసిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డితో కలిసి స్వాగతం పలికిన ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్ఆర్సీపీ మహిళా జోనల్ ఇన్చార్జి బెండాళం పద్మావతి మరా ్యదపూర్వకంగా కలిశారు.

# పేదల ఇళ్లు అడ్డుకొని రాక్షసానందం పొందుతున్న టీడీపీ

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

అమరావతిలో పేదల ఇళ్ల నిర్మాణానికి తాత్కాలిక బ్రేక్ పడగానే టీడీపీ చంకలు గుద్దుకుంటూ రాక్షసానందం పొందుతోందని రాజ్యసభ సభ్యులు వైకాపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలపై స్పందించారు. అమరావతిలో వరుస పిటిషన్లతో ఇళ్ల నిర్మాణాన్ని అడ్డకొని విజయం సాధించామని ఆ పార్టీ నేతలు శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. అవగాహనలేని నేతకు యువగళం యాత్ర ఎందుకు అని ప్రశ్నించారు. ధాన్యాన్ని బస్తాలు పుట్లలో కొలవడం లెక్కించడం చేస్తారు. అయితే పుట్టి అని పలకడమేరాని చిన్నబాబు (లోకేష్) వ్యవసాయం రంగం రైతుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అరటి పంటను తన తండ్రి చంద్రబాబు తీసుకొచ్చారని అన్నప్పుడే ఆజ్ఞానంతో ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును కూడా సరిగా చదవలేని అతని పరిస్థితి స్పష్టమవుతుందని అన్నారు. మరి యువగళం యాత్రలు ఎందుకో బాబు పురరాలోచించుకోవాలని హితవు పలికారు.

### ఏషియా మార్కెట్లో దూసుకుపోతున్న భారత్

ఏషియాలో జపాన్ తర్వాత దూసుకుపోతున్న మార్కెట్గా భారత్ గ్లోబల్ స్టాక్ మార్కెట్ సంస్థ మోర్గాన్ స్టోన్లీ ఓవర్ వెయిట్ ర్యాంక్ ఇవ్వడం గర్వించదగ్గ విషమని అన్నారు. చైనా ర్యాంక్ను మిగతా 11లో

# భీమిలి అసెంబ్లీ సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి





విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కలెక్టర కార్యాలయంలో శుక్రవారం టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి విడుదల రజని ముఖ్యఅతిధిగా పాల్గొని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్యఅతిధి టీటీడీ చైర్మన్ వైవి సబ్బారెడ్డికి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఘనమైన సాదర స్వాగతం పలకడం జరిగింది. సమీక్ష సమావేశంలో భాగంగా ఈ నాలుగు ఏళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తోడ్పాటుతో భీమిలి నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు చేసిన వివిధ రకాల అభివృద్ధి పనులు కోసం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వివరించడం జరిగింది. అనంతరం సమీక్షలో భాగంగా భీమిలి నియోజకవర్గం పరిధిలో గల అర్బన్ రూరల్లలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలును కలెక్టర్ సుబ్బారెడ్డి దృష్టిలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు పెట్టడం మిగతా 11లో

# చంద్రబాబు హయాంలోనే మహిళలకు న్యాయం జరిగింది

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

చంద్రబాబు హయాంలోనే మహిళలకు న్యాయం జరిగింది అని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర మహిళలకు భరోసా ఇవ్వాలనే సంకల్పంతో చైతన్య రథం ద్వారా మహాశక్తి కార్యక్రమాన్ని తీసుకువెళ్లడానికి ఉత్తర నియోజవర్గంలో చైతన రథంను నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం ఆయన కార్యాలయం వద్ద ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుంచి 40 రోజులు పాటు ఈ రథం తిరుగుతుంది మహిళలకు చైతన్యం తెచ్చే దిశగా ఈ యాత్రసాగుతుందని అన్నారు. దివంగత ఎన్టీఆర్ మహిళలకు కి పెద్దపీట వేశారు. ఆస్తిలో సమాన హక్కులు, మహిళలు మిగతా 11లో

# విశాఖపట్నంకు కేటాయించబడ్డ రైల్వే ప్రాజెక్టులపై పార్లమెంట్లో బీజేపీ ఎంపీ జీవీఎల్ ప్రశ్న



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖకు రూ. 800 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయనీ కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం విశాఖ రైల్వే ప్రాజెక్టులకు భారీ స్థాయిలో నిధులు కేటాయించినందుకు గాను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి రైల్వే మంత్రికి కృతజ్ఞతలు ఎంపీ జీవీఎల్ నరసింహారావు తెలియజేశారు. ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖ రైల్వేలపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా విశాఖలో దాదాపు రూ. 800 కోట్ల విలువైన పలు రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఈ ఏడాది మంజూరు చేసినట్టు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కొత్తగా మంజూరైన ప్రాజెక్టులలో ఈ క్రిందవున్న ఏప్రిల్ 27న 159.47 కోట్లతో విశాఖ–గోపాలపట్నం, మధ్య 3వ, 4వ లైన్ల కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ మంజూరు అయిందనీ, అలాగే ఈ సంవత్సరం ఏప్రిల్ దువ్వాడ మరియు సింహాచలం నార్త్ మధ్య 302.20 కోట్లతో 3వ మరియు 4వ లైన్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ మంజూరు చేయబడింది. 154.28 కోట్ల వ ్యయంతో వడ్లపూడి, గేట్ జంక్షన్ క్యాబెన్ మధ్య 3వ 4వ లైన్ల కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ గంగవరం పోర్టు విశాఖ స్టీల్ప్లాంట్ మధ్య టై లైన్తో సహా మంజూరు చేశామని పెందుర్తి, సింహాచలం నార్త్ మిగతా 11లో

# రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్కు పురందేశ్వరి వినతి



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖపట్నం విమానాశ్రయంలోని రన్ వే పది సంవత్సరాలకు ఒకసారి పునఃప్రారంభించబడు తుందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్కు పురందేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. మేము 2009లో చివరిసారిగా ఈ పునఃప్రారంభం జరిగిందని అర్థం చేసుకోవడానికి మేము ఎదుర్కొన్నప్పుడు అపూర్వమైన, దురదృష్టకర కోవిడ్ 19 ఎపిసోడ్, అదే చేపట్టలేదు తేదీ వరకు విమానాశ్రయాన్ని నియంత్రించే నావికాదళం ఈ నిర్ణయాన్ని తీసుకుందన్నారు. రాత్రిపూట సుమారు 5 నెలలు మూసి వేయబడతాయి. రాత్రి సేవలను అంతరాయం కలిగిస్తాయి. ఇది 12 విమాన సేవల సేవలను అంతరాయం కలిగిస్తుందన్నారు. వాటిలో ఒకటి కూడా సింగపూర్ ఎయిర్లైన్స్ సింగపూర్కు ప్రయాణికులను మాత్రమే కాకుండా ఇతర దేశాలు కూడా ఈ మూసివేత సమయాలు ఢిల్లీకి విమాన సేవలను కూడా అంతరాయం కలిగిస్తాయని అన్నారు. హైదరాబాద్, బెంగళూరు, కోల్కటా, పూణె, వైజాగ్ ఒక అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక కేంద్రం, ఇది ఫార్మా వస్త్ర, ఆక్వా అవసరాలను తీరుస్తుందన్నారు. ఇతర రంగాలు, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు, ఈ దురదృష్టకర రాత్రి పూట విమానాశ్రయాన్ని మూసివేయడం వల్ల ఆర్థిక వ్యవస్థకు ఆటంకం కలుగుతుందన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు, కోల్కటా, పూణె, వైజాగ్ వ్యాపారం విశాఖ తరపున మీకు మా హృదయపూర్వక అభ్యర్థన రాత్రి 10.30 నుంచి ఉదయం 6.30 వరకు (8 గంటలు) విమానాశ్రయం మూసివేయాలని డి.పురందేశ్వరి ఆ ప్రకటనలో కోరారు.

# పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిపై సమీక్షా సమావేశం

## పాల్గొన్న ఇన్చార్జి ఆడారి ఆనంద్కుమార్





విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి విడదల రజనీ ఆధ్వర్యంలో రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పనులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్కుమార్ పాల్గొని వారి నియోజకవర్గం సమస్యలను వివరించారు. అనంతరం దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలపై విపులంగా సమీక్షించి వాటిపై చేపట్టవలసిన చర్యలు గురించి అధికారులకు సంబంధిత శాఖాధిపతులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సమీక్షించిన సమస్యలు ఏకేసీ కాలనీ 432గృహాలకుక స్థలం కేటాయింపు, పారిశ్రామిక ప్రాంతంలో గల కొండవల ప్రాంతాల నుండు డ్రైన్లు రిటైనింగ్ వాల్స్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవడం నియోజకవర్గంలో కొత్తగా యూపీ హెచ్సీ కేటాయింపు నియోజకవర్గం పరిధిలో రైల్వే సమస్యలపై సమగ్ర దర్యాప్తు సంబంధిత శాఖాధికారులతో ఉమ్మడి సమావేశం నిర్వహణ, రెవెన్యూ సమస్యలపై సాధ్యసాధ్యం పరిశీలించి వారికి కేటాయింపులు చేయడం, కుమారి కళ్యాణమండపం ఎన్ఎస్టిఎల్ గేటు వరకు డబల్ రోడ్డు నిర్మించడం పంచగ్రామాల సమస్యలు కంపర పాలెం నిర్వాసితుల కానీ వారికి భూహక్కుపై రీసర్వే, వార్డుల వారీగా కార్పొరేటర్లు తెలిపిన సమస్యలు చర్చించారు. ఈ సమస్యలన్నిటిపై 15 మిగతా 9లో

# వైభవ్ జ్యూయలర్స్కు మరొక అరుదైన గుర్తింపు






విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

శ్రీ విపుల్ షా అధ్యక్షతన రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) ఈనెల 3న ముంబైలో జరిగిన ఐఐజెఎస్ ప్రీమియర్ షో సందర్భంగా ఇండస్ట్రీ లెజెండ్ అవార్డులతో భారతదేశం అంతటా 20 మంది రిటైలర్లను పరిశ్రమలో వారి వృద్ధి, విజయాలను మిగతా 9లో

# వామ్మో వాలంటీర్లు..!

- ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న వాలంటీర్ల ఘాతుకాలు
- మొన్నటికి మొన్న దుమారం రేపిన ప్రేమ వాలంటీర్ల ఘటన
- తాజాగా ఫేక్ సర్టిఫికేట్లతో ప్రభుత్వానే బురిడి
- ముగ్గురు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ అరెస్ట్





11లో

# యలమంచిలిలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం

## ఉపముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి పిడిక రాజన్న దొర

11లో





# తిరుమల వెంకన్నను దర్శించుకున్న నగర మేయర్ దంపతులు



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖపట్నంను ఎగ్జిక్యూటివ్ రాజధాని అయ్యేవిధంగా చూడాలని కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్టు నగర మేయర్ దంపతులు తెలిపారు. శుక్రవారం మేయర్ దంపతులు తిరుమల తిరుపతి బాలాజీని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని దంపతులు మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు విశాఖ నగర ప్రజలపై ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా అడుగులు వేసేవిధంగా చూడాలని అలాగే రానున్న ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావాలని వేడుకున్నట్టు తెలిపారు.

# ఇది రాష్ట్రమా రావణ కాష్టమా

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

తంబళ్లపల్లి నియోజక వర్గం కురబలకోట మండలం అంగళ్లులో పర్యటనని అడ్డుకునేందుకు తెలుగుదేశం శ్రేణులపై పాపాల పెద్దిరెడ్డి గ్యాంగ్ అమానుషంగా దాడి చేశారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. టిడిపి నేతలపై దాడి చేస్తుంటే ఈ పోలీస్ యంత్రాంగం ఏమైంది..? కార్యకర్తల తలలు పగలకొడుతున్నా రక్తం కారుతున్నా, అవేమీ లెక్క చేయకుండా వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ధైర్యంగా మద్దతు తెలియజేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్య కర్తలందరికీ హాట్సాఫ్. గతంలో జగన్మోహన్రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడి ఉంటే రాష్ట్రంలో ఆయన పాదయాత్రలు, ప్రచారాలు చేయగలిగేవారా..? ఈ వైకాపా ఆకు రౌడీ మూకలు, విధ్వంసకాండపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేయించి, ప్రజాస్వామ్యంలో మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ విధ్వంసకారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి



11లో

# తల్లిపాలలో వ్యాధి నిరోధకశక్తి అధికం

## తల్లిపాల ప్రాముఖ్యత పట్ల అమ్మలకు అవగాహన

## రాష్ట్రబాలల హక్కుల కమీషన్ సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి



పాయకరావుపేట, ఆగష్టు 4 ప్రభాతవార్త

బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల ఆబిడ్డలు సంపూర్ణఆరోగ్యవంతులుగా ఉంటారని తల్లిపాలు బిడ్డలకు ఎంతో శ్రేష్టమని రాష్ట్రబాలల హక్కుల కమీషన్ సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి అన్నారు. పాయకరావుపేటలో ఆమె అంగన్‌వాడీకేంద్రలను సందర్శించారు. పూవర్సు కోలనీలో జరిగిన తల్లిపాలవారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పలువురు గర్భిణీమహిళలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం బాలింతలకు గర్భవతులకు ఇందుకు సంభంవించిన టిహెచ్‌ఆర్‌కిట్లు, టేక్‌హోంరేషన్ తదితర 10రకాల కిట్లు అందచేస్తున్నట్లు చెప్పారు. ఆగష్టు1నుండి 7వతేదీవరకూ 125దేశాలు డ్లహెచ్‌ఓ, యునిసెఫ్ అలాగే అనేక దేశాలు ప్రభుత్వాలు స్వచ్ఛందసంస్థలు తల్లిపాలవారోత్సవకార్యక్రమాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. నవజాత శిశువుకు తల్లిపాలను మాత్రమే 6నెలల వరకూ త్రాగించే సంస్కృతిని ప్రోత్సహించాలని, తల్లిపాలు వ్యాదినిరోదశక్తి కలిగి ఉంటాయన్నారు. తల్లిపాలలో పిండిపదార్థాలు ప్రోటీన్, క్రొవ్వులు, విటమిన్సు, మినరల్సు సమృద్ధిగా ఉండి బిడ్డ ఎదుగుదలకు మెదడు అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. బాలి ంతలు ముఖ్యంగా తల్లిపాలు మాత్రమేబిడ్డలకు పట్టేవిధంగా ప్రోత్సహించాలని అలాగే గర్భిణీదశనుండే వారికి పూర్తిఅవగాహనకలుగచెయ్యాల్సిన బాధ్యత అంగన్‌వాడీ సిడిపిఓలు, సూఫర్‌వైజర్‌లు టీచర్లుకుఉందని త్రిపర్ణ ఆదిలక్ష్మి తెలియచేసారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ కెశ్రీవిద్య, సూఫర్‌వైజర్ సౌజన్య, అంగన్‌వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ముక్కలు.. నాలుగు లక్షలు

## మెయిన్‌రోడ్ మరమ్మత్తులకు అయ్యేఖర్చు

### మరమ్మత్తుపనులకు ఆర్థికసహాయం అందించేందుకు సోషల్‌మీడియా వేదికగా తమకు అవకాశం ఇవ్వాలంటున్న ప్రజలు

పాయకరావుపేట, ఆగష్టు 4 ప్రభాతవార్త



పాయకరావుపేట మెయిన్‌రోడ్ విషయంలో ప్రజలనుంచి తిరుగుబాటు మొదలైంది. ఇప్పట్లో డబుల్‌రోడ్డు వేసే అవకాశం లేదని అధికారపార్టీ చేతులెత్తేసిన నేఫధ్యంలో కనీసం సింగిల్‌రోడ్డు వేసైనా సరేప్రజల కష్టాలను తీర్చి ప్రజల మన్ననలను పొందే ప్రయత్నం చేస్తుంది. ఇందులోభాగంగా సింగిల్‌రోడ్డు వేసేందుకు రూ1కోటి95లక్షలు నిదులు మంజూరుచేసింది. సింగిల్‌రోడ్డు వేయడంపై కొంతమంది ప్రయాణికులనుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. సింగిల్‌రోడ్డు వేస్తేడబుల్‌రోడ్డు సంగతి మరిచిపోతారని ప్రజల్లో పెద్దఎత్తున అపోహలు ఉన్నాయి. దీంతోసింగిల్ రోడ్డు వేయడానికి ప్రజలు ఇష్టపడటంలేదు. పాయకరావుపేట మెయిన్‌రోడ్‌లో గౌతమ్‌మోడల్‌స్కూలు జంక్షన్‌నుంచి సుమారు 30నుంచి 35మీటర్లు రోడ్డులో అక్కడక్కడ గతుకులు పడింది. అదేవిధంగా పాతస్టేట్‌బ్యాంకునుంచి అంబేథ్కర్ విగ్రహం వరకూ సుమారు 20మీటర్లు రోడ్డు పెద్దపెద్ద గోతులు గతుకులు పడింది. హైస్కూలు గౌతమ్ జంక్షన్‌ల వద్ద గోతులు పడ్డాయి. ఈగోతులలో బూడిదతో పూడ్చకుండా తారుపిక్కవేసి తాత్కాలిక మరమ్మత్తులు చేపడితే దాదాపు పేటమెయిన్‌రోడ్డు అంతాబాగానే ఉంటుందని ప్రజలనుంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యాపారవేత్తగూటూరుఅజయ్, వికాశతరంగిణి సభ్యులు చిక్కాలశ్రీనివాస్ సోషల్ మీడియా వేదికగా రోడ్డు తాత్కాలిక మరమ్మత్తులు చేసేందుకు అనేకమంది డొనేషన్ ఇచ్చేందుకుముందుకు రావాలని ప్రచారం చేస్తున్న నేఫధ్యంలో అనేకమంది కొట్లాదిరుపాయలుమెయిన్‌రోడ్డుకు డొనేషన్ ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని వారు అభిప్రాయంవ్యక్తంచేస్తున్నారు. మరి ప్రభుత్వం అనుకున్న విధంగా సింగిల్‌రోడ్డు వేస్తుందాలేక ప్రజలే ఇస్తామన్న డొనేషన్లతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి డబల్‌రోడ్డువిస్తరణ వైపు అడుగులు వేస్తుందో వేచి చూడాలి.

# భాస్వరం ఎరువులను దమ్ములోనే వేయాలి

## వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్



నక్కపల్లి, ఆగష్టు 4 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో సుమారు 5120 ఎకరాలకు గాను 135 ఎకరాలలో వుడుపులు జరిగాయి. శుక్రవారం నక్కపల్లి మండలం డొంకాడ, గొడ్డిచెర్లలో వరి వుడుపులు క్షేత్రస్థాయిలోపరిశీలించి భాస్వరం ఎరువులను దమ్ములోనే వేసుకోవాలని వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ సూచించారు. రైతులకు తాడు వుడుపుద్వారా ఎలా నాటుకోవాలో వాటిఉపయోగం వివరించడం జరిగింది. దీనివలన గాలి వెలుతురు బాగా తగిలి దుబ్బు బాగాచేస్తుందన్నారు. దోమ నివారించడానికి పొలంలో వివిధపనులు ఎరువులు పురుగుల మందులు యాజమాన్యానికి ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటివరకూ వివిధ ఆర్‌బికెలలో ఎరువుల సీజన్ 600 మెట్రిక్‌లు అవసరం మేరకు 190మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచారు. సమతుల్యమైన ఎరువుల మోతాదులో నత్రజని 32 కేజీలు భాస్వరం 24 కేజీలు అలాగే పోటాష్ 16 కేజీలు ఎకరానికి ఉపయోగించాలన్నారు. సకాలంలో ఈ పంట నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా మండల స్థాయి అధికారులపై కోర్టు దిక్కారణ కేసు దాఖలు

పాయకరావుపేట, ఆగష్టు 4 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన బిసి వర్గంనకు చెందినభూములను సర్వేచేయాలని రాష్ట్రహైకోర్టులో డ్లపి 40198 ఆఫ్ 2022లోవేసిన పిటిషన్‌లో కోర్టువారు ఇచ్చిన ఆదేశాలను అమలుచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా, డివిజన్ మండలస్థాయిఅధికారులపై కోర్టు దిక్కారణ కేసు దాఖలు చేయడం జరిగిందని హైకోర్టు న్యాయవాది వడ్లమూరికృష్ణస్వరూప్ శుక్రవారం తెలిపారు. నేడు పరివర్తన నిలయంలో రైతులు తాటిపర్తి అప్పారావు, యాదల సత్యనారాయణ, అంబటిలు ప్రభుత్వాలుతో కలిసి కోర్టుదిక్కారణ కేసుపత్రాలను చూపించారు. ఎపిప్రభుత్వ పాలనలో రైతులు సమస్యలను అధికారవర్గంపట్టించుకోకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎంతసేపు ప్రభుత్వపథకాల ప్రచారకార్యక్రమాలకే పరిమితం అవుతున్నారని రైతుల భూములఅన్యాక్రాంతం భూపరిరక్షణ లప్పట స్పందించడం లేదని విమర్శించారు. గతంలో రాజయ్యపేటగ్రామంలో స ఒభధిన పాతసర్వేనంబర్ దాదాపు 10ఎకరాలు భాదిత రైతుల భూమిపైఅధికారుల దౌర్జన్యంగా ఆక్రమించుకుని మూడో పార్టీవారికి ఇచ్చారని ప్రస్తుత రైతులకురెవెన్యూ అధికారులు అన్యాయం చేసారని గత 30సంవత్సరాలు కోర్టుల్లోనే భూముల కోసం పోరాటంచేసినా అధికారులెవరూ పట్టించుకోలేదని చివరకు ఆభూములనుసర్వేచేసి వారిభూములు వారికి ఇవ్వడానికి రాష్ట్రహైకోర్టు సర్వేచేయాలని ఆదేశాలు జారీచేసినా 15-12-2022వతేదీనహైకోర్టు ఆదేశాలు అధికారులకు ఇచ్చినా నేటికీ స్పందించకపోవడం వల్లే హైకోర్టులో అధికారులపైన కోర్టులో దిక్కరణ కేసువేసామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేంతవరకూ పోరాటం చేస్తామని హైకోర్టు న్యాయవాది కృష్ణస్వరూప్‌ఈసందర్భంగా తెలియజేసారు.

# సుప్రీంకోర్టు స్టేతో రాహుల్‌గాంధీకి ఊరట

పాయకరావుపేట, ఆగష్టు 4 ప్రభాతవార్త



సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ కి స్టే ఇవ్వడంతో లోక్‌సభ సమావేశాలకు రాహుల్‌కు లైన్‌క్లియర్ అయ్యిందని దీంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నట్లు పేట నియోజకవర్గ గత ఎన్నికల అసెంబ్లీఅభ్యర్థి తాళ్ళూరివిజయకుమార్ తెలిపారు. శుక్రవారం తాళ్ళూరి విజయకుమార్ ఈ సందర్భంగా తెలియచేస్తూ రాహుల్‌గాంధీ కేసులో సుప్రీంకోర్టుస్టే మోడీకి చెంపదెబ్బగా చెప్పారు. ఇది సత్యమేవ పోరాట విజయమని తెలిపారు. కేవలం మోడీ ఇంటిపేరుపై రాహుల్‌గాంధీ చేసిన చిన్న వ్యాఖ్యపై గుజరాత్‌లోని క్రింద కోర్టు 2ఏళ్ల శిక్ష విధించడం ఆవెంటనే మోడీ ప్రభుత్వం లోక్‌సభ ద్వారా ఎంపిగా బర్తరఫ్ చేయించడం చకచకా జరిగిపోయాయని రాహుల్‌గాంధీ సుప్రీంకోర్టుపైన ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇందులో సహేతుకమైన కారణాలు లేకపోవడంపై పరిశీలించిన సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య విజయమని తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లుతెలిపారు. లోక్‌సభస్పీకర్ వెంటనే సస్పెండ్ ఎత్తివేసి సోమవారం నుండే రాహుల్ గాంధీ అనుమతించాలని లోక్‌సభలో కాంగ్రెస్‌పక్ష నాయకుడు విన్నవించారనిఈమేరకు ఆయన సోమవారం నుండి జరగనున్న సమావేశాల్లోనూ మోడీపైఅవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొని మణిపూర్‌లో మరణకాండ, మహిళల హత్యాచారాలు, జాతుల మధ్య బిజెపి ఎగదోస్తున్న విద్వేషాలపై ఎండగడతారని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేపై దేశవ్యాప్తంగా అలాగే ఏపి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్లు నాయకులు కార్యకర్తలు సంభరాలు చేసుకుంటున్నట్లు తాళ్ళూరి విజయకుమార్ తెలియజేసారు.

# గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు అందజేత

గాజువాక, ఆగష్టు4, ప్రభాతవార్త



వైఎస్ఆర్ సంపూర్ణ ఆరోగ్య పథకంలో భాగంగా 67వ వార్డులో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార కిట్లును శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో టీడీఎస్ చైర్మన్ వల్ల వినతి, వార్డు కార్పొరేటర్ వల్ల శ్రీనివాస్, నాయకులు వల్ల పెంటారావు, అర్బినాయుడు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయం సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

# పాఠశాల అదనపు భవనానికి శంకుస్థాపన

గాజువాక, ఆగష్టు 4, ప్రభాతవార్త



ములగాడ హౌసింగ్ కాలనీ వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రం ఎదురుగా గల రోడ్డు నందు 2.20కోట్లు పైబడి టీఎంటీ స్కూల్ అదనపు భవన సముదాయానికి విశాఖ వెస్ట్ వైఎస్ఆర్‌టీయూసీ ప్రెసిడెంట్ పూర్ణ సాయికుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రేషన్ సత్యనారాయణ, పెంటారావు, హెచ్ఎం వందనక, ధర్మారావు, రాజు, జిలాని, మంజులత, లక్ష్మీ, సచివాలయం కన్వీనర్లు, స్కూల్ చైర్మన్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రాజవొమ్మంగి, అగష్టు 4, ప్రభాతవార్త

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లబ్బర్తి పంచాయతీలో గల నెల్లిమెట్ల, మొల్లిమెట్ల, సీతారామపురం గ్రామాల్లో సర్పంచ్ మిరియాల సత్యవతి అధ్యక్షతన మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఇంటికీ వెళ్ళి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ సమస్యలను ఎమ్మెల్యే ధనలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సర్పంచులు మిరియాల గణిలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, కొంగర మురళీకృష్ణ, బూసరి సత్యనారాయణ, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, దూసరపాము ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, ఏపియం ఆదినారాయణ, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి వంశీ, విద్యుత్ ఏఇ సురేష్‌కుమార్, సిడిపిఓ ఎల్.దేవమణి, హౌసింగ్ ఏఇ చలపతి, వైసిపి నాయకులు నీలి అంజిబాబు, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, బొడ్డు వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, అంకం రవికుమార్, కనిగిరి వీరబాబు, చింతలపూడి వెంకటరమణ, జుర్రా జాన్‌బాబు, వీరమళ్ళ సత్యనారాయణ, మండల మహిళా సమైఖ్య సెక్రటరీ పూసం లింగమ్మ, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, గృహసారధులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు భారీ ఎత్తున పార్టీశ్రేణులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఎస్‌ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

# లంపీస్కిన్ వ్యాధికి గురి కాకుండా తెల్లజాతి పశువులకు వ్యాక్సిన్ : డా. చెరుకూరి తరుణ్‌కుమార్

రాజవొమ్మంగి, అగష్టు 4, ప్రభాతవార్త



తెల్లజాతి పశువులల్లో వచ్చే లంపీస్కిన్ వ్యాధికు గురికాకుండా ముందస్తుగా అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం కింద్ర, శరభవరం సచివాలయాల పరిధిలో గల గ్రామాల్లో శుక్రవారం రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో సచివాలయ పశువైద్యసహాయకులు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శరభవరం సచివాలయం పరిధిలో శరభవరం, కొండపల్లి పంచాయతీల్లో గల ఏడు గ్రామాల్లో 1,100 తెల్లజాతి పశువులు ఉన్నాయని ఏహెచ్‌ఏ పాయం వెంకటేష్ తెలిపారు. శరభవరం గ్రామాల్లో 90 పశువులకు వ్యాక్సిన్ వేసామన్నారు. కింద్ర సచివాలయం పరిధిలో కింద్ర, కిర్రాబు పంచాయతీలకు చెందిన 13 గ్రామాల్లో 1250 తెల్లజాతి పశువులు ఉన్నాయని కింద్ర సచివాలయ పశువైద్య సహాయకులు పాయం వెంకన్నబాబు అన్నారు. కొత్త కింద్ర గ్రామంలో 120 పశువులకు వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. మండలంలో తెల్లజాతి పశువులు తొమ్మిది వేలు ఉండగా, ఏడు వేల డోసులు వ్యాక్సిన్ అందుబాటులో ఉందని పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ వెల్లడించారు. ప్రతీ గ్రామంలో వ్యాక్సిన్ కార్యక్రమం జరుగుతుందని డా.తరుణ్‌కుమార్ అన్నారు.

# మహిళా సంఘాలు బ్యాంక్ రుణాలు సకాలంలో చెల్లించాలి : జెడ్డంగి బ్యాంక్ మేనేజర్ ప్రసాద్



రాజవొమ్మంగి, అగష్టు 4, ప్రభాతవార్త

మహిళా సంఘాలు జెడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి పొందేలా చూడాలని జెడ్డంగి, చికిలింత, కొమరాపురం సిసిలు, విఓఏలకు జెడ్డంగి బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్ సూచించారు. శుక్రవారం జెడ్డంగి హెల్త్‌న్యూట్రీషన్ సెంటర్‌లో విఓఏలు, సిసిలతో ఏపియం ఆదినారాయణ సమావేశం నిర్వహించారు. రుణాల రికవరీ లక్ష్యం పూర్తి చేయాలని ఏపియం అన్నారు. మహిళా సంఘాలతో నెలవారీ సమావేశాలను నిర్వహించి పొదుపు, రుణాల రికవరీపై వివరించాలని సిసిలకు ఏపియం సూచించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, ఏపియం ఆదినారాయణ, వెలుగు సిసిలు సింహాచలం, సూర్యనారాయణ, గౌరమ్మ, విఓఏలు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్లపై చెట్లకొమ్మలు తొలగింపు పనులు : ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, అగష్టు 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సచివాలయం పరిధిలో విద్యుత్ అంతరాయ సమస్య రాకుండా శుక్రవారం లైన్‌ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో 11 కె.వి.విద్యుత్ లైన్లపై చెట్టుకొమ్మలు తొలగింపు పనులు చేయడం జరిగిందని ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్ తెలిపారు. రేవటిపాలెం, పాతవెలగలపాలెం, కొత్తవెలగలపాలెం, చెరుకుంపాలెం గ్రామాలు సమీపంలో 4కి.మీ.జంగిల్ క్లియిరెన్స్ పనులు జరిగాయని సురేష్‌కుమార్ వివరించారు. ఈకార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, లైన్‌మెన్లు బాపూజీరెడ్డి, కన్నపురాజుదొర, బీరబోయిన ప్రసాద్, బొమ్మిితి వెంకటరమణ, దుర్గారావు, ఆవూరి శ్రీను, రాఘవరెడ్డి, శివ, విధులను నిర్వహించారు.

# పోషణ కిట్లు సరుకులతో బాలింతలకు, గర్భిణులకు పౌష్టిహారం



మాకవరపాలెం అగష్టు 4 ప్రభాతవార్త

బాలింతలు గర్భిణి మహిళలు పూర్తిస్థాయి పౌష్టికాహారంతో స ంపూర్ణ ఆరోగ్యవంతుగా ఉండాలన్నదే ముఖ్యమ ంత్రి ధ్యేయమని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని మాకవరపాలెం అంగనవాడి-4లో వైఎస్సా ర్ సంపూర్ణ పోషణ-టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా విచ్చేసిన ఎంపిపి సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత ్తల శ్రీనివాసు చేతుల మీదగా గర్భిణిలకు, బాలింతలకు పోషణ సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గతంలో అంగనవాడి కేంద్రాలు అంటే కేవలం చిన్నారులను ఆడించే కేంద్రాలు ఉండేవని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అంగనవాడి కేంద్రాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసినట్టు తెలిపారు. చిన్నపిల్లలు సంరక్షణ-పోషణతో పాటుగా చిన్నారులకు జన్మనించే తల్లులకు సైతం బిడ్డ గర్భంలో ఉండగానే తల్లికి బిడ్డకు తగినంత ఫౌష్టికాహారం అందించాలన్న మంచి అలోచనలతో వీరికి అవసరమైన సరుకులు నేరుగా వారికే అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలవారు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. మాకవరపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ సరోజిని మాట్లాడుతూ పోషకాహార కిట్లు పంపిణిలో భాగంగా ప్రతీనెల బాలింతలకు, గర్భిణి మహిళలకు పాలు గ్రుడ్లు బియ్యం పప్పులు వంటనూనె రాగిపిండి చక్కీలు కర్జూరం తదితర పౌష్టికారం సరుకులతో ప్రత్యేక కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిటిసి సభ్యులు రుత్తలసర్వేశ్వరరావు(సర్వం) వైసిపిసీనియర్ నాయకులు పెట్లబద్రాచలం గొంతినహరిబాబు చిటికిలరమణ బొడ్డుగోవిందరావు పోతల వెంకునాయుడు రుత్తలరాజుబాబు ఐసిడిఎస్ బూరూగుపాలెం, గిడుతూరు సెక్టార్లు సూపర్‌వైజర్లు రామలక్ష్మి రమణమ్మ బాలింతలు, గర్భిణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ధృవపత్రాలతో లక్షలు కాజేసిన కేటుగాడు

## జిల్లా కలెక్టర్ సంతకాలు ఫ్రోజరీ

## ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన బాధితులు



గాజువాక, ఆగష్టు 4, ప్రభాతవార్త

పంటభూమి పట్టాదారుని పాస్ పుస్తకాలు చేయిస్తామంటూ రైతుల దగ్గర నుంచి లక్షలాది రుపాయలను కాజేసిన కేటుగాడిని శిక్షించాలంటూ ఎన్‌హెచ్‌ఆర్‌సీ(నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్)ను బాధితులు ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలానికి చెందిన తాడి నూకరాజు అన్నదమ్ములు నుంచి తమ రెండు ఎకరాల పొలానికి పట్టాదారు పాస్‌పుస్తకాలు చేయిస్తామని సుమారు 7లక్షల రుపాయలు కాజేశారు. ఏడాది గడిచిన పాస్‌పుస్తకాలు రాకపోవడంతో తమ డబ్బులు తమకు ఇచ్చేయాలంటూ బాధితులు అడగగా ఆ కేటుగాడు తప్పించుకు తిరుగుతున్నాడు. అనుమానం వచ్చిన బాధితులు తమకు న్యాయం చేయాలంటూ ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించడంతో ప్రయత్నాలు మొదలు పెట్టిన చైర్మన్ సంపత్‌కుమార్‌కు తిరిగి బెదిరింపులు రావడంతో జరిగిన విషయంను గురువారం మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పెదగంట్యాడ దిబ్బపాలానికి చెందిన దిలీప్‌రాజ్ అనే వ్యక్తి పట్టాదారుని పాస్‌పుస్తకాలు చేయిస్తామని తమ వద్దకు వచ్చి విడతలవారీగా 7 లక్షల రూపాయలు తీసుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్న వ్యక్తి అనే మరో వ్యక్తిని తమ దగ్గరుకు తీసుకొని వచ్చి పరిచయం చేశాడని ఈయనే పట్టా పాస్‌పుస్తకాలు జారీ చేస్తారని దిలీప్‌రాజు చెప్పాడని వారు తెలిపారు. రెండు సంవత్సరాలుగా ధృవపత్రాలు అందజేస్తామని చెప్పి విశాఖ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు రప్పించుకుంటూ ఉదయం నుంచి సాయింత్రం వరుకు అక్కడే ఉంచుతూ తీరా పత్రాలు అడిగేసరికి ఈరోజు అవ్వలేదు రేపు మరల రండి అని పంపించేసేవారని అన్నారు. ఒక రోజు గట్టిగా అడిగేసరికి నకిలీ ధృవపత్రాలను అందజేసి చేతులు దులుపుకున్నారని వారు తెలిపారు. ఆ పత్రాలను సదరు తాహసీల్దార్ కార్యాలయానికి తీసుకొని వెళ్ళగా అవి తప్పుడు ధృవపత్రాలని తెలుసుకొని తాము మోసాపోయామని నేషనల్ హూమన్ రైట్స్ కౌన్సిల్‌ను ఆశ్రయించామన్నారు. అనంతరం చైర్మన్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ తప్పుడు ధృవపత్రాలు సృష్టించి సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సంతకాలనే ఫ్రోజరీ చేసి బాధితులకు తప్పుడు ధృవపత్రాలు అందజేసారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తికి మీ పై ఫిర్యాదు వచ్చిందని చెప్పగా ముందు డబ్బులు ఇచ్చేస్తామని ఒప్పుకొని ఫోన్‌ను ఆపేసారన్నారు. ఈ విషయమై సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న తన తండ్రికి తెలియజేయగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పై అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించారన్నారు. అనంతరం జగనన్నకు చెబుదాంకు ఫిర్యాదు చేశామని అదే విధంగా జిల్లా కలెక్టర్‌కు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ పోరాడుతుందని ఇటువంటి తప్పుడు వ్యక్తులను సంభందిత అధికారులు దృష్టి పెట్టి శిక్షించాలని డిమాండు చేశారు.

# పంచాయితీ నిధులు ఖాతాల నుంచి మాయంపై కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్‌కు సర్పంచుల ప్రతినిధులు బృంధం ఫిర్యాదు

పాడేరు, ఆగష్టు 4, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు కేటాయించిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు వైసిపి ప్రభుత్వం దారిమళ్లించిదని ఆ నిధులు పంచాయితీల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇకపై పంచాయితీ నిధులు నేరుగా పంచాయితీ ఖాతాల్లోనే జమ అయ్యేలా చర్యలు తీసుకోని న్యాయం చేయాలని, పాత పంచాయితీ నిధులు సర్పంచులకు తెలియకుండా నిధులు దారిమళ్లించడంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, పంచాయితీ వ్యవస్థను కాపాడాలని కోరుతూ రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మిముత్యాలు అఖిల పక్షంగా అన్ని పార్టీల ప్రతినిధులతో 100 మంది ప్రతినిధుల బృంధం గురువారం న్యూఢిల్లీ పార్లమెంట్ భవన్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసి విజ్ఞాప్తి చేసారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సర్పంచుల ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయితీలకు మంజూరు చేసిన నిధులపై విచారణ జరిపించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అలాగే ఈ నిధులు మల్లింపుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని వివరణ కోరుతామని కేంద్ర ఆర్థిక మంత్రి సర్పంచుల ప్రతినిధులకు హామీ ఇచ్చారని రాష్ట్ర పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు తెలిపారు. రాజ్యాంగ పరంగా పంచాయితీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని అయితే నిధులు పంచాయితీ ఖాతాలకు వచ్చిన మరు క్షణం నిధులు ఖాతాలనుంచి మాయం అవుతున్నాయని వీటిపై విచారణ చేసి ఆ నిధులు పంచాయితీలకు జమ అయ్యేలా చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరామన్నారు. ఇకమీదట పంచాయితీలకు మంజూరు అయ్యే నిధులు ప్రక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి హామీ ఇచ్చినట్టు నాగరాజు తెలిపారు. అంతే కాకుండా గతంలో పంచాయితీ నిధులు దారి మల్లింపులపై ఖాతాలో నిధులు మాయంపై విచారణ కమిటీ వేస్తున్నామని కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి వెల్లడించినట్టు బొర్రా నాగరాజు తెలిపారు. రాష్ట్రంలో పంచాయితీలకు జరుగుతున్న అన్యాయాలను నిధులు మల్లింపులపై కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలాసీతారామన్‌కు రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ వివరించారు. కేంద్ర మంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో ఉన్న సర్పంచులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పంచాయితీ నిధులు పంచాయితీలకే కేటాయించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచుల ప్రతినిధుల బృందానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్టు రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసి సర్పంచుల సమస్యలు తెలియజేసిన వారిలో పంచాయితీ రాజ్ చాంబర్ శ్రీకాకుళం ప్రతినిధి రామకృష్ణ, విజయనగరం జిల్లా అధ్యక్షులు రౌతు సోమునాయుడు, పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోధరాజు, బొర్రా నాగరాజు సుమారు వంద మంది సర్పంచులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# 8న మినీ జాబ్‌మేళా

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

పాడేరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, సీడాప్ సంయుక్తంగా పాడేరు జిఎంఆర్ పాలిటెక్నికల్ కళాశాలలో ఈ నెల 8వ తేదీన మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపోలా టైర్స్ కంపెనీలోట్రైనీ పోస్టులకు మెకానికల్, ఇసిఇ, ఇఇఇ, 2019 నుంచి 2023 మధ్య కాలంలో డిప్లొమో పూర్తి చేసిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామని పిఓ తెలిపారు. నెలకు 19,950 రూపాయలు వేతనం చెల్లిస్తారని ఆయన తెలిపారు. తడ శ్రీ సిటీలో ఉద్యోగాలు చేయవలసి ఉంటుందన్నారు. అభ్యర్థులు 18 నుంచి 23 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలన్నారు. అపోలో పార్మసీలో ఫార్మాసిస్టు, రిటైల్ ట్రైనీ అసోషియేట్, ఫార్మా అసిస్టెంట్ ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎం, ఫార్మాసీ, బి.ఫార్మాసీ చదివిన 18 యేళ్ల నుంచి 30 యేళ్లు వయస్సు కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆచన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 15వేల రూపాయలు వేతనం చెల్లిస్తారన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు పాడేరు జిఎంఆర్ పాలిటెక్నికల్ కళాశాలలో నిర్వమించనున్న జాబ్‌మేళాకు హాజరుకవాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరుకానున్న అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లుజెరాక్సు కాపీలు వెంట తీసుకురావాలని పూర్తి వివరాల కోసం సమన్వయ కర్త ఆనందబాబును 6304634447 సెల్ నంబర్‌కు సంప్రదించాలని ఐటిడిఎ పిఓ అభిషేక్ సూచించారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

గాజువాక, ఆగష్టు 4, ప్రభాతవార్త



ఆటోనగర్‌లో గల రోటరీ కల్బ్ విశాఖపట్నం సౌత్ క్లబ్‌నకు రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు(దత్తా) పర్యటన శుక్రవారం చేశారు. ఇచ్చాపురం నుండి విజయవాడ వరుకు ఉన్న రోటరీ క్లబ్‌లు అన్నింటిని ఈ సంవత్సరకాలంలో ఒక సారి సందర్శించి క్లబ్ చేస్తున్న పనులు గురించి ఆర్ఐ డిస్ట్రిక్ట్ 3020గవర్నర్ అయినటువంటి సుబ్బారావు తెలియజేయడం జరిగింది. రోటరీ డిస్ట్రిక్ట్ క్లబ్ 3020 గోల్స్, విధి విధానాలు విశాఖ సౌత్ క్లబ్ 2023-24 రోటరీ క్లబ్ విశాఖపట్నం సౌత్ నిర్వహిస్తున్న కొన్ని కార్యక్రమాలను ఆయన స్వయంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చట్టివానిపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. క్లబ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలును గవర్నర్ ప్రశంసించారు. అలాగే ప్రెసిడెంట్ ఆర్‌టీఎన్ ఉమామహేశ్వరరెడ్డి తమ క్లబ్ చేస్తున్న చెయ్యబోవు కమ్యూనిటీ, మెటర్నిటీ అండ్ చైల్డ్ హెల్త్ కేర్, రోటరీ ఫ్యామిలీ వంటి కార్యక్రమాలు విపులముగా వివరించారు. ఒక స్థిరమైన ప్రాజెక్టుకు సలహాలు, సూచనలు కూడా గవర్నర్ కోరడం జరిగింది. కార్యక్రమానికి అసిస్టెంట్ గవర్నర్ బ్రహ్మానందం, సెక్రటరీ వెంకటగిరి, క్లబ్ మెంబర్లు యార్లగడ్డ వెంకన్నచౌదరి, రమేష్, కిషోర్ కుమార్, చీకటి సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



గాజువాక, ఆగష్టు4, ప్రభాతవార్త

దర్భర జీవితం అనుభవిస్తున్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రాష్ట్రములో 20లక్షల రజకుల ఆకాంక్ష రజకుల స్థితిగతులు మారాలంటే ఎస్సీ జాబితాలో చేర్చటం ఒక్కటే మార్గమని, ఈవిషయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి ముందుగా రజకుల స్థితిగతుల పై ఒక ఆధ్యాయన కమిటీ వెయ్యాలని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనిని 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో గులవిందల కృష్ణ, వెంకటరావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాల మధ్య వివాదంలో మహిళకు తీవ్రగాయాలు

మాకవరపాలెం అగష్టు 4 ప్రభాతవార్త



కుటుంబ తగాదాల నేపథ్యంలో జరిగిన వివాదంలో మహిళను తీవ్రంగా గాయపరిచిన లాలం లక్ష్మి (45)పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బయ్యవరం గ్రామానికి చెందిన లాలం చిన్నతల్లి అనే మహిళ(58) అదే గ్రామానికి చెందిన లాలం లక్ష్మి(45) తన చేతిలో ఉన గడ్డపారతో దాడిచేసినట్లు తెలిపారు. ఈ దాడితో లాలం చిన ్నతల్లి తలపై తీవ్రగాయలు అయన నేసథ్యంలో క్షతగాత్రురాలుని ఏరియా అసుపత్రిలో చిక్సిత నిమిత్తం పంపినట్లు తెలిపారు. దాడికి కారణమైన లాలవం లక్ష్మిని అదుపులో తీసుకొని రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

పాడేరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని పూర్వ పాడేరు సబ్‌కలెక్టర్, ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ దంపతులు శుక్రవారం అమ్మవారిని దర్శించు కున్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ ప్రసన్నవెంటేష్ దంపతులను గర్భగుడిలోకి తీసుకువెళ్లి వారి పేరిట ప్రత్యే పూజలు అభిషేకాలను నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాన్ని అందజేసారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, లక్ష్మి దంపతులకు ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, సభ్యులు శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాథనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, శ్రీనాథు శ్రీను, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఐటిడిఏ స్పందనకు 65 అర్జీలు

పాడేరు, ఆగష్టు 4, ప్రభాతవార్త



పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం పిర్వహించిన స్పందన కార్యక్రమంలో 65 అర్జీలు అందాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనువాసు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్ వివిద మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులను సీ ్వకరించారు. స్వీకరించిన అర్జీలను సంబందిత శాఖల అధికారులకు జారీ చేసే సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ గిరిజన సంక్షేమ వివిఎస్ శర్మ, గిరిజన సంక్షేమశాఖ ఈఈ డివిఆర్‌ఎంరాజు, పిఆర్ ఈఈ టి.కొండయ్యపడాల్, పిఐయూ ఈఈ లావణ్యకుమార్, డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్, సర్వే సహయ సంచాలకులు వై.మోహనరావు, ఐసిడిఎస్‌పిడి సూర్యలక్ష్మి, ఎల్‌డిఎం రవితేజ వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సంప్రదాయ వస్త్ర ప్రదర్శన

ఆరిలోవ, ఆగస్టు 4, ప్రభాతవార్త



నగరంలోని గేట్వే హోటల్లో ఈ నెల 6వ తేదీ వరకు పేరొందిన బ్రాండ్ దుస్తులు, వస్తువులు చౌకగా విక్రయించే భారీ ప్రదర్శన సుమారు రెండు నుంచి మూడు కోట్ల రూపాయల విలువైన సరకును తీసుకువచ్చి రాయితీ ధరలకు విక్రయించాలనే ఉద్దేశంతో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో వివిధ బ్రాండ్లకు చెందిన దుస్తులతో పాటు అన్ని రకాల సంప్రదాయాలకు చెందిన వివాహాది శుభకార్యాలకు కావల్సిన అన్ని రకాల వస్తువులు, గృహ అలంకరణ సామాగ్రి అత్యంత తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కేవలం నాలుగు రోజులు మాత్రమే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటుందన్నారు

## పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం

### కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్

ఆరిలోవ, ఆగస్టు 4, ప్రభాతవార్త



పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం వార్డులోఅంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ (టేక్ హోమ్ రేషన్) సరుకుల కిట్లను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ హాజరై ఆమె చేతుల మీదుగా పోషణ కిట్లను అందజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంను ప్రవేశపెట్టారని, మంచి పోషక విలువలు కలిగిన ఆహారంతోనే గర్భిణీలు, బాలింతలు పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రోహిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కన్నెటి సుబ్బారెడ్డి, అర్జున్, మోహన్, శ్రీను, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## తూఫాన్ ఉఠావో ప్రపంచ కప్ జావో ప్రచారాన్ని ప్రారంభించిన థమ్స్ అప్

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

కోలా-కోలా కంపెనీకి చెందిన భారతదేశపు స్వదేశీ పానీయం బ్రాండ్ థమ్స్ అప్ ఐసీసీ అధికారిక పానీయ భాగస్వామిగా తన తాజా ప్రచారం తూఫాన్ ఉఠావో ప్రపంచ కప్ జావో ప్రారంభించారు. సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ క్రికెట్ ప్రేమికుల అభిరుచిని రేకెత్తించడానికి ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023 కోసం ఎదురుచూస్తున్న భారతదేశంలో కొత్త ఎత్తుకు చేరుకుంటుందని థమ్స్ అప్ విస్తృత ప్రచార కార్యక్రమం ఈ సంవత్సరం ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ను ఏ జట్టు గెలుస్తుందో అని భావించే ప్రతి క్రికెట్ అభిమాని అంతర్గత గందరగోళాన్ని పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.దేశంలో అందరినీ ఏకం చేసే శక్తి క్రికెట్ అని గుర్తిస్తూ ఈ ప్రచార కార్యక్రమం క్రికెట్ అభిమానుల అచంచలమైన అభిరుచిని పెంపొందించి వారు రాబోయే ప్రపంచ కప్ పై తమ ప్రత్యేక దృక్కోణంతో వారు తమను తాము నిస్సందేహంగా భావిస్తారని ఈతరహా అనుభవంతో థమ్స్ అప్ ఈ సంవత్సరం ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్కు ముందుదేశం ఉత్సాహం నిరీక్షణను స్వరూపంగా మారిందని చెప్పారు

## 5జి విప్లవాన్ని ప్రారంభించిన షావోమీ

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

రెడ్మి 12 5జి భారతదేశపు మొట్టమొదటి స్నాప్ డ్రాగన్ 4జెన్ 2.5జి పవర్డ్ స్మార్ట్ఫోన్ను ఫ్లాగ్ షిప్ స్థాయి 4ఎన్ఎం ఆర్కిటెక్చర్తో నిర్మించగా ఇది అత్యుత్తమ పనితీరును ఫ్లాగ్షిప్ స్థాయి అని, దేశంలో అత్యంత విశ్వసనీయ స్మార్ట్ ఫోన్ ఎక్స్ ఏఐటి బ్రాండ్ షావోమీ ఇండియా 5జి కనెక్టివిటీ కొత్త శకానికి నాంది పలికే దిశగా అడుగు వేసింది. రెడ్మి 12 5జి నేడు విడుదల చేసింది. ఈస్మార్ట్ ఫోన్ 4జిబిప్లస్ 128జిబి వేరియంట్ రూ. 10,999 6జిబి ప్లస్ 128జిబి వేరియంట్ రూ. 12,499 , 8జిబి ప్లస్ వేరియంట్ రూ. 14,499ఆఫర్లతో పాటు సమర్ధవంతమైన ధరతో అందుబాటులో కి వచ్చాయి. రెడ్మి 12 5జి అనేది స్నాప్ డ్రాగన్ 4జెన్ 2 5జి ప్రాసెసర్ను కలిగి ఉన్న భారతదేశపు మొట్టమొదటి స్మార్ట్ఫోన్ కాగా ఇది ఫ్లాగ్షిప్ స్థాయి 4ఎన ఎం ఆర్కిటెక్చర్ ను కలిగి ఉంది ఇది వేగవంతమైన కనెక్టివిటీ కోసం 5జి సామర్థ్యాలను సమర్ధవంతంగా అన్లాక్ చేస్తుంది.

## 13వ వార్డులో పోషణ కిట్ల పంపిణీ



ఆరిలోవ, ఆగస్టు 4, ప్రభాతవార్త

జీవీఎంసీ 13వ వార్డు పరిధి ఏ ఎస్ ఆర్ నగర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలోగర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు (టేక్ హోమ్ రేషన్) ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పిల్లల సౌకర్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ప్రవేశపెట్టారని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనత మాత శిశు మరణాలు నివారించవచ్చని కావున ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తులసీ, ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఏఎం బీ స్కూల్లో సైబర్ నేరాలపై విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం

### -సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ భవానీ ప్రసాద్

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



విశాఖలోని ఎంవిపి కాలనీలోని ఇంటిగ్రేల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ మేనేజ్మెంట్ (ఐఐఏఎం) బీ స్కూల్ లో సైబర్ నేరాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు సెషన్ను ఏర్పాటు చేశారు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ భవానీ ప్రసాద్ను సెషన్ కోఆర్డినేటర్ డాక్టర్ వి సాయి ప్రశాంత్ ఆహ్వానించారు. సైబర్ నేరాలు అంటే కంప్యూటర్ను సాధనంగా లేదా లక్ష్యంగా లేదా రెండూగా ఉపయోగించే చట్టవిరుద్ధమైన చర్యలు అని ఆయన వివరించారు. ఈ పదం ఫిషి ంగ్ క్రెడిట్ కార్డు మోసాలు బ్యాంకు దోపిడీ అక్రమ డౌన్లోడ్ పారిశ్రామికగూఢచర్యం, పిల్లల అశ్లీలత,చాట్ రూమ్ల ద్వారా పిల్లలను కిడ్నాప్ చేయడం స్కామ్లు సైబర్ టెర్రరిజం వైరస్ల సృష్టి, లేదా పంపిణీ స్పామ్వంటి నేరాలను కవర్ చేసే సాధారణపదం పై షోషల్ మీడియాయాప్లను ఉపయోగించేటప్పుడు బాలికలు , యువత, జాగ్రత్తగా ఉండాలని ఆయనహెచ్చరించారు.

## వెల్ఫైర్ను ఆవిష్కరించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) న వెల్ఫైర్ను విడుదల చేసింది. ఇది విలాసవంతమైన స్వీయ చార్జింగ్ బలమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ మాస్టర్ పీస్, ఇది భారతీయ ఆటోమోటివ్ లా ్యండ్ స్కేప్లో సౌకర్యం అధునాతనత పనితీరు సారాంశాన్ని పునర్నిర్వచించనుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. పూర్తి సరికొత్త వెల్ఫైర్ అద్భుతమైన సౌలభ్యం మెరుగైన మెబిలిటీ కమాండింగ్ ఫోర్స్ డైనమిక్ పరాక్రమాన్ని అందిస్తుంది. ఇది డ్రైవింగ్ అనుభవాన్ని అసాధారణ ఎత్తులకు తీసుకు వెళ్తు ఒదని ఇది తక్కువ ఇంధన వినియె4ఆగం కార్బన్ పాదముద్రలను కూడా నిర్ధారింస్తుంది వెల్ఫైర్ ఒక బలమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అని చెప్పారు.

## అభివృద్ధి -సంక్షేమం రెండు కళ్ళు

### 54వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు మమారాణి వీధి, జ్యోతినగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్చైర్మన్ కె కె రాజు 54వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజిని ఈశ్వరరావు తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 14వవార్డు కార్పొరేటర్ అనిల్కుమార్రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరన్రాజు,, డైరెక్టర్లు కాయిత వెంకటలక్ష్మి, రత్నాకర్, పార్టీ మండల ప్రెసిడెంట్ కృష్ణారావు మాస్టర 54వ వార్డు నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, జీవీఎంసీ అధికారులు, సచివాలయం వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిపై సమీక్షా సమావేశం

7వ పేజీ తరువాయి

రోజులలో పరిష్కారం చేయుటకు ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జిలు క్లస్టర్ కన్వీనర్లు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమణదారుల చేతిలో నరికివేతకు గురైన టేకు చెట్లు

### -చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోండి

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



లంకవానిపాలెం గ్రామానికి చెందిన పెనగంటి కనకమహాలక్ష్మి నకిలీ పత్రాలు సృష్టించి నా భూమిలోనే చెట్లని నరికి వేస్తుందని ఆ గ్రామానికి చెందిన వీఆర్పీ శ్రీను స్థానిక విలేకరులకు తెలియజేశారు. దీంతోపాటుగా భర్త ఉన్నప్పటికీ లేదని నకిలీ పత్రాలు సృషి ంచి గతం వరకు పింఛన్లు పొందేది, ఈవిషయమై ఏ కోడూరు పోలీసు స్టేషన్లో తెలియపరిచిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని పెరుగంట శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వి ఆర్ పి శ్రీను స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాత ముత్తాతల నుంచి ఎన్నో ఏళ్లగా మేము సాగులో ఉండి చెట్లు పెంచుకుంటూ ఉన్నాము. అన్యాయంగా నా చెట్లను నరికి వేసింది కనకమహాలక్ష్మి ప్రవర్తన సరిగాలేదని గ్రామస్తులు కూడా వాపోతున్నారు. ఇటీవల ఆమె భర్తతో కాపురం చేస్తున్నప ్పటికీ భర్త లేదని నకిలీ పత్రాలు సృష్టించి కొంతకాలంగా పింఛన్లు పొందుతూ ఉండేద కొంతమంది ఫిర్యాదు చేయడంతో అధికారులు దరా ్యప్తు చేసి పించను తీసివేశారు గ్రామంలో ఈమె ప్రవర్తన సరిగా లేకపోవడం వలన చెట్లు నరికివేతపై సర్పంచ్ తోపాటు గ్రామస్తులు అందరూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని నాకు న్యాయం చేయాలని ఆయన కొరుతున్నారు.

## కార్యేషు ఈవెంట్స్ ఆధ్వర్యంలో శ్రావణ సఖి-2పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



విశాఖపట్నం కార్యేషు ఈవెంట్స్ ఆధ్వర్యంలో జరగబోయే శ్రావణ సఖి 2 పోస్టర్ ను వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిరంగాల్లో పురుషులకు ధీటుగా మహిళలు రాణించి తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్చేషు నిర్వాహకులు ఇందు, జయలక్ష్మి, జయరెడ్డి, ఉష లక్ష్మి, రాజీ తదితరులు పాల్గొన్నారు


**ఇండియన్ బ్యాంక్** | **ఎం.వి.పి. కాలనీ శాఖ**

ప్లాట్ నెం.11, ఎం.ఐ.జి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2520222

**స్వాధీనత ప్రకటన** రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ క్యాపిటల్ ఎలక్ట్రికల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ రంగూరి వరుణ్ శరత్ దొర,** వారు మా యొక్క **ఎమ్వీపి కాలనీ బ్రాంచ్కు** చెల్లించవలసిన **ఒసిసి ఖాతా మరియు Ind GECLS ఖాతా** యొక్క బకాయి మొత్తం **రూ.26,38,000/-** (అక్షరాల ఇరవై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల మాత్రమే) మరియు **ఋణగ్రహీత: శ్రీమతి రంగూరి రాజ్యలక్ష్మి** వారు చెల్లించవలసిన **హౌసింగ్ లోన్ ఖాతా** యొక్క బకాయి మొత్తం **రూ.31,01,673/-** (అక్షరాల ఇరవై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల మాత్రమే) అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.27-04-2023న మరియు తేది.06.12.2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.31-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.58,70,101/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల డెబ్బై వేల నూట ఒక్క రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**యజమాని పేరు - శ్రీమతి రంగూరి రాజ్యలక్ష్మి, షెడ్యూలు-ఎ:** ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, జివిఎమ్సి, చిన్నగదిలి మండలం, మధురవాడ గ్రామం వద్ద ప్లాట్ నెం.5 లోని ఎ.19.35 సెంట్లు లేదా 93654 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో ఎ.7.30 సెంట్లు లేదా 35332 చ॥గ॥లు లేదా 29542.10 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి.

| గ్రామం పేరు | భూమికి మొదటిగా కేటాయించిన ఎస్.నెం.లు | క్రొత్త ఎస్.నెం.లు | విస్తీర్ణం |
|---|---|---|---|
| మధురవాడ | 355/1P | 355/1C | Ac.2.60 cts. |
| మధురవాడ | 355/6P | 355/6C | Ac.3.10 cts. |
| మధురవాడ | 355/7C (P) | 355/7C | Ac.1.80 cts. |
| మధురవాడ | 355/8P | 355/8A | Ac.2.63 cts. |
| మధురవాడ | 355/9P | 355/9A | Ac.4.62 cts |
| మధురవాడ | 355/10P | 355/10B | Ac.4.60 cts. |
| | | Total | Ac.19.35 cts. |

**హద్దులు: తూర్పు** : అమ్మకందారుని మిగిలిన భూమి మరియు అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి, **పడమర** : అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి & 100 అ॥ల రోడ్డు, **ఉత్తరం** : అమ్మకందారు ఇతరులకు అమ్మిన భూమి & 80 అ॥ల రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.11 (ఇండియన్ బుల్స్ స్థలం).

**షెడ్యూలు - బి :** ఈ దస్తావేజు ద్వారా తెలియజేయబడిన 50.00 చ॥గ॥లు లేదా 41.806 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో "ఆర్జి ద అడ్రెస్" అను పేరు గల అపార్ట్మెంట్ "ఎల్-బ్లాక్" 5వ అంతస్తు నందు 1600 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) తో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 70 చ॥అ॥ల కార్ పార్కింగ్తో గల స్లాబ్ లెవల్ వరకు నిర్మించిన నివాస ఫ్లాట్ నెం.606. **హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **పడమర** : కామన్ కారిడార్, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.608, **దక్షిణం** : ఫ్లాట్ నెం.604.

తేది : 31-07-2023 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం — ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం


## చిన్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాల సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి

### -అన్-ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ ఆఫ్ సంబంధించిన సమవేశం

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



చిన్న బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంక్షేమమం, అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ ్స ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన సమావేశం నిర్వహించారు. కరాసా లో లిటిల్ ఫీట్స్ ప్రైమరీ స్కూల్ లో ఆ సమాఖ్య రాష్ట్ర ఉపకోశాధికారి ఎస్ కె రత్నం ఆధ్వర్యంలో నిర్వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈసమావేశానికి యుపిఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రవీణ్ కంటి మహంతి ముఖ్య అతిధిగా గా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖకు సంబందించిన ప్రైవేటు పాఠశాలల కరస్పాడెంట్ లు పాల్గొని ప్రస్తుతం చిన్నచిన్న బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారాల గుర్చి చర్చించారు. ఈసంర్భంగా వచ్చిన చిన్న స్కూల్ కరసా ్పడెంట్లు పాల్గొని రికగ్నిషన్ రెన్యువల్ విషయంలో ట్రాఫిక ఎన్ఓసి ఒక ప్రధాన సమస్యగా మారిందని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ట్రాఫిక , లా అండ్ ఆర్ ్డర్ పోలీస్ వారు కేవలం రోడ్డు పాయింట్లో స్కూల్ వుందా వుంటే ఆ రోడ్డు మీద జీబ్రా క్రాసింగ్ లైన్స్ స్కూల్ జోన్ సైన్ బోర్డు, వంటివిపార్కింగ్ ప్లేస్ వుందా అని, ఎన్ఓసి ఇవ్వవలసి యుండగా వారికి సంబంధంలేని ఇతర విషయాలన్నిటిలో తలదూర్చడం వలన యాజమాన్యాలు ఇబ్బందిపడుతున్నారు. సమాఖ్య రాష్ట్ర ఉప కోశాధికారి ఎస్ కె రత్నం మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులలో కొందరు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం లేని అన్ ఎయిడెడ్ పాఠశాల నిర్వాహకులతో తమ క్రింద పనిచేసే ఉదో ్యగులలా వ్యవహరిస్తున్నారని అన్నారు. చిన్నచిన్న పాఠశాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాల కొరకు అహర్నిశలూ శ్రమిస్తున్న సమాఖ్య యుపిఎస్ఎఫ్ అని అన్నారు. ప్రభుత్వ తప్పుడు విధానాలను వ్యతిరేకిస్తూ చిన్న పాఠశాలల యాజమాన్యాలను ఇబ్బంది పెట్టే ప్రభుత్వ అధికారులతో నిర్మాణాత్మకంగా పోరాడతామని అన్నారు. అతి తక్కువ సమయంలో అత్యధిక ప్రజాదరణ పొందడం దాని వ్యవస్థాపకునిగా తనకు గర్వకారణం అని అన్నారు. ఈసమావేశంలో జిల్లా స్థాయి కమిటీను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రెసిడెంట్ కె వరలక్ష్మి, జెనరల్ సెక్రటరీ జె అజయ్కుమార్, జాయింట్ సెక్రటరీ పి అనంత లక్ష్మి, కోధశాధికారి డి మహేష్, ఇంచార్జిగా మాధవి, అధికార ప్రతినిధిగా పివిఆర్ మూర్తి నియమితులయ్యారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

అక్కయ్యపాలెం బ్రాంచ్, విశాఖపట్నం -16

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, అక్కయ్యపాలెం బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత లేటు కోనేరు విమల ప్రియ గారి చట్టబద్ధ ప్రతినిధులు: 1. శ్రీ వాసుపల్లి మూర్తి (లేటు కోనేరు విమల ప్రియ గారి భర్త & చట్టబద్ధ వారసుడు), 2. శ్రీ వాసుపల్లి సుబిత్ వర్మ (లేటు కోనేరు విమల ప్రియ గారి కుమారుడు & చట్టబద్ధ వారసుడు మైనర్ అయినందున అతని సహజ సంరక్షక తండ్రి : శ్రీ వాసుపల్లి మూర్తి గారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) నివాసం :** ఫ్లాట్ నెం.101, శ్రీ సాయి దత్త ఎన్క్లేవ్, కోరిల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, బి-1315 లే అవుట్, హెచ్పిసిఎల్ లే అవుట్ దగ్గర, బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530048 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.34,37,686/-** (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.06.02.2023** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ / ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-02-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.30-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.34,37,686/-** (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.06.02.2023** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ / ఇతర ఛార్జీలు మొ॥నవి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, బక్కన్నపాలెం గ్రామం, సర్వే నెం.77/3, 4, 5, 78/3ఎ, 3బి, 3సి, 4,5,6, 7ఎ, 9, 12, 80/1ఎ, 1బి, 2ఎ, 2బి, 3బి, 5ఎ, 5బి మరియు 81/6, 8, 9, 10, 11, 12, 13, కోరిల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్/ నెం.బి-1315 లే అవుట్ ఆమోదం పొందిన ఎల్.పి.నెం.23/91, ప్లాట్ నెం.187 లోని 400 చ॥గ॥లు లేదా 334.45 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 46 చ॥గ॥లు లేదా 38.46 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "శ్రీ సాయి దత్త ఎన్క్లేవ్" క్రింది అంతస్తు నందు 1350 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్తో గల ఫ్లాట్ నెం.101 యావత్తు ఆస్తి లేటు కోనేరు విమల ప్రియ గారి పేరున కలదు. **మొత్తం స్థలం హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.186, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.188, **ఉత్తరం** : ప్లాట్ నెం.175. **ఫ్లాట్ నెం.101 హద్దులు : తూర్పు** : ఖాళీ ప్రదేశం, **దక్షిణం** : ఖాళీ ప్రదేశం, **పడమర** : ఖాళీ ప్రదేశం, **ఉత్తరం** : మెట్లు, కామన్ కారిడార్ & లిఫ్ట్.

తేది: 30-07-2023 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం: విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా


## ఓలా ఎలక్ట్రిక్ ఎస్ 1 ఎయిర్ స్కూటర్ కొనుగోలు విండో ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఓలా ఎలక్ట్రిక్ వాహన కంపెనీ ఎంతగానవో ఎదురుచూస్తున్న దాని ఎస్-1 ఎయిర్ ఎలక్ట్రిక్ స్కూటర్ కొరకు కొనుగోలు విండో ప్రారంభించినట్లుగా ప్రకటించింది. ఇప్పుడు వినియోగదారులకు ఆగస్టు 15వరకు 1,09,999పరిచయ ధర వద్ద కొనుగోలుకి అందుబాటులో ఉంది ఇప్పటికి వచ్చి ఓలా ఎస్ 1 ఎయిర్కి ప్రతిస్పందన దేశమంతటా వినియోగదారులు నుంచి అందుకున్న 50వేల బుకింగ్స్ తో అసాధారణంగా ఉంది. విశాఖలో నాలుగు ఓలా ఎక్స్పీరియన్స్ సెంటర్లో దొండపర్తి, గోపాలపట్నం వంటి వాటినిలో దేనికైనా సరికొత్త ఎస్ 1 ఎయిర్ స్కూటర్ వివరాలు తెలుసుకోవడానికి సందర్శించవచ్చు. సర్టిపై చేయబడిన 125కెఎం/హెచ్ఆర్ వేగం ఉన్నాయి. అంతేకాకుండా వెర్సటైల్ ఆరు అద్భుతమైన రంగులలో అందుబాటులో ఉంది ట్విన్ ఫ్రంట్ ఫోర్క్, ఫ్లాట్ ఫుట్బోర్డు భారీ 34లీటర్ల బూట్ స్పేస్ కంటికింపైన డ్యుయల్ టోన్ బాడీతో వస్ ్తుంది.

## రాజుగారి కోడిపులావ్ సినిమాను ఆదరించండి

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



రాజుగారి కోడి పులావ్ సినిమాను ఆదరించండి అని సస్పెన్స్ సందేశం మేళవింపు తో రాజుగారి కోడి పులావ్ చిత్రం నిర్మితం అయిందని ఆదరించి తమను ప్రోత్సహించాలని సినిమా దర్శక నిర్మాతలు శివ కోన , అనిల్ మోదుగ కోరారు. ఈ చిత్రం శుక్రవారం విడుదల సందర్భంగా ద్వారకా నగర్లో ఓహోటల్ చిత్ర బృందం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో చిత్ర సహ నిర్మాత, దర్శకుడు శివకోన మాట్లాడుతూ రాజుగారి కోడిపులావ్ చిత్రం కుటుంబ కథా చిత్రమన్నారు. సామాజిక సందేశం అందేలా రూపొందించామన్నారు. సినిమా కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోని మంచి పర్యాటక ప్రాంతాలైన అడవుల్లో నిర్మించామన్నారు. దీన్ని ఈనెల ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, బెంగళూరు, అమెరికాతో సహా మొత్తం70సినిమా హాళ్ళలో విడుదల చేశామన్నారు. ప్రేక్షకులు బాగా ఆదరిస్తారనే నమ్మకంతో 70ఎంఎం బిగ్ స్క్రీన్ మీద విడుదల చేశామన్నారు. ఈసినిమా లో తాను నటించడం వల్ల గొప్ప అనుభూతి చెందానన్నారు. ఈ సినిమాలో కదా నాయకుడుగా అభిలాష్ నటించగా అనిల్ మోదుగ , నిర్మ ాతలు కాగా సంగీత దర్శకుడిగా ప్రవీణ్ మణి పనిచేశారు. మొత్తం చిత్రం బృందంలో ఎక్కువ మంది విశాఖ వాసులే ఉన్నారన్నారు

## వైభవ్ జ్యూయలర్స్కు మరొక అరుదైన గుర్తింపు

7వ పేజీ తరువాయి

గుర్తించి సత్కరించిందని మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేటు లిమిటెడ్ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జె.రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంకు చెందిన వైభవ్ జ్యూయలర్స్ సిఎండి, గ్రంధి భారత మల్లికా రత్నకుమారి ఈ ఇండస్ట్రీ లెజెండ్లలో ఒకరుగా గుర్తించబడ్డారు. పరిశ్రమ వృద్ధికి ఆమె చేసిన అపారమైన సహకారాన్ని అభినందిస్తూ జిజెఇపిసి ఆమెను ఇండస్ట్రీ లెజెండ్ అవార్డుతో సత్కరించినట్టు ఆ ప్రకటనలో తెలిపారు.


**వార్త**

# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్వర్క్ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం ఆర్సి ఇన్చార్జి, బుచ్చియ్యపేట, రాంబిల్లి, దేవరాపల్లి, రావికమతం, చీడికాడ, కోటపాడు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్పోర్టు సైజ్ ఫోటోలతో 07-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996



**ఇండియన్ బ్యాంక్** | **మాధవధార బ్రాంచ్**

హెచ్ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.23-08-2023న** అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నంకు** బకాయి మొత్తం **ది.28-07-2023 నాటికి రూ.13,84,438/- (అక్షరాల పదమూడు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రము)** మరియు **తేది.29.07.2023** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : మెస్సర్స్ భువన్ ఇంజినీరింగ్ వర్క్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ మొదలవలస నరసింహ మూర్తి,** డి.నెం.6-77, లక్ష్మీపురం, వార్డు నెం.70, వేపగుంట, విశాఖపట్నం - 530047. **శ్రీమతి సలారి రమణమ్మ (హామీదారు)**, డి.నెం.36-18-27/1, మాధవధార, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **ఆస్తి -1 :** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ, సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి-ఎ.0.21 సెంట్లు / 0.082 హెక్టార్లు, సర్వే నెం.31/8బి-ఎ.0.09 సెంట్లు/0.036 హెక్టార్లు, సర్వే నెం.31/9బి-ఎ.0.11 సెంట్లు/0.044 హెక్టార్లు కలిపి ఎ.0.41 సెంట్లలో భాగమైన పాస్బుక్ నెం.117481, పట్టా నెం.29 వద్ద 146.66 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : మొదలవలస సత్యనారాయణ గారికి చెందిన భూమి, **పడమర:** మొదలవలస శ్రీదేవి గారి ఆస్తి, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : లాగిశెట్టి నారాయణ & నూకాలు గార్లకు చెందిన భూమి. **ఆస్తి ఐడి నెం.: IDIBBE01** | రూ. 6,52,500/- (అక్షరాల ఆరు లక్షల యాభై రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) | రూ. 65,250/- (అక్షరాల అరవై ఐదు వేల రెండు వందల యాభై రూపాయలు మాత్రమే) | 23-08-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి -2 :** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ, సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి,8బి,9బి లోని 135.10 చ॥గ॥లు లేదా 112.95 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : అక్కిరెడ్డి పైడిరాజు గారికి చెందిన స్థలం, **పడమర:** కూటికుప్పల కూర్మయ్య గారికి చెందిన స్థలం, **ఉత్తరం** : దట్ల వీర వెంకట సత్య సూర్యనారాయణ గారికి చెందిన స్థలం, **దక్షిణం** : రోడ్డు. **ఆస్తి ఐడి నెం.: IDIBBE02** | రూ. 5,85,000/- (అక్షరాల ఐదు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే) | రూ. 58,500/- (అక్షరాల యాభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) | | |

**ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.22.08.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు**

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్లైన్ బిడ్లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్లో లభించు ఇతర హెల్ప్లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్సైట్లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి,

తేది : 04-08-2023 — ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## వారం రోజుల్లో రోడ్డు మరమ్మతులు



ఎస్.రాయవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలోని అడ్డురోడ్డు నుంచి నర్సీపట్నం వెళ్లే ప్రధానమైన రహదారిని వారంరోజుల్లో మరమ్మత్తులు చేపడతామని ఆర్ అండ్ బి అధికారులు హామీ ఇవ్వడంతో సిపిఎం ఆందోళన విరమించింది. శుక్రవారం ఉదయం నర్సీపట్నం వెళ్ళే రహదారిని అడ్డురోడ్డు వద్ద సిపియం నాయకులు నిర్బంధించారు. అడ్డురోడ్డు నుండి నర్సీపట్నం వెళ్ళే రోడ్డు రామచంద్రాపురం వరకు పెద్ద పెద్ద గోతులు పడిపోయి ఈ రోడ్డుమీద ప్రయాణం చేసే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అనేక మంది ప్రమాదాల బారినపడటం జరిగింది. దీనిని నిరశిస్తూ ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అడ్డు రోడ్డు నుండి నర్సీ పట్నం వెళ్ళే రోడ్డుపై ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ ఆందోళనకు స్పందించిన ఆర్ అండ్ బి అధికా రులు సిపిఎం నాయకులతో మాట్లాడి వారం రోజులుగా ఈ రోడ్డుని మరమ్మతులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన హామీతో ఆందోళన విరమించడం జరిగింది. సిపి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ఇప్పటికే అనేక పర్యాయాలు ఆర్ అండ్ బి అధికారులు హామీలు ఇవ్వడం జరిగిందని అయినా రోడ్డు మరమ్మతులు చేపట్టలేదని, ఇప్ప టికైనా అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ ఇబ్బందులు లేకుండా నక్కపల్లి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.అప్పన్న, కోటవురట్ల ఎస్ఐ నారాయణరావు వారి సిబ్బందితో ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్ అండ్ బి అధికారి సింహాద్రి రాజు, సిపిఎం మండల కన్వీనర్ ఎం.సత్యనారాయణ, జీ.డేవిడ్ రాజు, బి.రాము, ఎం.సూరిబాబు, రాజుబాబు, రమేష్ పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రైతులకు కమల మొక్కలు పంపిణీ

### ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలి : ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలో పెదవలస పంచాయితీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కమల మొక్కలను ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా అందించే కమల మొక్కలను సద్వినియోగం చేసుకోవాలని గంజాయి సాగు వంటి చట్ట వ్యతిరేక పంటల నిర్మూలించి ప్రత్యామ్నాయ పంటలుగా కమల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, దేవరపల్లి ఎంపిటిసి కృష్ణమూర్తి, ఏఎంసీ సభ్యులు మూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీరాములు, కన్వీనర్ వెంకట్, రమేష్, వీఆర్పీ, టిపి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం



యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

యలమంచిలి మండలం కృష్ణాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. జిల్లా పశువర్ధక శాఖ అధికారి లేగ దూడల సంరక్షణ, పెయ్య దూడల ఉత్పత్తి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి, ఏడి ఎలమంచిలి స్థానిక పశు వైద్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.84 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు



యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల కుంబాయిగుండం చెరువు సుదీర్ఘకాలం నుంచి తుప్పలతో పేరు కుపై ఉండటంతో ఎప్పటినుండో స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ఈ చెరువును అభివృద్ధి చేయాలనే ఉద్దేశం తో సుమారు 84 లక్షల వ్యయంతో అభివృద్ధి చేపట్టే పను లను గురువారం మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోదు పు గోవింద్ వైస్ చైర్మన్లు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను మంజూరు చేయడంతో పాటు ఈ పనులను స్థానిక మున్సిపల్ అధికారుల పర్య వేక్షణలో చేపడుతున్నట్లు తెలిపారు. చెరువు చుట్టూ వృద్ధులకు నడిచే వీలుగా ట్రాక్కు ఏర్పాటు చేసి యు వకులకు జిమ్మును కూడా పక్కన ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరయ్య తెలియజేశారు. ఈ పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు అమృత 2.0 వారు టెండర్లను పిలిచి టెం డర్ల పరిక్రియ పూర్తి చేస్తారని స్థానిక మున్సిపల్ శాఖ అధికారులు ఈ పనులను పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హరిత భారత్ కార్యక్రమం



యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా హరిత భారత్ అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హృషికేష్ దాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం మొక్కలు నాటితే అవి మనల్ని రక్షిస్తాయని పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించగలుగుతారని తెలియ జేశారు. మొక్కలు నాటడం మేకాకుండా వాటిని పెరిగి పెద్దదయ్యేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం సురేష్ ఆర్ఐ రమణ, ఏసిఓ వెంకటరమణ, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, ఏవో ప్రకాష్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమలింగ పాలెం కట్టుపాలెం గ్రామాలలో నియోజకవర్గ తెలుగు దేశం మహిళా కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి మహిళా చైతన్య రథయాత్ర ద్వారా భవిష్యత్ గ్యారెంటీ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పిలుపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు మాజీ జెడ్పిటిసి రాష్ట్ర అంగన్వాడీ విభాగం ఉపాధ్యక్షులు రాజాన నారాయణమ్మ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షులు ఊడి పుష్పలత రాంబిల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు కొల్లూరు దలమదేవి మహిళా సభ్యులు రేపాక మాలతి హేమలత తెలుగుదేశం పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ క్లస్టర్ ఇంచార్జిలు ఆదారి ఆనంద్ జిల్లా కమిటీ కార్యదర్శి రాజ్యాన సూర్య నాగేశ్వరరావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు అధ్యక్షులు కొటారి సాంబశివరావు కౌన్సిలర్ మద్ది రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులుపాల్గొన్నారు.


## పురుగుల మందు సేవించిన వ్యక్తి మృతి

యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు దమ్ము అప్పారావు (37) పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేయగా గుర్తించిన బంధువులు వెంటనే నక్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ తరలించగా చికిత్స పొందుతూ కేజీహెచ్ లో మరణించినట్లు రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. మృతుడు అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## బదిలీ కాబడిన ఉపాధ్యాయుల జీత భత్యాల సమస్య పరిష్కరించాలి

### డీఈఓ కార్యాలయం వద్ద యూటీఎఫ్ నిరసన



పాడేరు, ఆగస్టు 4,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మే నెలలో విద్యాశాఖలో చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు జూన్ 12న ముగియడంతో బదిలీ కాబడిన ఉపాధ్యాయులు పాఠశాలలు పునః ప్రారంభమైన రోజు విధులకు చేరారు, బదిలీలు జరిగి సుమారుగా రెండు నెలలు గడిచిన పూటికి బదిలీ కాబడిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం సకాలంలో జీత భత్యాలు చెల్లించడంలో విఫలం చెందిన తక్షణమే జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అల్లూరి జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరసన వ్యక్తం చేసింది. ఇది ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా జీతాలు చెల్లించడం లేదని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ విమర్శించింది. ఇటువంటి చర్యల ద్వారా ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఏమని సందేశం ఇవ్వదలిచారా! అంటూ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేయాలని తీర్మానించడంతో ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సి. హెచ్. నాగేశ్వరరావు, ఎం.ధర్మారావు, కె.రఘునాథ్, ఎస్.క్రిష్ణబాబు ఎస్.గంగరాజు, కె.లింగన్న, కె.రాజు మండల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్ అందజేసిన డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల, ఆగస్టు 4, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలంలోని కె.ఎం.పాలెం గ్రామానికి చెందిన నెల్లూరి పుష్ప ఇటీవల అనారోగ్య సమస్యతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. దీని నిమిత్తం అయిన ఖర్చును వివరాలుతో సహా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయగా ఈ మేరకు నెల్లూరి పుష్ప వైద్యానికి అయిన రూ.3లక్షల నగదు మంజూరు చేశారు. ఈ చెక్కును శుక్రవారం సదరు కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి తారువలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి బూడి ముత్యాల నాయుడు అందజేశారు. ఆయనతో గ్రామ సర్పంచ్ రామకృష్ణ ఉన్నారు.

## మణిపూర్ గిరిజనలపై జరుగుతున్న దాడులను ఆపండి

### చింతపల్లి ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు డేవిడ్ రాజు -పాల్గొన్న హిందు, ముస్లిం, క్రైస్తవులు, స్థానికులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు



చింతపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మణిపూర్లో గిరిజనులపై జరుగుతున్న మారణకాండకు నిరసనగా, మండల ఫాస్టరుల ఫెలోషిప్, ముస్లింలు స్థానికులు, షారోన్ బృందం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ప్లకార్డులతో శుక్రవారం స్థానిక సెంటన్స్ పాఠశాల నుంచి డిగ్రీ కళాశాల వరకూ అక్కడ నుంచి పాత బస్ స్టాండ్ వరకూ శాంతి ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. గిరిజన మహిళలపై అత్యాచారాలను, పాస్టర్లపై దాడులను, చర్చిల ధ్వంసాలపై తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ డేవిడ్ రాజు మాట్లాడుతూ మన భారతదేశంలో మణిపూర్ రాష్ట్రం ఒక భాగమన్నారు. అటువంటి ప్రాంతంలో క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మణిపూర్లో మహిళలపై జరిగిన అత్యాచారాలు వారి కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. ధ్వంసం చేసిన చర్చిలు, ఇల్లు తిరిగి నిర్మించాలని, అడవుల్లో తలదాచు కుంటున్న క్రైస్తవులను తిరిగి వారు వచ్చేలా అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మణిపూర్లో మూడు నెలలుగా మైనారిటీలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మణిపూర్లో శాంతి నెలకొల్పాలని, మైనార్టీలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకూ శాంతి ర్యాలీ నిర్వహించి మణిపూర్ ఘటనపై శాంతి భద్రతలు కల్పించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందువులు, ముస్లిం సోదరులు, అఖిలపక్ష నాయకులు, గిరిజనులు చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు, జి.మాడుగుల మండలాలకు చెందిన సంఘ కాపరులు, విస్వాసులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు ముందస్తు చర్యలు



చింతపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఎపిడమిక్ సీజన్ ప్రారంభం కావస్తున్న తరుణంలో మలేరియా నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా మండల కేంద్రంలోని రామాలయం వీధిలో దోమల నివారణకు పిచికారి పనులు నిర్వహించడం జరిగిందని అసిస్టెంట్ మలేరియా అధికారి సిహెచ్ సత్యనారాయణ అన్నారు. ఆర్వి నగర్ వైద్యాధికారి బి వెంకట మహేష్తో కలిసి రామాలయం పురవీధుల మురుగు కాలువలను పరిశీలించి శుక్రవారం దోమల నివారణకు పిచికారి పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ధురియా పుష్పలత, ఎంపిపి కోరాబు అనుషా దేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిడిఓ ఆశాజ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా, టైఫాయిడ్, ఫైలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మురుగు కాలువలలో పిచికారి పనులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటి చుట్టుపక్కల ఉన్న మురుగు కాలువలలో నీరు పోయే విధంగా గ్రామస్తులదే బాధ్యత అన్నారు. డ్రమ్ములు, రుబ్బురోలు, టైర్లు, కొబ్బరి బొండాలు, వృధాగా పారేసిన గ్లాసులు, కప్పులు, ఫ్రిడ్జి వెనకాల నీరు నిల్వ ఉండే పెట్టే వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని వారు సూచించారు. నీరు నిలువన్న చోట దోమలు వృద్ధి చెంది అనేక వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయన్నారు. చిన్నపాటి జ్వరాలు రాగానే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకొని, వైద్యాధికారులు సూచనల మేరకు మందులు వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో సీలేరు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు, సీలేరు టెక్నికల్ సూపర్వైజర్ శ్రావణి సంధ్య, సచివాలయం ఆరోగ్య కార్యకర్త (ఏఎన్ఎం) లోసారి లక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్ సత్యరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం హత్యకు దారి తీసింది : చింతపల్లి సిఐ రమేష్



చింతపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త

అక్రమ సంబంధమే హత్యకు దారి తీసింది. పిన తండ్రి సాకిరి బాలరాజును హత్య చేసిన ఘటనలో గిరిజన యువకుడు సాకిరి లోవరాజును పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. స్థానిక సిఐ రమేష్ అందించిన వివరాలు ప్రకారం మండలంలోని మారుమూల అంజలి శనివారం పంచాయితీ, బూసులకోట గ్రామంలో ఈనెల 2న, సాకేరి బాలరాజు (47) తన అన్న కుమారుడు లోవరాజు చేతిలో హత్యకు గురయ్యాడు. బూసుల కోట గ్రామానికి చెందిన బాలరాజు అన్న మరణించడంతో వదినతో అక్రమ సంబంధం పెట్టుకుని తరచు మద్యం సేవించి వదినను వదిన కుమారుడు లోవరాజును తూలనాడుతూ ఉండడం ఈ క్రమంలో బుధవారం తల్లితో కలిసి లోవరాజు పొలం పనులకు వెళ్లాడు. అక్కడకు చేరుకున్న బాలరాజు మద్యం మత్తులో వదినను దుర్భాషలాడటమే గాక చేయి చేసుకోవడంతో కోపోద్రిక్తుడైన కుమారుడు లోవరాజు చిన్నాన్న బాలరాజును కత్తితో మెడపై నరకడంతో బాలరాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడన్నారు. ప్రాణాలు కోల్పోయిన బాలరాజును గుయ్యి తీసి పాతిపెట్టిన లోవరాజు విషయాన్ని స్థానిక విఆర్ఓకు తెలియజేశాడన్నారు. విఆర్ఓ అందించిన సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టి ముద్దాయిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. డిప్యూటీ తహశీల్దార్ గిడ్డి రాజ్కుమార్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని వెలికి తీయించి వైద్యాధికారిణి లావణ్య సమక్షంలో శవ పంచనామా నిర్వహించినట్లు సిఐ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శేఖర్, రామకృష్ణ, శ్రీనివాస్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 10 నుంచి 19వ తేదీల్లో విశాఖ నగరంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయయాత్ర



పాడేరు, ఆగస్టు 4,ప్రభాతవార్త

ఈనెల 10వ తేదీ నుంచి 19వ తేదీల్లో విశాఖపట్నం నగరంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ్ యాత్ర జరగనుందని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. గురువారం మంగళగిరి జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో విశాఖ నగరంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్రపై విశాఖ పట్నం జిల్లా నాయకులతో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సన్నాహక సమావేశం నిర్వహించినట్లు డా.గంగులయ్య తెలిపారు. నగరంలో వారాహి విజయయాత్రలో భాగంగా రెండు బహిరంగ సభల్లో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారని, అలాగే ఫీల్డు విజిట్స్ ఉంటాయని, రెండు జనవాని కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారని పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్రలో పార్టీ శ్రేణులు, అభిమానులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గంగులయ్య కోరారు. వారాహి విజయయాత్ర విశాఖ నగరపరిధిలోనే జరగనుందని డా.గంగులయ్య పేర్కొన్నారు.

పోలీసులు నాపై అక్రమ కేసు బనాయించారు


## పాడేరు కోర్టుకు హాజరైన దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పోలీసులు కేసు నమోదు చేయడంతో పాడేరు జిల్లా కోర్టుకి సర్పంచ్ పాండురంగ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టు అవరణలో తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ 2019 సంవత్సరంలో హుకుంపేట మండలానికి చెందిన రంగశీల గ్రామవాసి గుజ్జెలి కనక అనే మహిళ మరణంపై బాధ్యులపై చర్య తీసుకోవాలని అధికారులకు నిలదీయడంతో నాపై అన్యాయంగా కేసు నమోదు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ ఎప్పుడు నిలబడుతుందని ప్రజలకు అన్యాయం జరిగితే న్యాయం కోసం పోరాడుతామని అక్రమ కేసులు పెట్టి నాయకులను భయపెట్టే కార్యక్రమాలు పోలీసులు చేస్తున్నారని అన్యాయం జరిగితే న్యాయం కోసం అడగవలసిన బాధ్యత ప్రజాస్వామ్య దేశంలో మనకు ఉందని అక్రమ కేసులు పెడితే పోలీసులపై విశ్వాసం తగ్గిపోతుందని న్యాయమే గెలుస్తుందని తెలుగుదేశం డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు.


## డిగ్రీతో చదవు అపేయకుండా పీజీ ఉన్నత స్థాయికి వెళ్లాలి



పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2020-2023 సంవత్సరా నికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు ఫేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ వనుము చిట్టి అబ్బాయి కళాశాల సిబ్బంది జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుముచిట్టి అబ్బాయి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీతో చదవు అపేయకుండా పీజీ ఉన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. అలాగే పోటీ పరీక్షల్లో మంచి ప్రాధాన్యత సంపాదించాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సి పాల్ డా.టిఎన్ రసూల్ మాట్లాడుతూ యువత మంచి మార్గాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వి.రమేష్ బాబు, ఏ.మురళీధర్ రావు యాక్టివేసి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, జెకెసి కో-ఆర్డినేటర్ అశ్విని రెడ్డి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. తర్వాత కల్చరల్ ప్రోగ్రాంలో యువత సందడి చేశారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై నేటి తల్లులకు అవగాహన కల్పించాలి : జడ్పిటిసి గిరిబాబు



గొలుగొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త

తల్లిపాలు ప్రాముఖ్యతను అంగన్వాడీల ద్వారా వివరించాలని జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా చీడి గుమ్మలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. ఈ వారోత్సవాల్లో ప్రతి తల్లికి తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. తల్లిపాలు బిడ్డకు అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి, ఆరోగ్యకరమైన ఎదుగుదల ఉంటుందన్నారు. 2 సం,లు వయసు వచ్చే వరకు కూడా తల్లిపాలు అందించే అవకాశం ఉందని తల్లులు గమనించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో డబ్బాపాలు కే ప్రాధాన్యత ఇస్తున్నారని ఇది మంచిది కాదని అన్నారు. పుట్టిన బిడ్డకు రోగ నిరోధక శక్తి సంపూర్ణంగా అందాలంటే తల్లిపాలు ద్వారానే సాధ్యమన్నారు. అంతకుముందు వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించి ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేశారు. ఎంపీటీసీ లెక్కల అప్పల నాయుడు, ఏపీఎం మంగ, స్థానిక వైద్యాధికారి మధుసూదన్ రావు, అంగన్వాడి ఇబ్బంది పాల్గొన్నారు.

## పివిటిజీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి



పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

పాడేరు ఐటీడీఏ పరిధిలో కోదు, పరెంగిపోర్జా, గదభ తెగల పివి టిజీ 244 పంచాయతీల్లో 1664 గ్రామాల్లో సుమారు లక్ష 50 వేల మంది ఉన్నారని, పివిటిజిలు 904 గ్రామాల్లో పాక్షికంగా 759 గ్రామాల్లో సుమారు 40 వేల కుటుంబాలు ఉన్నాయని వీరికి కేంద్ర ప్రభుత్వం నుండి ఇవ్వాలసిన సీసీ డీపీ నిధులు సబ్సిడీ రుణాలు గ్రామాల్లో సీసీ రోడ్లు మంచి నీటి సౌకర్యాలు కమ్యూనిటీ హాలు అంగన్వాడీ, స్కూల్ భవనలు ఇవ్వడం లేదని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2023 వరకు 11మండలాల్లో 294 ఇల్లులు మాత్రమే పీవీటిజీలకు మంజూరు చేసారని వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి అంత్యోదయ కార్డులు ఒక్కటి కూడా మంజూరు చెయ్యలేదని వ్యవసాయ యంత్రాలు వాణిజ్య పంటల యంత్రాలు, మిరియాల నిచ్చెన్నలు పూర్తి సబ్సిడీతో పంపిణి చెయ్యలేదన్నారు. కొన్ని గ్రామాల్లో మాత్రమే అరకొర పంపిణి చేశారని సబ్సిడీ తగ్గించడం వల్ల ఎక్కువ మంది పివిటిజీలు ఆర్థిక ఇబ్బందులతో తీసుకోలేదని దేశంలో ఉన్న పీవీటిజీలకు కేంద్ర ప్రభుత్వం 2023-25 సంవత్సరాలకు 15వేల కోట్లు ప్రకటించిందని పాడేరు ఐటీడీఏ పరిధిలో ఎంత కేటాయించారో నేటికీ సమగ్ర సమాచారం లేదని కేటాయించిన నిధులు ప్రాధాన్యతక్రమంలో ఖర్చు చెయ్యాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాలికి లక్కు ధనునుంజయ్ ఎల్ సుందరావు జిల్లా నాయకులు రామారావు అప్పన్న బుజ్జిబాబు చిరంజీవి పరమేష్ నర్సింగరావు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పక్కాగా అమలు



పాడేరు ఆగస్టు 4 ప్రభాతవార్త

ఈనెల 10న జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేశారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై రూపొందించిన కరపత్రాల, గోడ పత్రికలను శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ పిల్లలకు నులిపురుగుల నిర్మూలన వలన కలిగే ప్రయోజనాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నులిపురుగులు సంక్రమించిన పిల్లలు రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలతో బాధపడతారని చెప్పారు. 1 నుండి 5 ఏళ్ల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలోను, 6 నుండి 19 ఏళ్ల పిల్లలకు కిషోర బాలికలకు పాఠశాలలు, కళాశాలలో నులిపురుగుల నివారణ బిళ్లలు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.అంబేద్కర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.వి.ఎస్.శర్మ, ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి!!

### సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు



గొలుగొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త

గొలుగొండ మండలం చీడిగుమ్మలలో మండల కార్యవర్గ సమావేశంనకు కిల్లాడ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఓటర్లను మాయ మాటలతో గద్దెకెక్కిన ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్, ఎంపీలు, మంత్రులు, మళ్లీ మళ్లీ పదవుల కోసం కేంద్ర, రాష్ట్ర సంపదను అమ్మడం, తాకట్టు పెట్టి ఓట్ల కోసం అనవసరమైన పథకాలు పెట్టి ఆర్థిక పరిస్థితులను దిగజారే రాజకీయాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు లేకుండా మరమ్మతులు గుర్రై పంచాయితీ నిధులు ఇవ్వకుండా ఇటువంటి పరిపాలన చేయడం అన్నారు. ప్రభుత్వ పరిశ్రమలు లేకుండా చేయడం, బ్యాంకులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, మరెన్నో ప్రైవేటికరణ చేయడం సామాన్యుడిపై గ్యాస్, పెట్రోల్, విద్యుత్ చార్జీలు, బస్సుఛార్జీలు, నిత్యావసర వస్తువుల పై పన్నుల అధిక ధరలతో పెనుబారం మోపడం ఇటువంటి కేంద్ర రాష్ట్ర నిరంకుశ పాలన ఎండగడుతూ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 15 తేదీ నుండి 27వ వరకు బస్సు యాత్ర ప్రారంభం కానుంది ప్రజా వ్యతిరేక విధానాలపై బస్సు యాత్ర సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూలి బ్రతుకులు బతుకుతున్న కార్మికులకు ఇవ్వాల్సిన రాయితీలు, ఇన్సూరెన్సులు లేకుండా చేయడం చాలా బాధాకరమని అన్నారు. జగన్, మోడీ ప్రభుత్వాలు దేశానికి చేస్తున్న నష్టాన్ని ప్రజలందరికీ వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, సీపీఐ మండల కార్యదర్శి మేకా భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు మేకా సత్యనారాయణ శెట్టి పైడియ్యా, గొల్కొండ సత్యనారాయణ, బాబులు తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్ జాతీయ సేవా దళము ద్వారా అవగాహన సదస్సు



మాధవధార, ఆగస్టు 4, ప్రభాతవార్త


స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ న్యాయ సంస్థ ఆధ్వర్యంలో సీతమ్ జాతీయ సేవా దళము ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. కె.నాగమణి, సీనియర్ సివిల్ జడ్జి ప్రసంగిస్తూ, విద్యార్థులు న్యాయ వ్యవస్థను గౌరవించాలని, న్యాయ వ్యవస్థ గురించి ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పలు న్యాయ సంబంధిత అంశాలను ఉదాహరణలతో వివరించారు. డా.మల్లిక, అసోసియేట్ ప్రొఫెసర్, సైకియాట్రీ నేర ప్రవృత్తి గురించి అది న్యాయశాస్త్ర పరిధిలో ఏ రకంగా చూడబడుతుంది, ఆనందంగా ఉండడానికి మనం గమనించవలసిన అంశాలేమిటి అనే అంశాలను క్షుణ్ణంగా ఆడియో వీడియోలతో సోదాహరణంగా తెలిపారు. సీనియర్ అడ్వకేట్లు, పోలీస్ ఆఫీసర్స్, విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఈ అవగాహనా సదస్సు ముగిసింది.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులకు భారీ జరిమానాలు

మాధవధార, ఆగస్టు 4, ప్రభాతవార్త

కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంచరపాలెం మెట్టు, టీసీ పాలెం, మర్రిపాలెం, బర్మా జంక్షన్, బిర్లా జంక్షన్ ఎన్ఎడి జంక్షన్ ప్రాంతంలలో త్రాగిన మైకంలో వాహనాలు నడిపి డ్రంకెన్ డ్రైవ్ చెకింగ్లో కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్కి దొరికిన 55 కేసులలో 5వ స్పెషల్ మెట్రోపోలిటన్ ఇంచార్జ్ మేజిస్ట్రేట్ వై.గణపతిరావు రూ.4,11,000 జరిమానాలుగా విధించారు. కారు, వ్యాన్, లారీ, ఆటో, మోటార్ సైకిల్ లాంటి వాహనాలు త్రాగి నడిపినందుకు రూ.3వేల నుండి రూ.10వేల వరకు (రికార్డ్స్ అన్ని వున్నవాటికి), పొల్యూషన్ సర్టిఫికెట్ లేనందుకు 196 (2) ఎంవి యాక్ట్ రూ.1,000 వేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనందుకు 181 ఎంవి యాక్ట్ 1000 డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికీ వాహనం నడపడానికి ఇట్చిన ఓనర్కు 180ఎంవి యాక్ట్ ప్రకారం రూ.5వేల చొప్పున గత మూడు రోజులలో 62 మందికి కోర్ట్లో రూ.4,11,000 ఫైన్లు విధించారని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలిపారు.

## ఎంఎల్సి, ఎంఎల్ఎల చేతుల మీదుగా బాధితులకు నగదు పంపిణి



వి.ఆర్.పురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

గోదావరి వరదలకు ఇళ్ళు నీట మునిగి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న చింతరేవుపల్లి, చిన్నమట్టపల్లి వరద బాధితులకు, శుక్రవారం ఎంఎల్సి అనంత బాబు, ఎంఎల్ఎ నాగులపల్లి ధనలక్ష్మిల చేతుల మీదుగా రూ. 2.వేల నగదు, కుటుంబానికి 25 కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్సి అనంతబాబు, ఎంఎల్ఎ ధనలక్ష్మిలు వరద బాధితులతో మాట్లాడారు. పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న ముంపు మండలాల ప్రజలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారు హామి ఇచ్చారు. నిర్వాసితులు ఎలాంటి అపోహలకు పోవాల్సిన అవసరం లేదని వారు ఈ సంధర్భంగా స్పష్టం చేశారు. స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు, వైసిపి రాష్ట, జిల్లా, మండల నాయకులు మాచర్ల గంగయ్య, మాదిరెడ్డి సత్తిబాబు, ముత్యాల గౌతమ్ ప్రభాకర్, మామిడి బాలాజి, ముత్యాల మురళి, కోటం జయరాజు, సచివాలయ కన్వీనర్ గూటాల ముత్యాల రావు, బాగుల మరిడి, గూటల నవీన్, గృహ సారధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు గ్రామాల్లో కలెక్టర్ సుమిత్ కుమార్ పర్యటన



వి.ఆర్.పురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గోదావరి వరద ముంపు గ్రామాలు జీడిగుప్ప, రాయిగూడెం గ్రామాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న సహాయక చర్యలను పరిశీలించి, వరద బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం నుండి అందుతున్న నిత్యవసర సరుకులు, నగదు అందుతున్నాయా అని ఆరా తీశారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పరిశీలించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు తమకు వితంతు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేసుకోగా, వారికి పింఛన్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యటనలో కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీధర్ రెవెన్యూ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి విద్యుత్ ఉద్యోగులు వర్క్ టు రూల్

మాడుగుల, ఆగస్టు 4, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కారానికి ఆందోళన మాట పట్టిన విద్యుత్ ఉద్యోగులు ఈనెల నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు వర్క్ టు రూల్ విధానంలో పనిచేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 9గం.ల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వచ్చే విద్యుత్ సమస్యలపై మాత్రమే స్పందించడం జరుగుతుందని విద్యుత్ సిబ్బంది తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం 9గం.కు వచ్చే సమస్యలను 9గం.ల తర్వాత పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తమ సమస్యలు పరిష్కారానికి విద్యుత్ ఉద్యోగులు గతంలో 27వ తేదీ నుంచి యాజమాన్యంతో పోరాడుతున్నారు. దానిలో భాగంగానే వర్క్ టు రూల్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కాబట్టి వినియోగదారులు సహకారం అందించాలని కోరుతున్నారు.

## యలమంచిలిలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం

### ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్న దొర

యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మార్గదర్శకంలో జిల్లా కలెక్టర్ నాయకత్వంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేస్తూ యలమంచిలి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి పిడక రాజన్న దొర అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన యలమంచిలి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ప్రకారం ప్రతివారం ఒక నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. యలమంచిలి నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులను గురించి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వాటికి సంబంధించిన జరిగిన పనులను తీసుకోవలసిన చర్యల గురించి అధికారులతో చర్చించి ఆదేశాలు ఇచ్చారు ఎలమంచిలి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు ఎలమంచిలిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి కొండకర్ల సుందరీ కరణ మొదలైన కార్యక్రమాలు కొరకు చేపట్టవలసిన చర్యలు గురించి చర్చించారు. అదేవిధంగా కలెక్టర్ సమీక్ష చేస్తూ గృహ నిర్మాణాలు వైయస్సార్ ఆరోగ్య కేంద్రం నిర్మాణం జలజీవన్ మిషన్ పూడిమడక వాటర్ స్కీం నాడు నేడు పనులు పాఠశాలలో మౌలికలు మొదలైన వాటి గురించి చర్చించారు. ప్రభుత్వం నుండి మంజూరు ఆదేశాలు నిధులు మంజూరుకు అవసరమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, సిపిఓ రామారావు డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి పంచాయితీరాజ్ ఈ వీరి నాయుడు ఆర్డబ్ల్యూఎస్ ఈ రమేష్ జిల్లా పంచాయితీ అధికారి శిరీష రాణి మహిళా శిశు సంక్షేమ పీడీ అనంతలక్ష్మి యలమంచిలి మున్సిపల్ కమిషనర్ వీరయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు యలమంచిలి అచ్యుతాపురం రాంబిల్లి మునపాక మండలాల తహశీల్దార్ ఎంపీడీవో ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

### రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ -వివిధ గ్రామాల్లో సబ్ కలెక్టర్ పర్యటన



కూనవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త

వరద ముంపు బాధితులకు అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. శుక్రవారం కూనవరం మండలంలో వివిధ గ్రామాల్లో సబ్ కలెక్టర్ పర్యటించారు. మండలంలోని చిన్నార్కుర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన పరిశీలించారు. అక్కడున్న వైద్యాధికారులతో మాట్లాడారు. ఈ మెడికల్ క్యాంపులు ద్వారా వరద బాధితులకు జ్వరాలు ఉన్నట్లయితే వారికి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆయా వ్యాధులకు మందులు అందజేయాలన్నారు. అదేవిధంగా రేషన్ షాపులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా వరద బాధితులకు కూరగాయలు అందింది లేనిది ఆయా గ్రామ ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వరద సాయం చిన్న ఉద్యోగులకు సైతం అందించాలి: సిపిఎం పార్టీ డిమాండ్

కూనవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త



విలీన మండలాల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న వారికి వరద సహాయాన్ని అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం సిపిఎం పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య మాట్లాడా రు. వరదల్లో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారని, పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న వరద బాధితులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే ఈ ప్రాంతాల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారికి కూడా వరద సహాయం అందించాలని అన్నారు. ఈ ఏడాది కూడా ఇవే ఉద్యోగాలు చేసే వారికి వరద సహాయం బియ్యం, నిత్యవసర వస్తువులు, తదితర సాయం అందించకపోవడం విచారకరమని, వరద బాధితులకు ప్రభుత్వం ఏ విధమైన సహాయం అందిస్తుందో చూడాలన్నారు. అనంతరం వారు మండలంలోని కూటూరు గ్రామ సచివాలయంలోని విఆర్ఒకు వినతిపత్రం అందించారు. సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతా రామయ్య, మండల నాయకులు మేకల నాగేశ్వరరావు, పాయం వెంకటలక్ష్మి, భద్రమ్మ పాల్గొన్నారు.

## రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటున్న అవంతి

భీమునిపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం-ఎన్జీవో లే అవుట్ 02 (రాజీవ్ గృహ కల్ప మారికవలస) సచివాలయం (కోడ్ 1086078)4 శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో మారికవలస (రాజీవ్ గృహ కల్ప కోలనీ)లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనకు వెళ్ళిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి రెండవ రోజు గడప గడపలో అడగడుగునా నీరాజనాలతో స్వాగతం స్థానికులు పలికారు.

**అవంతి రాకతో జనసముద్రంగా మారిన నాయక కార్యకర్త ప్రజా అభిమాన సమాహం**

పర్యటనలో భాగంగా అవంతి మారికవలస రాజీవ్ గృహ కల్ప పరిధిలో రెండవ రోజు (9 క్లస్టర్) 500 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలకు ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనపై అవంతి ప్రజలు అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో ఎంఎల్ఏగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. ప్రజలతో అవంతి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగకుండా, పైసా లంచం లేకుండా, ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా, కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా అందిస్తున్న వైసిపి ప్రభుత్వ పాలన మరల మీకు కావాలంటే రాబోయే 2024 ఎన్నికల్లో అక్కడ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భీమిలి నియోజకవర్గంలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతి శ్రీనివాసరావు అను నన్ను గెలిపించాలని పిలుపును ఇచ్చారు. మారికవలస (రాజీవ్ గృహ కల్ప) 36-62 బ్లాక్‌లలో అవంతి దృష్టిలో దుర్గా టెంపుల్ దగ్గర అవుట్ డోర్ ఓపెన్ జిమ్ నిర్మాణం చేపట్టాలని సర్వే నెం.175లో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, క్యాంటీన్ దగ్గర ఉన్న రైతుబజార్ మరమ్మతులు చేపట్టాలని, డ్వాక్రా మహిళలతో సమావేశం ఏర్పాటు చేసుకొనుటకై అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యార్థం పైప్ లైన్ వేయాలని, త్రాగునీరు ఇచ్చే సమయం పెంచాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని, సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు జీవిఎంసి వైసిపి శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## లిఫ్ట్ అడిగిన పాపానికి బంగారం దోచుకుపోయారు.. కన్నీరు పెట్టుకున్న మహిళ...

నక్కపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త



కన్న ఊరికి వెళ్లేందుకు బయలుదేరిన మహిళల ఒంటి మీద ఉన్న బంగారం దుండగులు పట్టుకుపోయి లబోదిబోమంటూ కన్నీరు పెట్టుకున్న ఆ మహిళ వేదన మండలంలోని రమణయ్యపేట రహదారిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. కర్రి లక్ష్మి అనే మహిళ పాయకరావుపేటలో నివాసం ఉంటుంది. డ్వాక్రా సంఘాల పని మీద పాయకరావుపేట నుంచి తనసొంత గ్రామమైన రమణయ్యపేట వెళ్లేందుకు తన కుమారుడిని ఉద్దండపురం జంక్షన్ వద్ద దించమని చెప్పింది. తల్లి వరలక్ష్మీని దింపి కుమారుడు వెళ్లిపోయాడు. రమణయ్యపేటకు వెళ్లేందుకు రహదారిపై నిలుచున్న ఆమెను చూసిన దుండగుడు లిఫ్ట్ ఇస్తామని చెప్పి రమణయ్యపేట వైపు తీసుకువెళ్లారు. మార్గ మధ్యలోకి వెళ్ళేసరికి ఆమెను బెదిరించి, ఆమె వద్దనున్న పుస్తెలతాడు, నల్లపూసల తాడు రెండున్నర తులాలు బంగారం పట్టుకు పోవడానికి ప్రయత్నించాడు. ఆమె తప్పించుకుని ప్రయత్నం చేయగా మెడలో ఉన్నవి తెంపుకొని పరారయ్యాడు. ఆ పెనుగులాటలో ఆమెకి గాయాలయ్యాయి. లబోదిబోమంటూ పోలీసులు ఆశ్రయించగా ఎస్సై శిరీష కేసు నమోదు చేసి సిసి ఫుటేజ్‌లో ఆధారంగా గాలిస్తున్నారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి

### సమాచార హక్కు చట్టం జిల్లా కన్వీనర్ బీవి వి.సత్యనారాయణ



ఎస్.రాయవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలో అడ్డురోడ్డు జంక్షన్ సమీపంలో నున్న ఓ ప్రయివేటు దాబాలో శుక్రవారం సాయంత్రం యూ.ఎఫ్.ఆర్ టిఐ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా యూ.ఎఫ్.ఆర్.టి.ఐ అనకాపల్లి జిల్లా కన్వీనర్ బి.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ సమాచారం చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సంఘం ముఖ్య సలహాదారుడు దండు గణపతి రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం వంటిది అని తెలిపారు. ఆర్.టి.ఐ పట్ల ప్రజలకు అవగాహన అవసరం అన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులకి అధికారులు సకాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యకర్తల పట్ల అధికారులు దురుసుగా ప్రవర్తిస్తుంటే చూస్తూ ఉరుకోబోమని జిల్లాలో ఆర్.టి.ఐ కార్యకర్తలు అందరూ కలసి ఉద్యమం చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ నెలా 3వ శుక్రవారం ఆర్.టి.ఐ డే నిర్వహించి అదేరోజు దరఖాస్తుల సమాచారం అందజేయాలని కోరారు. అంతకుముందు యూ.ఎఫ్.ఆర్.టి ఐ జిల్లా ముఖ్య సలహాదారు గణపతి రాజు 73వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటీ మెంబర్ కోడ బంగార్రాజు, ఎస్.రాయవరం మండల కన్వీనర్ ఎం.సత్తిరాజు, కో కన్వీనర్‌లు, గోవిందమ్మ, శివలతో పాటు నక్కపల్లి కన్వీనర్ పి.వీరబాబు, సభ్యులు కోన బాబురావు, రాము, రాజు, నాగు, కిరణ్, త్రినాథ్, నరేష్, పండు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుండి గణపతి దీక్షలు ప్రారంభం

చోడవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో గణపతి దీక్షలు మండల దీక్షలు ఆగస్ట్ 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌విఎస్ మూర్తి, ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి శుక్రవారం తెలిపారు. అలాగే అర్ధమండల దీక్షలు సెప్టెంబరు 6వ తేదీ బుధవారం నుంచి 11రోజులు దీక్షలు సెప్టెంబర్ 16వ తేది శనివారం నుంచి శ్రీ గణేష్ మాలలు దీక్షలు ప్రారంభం కానున్నట్టు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు గణేశ మాల ధరించండి మీ ప్రతి ప్రయత్నం నెరవేర్చుకునేటట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నక్కపల్లిలో టిడిపి నిరసన... దాడులు మానుకోండి ప్రజలు గౌరవిస్తారు : కొప్పిశెట్టి



నక్కపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ విషయంలో వైకాపా కార్యకర్తలు దాడులకు పాల్పడిన సంఘటనకు నిరసనగా నక్కపల్లి పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం రాత్రి నిరసన తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నినాదాలు చేశారు. వైకాపా నాయకులకు చంద్రబాబు లోకేష్ సభలోకి వస్తున్న జన ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని, ఇది సరైన కాదని భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బంతిని అంత గట్టిగా కిందికి కొడితే అంత పైకి లెగుస్తాదని చంద్రబాబును ఎంత అడ్డుకోవాలని చూస్తే అంతగా జనాలు ఆదరిస్తారని వెంకటేష్ అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి నాయకులు అడ్డూరి లోవరాజు, అల్లాడ రాము, అడ్డూరు భూషణం, నాగిరెడ్డి వెంకటరమణ, కొప్పిశెట్టి వీరబాబు, పెదకాపు, అల్లాడి తాతారావు, సన్యాసిరావు, దేవరపు లోవరాజు, పచ్చిపులుసి నాగేశ్వరరావు, గిడుతూరి బాబ్జి ఉన్నారు.

## వామ్మో వాలంటీర్లు..!

***వాలంటీర్లు అనగానే అయ్య బాబోయ్.. అనాల్సిన పరిస్థితులు ఎదురౌతున్నాయి.. ఎక్కడో చోట రోజుకోకటి వాలంటీర్ల దారుణాలు వెలుగు చూడడమే ఇందుకు నిదర్శనం.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తున్నామనే ముసుగులో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించే వారు కొందరైతే. మాయమాటలతో మహిళలను మోసగించే వారు మరికొందరు.. వీటన్నిటికన్నా హత్యలకు తెగబడేవారు కొందరు.. ఇలా చెప్పుకొంటూ పోతే మద్యం అక్రమ రవాణా, నాటుసారా తయారీ, భౌతిక దాడులు, భూకబ్జాలు, గంజాయి స్మగ్లింగ్, ప్రజల నుంచి సొమ్ములు వసూలు చేసి పరారవుతూ ప్రభుత్వానికే మచ్చ తెస్తున్నారు.. తాజాగా ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేసుకున్న ముగ్గురు సచివాలయ ఉద్యోగులు, ఓ వాలంటీర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

లబ్ధిదారుల ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలు అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను రూపొందించారు. ఇందుకు తగ్గట్టే క్షేత్ర స్థాయిలో వాలంటీర్లు తక్కువ పారితోషకంతోనే ప్రజలకు సేవలందిస్తున్నారు. అయితే, కొందరు వాలంటీర్లు మాత్రం ఈ మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు తీసుకొస్తున్నారు. కొన్ని రోజుల క్రితం క్రితం విశాఖ జిల్లా పెందుర్తి, సుజాతనగర్ 80 ఫీట్ల రోడ్‌లో బంగారం కోసం వరలక్ష్మి అనే వృద్ధురాలిని వాలంటీర్ వెంకటేష్ హత్య చేసిన సంగతి తెలిసిందే. మొన్నటికి మొన్న మాజీ వాలంటీర్‌ను తాజా వాలంటీర్ ఎత్తుకెళ్లాడు. అదృశ్యమైన మాజీ వాలంటీర్ భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ వ్యవహారం వెలుగుచూసింది. ఇదిలా ఉండగా తాజాగా ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేసుకున్న ముగ్గురు సచివాలయ ఉద్యోగులు, ఓ వాలంటీర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన అనకాపల్లి జిల్లాలో వెలుగుచూసింది.

**మాజీ వాలంటీర్‌ను ఎత్తుకెళ్లిన తాజా వాలంటీర్..**

విశాఖ నగరంలోని జీవీఎంసీ ఏడో వార్డు పరిధి మిథిలాపురి వుడాకాలనీలోని ఓ సచివాలయంలో వరలక్ష్మి, దిలీప్ అనే వాలంటీర్లు పనిచేశారు. వీరి మధ్య కొన్నాళ్ళు పరిచయం నడిచింది. ఈ వ్యవహారం వరలక్ష్మి భర్తకు తెలియడంతో ఆమెను వాలంటీర్ ఉద్యోగం మాన్పించేసాడు. తర్వాత తాజా వాలంటీర్ దిలీప్ కూడా సరిగ్గా విధులు నిర్వర్తించక పోవడంతో అతనిని కూడా విధుల నుండి తొలగించే ప్రయత్నం జరిగింది. కానీ రాజకీయ పలుకుబడి ఉపయోగించి దిలీప్ వాలంటీర్ ఉద్యోగం పోకుండా కాపాడుకున్నాడు. తర్వాత కూడా వరలక్ష్మితో దిలీప్ తన పరిచయాన్ని కొనసాగించాడు. ఈ నేపథ్యంలో గత నెల 27న మాజీ వాలంటీర్ వరలక్ష్మి కనిపించకుండా పోయింది. దీంతో ఆమె కోసం అన్నీ చోట్ల గాలించినప్పిటికీ ఆచూకీ తెలియకపోవడంతో భర్త శ్రీనివాస్ పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన భార్యను వాలంటీర్ దిలీప్ ఎత్తుకెళ్లినట్టు స్పష్టంగా ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలుస్తుంది. పోలీసులు దీనిపై వెంటనే చర్యలు చేపట్టలేదు. తర్వాత గత నెల 31న ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి రాజకీయ ఒత్తిడులు కారణంగా దిలీప్‌పై ఎటువంటి కేసును పోలీసులు నమోదు చేయనట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. తన భార్యను అదే సచివాలయానికి చెందిన వాలంటీరు దిలీప్ తీసుకెళ్లాడని, అతడు స్థానికంగా ఓ వైకాపా నాయకుడి బంధువు కావడంతో తాను ఫిర్యాదు చేసినా ఇంత వరకు అధికారులు పట్టించుకోలేదని బాధితుడు వాపోతున్నట్లు తెలిసింది. ఇంతకీ మాజీ వాలంటీర్ వరలక్ష్మిని ఎక్కడికి తీసుకెళ్లాడు? ఏం చేశాడు? పోలీసులు వారి ఆచూకీని కనిపెట్టరా లేదా..? అనే ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. దీని పై సంబంధిత పోలీస్ అధికారులను వివరణ అడిగేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా ఎవరూ స్పందించలేదు.

**వాలంటీర్‌కు వివాహితులే టార్గెట్..!**

విశాఖ నగరంలో తాజాగా వెలుగుచూసిన వాలంటీర్ దిలీప్ లీలలు అన్నీ ఇన్నీ కావు.. మొదట నుండి వివాహితులే టార్గెట్‌గా వాలంటీర్ దిలీప్ మోసాలకు పాల్పడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ ఏ ఒక్క మోసం వెలుగు చూడకపోవడం వెనుక రాజకీయ బలం ఉందని విమర్శలు ఉన్నాయి. పెళ్ళై భార్య ఉండగానే తాజాగా మరో వివాహిత మాజీ వాలంటీర్‌ను ఎత్తుకెళ్ళడం అయ్యగారి లీలలను మరోసారి తేటతెల్లం చేసింది. ఏదిఏమైనప్పటికీ ఎప్పటిలాగానే రాజకీయ పలుకుబడితో ఈ కేసు నుండి తప్పించుకొన్నాడనే విమర్శలైతే లేకపోలేదు.

**ముగ్గురు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ అరెస్టు..**

పెళ్లి కాకున్న అయినట్లు, భర్తలతో కలిసుంటూనే విడాకులు తీసుకున్నట్లు నకిలీ సర్టిపికెట్లు సృష్టించి ప్రభుత్వ పథకాలను పొందుతున్న సచివాలయ ఉద్యోగులు, వారికి సహకరించిన వాలంటీర్ అడ్డంగా బుక్కయ్యారు. దీంతో మరో కుంభకోణమే బయటకు వచ్చింది. కంచె చేను మేసిన చందంగా నలుగురు సచివాలయ ఉద్యోగులు ప్రవర్తించారు. ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేసుకున్న ముగ్గురు సచివాలయ ఉద్యోగులు, ఓ వాలంటీర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, దిబ్బపాలెం సెజ్ కాలనీ సచివాలయంలో చోటుచేసుకుంది. సంక్షేమ పథకాల కోసం సచివాలయ ఉద్యోగులే నకిలీ పేపర్లను సిద్ధం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే సెజ్ కాలనీ సచివాలయంలో డిజిటల్ సహాయకుడిగా పనిచేస్తున్న సుధీర్ పెళ్లి కాకపోయినా డిజిటల్‌కీ ఉపయోగించి ఫేక్ మ్యారేజ్ సర్టిఫికేట్ సృష్టించుకున్నాడు. అలాగే ఆ సచివాలయంలోనే మహిళా పోలీసులుగా వ్యవహరిస్తున్న బెల్లి రాజేశ్వరి, పైలా వెంకట లక్ష్మి, మరో మహిళ.. తమ భర్తలతో కలిసి ఉంటుంగా విడాకులు తీసుకున్నట్లు తప్పుడు పత్రాలు తయారు చేసుకున్నారు. పంచాయితీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు ఈ ముగ్గురు సచివాలయ ఉద్యోగులు, వారికి సహకరించిన వాలంటీర్ చొక్కాకుల నానాజీలపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించొద్దు

### రౌడీ, సస్పెక్ట్ షీటర్స్ కదలికలను పరిశీలించాలి -గంజాయి రవాణాపై దృష్టి పెట్టి రవాణాదారులు అరెస్ట్ చేయండి గంజాయి పెడ్లర్స్ కనిపించకూడదు -పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి -ఎంవిపి పీఎస్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



గంజాయి రవాణాపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని, అలాగే స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని నగర పోలీస్ కమిషనరు త్రివిక్రమ వర్మ అన్నారు. విశాఖ నగర పరిధిలో పోలీస్ స్టేషన్లలో వాస్తవికతను తెలుసుకోవడంతో పాటూ సిబ్బంది పనితీరు తెలుసుకోవడంలో భాగంగా పలు పోలీస్ స్టేషన్లను సీపీ ఆకస్మిక సందర్శన చేస్తున్న సంగతి తెలి సిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఆయన ఎంవిపి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. తదనంతరం రిసెప్షన్‌ను, స్టేషన్‌లో పలు కేసుల ఫైల్లు భద్రపరిచిన విధానం, సిబ్బంది షిఫ్ట్‌లు, జనరల్ డైరీ, స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు సమీక్షనతో పాటుగా ఇతర అంశాలను తనిఖీ చేశారు. పెండింగ్లో ఉన్న కేసులు వివరాలు, కేసులు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో గల మహిళా పోలీసులతో మాట్లాడి వారు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలని, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బహిష్కరణ విధించడం వంటి చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదనలు కమిషనర్ ఆఫీస్‌కు పంపవలసినది గా ఆదేశించారు. స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా ఏ.సి.పి మూర్తి, ఎంవిపి పీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు భరోసా కేంద్రాలకు మందుల సరఫరా

మాడుగుల, ఆగస్టు 4, ప్రభాతవార్త

రాజన్న పశు వైద్యంలో భాగంగా పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి అవసరమైన మందులను రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో తెచ్చారు దీనిలో భాగంగా రూ.33 వేల విలువగల మందులను మండలంలోని ఆర్బీకేలకు అనకాపల్లి జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయం వారు సరఫరా చేశారని, మందులన్నీ జిల్లా కేంద్రం నుండి నుండి ఆయా రైతు భరోసా కేంద్రాలకు చేరినట్లు మాడుగుల ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు శుక్రవారం తెలిపారు.

## అన్నమయ్య జిల్లాలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడి నియంతృత్వానికి పరాకాష్ట

### మాడుగుల నియోజకవర్గ దేశం పార్టీ నాయకులు పైలా

మాడుగుల, ఆగస్టు 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పర్యటనలకు ప్రజలు వేలాదిగా తరలివస్తుండటంతో చూసి ఓర్వలేక వారిని భయభ్రాంతులకు గురిచేసేలా జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. శుక్రవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగుళ్లు గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఈ దాడిలో ఇద్దరు టీడీపీ కార్యకర్తలకు గాయాలు కావడం విచారకరమని అన్నారు. వైకాపా పెద్దల ఆదేశాలతోనే తంబళ్లపల్లిలో దాడులకు తెగబడ్డారని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని 35వేల కోట్లు దోపిడీ చేశారని, దీనిపై చర్చను పక్కదారి పట్టించేందుకే దాడులకు తెగబడుతున్నారని అన్నారు. చంద్రబాబు కి స్వాగతం పలకడానికి వెళ్తున్న టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడికి తెగబడటం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. పోలీసుల సమక్షంలోనే వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా చోద్యం చూస్తుండటం అప్రజాస్వామిక పాలనకు నిదర్శనమని అన్నారు. సిఎంతో సహా వైకాపా నేతలకు ఓటమి భయం వెంటాడుతోందని అన్నారు. పోలీసులు వైసీపీ నేతలు, కార్యకర్తలను అదుపుచేయాలని, ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పైలా ప్రసాదరావు డిమాండ్ చేశారు.

## టిడిపి అధినేత చంద్రబాబు, కార్యకర్తలపై జరిపిన రాళ్ల దాడి దుర్మార్గం



### సంఘటనను ఖండిస్తూ ర్యాలీ, బైఠాయింపు

అరకులోయ, ఆగస్టు 4, ప్రభాతవార్త

పుంగనూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, కార్యకర్తలపై జరిపిన రాళ్ల దాడిని నిరసిస్తూ అరకులోయలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో ర్యాలీ, బైఠాయింపు కార్యక్రమం జరిగింది. స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, కార్యకర్తలపై రాళ్ల దాడి జరపడం, చాలా దుర్మార్గమని, దీనిని తెలుగుదేశం పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. రాష్టంలో వైసీపీ ప్రభుత్వంలో రౌడీ రాజ్యం ఏలుతుందని, రాష్టంలో టీడీపీ ప్రభుత్వనికి చంద్ర బాబుపై వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే వైసీపీ దాడులకు తెగబడుతుందన్నారు. పుంగనూరులో చంద్రబాబుపై డాడీ చేయడం చాలా దుర్మార్గమని, ఇది ముమ్మాటికీ వైసీపీ ప్రభుత్వంలో దౌర్జన్యం బెదిరించడం ప్రజాస్వామ్యమా అని సూటిగా ప్రశ్నంచారు. పెద్దిరెడ్డి కుట్రలో భాగంగానే పుంగనూరులో దాడి జరిగిందని, పోలీసుల వైఫల్యమే దాడులకు కారణమని, దాడులకు బాధ్యులపై తక్షణమే విచారణ జరిపి శిక్షించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్ను దొర మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి కార్యకర్తల పైన రాళ్ల దాడి జరపడం సమంజసం కాదన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం, రాష్ట్ర మహిళా సీనియర్ నాయకురాలు బూర్జ లక్ష్మి,మండల మహిళా అధ్యక్షురాలు బోరి బోరి లక్ష్మి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కిల్లో సాయిరాం, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్ పిట్ట గుండన్న, మాజీ ఎంపీటీసీ కుమార్ మాజీ సర్పంచ్ ఆనంద్ వైస్ సర్పంచ్ విజయ నిర్మల, మహిళ నాయకురాలు, యూనిట్ ఇన్చార్జి ఎల్‌బి కళావతి, ద్రౌపతి, ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం అధికార పార్టీ ప్రతినిధి కొర్ర నీరజ లక్ష్మి కుమారి, రాజు, గోకుల్ దాసు, సదానందం, చందు, రాజు, పాంగి రాజు, దేవిడ్, కామేష్, సునీల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకర్తలపై దాడిని ఖండిస్తున్నాం

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం


అరకులోయ, ఆగస్టు 4, ప్రభాతవార్త



చిత్తూరు జిల్లా పుంగనూరులో టిడిపి అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కార్యకర్తల పై రాళ్ల దాడి జరపడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మాజీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కార్యకర్తలపై రాళ్లదాడి జరపడం దుర్మార్గ మన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా పేరు ఉన్న విజన్ ఉన్న నాయకుడిని ఈ విధంగా దాడి చేయ డం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా ప్రతిపక్ష నాయకుని హోదాతో ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి వెళ్తున్న నాయకుడిపై దాడి చేయడం వెనుక ఓటమి భయం పట్టుకుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంకు స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఏ రాష్ట్రంలో జరగని అరాచకాలు ఆంధ్రప్రదేశ్ రాష్టంలో జరగడం దారుణమన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని, యువగళం, చంద్రబాబు రోడ్ షోకు వస్తున్న విశేష, అపూర్వ ఆదరణ చూసి ఓర్వలేకే నాయకునిపై దాడియత్నానికి పాల్పడుతున్నా రన్నారు. ఇటువంటి సంఘటనలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన జి.వి.ఎం.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వార్డు కార్పొరేటర్ అల్లు రావు

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



49వ వార్డులో వున్న ఎ.ఎస్.ఆర్.నగర్, సూర్యనగర్1 ఏరియాలో వున్న అంగనవాడి కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గర్భిణిలకు అందిస్తున్న పౌష్టికాహారం కిట్లును జి.వి.ఎం.సి.డిప్యూటీ ఫ్లోర్ 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావు చేతుల మీదుగా గర్భిణులకు పౌష్టికాహార కిట్లిలను అందించారు. విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఐ.రవి కుమార్, వార్డు శివాలయ బోర్డు చైర్మన్, గ్రామ అధ్యక్షులు, ఎస్.వి.రమణ, ఎస్.చంద్ర శేఖర్, కె.ఢిల్లీ రావు, సబ్బవరపు శ్రీను, సి.హెచ్.సింగ్, సి.హెచ్.శ్రీను, శ్రీరాములు, కె.అప్పారావు, జె.ప్రశాంత్, అచారి, ఏసు, చైతన్య, జె.వెంకట రావు, బి.శివరామ ప్రసాద్, బి.శంకర్, కె.మున్నా, కె.కిషోర్, మహిళా నాయకులు వీపురి కమల కుమారి, సి.హెచ్.శ్యామల, సి.హెచ్, సరోజా, ఐ.పూర్ణ, ఆర్.వరలక్ష్మి, ఎ.వెంకటలక్ష్మీ, పాల్గొన్నారు.

## పేదల ఇళ్లు అడ్డుకొని రాక్షసానందం పొందుతున్న టీడీపీ

7వ పేజీ తరువాయి

ఈక్వెల్ వెయిట్ కు తగ్గించిందని తెలిపారు. దేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా వస్తున్నాయని ఫాక్స్కాన్, యాపిల్ కంపెనీల రాక ఎలక్ట్రిక కార్ల ఉత్పత్తికి టెస్లా కంపెనీ ఆసక్తి చూపడం నవోదయానికి సూచనలగా మోర్గాన్ స్టాన్లీ అభివర్ణించిందని అన్నారు.

## భీమిలి అసెంబ్లీ సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి

జరిగింది. తగరపువలస ఆర్టీసీ కాంప్లెక్స్ పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణం నిధులు విడుదల చేయడం జరిగింది. దానికి గతంలో టెండర్ పిలవడం జరిగింది. కరోనా వలన ఆ తరువాత కాంట్రాక్టర్‌లు ముందుకు రకా కాస్త ఆలస్యం అయింది. దానికి సంబంధించి 5వ తేదీన టెండర్‌కి పిలిచి త్వరితిగతిన పూర్తి చేయాలని తరగపువలస భీమిలి జోన్ తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం, పద్మనాభం మండలం అనంత పద్మనాభస్వామి దేవాలయం అభివృద్ధి తరగపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి, భీమిలి జోన్ 4వ వార్డులో ఫిషరీస్ కమ్యూనిటీ వారికి కళ్యాణ మండపం నిర్మాణంకై 50 లక్షలు నిధులు మంజూరు కావడం జరిగింది పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని 4వ వార్డు మంగవారిపేటలో చేపలు వేటకు వెళ్ళే మత్స్యకారులకు దగ్గరలోనే జగనన్న కోలనీలు నిర్మాణాలు చేపట్టాలని 90 రోజులు జగనన్న కోలనీలు అర్హత పొంది పట్టాలు పొందిన 4వేల మందికి అందరికీ నిర్మానం కై స్థలం మంజూరు చేయాలని కోరారు. మజ్జివలస తాటితూరు-లక్ష్మీపురం ఇలా భీమిలి రూరల్‌లో ఉన్న జగనన్న కాలనీ లబ్ధిదారులకు దూరంలో ఇవ్వడం జరిగింది వారికి దగ్గరలోనే స్థలం కేటాయించాలని చిల్లపేట చెరువు ఆధునీకరణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. చంద్రంపాలెం హైస్కూల్ దగ్గర ప్రమాదాల నివారనకు పుట్‌ఓవర్ బ్రిడ్జి, దాని నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని. మధురవాడలో ఉన్న 6మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మాణంకై చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి వాటిని త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని అన్నారు. 98వ వార్డు అడవివరం నుంచి గోశాల వరకూ డిఆర్‌టిఎస్ రోడ్డు డెవలప్‌మెంట్ ఆగస్టు కల్లా పూర్తి చేస్తానని చెప్పడం జరిగింది. దానిని త్వరితగతిన పూర్తి చేయాలని, కొమ్మాది క్రీడా మైదానం నిర్మాణం కై అడ్డంకులు ఉన్నాయి వాటిని పరిస్కరించి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని, 3వ వార్డు బొయి వీధిలో ఎన్నో ఏళ్ళో నుంచి నివసిస్తునా న్రరు వారికి పర్మినెంట్ హౌస్ ఇవే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గుర్తించిన దీర్ఘకాలిక సమస్యలు త్వరితగతిన పూర్తి చేపట్టాలని కలెక్టర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దృష్టిలో పెట్టడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు పెట్టిన సమస్యలుపై జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమీక్షా సమావేశం టీటీడీ చైర్మన్ ఇంచార్జి మంత్రి విడుదల రజిని జిల్లా కలెక్టర్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ప్రభుత్వ అధికారులు భీమిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబు హయాంలోనే మహిళలకు న్యాయం జరిగింది

7వ పేజీ తరువాయి

రిజర్వేషన్లు మహిళ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు అని అన్నారు.చంద్రబాబు హయాంలో మహిళలకు ఆర్థిక సాధికారత దిశగా దీపం పథకం డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు జరిగిందని తెలిపారు. రాజమండ్రి మినీ మహానాడులో మహా శక్తి తీర్మానం చేశారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తూట్లు పొడిచారు అమ్మఒడి అందరికీ ఇస్తారు అనుకుంటే కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఇచ్చి మోసం చేశారని అన్నారు. చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి ఈ రాష్ట్ర ప్రజల సమస్యలు తీరాలి అన్నారు. సిగ్గు లేకుండాహామీలు 98..85 శాతం అమలు చేశాము అని జగన్మోహన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పందంగా ఉందని అన్నారు. నవరత్నాలుని హైలెట్ చేసి చెప్పి ఒక్క రత్నం అయినా పూర్తిగా అమలు చేశారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధంకి తూట్లు పొడిచి అప్పులు తేవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. 16 అంశాలు సీపీయస్ రద్దు చేయకుండా ఉద్యోగులను మోసం చేశారని అన్నారు రాజధాని నిర్మాణం చెయ్యకపోవడం అయోమయ పరిస్థితి ఏర్పడింది అని అన్నారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 75శాతం టీడీపీలో పూర్తి చేస్తే వైసీపీ నాలుగు శాతం కూడా చేయలేదు అని అన్నారు. ప్రత్యేక హోదా పోయారని మూడు వేల కోట్ల రూపాయలతో ధరలు స్థిరీకరణ జాబ్ క్యాలెండర్ ప్రకృతి వైపర్యీతాలకి 4వేల కోట్లు డియస్‌సి లేదు కోల్డ్ స్టోరేజ్ పంటలకు గిట్టుబాటు ధర జర్నలిస్టులకు ఇల్లులు వృద్ధాశ్రమం ఇస్లామిక బ్యాంకులు కొత్త పరిశ్రమల, ఇవన్నీఅమలు చేయలేక పోయారు అని అన్నారు. నూటికి తొంబై తొమ్మిది శాతం పెండింగ్‌లో ఉన్నాయి. మొదటి నాలుగు సంవత్సరాలు ఏమి చేయలేదు ఇప్పుడు శంకుస్థాపనలు చేస్తూ హడావిడి చేస్తున్నారు. ఇలా చయడం వల్ల ఎవరికి లాభం అని ప్రశ్నంచారు. సచివాలయంలు కూడా వైసీపీ వారు కట్టినవి కాదు టీడీపీ హాయంలో కట్టినవే అని అన్నారు. ఆర్ 5 జోన్‌లో పేదవారికి ఇల్లులు అంటూ హడావిడిచేస్తే నిర్మాణాలు ఆపేయాలని కోర్టు చెప్పింది కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు అని అన్నారు. జగన్‌రెడ్డి శంకుస్థాపన చేసిన ఖర్చు అంతా వృధా లోకేష్ పాదయాత్రలో ప్రజలు భాగాస్వాములు అవుతున్నారు. మహాశక్తి కార్యక్రమంతో మహిళలు మరింత ముందుకు వస్తారు అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఇన్చార్జి చిక్కాల విజయబాబు, వివిధ వార్డుల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంకు కేటాయించబడ్డ రైల్వే ప్రాజెక్టులపై పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ జీవీఎల్ ప్రశ్న

7వ పేజీ తరువాయి

మధ్య 183.65 కోట్ల తోనూ రైలు ఫ్లైఓవర్ పని మంజూరు చేయబడ్డాయి అని మంత్రి తెలియజేశారు. సామర్థ్యం పరిమితులు లేకుండా భవిష్యత్తులో విశాఖలో ట్రాఫిక్ పెరుగుదలకు ఈ ప్రాజెక్టులను మంజూరు చేసినట్లు రైల్వేశాఖ మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుల కోసం భూసేకరణ ఇప్పటికే ప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు. ఈస్ట్ కోస్ట్ రైల్వేస్ రైల్వే వినియోగదారుల కన్సల్టేటివ్‌కమిటి సభ్యునిగా ఇటీవల పార్లమెంట్ నుంచి నామినేట్ అయిన ఎంపి జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ విశాఖ లో రైల్వే ప్రాజెక్టులకు భారీ అర్థిక కేటాయింపులు చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రాజెక్టులు విశాఖపట్నం, ప్రాంతంలో రైల్వేల అభివృద్ధి బాగా మెరుగుపరుస్తాయని ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని ఎంపి జీవీఎల్ తెలిపారు.

## ఆర్-5 జోన్‌పై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు రావడం వైకాపా ప్రభుత్వ ద్వంద్వ వైఖరి నిర్ణయాలకు చెంపపెట్టు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడారు. సిఆర్‌డిఏ నిర్ణయాలకు వ్యతిరేకంగా, రెండు ప్రాంతాల మధ్య ఉన్న ప్రజలమధ్య చిచ్చు పెట్టేవిధంగా రాజధానేతరులకు ఆర్-5 జోన్లో ఇళ్ల స్థలాలు కేటాయించడంరాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమని, ఇది వైకాపా ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం ఉపయోగించిన పాచిక అని అన్నారు. ఆర్-5 జోన్లో ఒక్కొక్కరికి సెంటు స్థలం ఇచ్చుటకు 1402 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి 57,793 మంది లబ్ధిదారులకు ఇవ్వడం అయిందని అన్నారు. 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి 33 వేల ఎకరాలు స్థానిక రైతులు రాజధాని నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. తరువాత 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా వారి రాజకీయ లబ్ధికోసం, రాజధాని నిర్మాణాన్ని ధ్వంసం చేయడం కోసం ఆడిన ఆటే ఈ ఇళ్ల స్థలాల పంపిణీ అని అన్నారు. ఇళ్ల నిర్మాణం కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం త్రిసభ్య ధర్మాసనం గురువారం ఆర్5 జోన్‌పై స్టే విధించిందని అన్నారు. ఇంతవరకు ఆర్5 జోన్లో ఇళ్ల నిర్మాణం కోసం 705 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, ఇదంతా హైకోర్టు తీర్పుతో బూడిదలో పోసిన పన్నీరులా మారిందని అన్నారు. లబ్ధిదారులకు వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు వస్తే స్వప్రయోజనాలు కూడా ఉండవని సుప్రీం కోర్టు చెప్పిన విషయం రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అన్నారు. ఇప్పుడు అక్కడ స్థలాలు పొందిన లబ్ధిదారుల పరిస్థితి ఏంటని గంటా నూకరాజు ప్రశ్నించారు. ఆర్5 జోన్లో ఇళ్ల నిర్మాణం చేపడితే రాజధాని రైతులు కోర్టుకు వెళ్తారని రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసని, కోర్టులు అనుమతులు ఇవ్వవని కూడా తెలిసి ప్రజలమధ్య చిచ్చులు పెట్టుటకు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే కాకుండా, రాజధానేతర ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం దేనికి సంకేతమని రాష్ట్ర ప్రభుత్వాన్ని గంటా నూకరాజు ప్రశ్నించారు.

**చంద్రబాబుపై రాళ్ళదాడి.. ప్రజాస్వామ్య దేశానికి చీకటి రోజు**

రాష్ట్రంలో వైసీపీ నాయకుల తీరు ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేవిధంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు మండిపడ్డారు. రాష్ట్రానికి 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలు అందించి, 40 ఏళ్ళు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, ఎటువంటి మచ్చలేని రాజకీయాలకు నాంది పలికిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అన్నమయ్య జిల్లా అంగళ్ళలో వైసీపీ గూండాలు రాళ్ళదాడి చేయడం ప్రజా స్వామ్యానికి చీకటిరోజని గంటా నూకరాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రమంతా నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను చైతన్య పరిచేవిధంగా ప్రచారం చేసుకుంటే వైకాపా పార్టీకి ఎందుకంత ఉలుకని ప్రశ్నించారు. రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం అంగళ్ళలో శుక్రవారం నారా చంద్రబాబు నాయుడు ప్రచారానికి వస్తే ప్రజా స్వామ్యాన్ని కాపాడవలసిన మంత్రే దగ్గరుండి రాళ్లు వేయించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గంలో మంత్రికి వ్యతిరేక పవనాలు వీస్తుండడంతో డిప్రెషన్ లోకి వెళ్లిన పెద్దిరెడ్డి ఇలాంటి నీతిమాలిన చర్యలకు పాలపడుతున్నారని అన్నారు. దేశంలో అత్యున్నత ఎన్ఎస్‌జి భద్రత ఉన్న చంద్రబాబుకే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని నిలదీశారు. ఇలాంటి పనికిమాలిన చర్యలకు ఫుల్ స్టాప్ పెట్టాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలిసి వస్తుందని గంటా నూకరాజు హెచ్చరించారు. ఎటువంటి చిన్న సంఘటన కూడా జరగకుండా నాటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని, నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మీకు ఎంతటి భద్రతను కల్పించారో గుర్తు చేసుకోవాలని అన్నారు. అది ప్రజాస్వామ్యానికి విలువలు ఇవ్వడం అంటే అని అన్నారు.

## ఘనంగా జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి



భీమునిపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఒకటవ వార్డు, జి.వి.ఎం.సి ప్రాథమిక పాఠశాల, బంగ్లా మెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో కరుణశ్రీగా పేరుగాంచిన జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. జంధ్యాల పాపయ్య శాస్త్రి ఆగస్టు 4, 1912న ఘనంగా నిర్వహించారు. 20వ శతాబ్దంలో బాగా జనాదరణ పొందిన తెలుగు కవులలో ఒకరని వీరి కవిత్వము సులభమైన శైలిలో, సమకాలీన ధోరణిలో, చక్కని తెలుగు నుడికారముతో వినసొంపుగా ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ఖండకావ్యములు వీరి ప్రత్యేకతఅని అందునా కరుణ రస ప్రధానంగా చాలా కవితలు వ్రాసి, కరుణశ్రీగా ప్రసిద్ధులయ్యారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం పొందారని ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ ఈ మూడు రచనలు, కరుణశ్రీ ప్రకారం సత్యం, శివం, సుందరం రూపాంతరాలుగా పరిగణిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి ఛాత్రోపాధ్యాయులు శృతి, స్వాతి, రాజేశ్వరి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ఈకో వైజాగ్ కిడ్స్ ఆర్ట్ కాంటెస్ట్‌లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు సన్మానం



భీమునిపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఈకో వైజాగ్ కిడ్స్ ఆర్ట్ కాంటెస్ట్‌లో ప్రథమ స్థానం సాధించిన కె.రేవతి, ద్వితీయ స్థానం సాధించిన కె.నవదీప్, తృతీయ స్థానం సాధించిన కార్తీక్, జూనియర్స్‌లో ప్రథమ స్థానం పొందిన కే.అశోక్ కుమార్ ద్వితీయ స్థానం పొందిన జె. మోహిత్ కుమార్ తృతీయస్థానం పొందిన మల్లికార్జునలను స్థానిక మున్సిపల్ హైస్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం జీవీఎంసీ వారు అందజేసిన బహుమతులను విద్యార్థులకు అందజేసి సన్మానించడం జరిగింది. మిగతా విద్యార్థుల కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని అనేక బహుమతులు గెలవాలని ప్రధానోపాధ్యాయులు వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సయామ్, సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు, వెంకట్రావు, ఏ. రామకృష్ణ, ఎం.రామకృష్ణ, కె.టి.వి.లక్ష్మి అశోక్, రవి కుమార్ మొదలైనవారు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



భీమునిపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

భీమిలి మండలం, దాకమర్రి అంగన్వాడి సెంటర్లో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా నకు ముఖ్య అతిధిగా ఎంపీపీ దంతులూరి శ్రీ వెంకట సూర్యనారాయణరాజు (వాసురాజు) సర్పంచ్ చెల్లూరి పైడపుడు, ఎంపీటీసీ చెల్లూరి నగేష్ బాబు 5 సెంటర్స్ అంగనవాడి కార్యకర్తలు, పంచాయితీ సెక్రెటరీ రఘునాథబాబు పాల్గొన్నారు.

## భీమిలి టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం



భీమునిపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్ష తన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించ డం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో చేయాల్సిన పార్టీ కార్యక్రమాలపై సలహాలు సూచనలు ఇస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను తు.చా. తప్పకుండా ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త తమ సొంత పనిలా భావించి పార్టీని రాబోవు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషిచేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని తెలియజేయడం జరిగింది. నియోజకవర్గ పరిశీలకులు కొట్ని బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కోరిడ్డి దామోదర్ రావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దబాలు, భీమిలి రూరల్ పార్టీ అధ్యక్షులు డిఏవీ రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్ల వెంకట్రావు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి సభ్యు రాలు వాసుపల్లి పోలమ్మ, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గాడు అప్పలనాయుడు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిలకా నరసింహ రావు, మీసాల సత్యనారాయణ, సోడి పిల్లి నారాయణరావు, ఆవాల గంగరాజు, విశాఖ పార్లమెంట్ తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సేతాపతి మంగాదేవి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, తాళ్లవలస ఎంపీటీసీ కోరాడ రమణ తదితర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## నాన్ షెడ్యూల్ ఆదివాసీల మహాపాదయాత్రకు బిఎస్పీ మద్దతు



నర్సీపట్నం ఆగస్టు 4, ప్రభాతవార్త

నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఆదివాసీలను 5వ షెడ్యూల్లో చేర్చాలని, ఆదివాసీలు సాగు భూములకు హక్కులు, రక్షణ కల్పించాలని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పిఎస్, అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్నం నుండి అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్ వరకు జరుగుతున్న మహా పాదయాత్ర కు అనకాపల్లి జిల్లా బిఎస్పీ పార్టీ ఇన్‌ఛార్జ్ బొట్టా నాగ రాజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీని మరచిపోయారని, మంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేలు ఉమాశంకర్ గణేష్, కరణం ధర్మశ్రీలు నివేదికలు ప్రభుత్వానికి చేరకుండా అడ్డుకుంటున్నారన్నారు. వారికి 2024 ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. నర్సీపట్నం, మాడుగుల, చోడవరం నియోజకవర్గంలో తరాలుగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఆదివాసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన న్యాయం చేయాలని, నాన్ షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలను 5వ షెడ్యూల్ అనగా ఏజెన్సీ ఏరియా(ఐటిడిఎ)లో విలీనం చేసి, అభివృద్ధికి దూరంగా ఉన్న ఆదివాసీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బిఎస్పీ పార్టీ నాయకులు కళ్యాణ్, సంజీవ్, సూరిబాబు, చిరంజీవి, బహుజన ఐక్య వేదిక గంగాధర్, వివిధ ఆదివాసీ గ్రామాల నుండి తరలి వచ్చిన ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ పంపిణీ కార్యక్రమం



భీమునిపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి సౌజన్యంతో అవంతి శ్రీనివాసరావు పిలుపు మేరకు చిల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 2వ వార్డు ఎన్టీఆర్ పార్కు అంగన్వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ (టేక్ హోం రేషన్) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి బింగి హరి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళలను కేవలం ఇంటికి పరిమితం చేసి ఓటు బ్యాంకు గానే చూస్తే పాదయాత్రలో వారి సాదక బాదలు తెలుసుకొని నేను విన్నాను మీకు ఉన్నానని ఇచ్చిన మాట ప్రకారం రాజ్యాంగంలో అంబేద్కర్ పొందు పరిచిన మహిళా రిజర్వేషన్ ప్రకారం చట్ట సభల్లో అయితే నేమి గ్రామీణ మున్సిపల్ ప్రాంతాల్లో పదవుల్లో మహిళలకు పెద్ద పీట వేయడంతో పాటు జగనన్న చేయూత, జగనన్న ఆసరా, మహళలు రక్షణకై దిశ ఇలా ఎన్నో సంస్కరణలు చేసి మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధిలో ఎదిగేలా చేసి మహిళలే మహారాణులు అనేలా చెప్పుకునేలా వారికి తగిన గుర్తింపు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, అంతేకాక గర్భిణులకు బాలింతలకు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గతంలో అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తే గర్భిణులు బాలింతల పరిస్థితి ని అర్దం చేసుకుని ఇప్పుడు అంగన్వాడీ టీచర్లు ద్వారా నేరుగా గర్భిణుల ఇంటికి వెళ్ళి అందించేలా టేక్ హోం రేషన్ కార్యక్రమం చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయం అని జగనన్నకు ఓట్లు రాజకీయం చేతకాదు ప్రజలకు సేవలు అందించడం తెలుసు అనే దానికి అమ్మఒడితో పాటు ఇది ఒక ఉదాహరణగా పరిగణించవచ్చు అని అంగన్వాడీ టీచర్లు ప్రతీ గర్భిణీ ఇంటికి వెళ్ళి రేషన్ అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశిస్తూ మాట్లాడారు. అనంతరం భాస్కర్ రెడ్డి, వెంకటేష్, హరి కిరణ్ రెడ్డి వార్డులో గల గర్భిణులకు బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి, 2వ వార్డు ప్రదాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, సీనియర్ నాయకులు తెడ్లాపు అప్పలరాజు, చెట్ల ఎల్లయ్య రెడ్డి, నమ్మి భాష, చిల్ల సురేష్ తదితర వైసిపి శ్రేణులు, సచివాలయం కన్వినర్‌లు, గృహ సారథులు, బాలితంలు పాల్గొన్నారు.

## హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్ట్‌కు సహకారం అందిస్తాం



నర్సీపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

పేదలకు, నిరాశ్రయులకు, అనాథలకు నిరంతరం సేవ కార్యక్రమా లు చేస్తున్న హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్ట్‌కు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని నర్సీపట్నం శ్రీసత్య షాపింగ్ మాల్ అధినేత కాకి భద్రరావు, ఆయన కుమారుడు రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ నిర్వహిస్తున్న అన్నదాన కార్య క్రమానికి 25 కేజీల బియ్యంను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్ట్ అధినేత శివ చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్‌లో ఈ ట్రస్ట్ చేసే కార్యక్రమాలకు తమ పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న శివను ప్రత్యేకంగా అభినందించారు. హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ అధినేత శివ సభ్యులు భరత్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వుషూ ఛాంపియన్ షిప్ పోటీలకు ఇద్దరు నింజాస్ క్రీడాకారులు



నర్సీపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

జాతీయ స్థాయి వూషూ ఛాంపియన్ షిప్ పోటీలకు నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన ఇద్దరు క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు బీహార్‌లోని పాట్నా పాటలిపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగు జూనియర్ లెవెల్ నేషనల్ వూషూ ఛాంపియన్ షిప్ పోటీలకు 54కేజీల విభాగంలో కరణం జాహ్నవి, 60కేజీల విభాగంలో విత్తనాల లోకేష్ పాల్గొననున్నారు. వీరు గత నెల శ్రీకాకుళంలో జరిగిన స్టేట్ వుషూలో గోల్డ్ మెడల్స్ సాధించి దీనికి అర్హత సాధించారు. ఏపి టీమ్ కోచ్‌గా నేషనల్ వూషూ రిఫరీలు అయిన వెంకట్, రమ్యలు టీమ్ వెళుతున్నారు. వూషూ కోచ్ వి.ప్రియాంక, నింజాస్ అకాడమీ డైరెక్టర్స్ పారుపల్లి శ్రీనివాస్, విజయ్ కుమార్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ పాల్గనగా నేషనల్‌కు వెళుతున్న క్రీడాకారులను శాప్ కోచ్ అబ్బు అభినందించారు.

## టిడ్కో ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలి



నర్సీపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

టిడ్కో ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వర రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం పరిధిలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కె.లోకనాథం, కోటేశ్వరరావు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 2500 లబ్ధిదారుల నుండి దరఖాస్తులును తీసుకొని, డిడిలను కట్టించుకొని సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఇళ్లు పంపిణీ చేయకపోవడం అన్యాయమన్నారు. లబ్దిదారులు ఉన్నా ఇళ్లలకు అద్దెలు, బ్యాంకులకు రుణ వాయిదాలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఆగస్టు నాటికి పంపిణి చేస్తామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకటన నేటికీ కార్యరూపం దాల్చకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా లబ్దిదారులకు ఇళ్లు పంపిణీకి తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియెడల లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.త్రిమూర్తులు, జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.

## నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల మహా పాదయాత్ర ప్రారంభం



నర్సీపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

నాన్ షెడ్యూల్ అదివాసీ గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించాలని, అనకాపల్లి జిల్లాలోని ఆదివాసీలకు పాడేరు ఐటిడిఏ సేవలు, పిఒ అధికారాలు వర్తిస్తాయని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలంటూ శుక్రవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి అనకాపల్లి జిల్లా నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఆదివాసి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రేచుకట్ల సింహాచలం జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఈనెల 7న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముగిస్తుందని, ఈ పాదయాత్రకు ప్రజలందరూ తమ మద్దతు తెలియచేయాలని కోరారు. పాడేరులోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటిడిఏను అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలిపి వేయడంతో అనకాపల్లి జిల్లాలోని నానోషెడ్యూల్ ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆదివాసీల భూములను కాజేయడానికి అవినీతిపరులైన కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో కొందరు పోలీసు అధికారుల మద్దతుతో పెద్ద ఎత్తున జిల్లాలో ప్రయత్నం జరుగుతుందని, గత ఏడాది మే నెలలో ప్రత్యేక జిల్లా ఏర్పడిన వెంటనే జూన్ నుండి భూముల పరాధీనం పెద్ద ఎత్తున జిల్లాలో ప్రారంభమైందని, ఆదివాసీలను రక్షించే వారే లేకుండా పోయారన్నారు. చీడికాడ మండలం కోనం శివారు గ్రామమైన గుంటికొండ దొర ఆదివాసీలు తరతరాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ బంజరు భూముల్లోకి వెళ్ళవద్దని, ఆ భూములకు పట్టాలు గిరిజన ఇతరులకు ఉన్నాయని నిన్ననే ఆ మండల తహశీల్దార్, అక్కడి పోలీస్ అధికారులు గిరి జనులను హెచ్చరించారని, జిల్లాలో జరుగుతున్న భూపరాయికరణకు ఇది ఒక ఉదాహరణ మాత్రమేనని ఆయన చెప్పారు. ఐటిడిఏ పాలనా కేంద్రం జిల్లా మారిన పాత జిల్లాలోని ఆదివాసీలకు ఐటిడిఏ పని చేస్తుందని, ఐటీడీఏ ఏర్పడినప్పుడు బైలాలో రాసిన భౌగోళిక ప్రాంతం మారలేదన్నారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా ఆదివాసీలు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారని, కావున ఐటిడిఏల పాలనా కేంద్రాలు జిల్లా సరిహద్దులు మారిన వాటి పరిపాలన పరిధి మారలేదని, ఐటిడిఏ సేవలు యధావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పి.ఎస్.అజయ్ కుమార్ మాట్లాడుతూ నాన్ షెడ్యుల్ ఆదివాసీ రైతులు చీడికాడ, వి.మాడుగుల, రోలుగుంట, రావికమతం, గొలుగొండ మండలాల్లో ఎదుర్కొంటున్న భూమి సమస్యలపై బాధిత ఆదివాసీలు జిల్లా దర్తో ముఖాముఖి సమీక్ష జరపాలన్నారు. అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, గుంటూరు జాతీయ కార్యవర్గ సభ్యులు ఎంపి రాందేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నాన్ షెడ్యుల్ ప్రాంతాలను షెడ్యుల్ ప్రాంతాలలో కలిపే ప్రతిపాదనలను మంత్రి వర్గం ఆమోదించి కేంద్రానికి వెంటనే పంపాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన హక్కుల సంఘం నల్లి కళ్యాణం మాట్లాడుతూ రాష్ట్రంలోని వాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల డిమాండ్ల పరిష్కారం కోసం ఆగస్ట్ 14న విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఆదివాసీలందరూ పాల్గని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల పాదయాత్ర రోలుగుంట, రావికమతం, చోడవరం మీదుగా అనకాపల్లి చేరుతుందని, ఏడవ తేది సోమవారం అనకాపల్లిలో ఆదివాసీల సంఘీభావ సభ నిర్వహిస్తున్నామని ఇందులో మానవ హక్కుల వేదిక నాయకులు విఎస్. కృష్ణ, ప్రఖ్యాత శ్రీకాకుళ ఉద్యమకారులు వెంపటాపు సత్యం కుమార్తె వెంపటాపు భారతి ముఖ్య అతిథులుగా హాజరవుతారని మోసూరు రాజు తెలియజేశారన్నారు. కామ్రేడ్ లోకం భాస్కరరావు, కామ్రేడ్ భగత బంగారురావ్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యత.. ప్రయోజనాలపై అవగాహన



హుకుంపేట,ఆగస్టు 4, ప్రభాతవార్త

ఎంతో శ్రేష్టమైన తల్లిపాలతో బిడ్డలకు ఆరోగ్యం లభిస్తుందని డిటిసి ఓ డా.విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఉప్పా పాఠశాలలో ఐసిడిఎస్ ఇబ్బంది, అమెరికన్ ఇండియన్ ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి మహిళలకు, గర్భిణులకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత వాటి ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాలు పిల్లలకు ఎంత ఆరోగ్యమో తెలుసుకుని తమ పిల్లలకు తల్లిపాలను అందించాలని కోరారు. ప్రతి తల్లి తమ బిడ్డలకు తల్లిపాలు పట్టాలని డబ్బా పాలు వద్దని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు ఏడో తేదీ వరకు ప్రతి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్ప పిహెచ్‌సి వైద్యాధికారి అనూష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో నేనున్నానని.. ఆదుకునే మేడేటి



నక్కపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

పేరులో శంకరుడు.. అందుకు తగ్గట్టే ఎవరికైనా కష్టం అంటే తనదైన శైలిలో భోళాశంకరుడిగా ఎంతోమందికి సాయమందిస్తూ నేనున్నానంటూ తనకంటూ ఓ గుర్తింపు నక్కపల్లి పట్టణంలో తెచ్చుకున్నారు. ఆయన ఎవరో కాదు నక్కపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మేడేటి శంకర్ ఎన్నో సేవలందిస్తూ మరెందరో ప్రశంసలు పొందుతున్నారు. తాజాగా శుక్రవారం విశాఖ కేజీహెచ్ నక్కపల్లికి చెందిన అడ్డూరి రాణి కుమార్తెకు అండగా నిలిచారు. విశాఖ కేజీహెచ్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి కోసం శంకర్ రక్తదానం చేసి తన, ఉదారతను చాటుకున్నారు. ఆపద్బాంధవుడిగా నిలిచారు. ముందుకొచ్చిన శంకరును కుటుంబ సభ్యులు ఆసుపత్రి వైద్యులు అభినందించారు. ఎంత సంపాదించాం అనేది కాదు ముఖ్యం ఎవరికో ఒకరికి సహాయం అందించడంలో ఉన్న తృప్తి ఎక్కడ దొరకదని శంకర్ అన్నారు.

## ఆ.. పాఠశాలకు హెటీరో సహాయం

### కంప్యూటర్లు అందజేసిన ప్రతినిధులు.. గ్రామ సమస్యలపై వినతి






నక్కపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట ఉన్నత పాఠశాలకు హెటిరో కంప్యూటర్లను అందజేశారు. శుక్రవారం హెటిరో ప్రతినిధులు జి.సుబ్బారెడ్డి, ఎస్.కుల్లయ్య రెడ్డి, సీనియర్ జిఎం రాజారెడ్డిల చేతులమీదుగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు కంప్యూటర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా చైర్మన్, రాజ్యసభ సభ్యులు డా.బండి పార్థసారధి రెడ్డి ఆదేశాల మేరకు అవసరమైన చోట విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించాలని ఆశయంతో అందించడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే మండలంలోని పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న 22 పాఠశాలలకు జిల్లాలో ఉన్న కొన్ని పాఠశాలలకు సహాయం అందజేయడం జరుగుతుందని చెప్పారు. సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా చదువుకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని అన్నారు. రానున్న కాలంలో టెక్నికల్ రంగానికి సంబంధించి చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని చేపట్టనున్నారని ఫైనాన్స్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, సేఫ్టీ జీఎం కుల్లాయి రెడ్డి, హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్ రాజారెడ్డిలు చెప్పారు. ప్రధానంగా పరిశ్రమలు అనుకుని ఉన్న మత్స్యకార గ్రామాలకు అవసరమైన మేరకు సిఎస్ ఆర్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నామని, అందుకోసం చైర్మన్ డా.బండి పార్థసారధి రెడ్డి ఒక ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసలకాసులమ్మ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు వస్తున్న హెటిరో యాజమాన్యం సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల, ఎలిమెంటరీ పాఠశాలకు త్రాగునీటి సమస్య అవసరాలను వారికి వివరిస్తూ ఆరో ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇది ఇలా ఉండగా రహదారుల విషయం జడ్పిటిసి గోసలకాసులమ్మ, గ్రామ యువకులు, ఎంపిటిసి పిక్కి సత్యం, సర్పంచ్ పిక్కి అప్పల నర్స, కామేశ్వరరావు, ఎరుపల్లి నగేష్ పి.గంగరాజు, మడత రాంబాబు, పిక్కి రాంబాబు, పిక్కి రాము, పైడితల్లి, హెటిరో ప్రతినిధులు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ప్రతినిధులు చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెట్రో ప్రతినిధి శ్రీనివాస్ ఉన్నారు.

## ట్రిపుల్ ఐఐటీకి నక్కపల్లి విద్యార్థిని ఎంపిక



నక్కపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఎంపిక చేసే ట్రిపుల్ ఐఐటీకి నక్కపల్లి బాలికోన్నత పాఠశాలకు చెందిన బండారు పల్లవి ఎంపికయ్యారు. నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పల్లవి (559) మార్కులు సాధించి ట్రిపుల్ ఐఐటీకి దరఖాస్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం రెండో జాబితా విడుదల చేయగా ఆ జాబితాలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐఐటీలో సీటు దక్కింది. రెండో జాబితాలో సీటు పల్లవికి రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఎంఈఓ ఎం.నరేష్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. నక్కపల్లి బాలికోన్నత పాఠశాలలో చదువుకున్న ముగ్గురు విద్యార్థులకు నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్లకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కీటక జనిత వ్యాధుల పట్ల అవగాహన



ఎస్.రాయవరం, ఆగస్టు 4 ప్రభాతవార్త

వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులపట్ల అప్రమత్తతగా వుండాలంటూ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు సర్వసిద్ధి వైద్యాధికారి శక్తి ప్రియ తెలిపారు. శుక్రవారం ఉదయం ఫ్రైడే డ్రై డే సంధర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎస్.రాయవరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించు చున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి కీటక జనిత వ్యాధులపై మెడికల్ ఆఫీసర్ డా.ఎస్ఎస్‌వి శక్తి ప్రియతో పాటు అక్కడకు ఆకస్మిక సందర్శనకు వచ్చిన మలేరియా సబ్ యూనిట్ అధికారి, జిల్లా ఇన్‌ఛార్జి అసిస్టెంట్ మలేరియా అధికారి పి.జె.ఎం.అర్.పి.నాయుడు అవగాహన కల్పించారు. పి.హెచ్.సి.ని ఆకస్మికంగా సందర్శించి ల్యాబ్ రికార్డులు తనిఖీ చేశారు. తదుపరి మెడికల్ ఆఫీసర్లతో వెక్టార్ హైజీన్ యాప్‌లో పెండింగ్, వాలంటీర్స్ చేసే ఫీవర్ సర్వేలో పెండింగ్‌పై తక్కువ శాతం సర్వే చేసిన సచివాలయంలు వారీగా పరిశీలించి చర్చించి హెల్త్ సెక్రటరీలకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు మరియు మలేరియా ఇంఛార్జి నోడల్ అధికారి పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, మలే రియా, ఫైలేరియా మెదడువాపు జ్వరాలు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా ప్లాస్టిక్ డ్రమ్ములు, కొబ్బరి బొండాలు, డ్రింక్ సీసాలు, ఓవర్ హెడ్ ట్యాం కులు, ఫ్రిజ్ వెనక తొట్టిలు, టైర్లు, ఎయిర్ కూలర్స్ లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రతి పాత్రపై మూతలు ఉంచాలని తద్వారా దోమల వృద్ధిని అరికట్టి జ్వరాల బారిన పడకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్‌కు హాజరైన ప్రజలకు కీటక జనిత వ్యాధులపై మరియు వాతావరణ మార్పులు వలన వచ్చే సీజనల్ వ్యాధులయిన డయేరియా, టైఫాయిడ్, కండ్ల కలకపై అవగాహన కల్పించారు. పి.హెచ్.ఎన్.ఎం.రత్న సఖి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వై.అనుష, జి.కొండబాబు, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీలు పి.శ్రీరాములు, పి.నూక రత్నం, 104 డి.యి.ఒ.ఎం. హిమ బిందు, 104 వాహన పైలట్ నూకరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి విద్యుత్ ఉద్యోగులు వర్క్ టూ రూల్



ఎస్.రాయవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త

తమ డిమాండ్ల సాధనకు నేటి నుండి విద్యుత్ శాఖ ఉద్యోగులు వర్క్ టూ రూల్ పేరిట నిరసన బాట పట్టారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ గత నెల 27వ తేదీ నుండి ఆందోళన బాట పట్టిన ఉద్యోగులతో ప్రభుత్వ యంత్రాంగం చర్చించినప్పటికీ కీలకమైన అంశాలలో ఇరువర్గాల మధ్య సయోధ్య కుదరలేదు. దీనిలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు వర్క్ టూ రూల్ ద్వారా నిరసన చేపడుతున్నట్లు కార్మికవర్గాలు తెలిపాయి. దీని ప్రకారం ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు వచ్చే విద్యుత్ సమస్యలను మాత్రమే పరిష్కరిస్తామని తదుపరి వచ్చే సమస్యలపై స్పందించలేమని వారు స్పష్టంగా తెలియచేస్తున్నారు. ప్రజలకు అత్యవసర పరిస్థితులైనప్పటికీ తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తప్పడం లేదన్నారు. ప్రజలు వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ కార్మికులు కోరుతున్నారు.

## రహదారి పనులు ప్రారంభం



యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో రైల్వేస్టేషన్ రోడ్డు నుండి పరమేశ్వరి థియేటర్ మీదుగా పెద్దపల్లి వెళ్లే రహదారి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ప్రారంభించారు. యలమంచిలి పట్టణం నుండి సుమారు ఏడు గ్రామాలకు వెళ్లే ఈ రహదారి గోతులమయం ప్రయాణికులు నరకం చూసేవారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి ప్రత్యేక చొరవతో ఈ రోడ్డును వేసే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా కమిషనర్ వీరయ్య మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు వైసీపీ నాయకులు పిల్లా త్రినాథ్, వెంకటేష్ సుందరపు బాబ్జి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూనవరంకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాక

### - ఈనెల 7న పర్యటన ఖరారు

కూనవరం, ఆగస్టు4, ప్రభాతవార్త

వరద బాధితులను పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 7న కూనవరంకు రానున్నారని వైసిపి నాయకులు తెలిపారు. వరద ముంపు గ్రామాల్లో వరద బాధితులకు అందుతున్న సహాయ సహకారాలను వరద బాధితులను అడిగి తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయికు ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిపారు. ఈ పర్యటన శుక్రవారం ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడి సోమవారానికి పర్యటన దాదాపు ఖరారు అయ్యింది. ముఖ్యమంత్రి రాక కోసం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఎదురుచూస్తున్నారు. ఆయన నోటి వెంట నిర్వాసితుల గురించి ఏమీ హామీలు ఇస్తారని, కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి నిర్వాసితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించేందుకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, హామీలు ఇవ్వడంతోపాటు సీఎం పర్యటన కూనవరంలో ఉండటం వల్ల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. సోమవారం 8 గంటలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూనవరం గ్రామంలో గోదావరి వరద ముంపు ప్రాంతాలలో పర్యటించి, వరద బాధితులను కలుస్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ అభిమానులు, పత్రికా సోదరులు హాజరు కావాల్సిందిగా ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి కోరారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఏకోపాధ్యాయుల పాఠశాలల్లో సిఆర్‌ఎంటిలచే బోధన

మక్కువ, ఆగస్టు 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర శిక్షణ అభియాన్‌లో సుమారుగా 11 సంవత్సరాల నుంచి సిఆర్‌పిలుగా విధులు నిర్వహిస్తున్న వీరిని ప్రస్తుతం సిఆర్‌ఎంటిగా పేరు మార్చడం జరిగింది. ప్రస్తుతం వీరు మండలంలో ఎంఈఒ పరిధిలో పని చేస్తూ, క్లస్టర్ పాఠశాలల మానటరింగ్‌తో పాటు ఏకోపాధ్యాయ పాఠశాలలో టీచర్ శెలవు పెడితే విద్యార్థులకు విద్యాబోధనకు ఆటంకం కలగకుండా ఉండటానకి సిఆర్‌ఎంటి సేవలను ప్రసుత్తం విద్యాశాఖాధికారులు ఉపయోగించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా మక్కువ మండలంలోని ఎంపిపి ఎస్.తోవలస పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోదనలను అందించడానికి సిఆర్‌ఎంటిగా ఎస్.మురళీకృష్ణ విధులకు హాజరు కావడం జరిగింది.

## అగరబత్తీల తయారీపై శిక్షణ

పార్వతీపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త



అగరబత్తిల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వారి సహకారంతో ప్రారంభించారు. శుక్రవారం ఆడారు గ్రామంలో గతంలో ఎంపిక చేసిన గిరిక్రాంతి వీడీవీకేకి చెందిన 35 మంది సభ్యులతో శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. శిక్షకులకు వ్యక్తిగత యూనిఫాంతో పాటు శిక్షణా సామాగ్రిని వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వై సత్యంనాయుడు మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి సారిగా ఎస్‌బిఐ రిసెట్ వారి సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కాబట్టి శిక్షకులు అందరూ తప్ప కుండా ప్రతీ రోజు పది రోజులు పాటు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తద్వారా అగర్‌బత్తిల పరిశ్రమను విజయవంతంగా నడిపేందుకు సన్నద్ధం కావాలన్నారు. అలాగే ప్రాజెక్టు ఆఫీసర్ వారి సహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ రిసెట్ డైరెక్టర్ జివిబి రమణ, కోఆర్డినేటర్ వై.వర్మ, డిపిఎంఎల్‌హెచ్ ప్రవీణ్‌కుమార్, ఎపిఎం సురేష్, ఎల్.హెచ్ ఎపిఎం జయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొత్స

దత్తిరాజేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త



మండలంలోని రాజుల రామచంద్రపురం సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య శుక్రవారం ప్రారంభించారు. ముందుగా గడపగడప కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందజేసిన పథకాలపై వివరించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలనీన పరిష్కారం చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు ముందుకే తెప్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు పెట్టలేదని ముఖ్యంగా ప్రజలకు సేవలందించఆలని సచివాలయ భవన నిర్మించి, ప్రజలెవరూ కార్యాలయాలు చుట్టూ అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే వాలంటీర్ నియమించి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చేసి ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో లేరని అటువంటి ముఖ్యమంత్రి ప్రజలు గెలిపిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, వైస్‌ఎంపిపి అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పిఎసిఎస్ అధ్యఓఉడు సోం శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మహదేవ్, ఫనేంద్ర, సర్పంచ్ బేత శ్రీదేవి, చింతలవలస సర్పంచ్ పద్మావతి, ఎంపిటిసి ఆలి జయమ్మ, బేత రవి, కంది తిరుపతినాయుడు, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి

### సర్పంచ్ రామనాయుడు

వేపాడ, ఆగస్టు 4 ప్రభాతవార్త



రైతుభరోసా కేంద్రం సిబ్బంది, వ్యవసాయ సలహా సంఘం సభ్యుడు ప్రభుత్వం అందిస్తునన పథకాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని చినగుడిపాల సర్పంచ్ భోజంకి రామునాయుడు కోరారు. శుక్రవారం నీలకంతరాజపూఉరం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని వాటిని రైతులకు సకాంలో అందించాల్సిన బాద్యత సిబ ందిపై ఉందని సూచించారు. ప్రభుత్వం 75 శాతం రాయితీపై టీఎంఆర్ పశుదానా, పసుగ్రాస విత్తనాలు అందిస్తుందని అలాగే పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు సహకరించాలని ఆర్‌బికె ఇన్‌చార్జి బి.సింహాద్రప్పుడు తెలిపారు. అలాగే రైతులకు సంబంధించిన ఎరువులను పంపిణీ చేశామని త్వరలో ఈక్రాప్ నమోదు చేస్తున్నామని అగ్రికల్చరల్ అసిస్టెంట్ ప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా వరిలో రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతోనే పండించుకోవాలని అందుకు తమ సిబ్బంది సహకారం తీసుకోవాలని ఎంపిటీసీ గ్రామ స్వామినాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో వేపలవు రమణమూర్తి, వ్యవసాయ సలహా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు జాతీయ స్థాయిలో నాసా ప్రథమ బహుమతి

బొబ్బిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త



చారిత్రాత్మకంగా పేరెన్నికగన్న బొబ్బిలి పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో నాసా సెటిల్మెంట్ అవార్డుల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గత ఏడాది జాతీయ స్థాయిలో పాఠశాలలో నిర్వహించిన స్పేస్ హోటల్, స్పేస్‌కాలనీ, స్పేస్ మైనింగ్ ప్రాజెక్టుల్లో 24 మంది విద్యార్థులపై మూడు ప్రాజెక్టులు చేయగా అందులో ఎనిమిదుగురు విద్యార్థులు చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయిలో బొబ్బిలి శ్రీ చైతన్య ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈ నాసా కాంటెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఏజీఎం వి.సురేష్‌బాబు, రీజనల్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ బాలరాజు, స్థానిక పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గోన చంద్రశేఖర్, పాఠశాల డీన్ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ డీన్ పాదాలనాయుడు, ఇన్‌చార్జ ప్రసాద్, నాసా ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్, నాగేంద్రకుమార్‌లు బహుమతులు అందజేశారు. ఈ అద్భుత మన విజయాన్ని పురస్కరించుకుని, ప్రిన్సిపాల్ మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు సృనిక్, చేతన్, రాహుల్, శ్రేయాస్, జీవేష్, దినేష్, మోహిత్, రుత్విక్ శాస్త్రీయ దృక్పథంతో చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొంది, బొబ్బిలి శ్రీ చైతన్య పాఠశాల కీర్తిని విశ్వవ్యాప్తం చేసినందుకు ఆనందంగా ఉందని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుని, దేశానికి కీర్తి ప్రతిష్టలు సాధించగలిగితే గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఉపన్యసించారు.

## గత ప్రభుత్వం కంటే తక్కువగా అప్పులు చేశాం

### రూ.200 కోట్లతో సబ్‌ట్రెజరీ భవనాల నిర్మాణం రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

విజయనగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త



రాష్ట్రప్రయోజనాల సాధనకు, రాష్ట్రంలో జరిగే మంచి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు, మీడియా సహకరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనవ్యవహారాల శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో సాధించలేని ఎన్నో విభజన హామీలను కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నేతృత్వంలో సాధించామని, దీనిని కూడా ప్రతిపక్షాలు సహించలేకపోతున్నాయన్నారు. రెండేళ్ల పాటు కోవిడ్ కష్టాలు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో కంటే తక్కువగానే అప్పులు చేశామన్నారు. తీసుకున్న అప్పుల శాతం కూడా గత ప్రభుత్వం కంటే తక్కువగా ఉందన్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం కంటే తక్కువగా ఉందన్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలపై ప్రతిపక్షాలు, ఒక వర్గం మీడియా అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం ప్రతి రాష్ట్రం అప్పులు చేస్తుంటాయని అది సహజమన్నారు. అయితే ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలను మీడియాలో ప్రచారం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరోజూ రుణాలు తీసుకుంటుందనే భావన కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఇతర ప్రభుత్వ కార్యాలయాలు కంటే విభిన్నంగా ఆధునిక వసతులతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఈ భవనాన్ని నిర్మించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవనానికి డిజైన్ను రూపొందించిన ఉత్తమంగా తీర్చిదిద్దిన ఇంజనీర్లను అభినందించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో కీలకమైన ఆర్థికశాఖను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అత్యంత సమర్థవంతంగా గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్నారన్నారు. నగరం వచ్చినందుకు ఉందని మంత్రి ప్రశంసించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్‌సింగ్ రావత్, ఖజానా శాఖ సంచాలకులు ఎన్.మోహనరావు, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, కంబాల జోగులు, జిల్లా ఖజానా అధికారి కె.ఎ.ఎస్.కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ, జిల్లా ఆడిట్ అధికారి అరుణకుమారి, పేఅండ్ అకౌంట్స్ అధికారి ఎం.రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎదిగిన పంటలకు నానో యూరియా ఉపయోగకరం

పాచిపెంట, ఆగస్టు 4 ప్రభాతవార్త



రైతుల ఎక్కువ మోతాదులో ఎరువులు వినియోగించడం వల్ల భూసారం తగ్గిపోతుందని కాబట్టి పంటపై పిచికారి చేసుకునే అవకాశం ఉన్న నాను యూరియా రైతులను ఎంతో మేలు చేస్తుందని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. గ్రామ వ్యవసాయ సలహ మండలి సభ్యులందరూ నాను యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శనగల సింహచలం అనానరు. మాతుమూరు రైతుభరోసా కేంద్రంలో మొదటి శుక్రవారం సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సలహామండలి సమావేశంలో మాట్లాడుతూ నానో యూరియా పిచికారి చేసుకోవడానికి తీసుకుపోవడానికి సౌకర్యంగా ఉంటుందని పురుగుమందులలో కలిపి కూడా పిచికారి చేసుకునే సౌలభ్యం ఉందని కాబట్టి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సలహ మండలి సభ్యులు అందరూ కలిసి రైతులతో నానో యూరియాపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విఎఎ దినేష్‌కుమార్ అజోల్లా ఉపయోగాలు, కల్తీ పురుగు మందులను గుర్తించడంపై వీడియోలను ప్రదర్శించారు. అనంతరం ప్రకృతి సేద్య సే ఆర్.పి తిరుపతినాయుడు ద్రువ జీవామృతం తయారీకి ఉపయోగపడే మందులను పంపిణీ చేశారు.

### అలాగే మండలంలో గిరిజన గ్రామమైన రిట్లపాడు అంతర పంటల పరిశీలన ..

వ్యవసాయ అధికారి రెట్లపాడు గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పత్తిలో అంతర పంటలను పరిశీలించారు. పత్తి మధ్యలో కంది పంట పత్తి చుట్టూ కంచి పంటగా ఆమోదం ఏరపంటగా చిక్కుడు వేయడం వల్ల శత్రు పురుగులతో పాటు మిత్ర పురుగులు సంఖ్య కూడా ఎక్కువగా ఉండటం గమనించారు. అతి తక్కువ ఖర్చుతో తయారైన దశపత్ర కషాయంతో రసంపీల్చే పురుగులను పూర్తిగా నివారించుకుని మిత్ర పరుగులను కాపాడుకోవచ్చని రైతులకు దీనిపై అవగాహన కల్పించానలి ఐసిఆర్‌పి సుంకరమ్మ, విఎఎ సాయిగణేష్‌లకు సూచించారు. వరిపంటను వరుసులలో నాటించాలని పూర్తిస్థాయి ప్రకృతి సేద్యం చేయించాలని తెలిపారు.

## ఘనంగా శత్రుచర్ల పుట్టినరోజు వేడుకలు

కురుపాం, ఆగస్టు 4 ప్రభాతవార్త



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు పుట్టినరోజు వేడుకలు జియ్యమ్మవలస మండలం చిన మేరంగి శత్రుచర్ల కోటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆరుసార్లు శాసనసభ్యునిగా మూడుసార్లు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ఎమ్మెల్సీగా పనిచేసిన శత్రుచర్ల విజయరామరాజు పుట్టినరోజు వేడుకల్లో వేలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అబిమానులు పాల్గొన్నారు. బొబ్బిలి నియజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బేబినాయన, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ పార్వతీపురం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర, కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టి.జగదీశ్వరి శత్రుచర్ల విజయరామరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం, కురుపాం, పాతపట్నం, పాలకొండ నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి శత్రుచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. పుట్టిన రోజు సందర్భంగా విజయనగరం మిమ్స్ హాస్పటల్ వైద్యాధికారులచే వైద్యం శిబిరం చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, కురుపాం పార్వతీపురం నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిలు జగదీశ్వరి, బి.విజయచంద్ర, కురుపాం నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోలగట్లకే ప్రజల మద్దతు : నగర మేయర్ విజయలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 4 ప్రభాతవార్త



నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికే ప్రజల మద్దతు ఉందని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని 45,47 డివిజన్‌లలో సుమారు 35 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ శంకుస్థాపన మాసోత్సవాల్లో భాగంగా ప్రతీ డివిజన్‌లోను మౌలిక సదుపాయాల కల్పనకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మళ్ళీ కోలగట్లకే పట్టం గట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ బి.గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాగు చేయండి మహాప్రభో !

గజపతినగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త



నియోజకవర్గంలో గ్రామీణ ప్రదాన రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, వీటిని తక్షణమే బాగు చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం శివరామకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు గజపతినగరం మండలంలోని పలు గ్రామాల్లో అధ్వాన్నంగా ఉన్న రహదారులను పరిశీలించారు. ఆ రహదారుల ముందు నిరసనలు తెలియజేసి, సెల్ఫీలు దిగారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రదాన రహదారులు దుస్థితి దారుణంగా ఉందన్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షం పడితే స్విమ్మింగ్ పూల్‌ని తలపిస్తున్నాయని హేళన చేశారు. ప్రమాదకర స్థితిలో ఉన్న రోడ్డు బాగు చేసి, ప్రయాణానికి అనువుగా తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదుపాడ మాజీ సర్పంచ్ లంక బంగారునాయుడు, సర్పంచ్ లెంక చిన్నంనాయుడు, లెంక సత్యనారాయణ, వైస్ సర్పంచ్ లక్ష్మణ్‌నాయుడు, మాజీ సర్పంచ్ జగ్గినేని సత్తిబాబు, కర్రి ఆదినారాయణ, కర్రి సత్యనాఆరయణ, గౌరినాయుడు, మిడతాన మహేస్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

భోగాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని రోగ నిరోధకశక్తి పెంచుతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతిలత అన్నారు. మండలంలో అంగన్వాడీ సెంటర్ 2,3లలో తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండటానికి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి. తల్లిపాలతో బిడ్డకు కావాల్సిన పోషక విలువలు ఉంటాయని రోగ నిరోధకశక్తి పెంచుతాయని, అంతేకాకుండా పాలిచ్చే తల్లులకు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భోగాపురం సర్పంచ్ ఊడికల అప్పయ్యమ్మ, ఎంపిటిసి -1 పి.నాగలక్ష్మి, ఎఎన్‌ఎం పద్మ, మహిళా పోలీస్ ప్రసన్న అంగన్వాడీ కార్యకర్తలు ఎ.యశోద, వరం, ఆయాలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## గరివిడి వైకాపా అధ్యక్షునిగా కొణిశి

గరివిడి, ఆగస్టు 4 ప్రభాతవార్త



గరివిడి మండల వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు నియామకం చేయనున్నారు. ఈ మేరకు ఆ పార్టీ అదిష్టానం త్వరలో నియామక ఉత్తరువ్లఉ జారీ చేయనున్నారు. సీనియర్ వైకాపా నాయకునిగా కొనసాగుతున్న కృష్ణంనాయుడు గరివిడి ఎంపిపిగా రెండు పర్యాయాలు బాద్యతలు నిర్వహించారు. పార్టీకి బద్ధునిగా పని చేసే కొణిశి, నిబద్ధత, అంకిత భావంతో పార్టీ పటష్టానికి పాటు పడేతత్వం ఉండటం వల్ల ఆయన్ని మండల వైకాపా అధ్యక్షునిగా ఎంపిక చేయనున్నారు. ఈయన ఎంపిక లాంచనమే జిల్లా వైకాపా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, త్వరలో కొణిశిని నియామకం చేస్తూ ఆదేశాలు జారీ చేయనున్నారు. కాగా గరివిడి మండల వైకాపా అధ్యక్షునిగా జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు.

## ఓటర్ల వెరిఫికేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 4 ప్రభాతవార్త



నియోజక వర్గంలో జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు కోరారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు శుక్రవారం విజయనగరం నియోజకవర్గం పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఐవిపి రాజు, ప్రసాదుల ప్రసాద్, కర్రోతు వెంకట నర్సింగరావు, బొద్దుల నర్సింగరావు తదతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శంకరరావు

పాలకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త



పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పైల శంకరరావును నియమిస్తూ రాజమండ్రి ఆర్‌జెడి నుండి ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన కుమారస్వామిని వీరఘట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ చేశారు గతంలో శంకరరావు వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలికలు) బాధ్యతలు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్‌కు తోటి అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సాదర స్వాగతం పలికారు.

## గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 4 ప్రభాతవార్త



గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపుతుందని 39వ డివిజన్ కార్పొరేటర్ వింత ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గర్భిణీలు, బాలింతలకు టేక్‌హోం రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం పోషక విలువలు కలిగిన పదార్థాల కిట్లను పంపిణీ చేస్తుందన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని భవిష్యత్ తరాలు శక్తివంతంగా మారాలన్న లక్ష్యంతో వైఎస్సార్ సంపూర్ణ పోషక పదాకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. గర్భం దాల్చిన దగ్గర నుంచి వారి ఆరోగ్యం పట్ల సంబందిత అధికారులు, ఉద్యోగులు దృష్టిసారిస్తారని చెప్పారు. వారికి ఎటువంటి లోటు లేకుండా చూడాలని కోరారు.

## పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

### 14వ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి గర్భిణీలకు, బాలింతలకు టిహెచ్‌ఆర్ పంపిణీ

నెల్లిమర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త



గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని నగర పంచాయితీ 14వ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి అన్నారు. స్థానిక గాంధీనగర్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరై ప్రభుత ్వం సరఫరా చేసిన (టిహెచ్‌ఆర్)పౌష్టికాహార సరుకులను గర్భిణీలకు, బాలింతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం సిద్ధిసు ్తందని అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి సలహాలను, పాటించాలని అన్నారు. అంగన్‌వాడీ బోధకుల సూచనలు పాటించాలని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బంగారు బిడ్డలను జన్మనివ్వవచ్చని అన్నారు. ప్రధానంగా శరీరంలో అవసరమైనంత రక్తం ఉత్పత్తికి దోహదపడే ఆహారాన్ని తీసుకోవాలని కౌన్సిలర్ సంధ్యారాణి సూచించారు. సిఎం జగన్మోహనరెడ్డి మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేశారని అన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ బోధకురాలు ఎన్.విజయలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్

విజయనగరం, ఆగస్టు 4 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, జిల్లా స్వర్ణకారుల సంఘం అద్యక్షుడు జనా ప్రసాద్ అన్నారు. పట్టణంలోని బొండాడ వీధి కామాక్షమ్మ కళ్యాణ మండపంలో జిల్లా స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో రోటరీ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జనా ప్రసాద్, స్వర్ణకారుల సంఘం పట్టణ కమిటి గౌరవ అద్యక్షుడు లకో ్కజు శేఖర్‌లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని అన్నారు. వైద్యం ఖరీదు అయిన ఈ రోజుల్లో రోటరీ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఉచితవైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి హాజరైన వారికి బిపి.సుగర్, ఇసిజి తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణశాంతి, కార్యదర్శి నీటా విజ్వాని, ప్రతినిధులు మేఘరాజ్ రాఠి, సూర్యలక్ష్మి, నారాయణమూర్తి, మురళీ కృష్ణ, కావుగంటి రవి, వీరభద్రరావు, చెన ్నయ్యశెట్టి, సుబ్బరాజు, మస్తాన్‌రావ్‌లతో పాటు స్వర్ణకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పెదగాడ ప్రసాద్, లక్కోజు అప్పలరాజు, పాలకొల్లు నాని, అనుపోజు అచ్చుతరావు, లక్కోజు శేఖర్, పాటోజు నాని, లక్కోజు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి కార్యక్రమంలో ప్రతి గడపకు మాధవి

భోగాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త



నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలంలోని ఏరుకొండ గ్రామంలో మన ఊరిలో జనవాని కార్యక్రమంలో భాగంగా లోకం మాధవి ప్రతి గడపకు పర్యటించి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిలో ముఖ్యంగా నాలుగేళ్ల గడుస్తున్నా ఇంటి బిల్లులు మంజూరు అవ్వకపోవడం, యాతపేటలో నీటి సమస్య, సరైన నటువంటి రోడ్లు గాని, కాలువలు గాని లేక పోవడం వంటి సమస్యలు గ్రామస్తులు మాధవి వద్ద మొరపెట్టుకున్నారు. సమస్యలు ఉన్న ఆమె ఆ సమస్యలపై వినతి పత్రం సంబందిత అధికారులకు ఇచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. అలాగే జనసేన పార్టీ గుర్తు అయిన గాజుగ్లాస్‌ని, పవన్‌కల్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ మండల అధ్యక్షులు జలపారి శివదొర, గుడివాడ జమ్మిరాజు, జి .శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, సి.హెచ్.శ్రీనివాస్, తదితర జనసేన వీరమహిళలు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబు పై రాళ్లదాడి అనైతికం

### డెంకాడ మాజీ ఎంపీపీ చంద్రశేఖర్

నెల్లిమర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త



టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో పుంగనూరులో వైసిపి కార్యకర్తలు రాళ్లదాడి చేయడం అనైతికమని టిడిపి సీనియర్ నాయకుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు విమరి ్శంచారు. రాళ్ల దాడికి నిరసనగా శుక్రవారం రాత్రి నెల్లిమర్లలో మెయిన్ రోడ్డులో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించి, విజయనగరం -పాలకొండ రహదారిపై కొద్ది సేపు బైఠాయించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రతిపక్ష నేత పర్యటనపై రాళ్ల దాడి చేయడం వైసిపి వికృత చేష్టలకు నిదర్శనంగా నిలుస్తున్నదని అన్నారు. రానున ్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే అధికార పార్టీ కార్యకర్తలు ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ,భోగాపురం మండల కమిటి అద్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, జిల్లా మహిళా కార్యదర్శి లెంక హైమావతి, నగర పంచాయితీ కమిటి అద్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పూసపాటిరేగ మండల కమిటి అధ్యక్షుడు మహంతి శంకరరావు, కొర్నాన ఆదిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప ్పన్న, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ అభివృద్ధే నా లక్ష్యం

### పలు కార్యక్రమాలు ప్రారంభించిన ఎంఎల్‌సి

పాలకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త



పాలకొండ అభివృద్ధే తన లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి ఒక్క నిధులను సద్వినియోగం చేసి పాలకొండ రూపు రేఖలు మార్చేందుకు తన ప్రయత్నం ఆగదని ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ ఢంకా ఫలంగా తెలిపారు. శుక్రవారం పాలకొండ పట్టణంలోని 38 లక్షల రూపాయలతో వడమ చెరువు, 40 లక్షల రూపాయలతో వెంకటరాయుని కోనేరుల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి అనంతరం మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లా అయిన తరువాత పాలకొండ ప్రాంతానికి ఏదో చేయాలన్న తపన తనలో వుందని, ఇందుకు ప్రభుత్వం కూడా సహకరిస్తుందన్నారు. ఎం ఎల్‌సిగా తానున్న కాలంలో పాలకొండ పట్టణంలోని అన్ని మౌళిక సదుపాయాల కోసం కృషిచేస్తామన్నారు. ఎంతో వినియోగమైన వెంకటరాయుని కోనేరు, వడమ కోనేరుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా పాలకొండ పట్టణంలో ప్రతి ఒక్క వీధికి సిసి రోడ్డులు, తాగునీటి సదుపాయం కల్పించేందుకు తాను కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మర్లు రౌతు హనుమంతరావు, పల్లా ప్రతాప్, వార్డు కౌన్సిలర్లు కొరికాన గంగునాయడు, దుప్పాడ పాపినాయుడు, తూముల ల క్ష్మణరావు, కొంచడా అరుణ్‌కుమార్, పల్లా భాను, ఆకుల కుమార్, స్థానిక నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, పల్లి లక్ష్మున్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

5-8 Pg 9 cheli :Layout 1 1/1/02 5:58 AM Page 1



# నిమిషం చీరతో.. లాభాల వ్యాపారం



చీరపై ప్రేమ ఉన్నా.. కట్టడానికి పడే శ్రమే చాలామంది సమస్య. సాషాకీ ఇది అనుభవమే. అసలే అమెరికాలో పెరిగిన భారతీయురాలు. అమెకి ఇంకా ఇబ్బంది అనిపించేది. అలాగని కట్టకుండా ఉండలేదు. దానికి ఆమె చేసిన ప్రయత్నం రూ.కోటి వ్యాపారమైంది.

కెమిస్ట్రీలో డిగ్రీ, ఆపై ఎంబిఎ పూర్తిచేశారు సాషా. పుట్టింది ముంబయి అయినా చిన్నతనంలోనే వాళ్ల కుటుంబం అమెరికాకు వెళ్లింది. ఆమె సెలవులన్నీ భారత్‌లోనే గడిపేవారు. సంప్రదాయ వస్త్రాలంటే మరీ మక్కువ. భారతీయ సంప్రదాయం, కళలను విదేశీయులకూ పరిచయం చేయాలనుకున్నారు. చదువయ్యాక ఐ2సి వరల్డ్ పేరుతో 2008లో అమెరికాలో ఓ ఈకామర్స్ సంస్థను ప్రారంభించారు. దీనిద్వారా భారతీయ వస్త్రాలు, హస్తకళలు, గృహాలంకరణ వస్తువులను అమ్ముతున్నారు. వాళ్ల నాన్నకి ముంబయిలో ఓ అంతర్జాతీయ బిపిఒ సంస్థ ఉంది. దాన్నీ తనే చూసుకుంటున్నారు.

ఓ సారి సెలవుల్లో భారత్ వచ్చారు. బంధువుల ఇంట్లో వేడుక. ఇద్దరు పిల్లలను రెడీ చేసి, తను సిద్ధమవుతోంటే ఎంతకీ చీర లొంగదే! సమయం మించి పోతోంది. ఇంతలో తన కజిన్ రెడీమేడ్ చీరను నిమిషాల్లో కట్టేసుకుంది. అది చూసి ఆశ్చర్యపోయా, అడిగితే వేడుకలప్పుడు ఇబ్బంది అవుతోందని నేనే డిజైన్ చేసుకున్నా అంది. కాస్త కృత్రిమంగా ఉన్నా.. ఆ ఆలోచన నచ్చి నేనూ ప్రయత్నిద్దామనుకున్నా. మార్కెట్‌లో ఆన్‌లైన్‌లో ఎంత వెతికినా అవేవీ నచ్చలేదు. అప్పుడే వీటిని తయారు చేయిస్తే డిమాండ్ ఉంటుందనిపించి 'వన్ మినట్ శారీ' ప్రారంభించా అంటారు సాషా రేవాంకర్. ఆలోచన 2020లోనే వచ్చినా పరిశోధన చేసి, అమల్లోకి తేవడానికి ఎండేళ్లు పట్టింది. త్వరగా పూర్తయితే సరిపోదు. అచ్చమైన చీర కట్టుకున్నట్టే అనిపించాలి. ఇంకా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా కడుతుంటారు. అలానూ డిజైన్ చేయాలనుకున్నా. ప్రస్తుతానికి మా చీరలు మూడు విధాలుగా కట్టుకోవచ్చు. ఇంకా వీటిని అన్ని సైజుల వారికీ వీలుగా సిద్ధం చేస్తున్నాం అనే సాషా వీటిని భారత్‌తోపాటు అమెరికాలోని వారికీ అందుబాటు లోకి తెచ్చారు. ఏడాదిలో రూ.కోటికిౕపైగా వ్యాపారం చేసిన ఆమె ఇతర దేశాలకీ విస్తరించే పనిలో ఉన్నారు అంతేకాదు. చీరలకు రెడీమేడ్ బ్లవుజులనూ రూపొందిస్తున్నారు. ❑



# బిడ్డకు తల్లిపాలు ఎన్నాళ్లు, ఎలా పట్టాలి..



మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలే ఆధారం.. కాబట్టి ఆ సమయంలో కచ్చితంగా పాలిస్తుంటాం. అదే ఆరు నెలల దాటాక పాపాయికి ఘనాహారం అలవాటు చేస్తాం. ఆ సమయంలో వృత్తి ఉద్యోగాల రీత్యా కొంతమంది మహిళలకు తల్లిపాలు పట్టడం కుదరకపోవచ్చు. మరికొంతమంది మహా అయితే ఏడాదిపాటు చనుబాలు తాగిస్తారు. అతి తక్కువమంది తల్లులు తమ బుజ్జాయికి రెండుమూడేళ్లొచ్చే వరకు పాలు పట్టడం మంచిదంటుంటారు. ఇలా తల్లిపాల విషయంలో ఒక్కొక్కరు ఒక్కో మాట చెబుతుంటారు. దీంతో అసలు తల్లి తన బిడ్డకు ఎన్నాళ్లు చనుబాలివ్వాలి? అన్న విషయంలో చాలామందికి స్పష్టత కొరవడుతుంది. ఇదొక్కటనే కాదు.. తల్లికి అనారోగ్య సమస్యలున్నప్పుడు పాల్విచ్చా? తల్లిపాల బ్యాంక్ నుంచి సేకరించిన పాలు బిడ్డకు పట్టచ్చా? ఇలా కొత్తగా తల్లైన వారిలో బోలెడన్ని సందేహాలుంటాయి. వాటన్నింటినీ నివృత్తి చేసే ప్రయత్నం చేస్తున్నారు నిపుణులు.

**మిల్క్ బ్యాంక్ పాలు మంచివేనా ? .....**

తల్లిపాలు సరిపోకపోవడం, అసలు ఉత్పత్తి కాకపోవడం వల్ల కొంతమంది తల్లి పాల బ్యాంకుల్ని ఆశ్రయిస్తుంటారు. అలాగే కొంతమంది తల్లుల్లో అవసరానికి మించి పాల ఉత్పత్తి ఉండడంతో వాటిని వృధా చేయడం ఇష్టం లేక దగ్గర్లోని మిల్క్ బ్యాంకులకు వాటిని అందిస్తుంటారు. అయితే ఇలాంటి పాలు పట్టడం సురక్షితమైనా అన్న సందేహం కొంత మంది తల్లుల్లో ఉంటుంది. ఏదేమైనా లైసెన్స్ పొందిన ఆరోగ్య సంరక్షణ కేంద్రం నుంచి తల్లి పాలు సేకరించడమే ఉత్తమం అని చెబుతున్నారు నిపుణులు. ఎందుకంటే ఇక్కడ దాతల నుంచి సేకరించిన పాలను ప్రాసెస్ చేసి, పరీక్షించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిల్వ చేసి, అవసరార్థులకు అందుబాటులో ఉంచుతారు. కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల పిల్లలపై ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవు. అలాగే కొన్ని అత్యవసర పరిస్థితుల్లో ఒక పాపాయికి తాగించగా మిగిలిన పాలను మరో పాపాయికి తాగించడం వల్ల దుష్ప్రభవావా లేమైనా ఉంటాయా? అంటే దీనివల్ల అత్యంత అరుదుగా కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు సంక్రమించే అవకాశాలున్నాయంటున్నారు నిపుణులు. అందుకే ఈ పద్ధతికి పూర్తి దూరంగా ఉండడమే మేలంటున్నారు.



**పంప్ చేయడం వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుంది?...** వృత్తి ఉద్యోగాల రీత్యా తిరిగి ఆఫీసులకు వెళ్లే తల్లులకు బ్రెస్ట్ పంప్ ఎంతగానే ఉపయోపడుతుంది. అయితే దీన్ని ఉపయోగించడం వల్ల బిడ్డ నేరుగా తాగినంత పాలు ఉత్పత్తి కావని, క్రమంగా పాల ఉత్పత్తి తగ్గిపోతుందని కొంతమంది అంటుంటారు. కానీ ఇది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే రోజూ ఒక నిర్దిష్ట సమయం కేటాయించుకొని ఆ సమయంలోనే పంపింగ్ చేయడం వల్ల పాల ఉత్పత్తి క్రమంగా పెరుగతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో తిరిగి పనిలోకి వెళ్లడానికి 2-4 వారాల ముందు నుంచే పంపింగ్ ప్రారంభించడం వల్ల ఈ ప్రక్రియ తల్లులకు అలవాటవుతుందంటున్నారు. ఉదయాన్నే బిడ్డకు పాలు పట్టిన 10 నిమిషాల తర్వాత పంపింగ్ చేయడం మంచిదంటున్నారు. దానివల్ల మొదట్లో ఎక్కువగా పాలు ఉత్పత్తి కాకపోయినా.. క్రమంగా వీటి ఉత్పత్తి పెరుగుతుంది. రోజూ ఇదే సమయంలో పంప్‌తో పాలు తీయడం వల్ల పాల కొరత లేకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే తల్లులు అందుబాటులో లేనప్పుడు పాపాయికి ఎన్ని పాలు సరిపోతాయో.. అంతే మోతాదులో తీయడం మంచిది. ఇలా తీసిన పాలను మిల్క్ బ్యాగ్స్, ఫీడింగ్ బాటిల్స్, గాజు జార్లలో భద్రపరిచి ఫ్రిజ్‌లో నిల్వ చేయాలి. పాపాయికి తాగించే నాలుగ్గంటల ముందు వీటిని గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మర్చిపోవద్దు. ఇక వీటితోపాటు తల్లిపాలపై మీకు ఎలాంటి సందేహా లున్నా నిపుణులకు అడిగి నివృత్తి చేసుకోవడం మంచిది ఎందుకంటే మీరు టెన్షన్ పడుతూ,,సందేహిస్తూ పాపాయికి పాల్విడం కూడా మంచిదికాదు.



**మందులు వాడుతూ పాలు పట్టచ్చా?**

నెలలు నిండి ఆరోగ్యంగా జన్మించిన పిల్లలకే కాదు.. నవజాత శిశువులకు, ఇతర అనారోగ్యాలతో జన్మించిన చిన్నారులకూ తల్లిపాలు అమృతంలా పని చేస్తాయి. అయితే కొంతమంది తల్లులు తమకున్న అనారోగ్యాల కారణంగా ఆయా మందులు వాడుతుంటారు. దాంతో పిల్లలకు ఏవైనా దుష్ప్రభావాలు ఎదురవుతాయేమోనని సందేహిస్తుంటారు. అయితే చాలావరకు మందుల ప్రభావం పాల ఉత్పత్తిపై ఉండదని, అవి పాలలో కలిసినా పిల్లలపై ఎలాంటి దుష్ప్రభావాలు చూపవని సిడిసి (సెంటర్స్ ఫర్ డిజీజ్ కంట్రోల్) చెబుతోంది. అయినా తల్లులు తమ సొంత వైద్యం కాకుండా నిపుణుల సూచనల మేరకే ఆయా మందులు వాడాలని, వీటి వల్ల తల్లిపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని తెల్చుకున్నాకే మందడుగు వేయడం శ్రేయస్కరమని అంటోంది. ❑

# వెలుగు.. ఆకులు, పూలు



గృహాలంకరణలో ప్రకృతికి ప్రాధాన్యమిస్తున్న రోజులివి. లైట్ల విషయంలోనూ వాటికి ప్రాధాన్యమిస్తే అన్న ప్రశ్నకు ఉదాహరణలే ఇవి. ఆకులు, పూల రూపంలో సహజత్వానికి దగ్గరగా ఆకట్టుకుంటున్నాయి కదూ! ఇంటిని ప్రకృతిమయం చేసే ఆలోచనలో ఉంటే వీటిపై ఓ లుక్కేయండి.





# ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు**

**బాక్టీరియల్**

**జింజినోస్టోమటైటిస్ :** స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా వల్ల నోటి అపరిశుభ్రత వల్ల నోటి లోపం, చిగుళ్లపై పొక్కులు పుండ్లు ఏర్పడడం.

**వైరల్ జింజినోస్టోమటైటిస్ :** (కోల్డ్ సోర్స్': హెర్పిస్ సిరప్లెక్స్,కాక్సకి వైరస్ వల్ల నీటి పొక్కులు, బొబ్బలు, నోటిలోపల, నోరు వెలుపల జ్వరం, గొంతునొప్పి, ఆకలిలేకపోవడంతో వస్తుంది.

**థ్రష్:** నాలుక, పెదవుల లోపల, బుగ్గల లోపల తెల్లటి పూత ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది.

**ఆప్మాస్ స్టోమటైటిస్ (కాంకర్ సోర్స్):** 20% మందిలో 10-19 సం.ల వారిలో ఒక దాని తర్వాత ఒకటి నోటి లోపల వస్తాయి.

**హ్యాండ్‌ఫుట్ డిసీజ్ :** నోటి ముందు భాగంలో నోటితో పాటు అరికాళ్ళు, అరిచేతుల్లో వస్తుంది.

**హెర్పింజినా :** వేసవికాలంలో,నోటివెనుక, గొంతులో పొక్కులతోపాటు జ్వరం, గొంతునొప్పి 5 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది.

**ట్రమాటిక్ స్టోమటైటిస్ :** గాయాలు,గాట్లు,కోతలు,పగుళ్ళ వల్ల నోటి సమస్యలు వస్తాయి.

**రిస్క్ :** మెంటల్ రిటార్డేషన్, సెరిబ్రల్‌పాల్సీ, ఆటోఇమ్యూన్ వ్యాధులున్న వారిలో, ఇమ్యూనిటీ ఉన్నవారిలో, ఎయిడ్స్ ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.



**కాంప్లికేషన్స్ :** క్రానిక్ అల్సరేషన్, బిచాట్ అల్సర్, సెకండరీ ఆక్టీరియల్ ఇన్ఫెక్షన్, కార్సినోమా వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి లక్షణాలు :** నోటి ముందు భాగంలో ఎక్కువగా వస్తుంది. నోటిలో మండుతున్నట్లు, ఏదో గ్రుచ్చుకున్నట్లు ఏర్పడకముందు ఉంటుంది. పొక్కులు, పుండ్లు వచ్చిన తర్వాత జ్వరం అలసట, చిగుళ్లవాపు, లాలాజలం ఎక్కువగా ఊరడం, మ్రింగడంలో ఇబ్బంది. పండ్లతోపాటు కొద్దిగా రక్తస్రావం, నొప్పి, నోరు దుర్వాసన లింఫ్ గ్రంథుల వాపు, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కల్గుతాయి.

**జాగ్రత్తలు-చికిత్స :** చిన్నవిగా ఉంటే మందులు అవసరం లేదు. పొక్కులు 3 వారాలుపైన, తరుచుగా ఉంటే డాక్టర్ని సంప్రదించాలి. ఉప్పునీరు, బేకింగ్ సోడాతో పుక్కిలించి నోటి శుభ్రత పాటించాలి. మృదువైన బ్రిస్టల్ టూత్ బ్రష్‌తో మృదువుగా తోముకోవాలి. తినకముందు, తిన్న తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం, పండ్లు, కూరగాయలు, (జామ, బొప్పాయి, ద్రాక్ష, క్యారట్ క్యాప్సికం) తీసుకోవాలి. వేడి చేయకుండా కొబ్బరినీళ్లు, పెరుగు, 2-3 గ్లాసుల మజ్జిగ, పండ్ల రసాలు, సూప్‌లు, గంజి తీసుకోవచ్చు. అవసరాన్ని బట్టి బి కాంప్లెక్స్, జింక్, మల్టీవిటమిన్,ఆంటి బయాటిక్స్ కార్టికోస్టీరాయిడ్స్, ఆస్ట్రింజెట్స్, జెల్స్, వకాత్‌వాస్ వాడాల్సి ఉంటుంది. పడని పదార్థాలకి దూరంగా ఉండాలి. సోడా, కారం, జంక్‌ఫుడ్ పుల్లవి తినరాదు. నొప్పి ఉన్న పొక్కులు, పుండ్లపై నెయ్యి, తేనె, లవంగ నూనె, తులసిరసం, వెన్న ఆలోవెరా, గ్లిసరిన్ అప్లై చేయవచ్చు. దంత వైద్యుడి దగ్గర చెకప్‌అప్‌కి వెళ్ళి దంతసమస్యల్ని సరి చేసుకోవాలి.

**హోమియో చికిత్స :** ఆంటిమ్ క్రూడమ్ : కారం, పులుపుతినలేరు. నాలుక మీద తెల్లనిపూత, పొక్కులుంటాయి.

సల్ఫర్: క్రానిక్‌గా, తరుచుగా వచ్చేవారికి నాలుక అంచులు ఎర్రగా పొక్కులుంటాయి.

**మెర్క్‌సాల్ :** నోటి పుండ్లవల్ల నోరు దుర్వాసన పసుపు రంగు పూత ఇవేగాక అల్యుమినీ, నైట్రిన్ ఆసిడ్, ఆసిడ్ సల్ఫ్ వాడవచ్చు. ❑

# పెసర పొంగలి

**కావలసిన :** బియ్యం ఒక కప్పు, పెసరపప్పు-ఒక కప్పు, బెల్లం 2 కప్పులు, నీళ్లు:నాలుగున్నర కప్పులు, జీడిపప్పులు-10,కిస్‌మిస్-10, ఎండుకొబ్బరి ముక్కలు, అరకప్పు, ఏలకుల పొడి, అరకప్పు, నెయ్యి అర కప్పు.

**తయారు చేయువిధానం :** - ముందుగా స్టౌ మీద పాన్ పెట్టి దానిలో నెయ్యి వేసి కరిగాక, ఎండుకొబ్బరి ముక్కలు వేసి కొంచెం ఎర్రగా వేగి, సువాసన వచ్చే వరకు వేయించాక, జీడిపప్పు, కిస్‌మిస్ కూడా వేసి వేయించిన పక్కన పెట్టుకోవాలి.

- అడుగు మందంగా ఉన్న గిన్నె తీసుకొని బియ్యం, పెసరపప్పు కలిపి కడిగి నాలుగున్నర కప్పుల నీరు పోసి స్టౌమీద పెట్టుకోవాలి.
- అన్నం వండినట్లుగానే ఉడికించుకుంటూ (అన్నం మొత్తం పలుకు లేకుండా ఉడకాలి)
- అన్నం మొత్తం ఉడికిన తరువాత ఎసరు లేకపోతే కొంచెం నీరు పోసుకోవచ్చు) కొంచెం నీరు ఉన్నప్పుడే దానిలో బెల్లం తురుము వేసి కరిగే దాకా మధ్యమధ్యలో కలుపుతూ అడుగు అంకుండా చూసుకోవాలి.
- బెల్లం మొత్తం కరిగిన తరువాత, ముందుగా వేయించి పెట్టుకున్న కొబ్బరి ముక్కలు, జీడిపప్పు, కిస్‌మిస్‌లతో పాటుగా నెఇయ్య కూడా వేసి బాగా కలిపాలి.
- అంతే... ఎంతో రుచికరమైన తియ్యటి పెసర పప్పు పొంగలి సిద్ధమై నట్లే. నవరాత్రి సందర్భంగా కేరళ, తమిళ నాడు రాష్ట్రాలలో ఈ వంటకాన్ని ప్రత్యకంగా తయారు చేస్తారు. ❑



# దూత

భారత దేశ చరిత్రలో, మన ఇతిహాసాలలో దూతకు ప్రముఖమైన స్థానం ఉంది. దూత అంటే సమాచారం తీసుకువచ్చేవాడు. సాధ్యమైనంతవరకు వైరుద్యాలు రూపు మాపి శాంతి నెలకొల్పేవాడు. దూత, రాయబారి రెండూ ఒక్కటే. ఇప్పటికే వివిధ దేశాలతో మన రాయబారులు ఉన్నారు. అలాగే మన దేశంలోనూ ఉన్నారు. ఇక ఇతిహాసాల విషయానికి వస్తే రామాయణం, మహాభారతంలో దూత ఒక విశిష్టమైన పాత్ర పోషించాడు అని చెప్పక తప్పదు. రామ, రావణ యుద్ధంలో హనుమంతుడు దూతగా వచ్చి రావణునికి హిత బోధ చేస్తే, రావణుడు గర్వంతో తూలనాడాడు. హనుమ మాటలు ఏవీ అతని చెవిక్కెక్కలేదు. ఆ దూతను సంహారించండి. అని తన అనుచరులను ఆజ్ఞపిస్తే దూతగా వచ్చిన వారిని సంహారించరాదు అని చెప్పిన వాళ్ళల్లో వీభిషనుడు ఒకరు. ఇక దూతను ఏమి చేయక తోకకు నిప్పు పెట్టి వదులుతారు. దూతగా వచ్చిన వారికి ఏ హాని చేయరాదు. వారి మాటలు సావధానంగా వినాలి. ఆలోచించాలి. మహాభారత యుద్ధం జరగరాదు అని శ్రీ కృష్ణుడు పరిపరి విధాలుగా చెప్పినా కౌరవులు వినలేదు. శ్రీకృష్ణుని మాటలు హేళన చేశారు. దుర్యోధనుడు మీసం మెలేస్తూ పాండవులకు సూది మోపినంత స్థలం కూడా ఇవ్వనని ఖరాఖండిగా చెప్పాడు. ఒక దశలో బీష్ముడు ఎంత చెప్పినా దుర్యోధనుడు వినలేదు. శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి రారాజా! నీవన్నట్లే అగుగాక, యుద్ధమే జరుగుగాక అని చెప్పాడు. దూత మాటలు వినకపోగా అటు రావణుడు, ఇటు దుర్యోధనుడు విముఖత చూపడంతో యుద్ధం జరిగింది. ఫలితం దుష్టులు అంతం అవ్వడం. అందుకే దూత మాటలు వింటే చక్కటి ప్రయోజనం కలుగుతుంది. లేదంటే యుద్ధలే శరణ్యం.



**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# అందంలో నల్ల ఉప్ప

చర్మ సౌందర్యాన్ని పెంచే గుణాలు నల్ల ఉప్పులు బోలెడు.. అవేటంటే..



- నల్ల ఉప్పు చర్మాన్ని సూక్ష్మక్రిముల నుంచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది.

శిరోజాలకు నల్ల ఉప్పును పట్టిస్తే నల్లగా నిగ నిగలాడుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి.

- పాదాల దగ్గరి చర్మం పగుళ్లు ఏర్పడి ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డతాయి. దాంతో పాదాలు బాగా నొప్పి పెడుతుంటాయి. అలాంటప్పుడు సగం బకెట్ నీళ్లలో కాస్త నల్ల ఉప్పువేసి ఆ నీటిలో పాదాలను పదేహేను నిమిషాలు ఉంచాలి. తరువాత పాదాలను బయటకు తీసి సున్నితంగా స్క్రబ్ చేయాలి. ఇలా చేయడం వల్ల పాదాలు సాంత్వన పొందుతాయి.
- నల్ల ఉప్పు సహజసిద్ధమైన స్క్రబ్బర్, శీతాకాలంలో కొద్ది నల్ల ఉప్పును చర్మంపై సున్నితంగా రుద్ది నీటితో శుభ్రం చేసుకుంటే మొటిమలు, బ్లాక్‌హెడ్స్ రావడం, చర్మం పొడి బారడం వంటి సమస్యలు తలెత్తవు.
- చుండ్రు సమస్యకు నల్ల ఉప్పు బాగా పనిచేస్తుంది. జుట్టుకు నల్ల ఉప్పు రుద్దుకుని పది నిమిషాలయ్యాక కడుక్కుంటే చుండ్రు తగ్గిపోతుంది. ❑

# వానల్లో బ్యాగులు జాగ్రత్త !

దుస్తులకన్నా బ్యాగులను ప్రాణంగా చూసుకునే అమ్మాయిలెందరో! ఖరీదు ఎక్కువైనా దాచుకొని మరీ కొంటుంటారు. వాటిల్లో లెదర్‌వే ఎక్కువ మంది ఎంపిక. అసలే వానాకాలం తడిస్తే పాడ్వకపోవూ? ఎక్కవ కాలం మన్నాలంలే ఒకిన జాగ్రత్తలు తప్పనిసరి.

**తడిస్తే..** లెదర్‌బ్యాగు తడిస్తే వెంటనే తుడవాలి. లేదంటే వాటిపై ఫుగస్ చేరి త్వరగా పాడవుతుంది. బయటి కాదు. .లోపలా తడిపోయేలా ఊసుకోవాలి. అప్పుడే ఎక్కువ కాలం మన్నుతుంది. న్యూస్‌పేపర్లు ఉడలుగా చుట్టి పెట్టుంచి, తొలగించినా తేమంతా పోతుంది.

**ప్రతిసారి..** కళ్లకు కనిపిస్తేనే కాదు. కనిపించకుండానూ దుమ్ము చేరుతుంది. దానికి తేమ కూడా తోడైతే బ్యాంగులు ఇంకా త్వరగా పాడవుతాయి. కాబట్టి బయటకు వెళ్లొచ్చిన ప్రతిసారి మెత్తటి వస్త్రం లేదా బ్రస్‌తో బ్యాగును శుభ్రపరచడం తప్పని సరి.

**వేడికి దూరంగా ..** తేమ చేటు అని ఎండరాగానే బయట పెట్టేస్తున్నారా? త్వర అరతాయని హెయిర్ డ్రయ్యర్ సాయం తీసుకుంటున్నారా? రెండూ ప్రమాదమే వీటి వేడి లెదర్ సహజత్వాన్ని కొల్పోయేలా చేస్తాయి. మన్నిక కూఆ తుగ్గతుంది. ఒకవేళ తప్పనిసరి అయితే హెయిర్ డ్రయ్యర్‌ని కూల్ మోడ్‌లో పెట్టి, దూరంగా ఉంచి ఆరబెట్టండి. లేదూ టేబుల్ ఫ్యాన్ ముందు ఉంచినా సరే.



**పాలిష్..** బయటికి వెళ్లే ముందు పాలిష్ చేయండి. వెజిటబుల్ ఆయిల్, వ్యాక్స్ ఉన్న రకాలు ఎంచుకుంటే మేలు ఇవి లెదర్‌ను మెరిసేలా చేయడమే కాదు. వాన నీరు బ్యాగుపై నిలవకుండానూ చూస్తాయి.

**మాయిశ్చరైజ్ చేయాలి..** చర్మం మాదిరిగానే లెదర్ వస్తువులను కూడా మాయిశ్చరైజ్ చేయాలి. ఇందుకు సహజసిద్ధ నూనెలు, క్రీములు, లెదర్ వ్యాక్స్‌లు ఉత్తమ ఎంపిక. శుభ్రం చేశాక భద్రపరిచే ముందు వీటిలో నచ్చినదాన్ని బ్యాగుపై పలుచని పూతలా వేస్తే సరిపోతుంది. ఇవి మెరిసేలా చేస్తూనే పాడవకుండా కాపాడతాయి. అలాగే ఈ బ్యాగులను నేరుగా అలమరాలో పెట్టేయొద్దు. కాటన్ వస్త్రంలో చుట్టి గానీ, క్లాత్ బ్యాగులో ఉంచిగానీ భద్రపరచాలి. ❑





## గంగాసాగరం పనులు పూర్తి చేయండి



ఇచ్ఛాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

కంచిలి, సోంపేట మండలాల్లో సుమారు 1200 ఎకరాలకు రెండు పంటలకు నీరందించగల సామర్థ్యం గల గంగాసాగరం మినీ రిజర్వాయర్‌పనులు పూర్తి చేయాలని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఉగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని కోరారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన పనులు ఆయన మరణానంతరం ఆగిపోయాయని, 2019లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 40శాతం పనులు పూర్తి చేసినప్పటికి బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్లు సాకులు చెబుతున్నారని నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని కోరారు. బాహుదా నదిపై నూతన వంతెన నిర్మాణం కోసం అనుమతుల కోసం నిధుల మంజూరుకు ఆర్‌అండ్‌బి శాఖ పంపిన దస్త్రం ఆర్థికశాఖ వద్ద ఉందని, వెంటనే నిధులు మంజూరుచేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన వాలంటీర్ కుటుంబానికి మరియు వైఎస్సార్ సీపీపార్టీ నాయకుల కుటుంబానికి విపత్తు నిధుల కింద నిధులు మంజూరు చేయాలని కోరారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

ఇచ్ఛాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త



హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని రూరల్ ఎస్సై వి.రామకృష్ణ కోరారు. బెల్లుపడ, ఈదుపురం జాతీయ రహదారి జంక్షన్ స్పెషల్‌డ్రైవ్ వద్ద హెల్మెట్‌ధారణపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం నేరమని, కుటుంబ రక్షణ కోసం, ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ లేని వారికి అపరాధ రుసుంకు బదులు హెల్మెట్‌లను అందించారు.

## 10వ వార్డు అభ్యుదయ పాఠశాలను 6వ వార్డుకు మార్చండి



ఇచ్ఛాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 10వ వార్డు పాత ఎంఎం హాల్ రోడ్డులో గల మున్సిపల్ అభ్యుదయ పాఠశాల (బోర్డ్ స్కూల్)ను 6వ వార్డు పరిధిలోకి మార్చాలని కౌన్సిలర్ పరపటి మంజులత కోరారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణకు లేఖ రాసారు. విద్యార్థు లకు దూరంగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పథకాల కోసం తల్లిదండ్రులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. అలాగే కంద్రవీధి జెసి కాలనీలో స్మశాన వాటిక పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని వైఎస్సార్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌పిరియా విజయమ్మల దృష్టికి 6వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు పరపటి కోటిరెడ్డి కోరారు. 4, 5, 6 వార్డుల పరిధిలో పార్కు అభివృద్ధికి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## ఇంటింటా స్వచ్ఛమైన త్రాగునీరు

### శరవేగంగా కొనసాగుతున్న జలజీవన్ మిషన్ పనులు : స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ, ఆగస్టు 4 ప్రభాతవార్త



ఉపరితల జలాల లభ్యత లేని ప్రాంతాల్లో భూగర్భ జలాలను వినియోగించుకునే లక్ష్యంతో జలజీవన్ మిషన్ కార్యక్రమానికి అంకురార్పణ జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపత తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం బూర్జ మండలం గుత్తావల్లి గ్రామంలో సుమారు కోటి 14లక్షలు, లాభంలో సుమారు 69లక్షలు, నారాయణపురంలో 38లక్షల అంచనాలతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికి కొళాయి కార్యక్రమానికి సభాపతి తమ్మినేని శంకుస్థాపన చేశారు. ముందుగా గుత్తావల్లి గ్రామంలో సమగ్ర భూసర్వే పట్టాలను లబ్ధిదారులకు స్పీకర్ అందజేశారు. అదే విధంగా లాభం గ్రామంలో గర్భిణీలకు సంపూర్ణ పోషకాహారం కిట్లును పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం పెంచ డానికి విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో 25 శాతం మహిళలు, వార్డు మెంబర్లకు 50శాతం వెనుకబడిన తరగతుల వారికి సభ్యులుగా అవకాశం కల్పించనున్నారన్నారు. వీరికి అవసరమైన శిక్షణ ఇచ్చి తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వాటి సమగ్ర వినియోగంపై దృష్టి సారించేలా చూడడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే తన లక్ష్యమని జలజీవన్ మిషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణంనాయుడు, డిసిసిబి డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, స్థానిక నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, బొడ్డేపల్లి నారాయణమూర్తి, బెజ్జిపురపు అప్పలనాయుడు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తల్లిపాలే అమృతం



ఆమదాలవలస, ఆగస్టు 4 ప్రభాతవార్త

తల్లిపాలే అమృతమని ఆరు నెలల పాటు తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సరుబుజ్జిలి హెల్త్ సూపర్‌వైజర్ ఆర్.వరలక్ష్మి అన్నారు. శుక్రవారం చిన్న కాగితాపల్లి గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా హెల్త్ సెంటర్‌లో అంగన్వాడీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో తల్లిపాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల సమతుల పోషకాహారం అందుతుందన్నారు. తల్లి ప్రసవం నుంచి వేగంగా రికవరీ, త్వరగా బరువు తగ్గడం, బ్రెస్ట్ క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం తమ్మినేని అరుణకుమారి, ఎంఎల్‌హెచ్‌పి జి.అశ్విని, మహిళా పోలీస్ వి.భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్లఉ, ఆశలు, వాలంటీర్లు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆమదాలవలస అర్బన్ బిజెపి అధ్యక్షురాలిగా స్వాతి

ఆమదాలవలస, ఆగస్టు 4 ప్రభాతవార్త



మండలంలో ఐదేళ్లుగా క్రియాశీలక కార్యకర్తగా బిజెపి ఆమదాలవలస అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా, బిజెపి ఆమదాలవలస అర్బన్ మండల ఉపాధ్యక్షులుగా పార్టీకి సేవలందించిన మొట్టమొదటి ఆమదాలవలస అర్బన్ మండల మహిళా అధ్యక్షురాలుగా సాధు స్వాతిని నియమించారు. ఆమెను ఆమదావలస నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పేడాడ సూరపు నాయుడు ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు సంపతిరావు నాగేశ్వరరావు, సాధు కిరణ్‌కుమార్, రూరల్ అధ్యక్షులు చింతాడ అప్పారావు, ఆమదాలవలస అర్బన్ ఉపాధ్యక్షులు అద్నాల భాగ్యవతి, త్రాసుల లలితకుమారి సత్కరించారు. ఆమదాలవలస అర్బన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష

కంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త



కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ గుండాం గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, నర్తు రామారావు చేతుల మీదుగా 39 ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని వారికి కూడు, గూడు, గుడ్డ కల్పించాలనే ఉద్దేశంతో పక్కాఇళ్లు, సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. అలాగే కొల్లూరు గ్రామంలో 4 లక్షల నిధులతో మంజూరు కాబడిన విశ్రాంతి భవనంకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, తహశీల్దార్ హైమావతి, ఎంపీడీఓ సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, లడ్డుకేశ్వరపాత్రో, కొల్లి ఈశ్వరరావు, దుర్గాశి ధర్మారావు, జెసిఎస్ అధ్యక్షులు కొనపల సురేష్, డిఎల్‌పిఓ ఐవిఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవజాతి శిశువులకు తల్లిపాలు తప్పనిసరి

### కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాల్లో వక్తలు వెల్లడి

పలాస, ఆగస్టు 4 ప్రభాతవార్త



ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శార్వాణి ఆధ్వర్యంలో పలాస ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు పెద్దఎత్తున హాజరైన వారికి పలు సూచనలు, సలహాలు రెంటికోట పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సునీల్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన పలాస మండలం ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలు చాలా అవసరమని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు మంచి హైజినిక్ ఆహారం తీసుకోవడం మంచిదని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని హితవు పలికారు. అలాగే 9 శాతం హిమోగ్లోబిన్ ఉన్న గర్భిణీస్త్రీలు ప్రభుత్వం అందిస్తున్న హోం టు రేషన్ ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా అన్నది గమనించాలని అంగన్వాడీ కార్య కర్తలను కోరారు. అయోడైజ్డ్ ఉప్పునే వినియోగించాలని, అయోడైజ్డ్ ఉప్పు యొక్క విశిష్టతను వివరించారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలతో పాటు చిన్నారులకు సేవ చేసే ఉద్యోగ అవకాశం లభించిన అందరూ గొప్ప అదృష్టవంతులం అని కాబట్టి ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్‌లను, కార ్యకర్లను కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హోంటు రేషన్ కిట్లు (వైఎస్సార్ సంపూర్ణ పోషణ)ను తల్లులకు అందజేశారు. అనంతరం అతిథులు నవజాత శిశువులకు అన్నప్రాసన చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు తయారుచేసిన వివిధ రకాల పౌష్టికాహార వంటకాలను ప్రదర్శనలో అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్‌లు యు.లత, ఎస్.సరస్వఇ, పి.గంగమ్మ, సిహెచ్.దానమ్మ, ధనలక్ష్మి, అరుణకుమారి, దున్న సునీత, కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మొక్కలే ప్రాణాధారం

నందిగాం, ఆగస్టు 4 ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి ఒక్కరూ పర్యావరణపరిరక్షణకు పాటుపడాలని, అందుకు మొక్కలు నాటాలని ఎంపీపీ శ్రీరామ్మూర్తి అన్నారు. దాసరి సోమేశ్వరరావు జ్ఞాపకార్థం నందిగాం స్మశానవాటిక ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. తండ్రి జ్ఞాపకార్థం మొక్కలు ప్రజలు కూర్చునేందుకు ఆరు బెంచీలు ఏర్పాటు చేసిన వైకుంఠరావును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రినిధి అంబోడి విష్ణు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఈసీపీ మండల పార్టీ అధ్యక్షుడుగా సతీష్ తొలగింపు

### నూతన అధ్యక్షులుగా బాబూరావు ఎంపిక -వైఎస్సార్ పార్టీ నాయకులు ఏకగ్రీవ తీర్మానం

సంతబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడిన సంతబొమ్మాళి వైఎస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్‌ను తొలగించాలని ఆ పార్టీ శ్రేణులు తీర్మానం చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో వైకాపా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పలువురు నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి జగనన్న నుద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు కోత సతీష్ మాట్లాడిన అసభ్య పదజాలం వీడియో వైరల్ అవ్వడంతో ఆగ్రహించిన వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు సతీష్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే మూలపేట సర్పంచ్ జీరు బాబూరావును మండల పార్టీ నూతన అధ్యక్షులుగా వైకాపా శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు పార్టీ అధిష్టానానికి ఆమోదించాలని కోరుతూ అందరూ సంతకాలతో వినతిపత్రం పంపించారు. అలాగే టెక్కలి నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి కూడా వినతిపత్రంఅందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ అధినేత జగనన్న పట్ల అసభ్యంగా మాట్లాడిన పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు సుగ్గు రామిరెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీరంగం వీరాస్వామి, సర్పంచ్‌లు బుద్దా మోహన్‌రెడ్డి, కళింగపట్నం లక్ష్మి, జోగి రాములమ్మ, పలువురు వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్వాసితుల అదనపు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి : సిర్ల



కొత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార

వంశధార నిర్వాసితులం దరికీ అదనపు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తూరు మండలం మహాసింగి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వంశధార నిర్వాశితులను ఆదుకునేందుకు ప్రకటించిన అదనపు పరిహారం రూ.1లక్ష నేటికి పూర్తిస్తాయిలో చెల్లించకపోవడంతో నిర్వాశితులందరూ ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై అనేక పర్యాయాలు నిర్వాసితులు తరపున అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు పలుమార్లు తెలియజేశామన్నారు. పరిహారం పూర్తిస్థాయిలో పంపిణీ చేయకుండా ఇస్తారో ఇవ్వరో చెప్పకుండా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమో మీరే పునరాలోచన చేసుకోవాలని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించే వరకు నిర్వాసితులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆదినారాయణ, కృష్ణ, లక్ష్మి, రమణ, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## శత్రుచర్ల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంజీఆర్

పాతపట్నం, ఆగస్టు 4 ప్రభాతవార్త



మాజీ మంత్రి శత్రుచర్ల విజయ రామరాజు జన్మదినం సందర్భంగా చిన్న మేరంగి కోటలో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు తన అనుచరులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో కురుపాం టీడీపీ ఇన్‌చార్జ్ తోయక జగదీశ్వరి, మాజీ ఇన్‌చార్జ్ శత్రుచర్ల శశికళాదేవి, ఎల్ఎన్‌పేట మండల మాజీ టీడీపీ అధ్యక్షులు వెలమల గోవిందరావు, పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకటరావు, చాపల రామారావు, మిర్యాబెల్లి భగవాన్‌దాస్, సిరిపురం బాబూరావు, గోకర్ణపురం సర్పంచ్ సేనాపతి రవికుమార్, సవలాపురం యల్లంనాయుడు, పిండి వెంకట రామారావు, బిల్లింగి భాస్కరరావు, ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, ముగడ భద్రయ్య, సనపల తిరుపతిరావు, ధర్మాన రమేష్, వాలిపల్లి మురళి, యర్లంకి తిరుపతిరావు, లాబాల వెంకటేష్, యలకల వాసుదేవరావు, బరంది గోపాలరావు, బుద్ధ చక్రధర్ పాల్గొన్నారు.

## 'తుపాన్ ఉఠావో, ప్రపంచ కప్ జావో' ప్రచారాన్ని ప్రారంభించిన థమ్సప్

సరుబుజ్జిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త

కోకా-కోలా కంపెనీకి చెందిన భారతదేశపు స్వదేశీ పానీయాల బ్రాండ్ థమ్స్ అప్, ఐసీసీ అధికారిక పానీయ భాగస్వామిగా తన తాజా ప్రచారం తుపాన్ ఉఠావో, ప్రపంచ కప్ జావో ప్రారంభించారు. సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ క్రికెట్ ప్రేమికుల అభిరుచిని రేకెత్తించడానికి ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023 కోసం ఎదురు చూపులు భారతదేశంలో కొత్త ఎత్తుకు చేరుకున్నందున థమ్స్ అప్ వినూత్న ప్రచార కార్యక్రమం ఈ సంవత్సరం ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్‌ను ఏ జట్టు గెలుస్తుందోనని భావించే ప్రతి క్రికెట్ అభిమాని అంతర్గత గందరగోళాన్ని పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మన దేశంలో అందరినీ ఏకం చేసే శక్తి క్రికెట్ అని గుర్తిస్తూ ఈ ప్రచార కార్యక్రమం భారత క్రికెట్ అభిమానుల అంచనాలపైన అభిరుచిని పెంచుతుంది.



## విద్యార్థుల చదువు అద్భుతం

మందస, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని సొండిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ మర్రిపాటి లక్ష్మణరావు సందర్శన చేయడం జరిగింది. విద్యార్థులు రాసిన వర్క్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు పరిశీలించడం జరిగింది. విద్యార్థులచే వర్క్‌బుక్స్ చదివించడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన సిలబస్‌ను విద్యార్థులు స్పష్టంగా చదవడం, రాయడం జరిగింది. ఎంఈఓ సంతోషం వ్యక్తం చేశారు. వర్క్‌బుక్స్ విద్యార్థులచే నింపడం జరిగింది. జగనన్న గోరుముద్ద మెనూ గ్రీన్ రైస్, తోటకూర, అన్నం తయారుచేయడం జరిగింది. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు పనితీరు బాగుంది. ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ అధికారులతో పాటు సహపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

25 Glorious years

## నిధులు మంజూరైనా పనులు ప్రారంభించని వైకాపా ప్రభుత్వం

వీరఘట్టం, ఆగస్టు 4 ప్రభాతవార్త



గత ప్రభుత్వంలో నిధులు మంజూరైనప్పటికీ నేటికీ పనులు ప్రారంభించలేదని ఈ విషయంలో వైసీపీ ప్రభ్వుం చోద్యం చూస్తుందని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పని తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు. వీరఘట్టం మండలంలో శుక్రవారం పలు రోడ్లను పరిశీలిం చిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సిఎస్పీ రోడ్డు నుంచి కంబర గ్రామం వరకు 36లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. అయితే పనులు ప్రారంభించే సమయానికి ఎలక్షన్ కోడ్ వచ్చేసిందని అన్నారు. ప్రభుత్వం మారడం వలన వైఎస్సార్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉద్దేశపూర్వకంగా పనులు నిలుపుదల చేశారని అన్నారు. అలాగే సీఎస్పీ రోడ్డు నుంచి చిదిమి-పాలమెట్ట వరకు నిధులు మంజూరుచేశామని ఆర్భాటం తప్పా నేటికి పనులు ప్రారంభించలేదని అన్నారు. అలాగే సీఎస్పీ రోడ్డు నుంచి వెంకంపేట గ్రామం వరకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికి పనులు నిలుపుదల చేశారన్నారు. ప్రజలు ప్రజా రవాణాకి ఎంత ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పట్టదా అని పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ఇన్‌చార్జ్‌తో పాటు మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వి.ఉదయభాస్కర్, నియో జకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మాచర్ల నందీశ్వరరావు, శ్రీనివాసరావు, బల్లా హరిబాబు, మాచర్ల శ్రీనివాసరావు, భాస్కరరావు, పొదిలాపు తిరుపతి, వంగపండు ఫకీరునాయుడు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయునికి సన్మానం

సోంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త



మండలం బట్టిగళ్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తూ బదిలీ అయిన బత్తిని త్రినాధరావు మాస్టారును ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మండలంలోని బట్టిగళ్లూరు మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.లోకనాధం మాస్టారు ఆధ్వర్యంలో పాఠశాలలో పదేళ్లకు పైగా ఉపాధ్యాయునిగా పని చేసి బదిలీ అయిన బత్తిని త్రినాధరావు మాస్టారును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో త్రినాధరావు మాస్టారు కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గొర్రెల కామరాజు మాస్టారు, ఉపాధ్యాయులు గోపి, రవి, సీతారాం, మన్మధరావు, రాజేశ్వరి, కుంతీదేవి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు దొరబాబు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ నిలుపుదల చేసినందుకు కృతజ్ఞతలు

కోటబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త



మండలం దంత పంచాయతీని సారవకోట మండలంలో విలీనం చేసేందుకు కొంత మంది చేసిన ప్రయత్నాలను విరమింపజేసినందుకు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం గ్రామంలో జరగవల్సిన ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేసేందుకు సహకరించిన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు టెక్కలి శాసనసభ్యుడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు, టీడీపీ కార్యకర్తలు మండవెల్లి మోహనరావు, చల్ల సింహాచలం (గుత్తేదారు), నక్క కృష్ణారావు, సిమ్మ వెంకటరావు, వెలమల రాము, వెలమల అప్పారావులతో పాటు గ్రామ ప్రజలు కూడా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.

## ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు

కోటబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త



పశువులకు ఉచితంగా వేస్తున్న ముద్దచర్మ, లంపిచర్మ వ్యాధి నివారణ టీకాలు పాడి రైతులు వినియోగించుకోవాలని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ కోరారు. శుక్రవారం మండలం బావాజీపేట, చీపుర్లపాడు గ్రామాల్లో 174 పశువులకు టీకాలు వేశారు. నాలుగు మాసాల వయస్సు పైబడిన దూడల నుంచి అన్ని వయస్సుల వాటికి ఈ టీకాలు వేసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది ముకుందరావు, నారాయణరావు, గ్రామపెద్దలు, పాడి రైతులు ఉన్నారు.

## సంపూర్ణ పోషణతో ఆరోగ్యానికి రక్షణ

జలుమూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త



మండలంలోని చల్లవానిపేటలోని పంగపేట అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ పోషకాలతో కూడిన పౌష్టి కాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఎంపీపీ వాన గోపి శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీతో పాటు తల్లిపాలు వారోత్సవా లతో కార్యక్రమాన్ని సిఎం జగన్మోహ న్‌రెడ్డి మహిళల కోసం చేపట్టారన్నారు. పోషణ కిట్లును సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవం తులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సీతారత్నం, మండల సలహాదారు విఠల్‌రావు, ఎంపీటీసీ ప్రతినిధి విజయభారతి, వైస్ సర్పంచ్ ప్రతినిధి చిన్నాల మురళి, అంగన్వాడీ కార్యకర్తలు కొండమ్మ, రజనీ ఇంతకు పని చేసిన సూపర్‌వైజర్ సుజాత పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లు పరిశీలించిన డిఎల్‌డిఓ

సారవకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త

బద్రి పంచాయతీ మామిడిజోల చిన్న కిట్టాలపాడు పంచాయతీ బొంతుగూడ సవరకురిడింగి బొంగడపేట, సింగంవలస గ్రామాలకు రహదారి సౌకర్యంపై ఆ గ్రామస్తులు అర్జీలు పంపించినందుకు గురువారం డిఎల్‌డిఓ పాలకొండ ఏ.మంగమ్మ పరిశీలించారు. అనంతరం సచివాలయాల్లో సర్వీసెస్, శానిటేషన్, క్లోరినేషన్, జ్వరాలపై సర్వే తదితర అంశాలపై పరిశీలనలు చేశారు. అనంతరం నివేదికలు సమర్పిస్తామన్నారు. ఆమెతో పాటు ఎండిఓ విశ్వేశ్వరరావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఒప్పోకు సుప్రీం ఝలక్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పేటెంట్ ఉల్లంఘన కేసులో చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఒప్పోకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నోకియా దాఖలుచేసిన ఈ కేసులో గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. దేశీయంగా జరిపిన విక్రయాల ద్వారా వచ్చిన మొత్తంలో 23 శాతం నగదును డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ కోర్టు ఆదేశాలు పాటించేందుకు ఒప్పోకు మూడు వారాలు గడువు ఇచ్చింది. పది రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. నోకియా పేటెంట్ టెక్నాలజీని వినియోగించుకునేందుకు ఒప్పో ఆ సంస్థతో 2018లో మూడేళ్ల ఒప్పందం కుదుర్చుకుంది. అయితే 5జి డివైజులకు టెక్నాలజీని వాడుకునేందుకు అనుమతి లేదు. దీనికి తోడు ఒప్పందం గడువు ముగిశాక కూడా టెక్నాలజీని ఒప్పో వినియోగించుకుందని నోకియా పేర్కొంది. ఇలా దాదాపు 7 కోట్ల డివైజులను దేశీయంగా విక్రయించినా, ఆ సంస్థ ఒక్క రూపాయి కూడా




తమకు రాయల్టీ రూపంలో చెల్లించ లేదని పేర్కొంది. ఇదే విషయమై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దేశీయంగా జరిపిన విక్రయాల ద్వారా వచ్చిన 23శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాలని కోర్టు ఒప్పోనుఆదేశించింది. దీనిపై ఒప్పో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నోకియా పేర్కొంటున్న మూడు పేటెంట్లలో రెండు పేటెంట్లు వేరే జురిడిక్షన్లలో రిజెక్ట్ అయ్యాయని పేర్కొంది. అయితే తమ టెక్నాలజీ ఆధారంగానే హార్డ్‌వేర్ ప్రొడక్షన్ చేపట్టిందంటూ నోకియా పేర్కొని ఒప్పో వాదనలను తిప్పి కొట్టింది. ఇప్పటికే ఐటి శాఖ, డిఆర్ఐ పరిశీలనలో ఉన్న ఒప్పో సంస్థ సొమ్ము డిపాజిట్ చేయడం ముఖ్యమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు వాదనలను సమర్థిస్తూ ఒప్పో పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసి పుచ్చింది.

## సహారా డిపాజిటర్లకు నిధులు విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** సహారా గ్రూప్‌నకు చెందిన నాలుగు కోపరేటివ్ సొసైటీల్లో ప్రజలు దాచుకున్న సొమ్మును తిరిగి ఇచ్చే ప్రక్రియను కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు కేంద్రం ఏర్పాటు చేసిన సహారా రిఫండ్ పోర్టల్ లో నమోదు చేసుకున్న వారిలో 112 మంది డిపాజిటర్లకు తొలి విడతలో భాగంగా రూ.10వేలను వారి ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటి వరకు ఈ పోర్టల్ ద్వారా 18 లక్షల మంది రిఫండ్ కోసం నమోదు చేసుకున్నారు. సహారాకు చెందిన నాలుగు కోపరేటివ్ సొసైటీల్లో డబ్బు పోగొట్టుకున్న డిపాజిటర్లకు తిరిగి ఆ సొమ్ము ఇవ్వాలని ప్రధాని మోడీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా అమిత్ షా తెలిపారు. కోపరేటివ్‌ల లక్ష్యాన్ని బలోపేతం చేయాలంటే, వాటిపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం దేశ ప్రజలు కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును కాపాడడం ప్రభుత్వం బాధ్యత' అని షా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో డిపాజిటర్లు క్లెయిమ్ చేసిన మొత్తం నగదును పొందుతారని తెలిపారు.




సహారా గ్రూప్ సంస్థ సెబి వద్ద డిపాజిట్ చేసిన రూ.24చ979 కోట్ల నుంచి రూ.5వేల కోట్లను సహారా గ్రూప్ కో-ఆపరేటివ్ సొసైటీస్ డిపాజిటర్లకు చెల్లించడానికిసుప్రీం కోర్టు ఈ యేడాది మార్చిలో అనుమతిచ్చింది. ఆ మొత్తం సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ ఖాతాలో జమఅయ్యింది. ఈ మొత్తాన్ని రానున్న 9 నెలల్లో 10 కోట్ల మంది ఇన్వెస్టర్లకు తిరిగి చెల్లిస్తామని కేంద్రం అప్పట్లో తెలిపింది. ఇందులో భాగంగా గత నెల 18న అమిత్ షా రిఫండ్ పోర్టల్‌ను ప్రారంభించారు. రూ.10వేల వరకు డిపాజిట్లు చేసిన వారికి తొలుత చెల్లింపులు చేశాక క్రమంగా ఆ మొత్తాన్ని పెంచుకుంటూ వెళతామని అప్పట్లో అమిత్ షా చెప్పారు.

## ఎస్‌బిఐ లాభం రూ.16,884.29 కోట్లు

**ముంబై, ఆగస్టు 4:** ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన మొదటి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో విశ్లేషకుల అంచనాలకు మించిన పనితీరును కనబరచింది. జూన్ త్రైమాసికంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.16,884.29 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.6,068.08 కోట్ల లాభం కంటే ఇది 178.24 శాతం అధికం. వరుసగా నాలుగో త్రైమాసికంలో ఇదే రికార్డు నికర లాభం.




ఇది మార్కెట్ విశ్లేషకుల అంచనా కంటే అధికం. ఈ క్రమంలో నికర వడ్డీ ఆదాయం రూ.38,905 కోట్లుగా నమోదైంది. గత యేడాది కంటే ఇది 24.71 శాతం అధికం. ఇదే క్రమంలో నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) గత యేడాది త్రైమాసికంలో 3.23 శాతం నుంచి జూన్ త్రైమాసికంలో 24 బేసిస్ పాయింట్లు పెరిగి 3.47 శాతానికి మెరుగుపడింది. అయితే మార్చి త్రైమాసికంలో ఎన్ఐఎం 3.84 శాతం కంటే 37 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఇదే క్రమంలో ఎసెట్ క్వాలిటీ మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.76 శాతంగా ఉంది. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకు ఈ త్రైమాసికానికి రూ.2,501.31 కోట్ల విలువైన కేటాయింపులు చేసింది. జూన్ 30, 2022 నాటికి రూ.29,00,636 కోట్లతో పోలిస్తే స్థూల అడ్వాన్సులు 13.90శాతం పెరిగి రూ.33,03,731 కోట్లకు చేరాయని బ్యాంకు నివేదించింది. అలాగే డిపాజిట్లు 45,31,237 కోట్ల రూపాయల నుంచి 45,31,237 కోట్ల రూపాయలకు పెరిగాయి. క్రెడిట్ ఖర్చు 0.32శాతం ఉండగా, గత యేడాది ఇదే సమయంలో 0.61 శాతంగా నమోదైంది.

## చమురు ధరలపై సౌదీ, రష్యా కోతల ఎఫెక్ట్!

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** చమురు ధరలు మరోసారి మంటపుట్టిస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొంటున్న పరిణామాలలో చమురు ధరలు వరుసగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియా, రష్యా విధిస్తున్న సరఫరా కోతలతో భారత్ సహా పలు దేశాల్లో చమురు ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 2శాతం మేర పెరిగాయి. ఇదే పరిస్థితి కొనసాగితే చమురు మంట ప్రభావం భారత్‌పైనా తీవ్రంగా పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వచ్చే నెల వరకూ చమురు సరఫరాలోకోతలు విధించాలని సౌదీ అరేబియా, రష్యా తీసుకుంటున్న నిర్ణయాలతో అంతర్జాతీయంగా వీటి ధరలు మండిపోతున్నాయి. ప్రస్తుతానికి సెప్టెంబరు వరకూ చమురు సరఫరా ఆంక్షలు కొనసాగించాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అయితే ఆ తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగవచ్చని అంతర్జాతీయంగా పలు దేశాలు భావిస్తున్నాయి. దీంతో భారత్‌పైనా ఈ ప్రభావం పడేలా కనిపిస్తోంది. తాజాగా ఫ్యూచర్స్ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 1.94 డాలర్లు పెరిగింది. యుఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడాయిల్ ధర 2.06 డాలర్లు పెరిగింది. అయితే చివరికి 81.55 డాలర్ల వద్ద స్థిరపడింది. ఇటీవల పెద్దగా ధరల్లో మార్పు లేకపోవడం వల్ల బ్రెంట్ చారిత్రాత్మక లేదా వాస్తవమైన 30 రోజుల క్లోజ్-టు-క్లోజ్ ఫ్యూచర్స్




అస్థిరత ఫిబ్రవరి 2022 నాటి కనిష్ట స్థాయికి మరింత తగ్గించింది. ఇతర చమురు మార్కెట్‌ల లో యుఎస్ డీజిల్ ఫ్యూచర్‌లు జనవరి 2023 నుంచి అత్యధికంగా 2శాతం పెరిగాయి. సౌదీ అరేబియా సెప్టెంబరు వరకూ రోజుకు ఒక మిలియన్ బ్యారెల్స్ స్వచ్ఛంద చమురు ఉత్పత్తి కోతను పొడిగించనున్నట్లు తెలిపింది. దానిని అంతకు మించి పొడిగించవచ్చు లేదా కొనసాగించవచ్చని తెలుస్తోంది. సెప్టెంబరులో సౌదీ ఉత్పత్తి సుమారు 9 మిలియన్ బిపిడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు సెప్టెంబర్‌లో రష్యా చమురు ఎగుమతులను 3,00,000పిడి తగ్గించనున్నట్లు ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ వెల్లడించారు. అయితే సౌదీ, రష్యా ఇలాగే తమ చమురు సరఫరాల్లో కోతలు విధిస్తూ పోతే మాత్రం భారత్‌పై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందని అంచనా వేస్తున్నారు. అసలే వచ్చే యేడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో చమురు ధరలు పెరిగితే మాత్రం కేంద్రంలో అధికార బిజెపితో పాటు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీలపై ఒత్తిడి అంతకంతకూ పెరిగే అవకాశముంది.

## సుప్రీంలో రాణా కపూర్‌కు చుక్కెదురు

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** మనీలాండరింగ్ కేసులో అరెస్టైన ఎస్ బ్యాంకు సహ-వ్యవస్థాపకుడు రాణా కపూర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. దీంతో ఆయన తన బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నుంచి ఉపసంహరించుకున్నారు. అంతకుముందు రాణా కపూర్ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని కుదిపేసిందని న్యాయస్థానం పేర్కొంది. ఎస్ బ్యాంకు ఎటి1 బాండ్లను రిటైల్ ఇన్వెస్టర్లకు తప్పుగా విక్రయించిన కేసుకు సంబంధించి రూ.2.2 కోట్లు చెల్లించాలని గత నెలలో రాణా కపూర్‌ను సెబి ఆదేశించింది. ఆగస్టు 8లోపు ఈ మొత్తాన్ని చెల్లించని పక్షంలో ఆయనకు చెందిన స్థిర, చరాస్తుల ద్వారా ఆ మొత్తాన్ని రికవరీ చేస్తామని హెచ్చరించింది. డిహెచ్‌ఎఫ్‌ఎల్ మనీలాండరింగ్ కేసులో మార్చి 2020 నుంచి రాణా కపూర్ జైలులో ఉన్నారు. 2020లో హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రమోటర్లు రాకేష్ వాధ్వన్, ఆయన కుమారుడు సారంగ్‌లకు జారీచేసిన రూ.900 కోట్ల రుణాలకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాణా కపూర్‌ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం పలు మనీ లాండరింగ్‌కు సంబంధించిన పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.

## తండ్రిని మించిన తనయ ఇషా అంబానీ

**ముంబై, ఆగస్టు 4:** తండ్రికి తగ్గ తనయగా ఇషా అంబానీ సంచనాలు సృష్టిస్తోంది. పగ్గాలు చేపట్టిన తక్కువ కాలంలోనే రిలయన్స్ రిటైల్ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దిగ్గజ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ తన వారసులకు కంపెనీల బాధ్యతలను అప్పగించిన విషయం విదితమే. ఈ క్రమంలో ముఖేష్ అంబానీ, ఇషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ విలువను రూ.9,26,055 కోట్లుగా నివేదిక అంచనా వేసింది. ఇషా అంబానీ నడిపిస్తున్న రిలయన్స్ రిటైల్ విలువ రిలయన్స్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారం రూ.4,71,295 కోట్ల కంటే విలువైనదని కూడా ఆ నివేదిక వెల్లడించింది. రిలయన్స్ రిటైల్ లో కొత్త భాగస్వామ్యాలు, విస్తరణ విషయంలో అంబానీలు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. కొన్నినెలలుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ రిటైల్ విభాగం ఆఫ్‌లైన్‌స్టోర్లు, జియోమార్ట్,కొత్త కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లపై భారీగా పెట్టుబడి పెట్టింది. రిలయన్స్ ఎబిటా భారీగా పెరుగుదలకు డిజిటల్ రిటైల్, న్యూ ఎనర్జీ వల్ల జరిగినట్లు బ్రోకరేజ్ వెల్లడించింది. 2027 నాటికి రిలయన్స్ రిటైల్ వ్యయం రూ.18,900 కోట్లకు చేరుకుంటుందని, ఇది రిలయన్స్ ఇండస్ట్రీస్ మొత్తం మూలధన వ్యయంలో 19శాతం వాటాను కలిగి ఉంటుందని కూడా అంచనా వేసింది. రిలయన్స్ రిటైల్‌తో పాటు కంపెనీ ఇ-కామర్స్ సెగ్మెంట్ అయిన జియోమార్ట్ ప్లాట్‌ఫారమ్‌లను 77 బిలియన్ డాలర్లు, వర్ధమాన పునరుత్పాదక ఇంధన వ్యాపారం 17 బిలియన్ డాలర్లుగా విలువ కట్టింది. ఆగస్టు 2022లో రిలయన్స్ రిటైల్ కొత్త లీడర్‌గా వారసురాలు ఇషా అంబానీని ముఖేష్ అంబానీ నియమించారు.

## మూడు రోజుల నష్టాలకు బ్రేక్

**ముంబై, ఆగస్టు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. దీంతో మూడు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో శుక్రవారం సెన్సెక్స్ 65,453.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. లాభాల పరంపర రోజంతా కొనసాగిం ది. ఇంట్రాడేలో 65,799.27 వద్ద గరిష్టానికి చేరిన సెన్సెక్స్, చివరికి 480.57 పాయింట్లు లాభపడి 65,721.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 135.35 పాయింట్లు పెరిగి 19,517 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, విప్రో, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఎన్టీపిసి, మారుతి సుజుకి, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (Petrol & AGS 1.0L & 1.2L- all variants). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative Visualization. *Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^1.0L VXI AGS Petrol Variants. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. Black Glass Shade on the vehicle is due to the lighting effect. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st August 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.